UNIVERSAL LIBRARY
OU_204114
UNIVERSAL LIBRARY

Andhrapracharini Grandha Nilayam.

Anubandha Series. No. 3.

---

# Rajabhakty.

OSMANIA UNIVERSITY
COLLEGE LIBRARY.

By

Venkata Parwateeswara Kavulu.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము
అనుబంధగ్రంథమాల 3.

# రాజభక్తి.

ఇది

వేంకటపార్వతీశ్వరకవుల చే
రచియింపఁబడినది.

అయ్యగారి నారాయణశాస్త్రి, బి. ఏ. బి. యల్.
గారిచే సంస్కరింపఁబడినది.

[illegible]

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలయం
ముద్రింపఁబడినది.

నిడదవోలు.

1915

వెల 0-3-0

## అమూల్యమణిహారము.

సీ. ఇనుఁడగునీకుఁ జే ♦ ర్చినిఁ గూర్తు రెందఱో
పరిభూశేఖరులు పద్మ ♦ రాగమణుల
రాజగునీకు న ♦ మరితఁ దెత్తు రెందఱో
సామంతనృపులు ము ♦ క్తామణులను
గురుఁడగునీకు మ ♦ క్కువ నిత్తు రెందఱో
పరికృతినాథులు పుష్య ♦ రాగమణుల
బుధుఁడగునీకుఁ బెం ♦ పునఁ జేర్తు రెందఱో
ధరణిజనంబులు ♦ గరుడమణుల
భూమిపాలక! మేమున ♦ మూల్యనవ్య
పద్యమణిహారముల నీకు ♦ పాయనముగ
నిచ్చుచుంటిమి దయతో గ్ర ♦ హింపుమయ్య!
చారుమణిధామ! శ్రీజార్జి ♦ సార్వభౌమ!

## * అమ్లానపుష్పోపహారము *

సీ. అసమానమాలతీ ♦ కుసుమవల్లరికంటెఁ,
జారుమోహనమృదు ♦ శయ్యఁ గూర్చి
కమనీయనవమల్లి ♦ కాగుచ్ఛముకంటెఁ
బరిణతసౌరభ్యభా ♦ వంబు నెఱపి

## అమూల్యమణిహారము.

సీ. ఇనుఁడగునీకుఁ జే ◆ క్ష్మనిఁ దూగ్తు రెంతటో
పరిభూతేతరులు పద్మ ◆ రాగములను
రాజగునీకు న ◆ మ్రితఁ దెత్తు రెందటో
సామంతనృపులు ము ◆ క్తామణులను
గురుఁడగునీకు మ ◆ కుర్త నిత్తు రెంతటో
పరికృతినాథులు పుష్య ◆ రాగములను
బుధుఁడగునీకుఁ గాం ◆ పుఁ జేర్తు రెంతటో
ధరణీశపుత్రులు ◆ గారుడములు
భూమిపాలక! మేమున ◆ మూల్యానర్ఘ్య
పద్యమణిహారముల నీకు ◆ పాయనముగ
నిచ్చుచుంటిమి దయతో గ్రి ◆ హింపుమయ్య!
చారుమణిధామ! శ్రీజార్జి ◆ సార్వభౌమ!

---

## * అమ్లానపుష్పోపహారము *

---

సీ. అసమానమాలతీ ◆ కుసుమవల్లరికంటెఁ
జారుమోహనమృదు ◆ శయ్యఁ గూర్చి
కమనీయనవమల్లి ◆ కాగుచ్ఛముకంటెఁ
బరిణతసౌరభ్యభా ◆ వంబు నించి

సురపారిజాతపరి ♦ సూనమంజరికంటె
సమ్యగామోదర ♦ సంబుఁ జెలికి
మాలతీమల్లికా ♦ మందారములకంటె
లలితమనోజ్ఞరీ ♦ తుల ఘటించి
పద్యపుష్పోపహారముల్ ♦ భక్తి మీరఁ
జేర్చినారము పట్టాభి ♦ షేక పుష్ప
హారములుగాఁగ శ్రీమతోఁ ♦ నందికొనుఁడు
సాధ్వి! మేరీమతల్లి! శ్రీ ♦ జార్జిభూప!

---

## అభినందనము.

---

సీ. వైభవంబున శచీ ♦ వరునికన్నులు గుట్టి,
వైశ్వానరుని శుచి ♦ త్వముననూది
ధర్మరక్షణఁ గాలు ♦ దండంబు వెట్టించి,
నిరృతిఁ బుణ్యాజనత్వ ♦ నియతిఁ దెగడి
భువనపాలనమున ♦ భువనేశు నరికట్టి,
యమ్మహాబలుశక్తి ♦ వమ్ముఁ జేసి
ధనదత్వమునఁ గుబే ♦ రున కుత్తరంబిచ్చి,
శర్వుని భూతిచే ♦ సగముచేసి
యష్టదిక్పాలకాంశల ♦ నవఘళించి
విశ్వపాలనమున మహా ♦ విష్ణువగుచు
వెలయుచున్నాఁడు విబుధులు ♦ వినుతిసేయఁ
ఖ్యాతతరకీర్తి మాజార్జి ♦ చక్రవర్తి.

# INTRODUCTION.

His Imperial Majesty George V with Her Majesty Queen Mary is now in Hastinapura (Delhi), the historic capital of our Bharatavarsha, to be crowned as our Emperor. Every Indian subject is expressing his loyalty in a way suitable to his caste and position. The agriculturist decorates his team, the merchant adorns his shop, and the weaver garlands his rural loom. If the Royal subject has wreaths of rubies, emeralds and diamonds to offer to the Imperial Majesties, the poet's imagination shapes his loyal offerings in melodious rythms.

Our Andhra Pracharini Nilaya sings its song of loyalty in this booklet, termed Rajabhakti. Every Indian poet pours forth his love to the crown in verses eulogising Their Imperial Majesties. But the bard of our Nilayam sings his devotion to the king and impresses the same on the minds of the readers by describing in a legend taken from our Mahabharata, the horrors of anarchy.

Men in olden times having for sometime succumbed to the evils of anarchy prayed to God to favour them with a king. God prevailed, upon

MANU to accept the kingship and set everything in order. The people hailed MANU as their king and gladly submitted to his royal authority. The poet ends the legend with a harangue on loyalty.

This legend aptly finds its place in this booklet, in as much as it reminds usof the horrors of anarchy prevalent inIndia just before the British had undertaken to rule over Bharatavarsha. It is the pleasure of Almighty to bring order out of chaos, to unite the differrent peoples of India under one Raj, to teach them their civic rights and duties, to develop them in the various sciences, arts, and industries, and to make them one nation the advent of the binign British Raj

Ayyagari Narayana Murty,
B.A. & B.L. Editor,
Andhra Pracharini Grandha Nilayam.

శ్రీరామచంద్ర.

# రాజభక్తి.

---

శ్రీరాజ్ఞీసమ్రాట్పట్టాభిషేకోత్సవీయ పద్యహారావళి.

## ఆశీర్వాదము.

---

శ్రీరంజిల్లఁగ సప్తద్వీపమున ధా ♦ త్రీపుత్త్రితోఁ గూర్మియే
పారం గొల్వయి సోదరాప్తబుధమి ♦ త్రామాత్యసామంతులన్
బారవారితముఁ గొల్వఁ జెల్వెసఁగునా ♦ పట్టాభిరాముండు మా
మేరీజార్జుల రాజదంపతులఁ జే ♦ రిమ్మన్ బ్రోచు నశ్రాంతమున్.

ఉ, శ్రీమహిళాజనార్దనులు ♦ శ్రీయును, రాజ్యరమానుభూతి, భా
షామహిళాపితామహులు ♦ సన్మతియున్, జిరజీవనంబు, నా
ర్యామహిళాగిరీశులు శు ♦ భాళి, విభూతియు, నిచ్చి మేరిరా
జ్ఞీమణి, జార్జిభూవిభుని ♦ నిత్యముఁ బ్రోతురుగాక సత్కృపన్,

---

MANU to accept the kingship and set everything in order. The people hailed MANU as their king and gladly submitted to his royal authority. The poet ends the legend with a harangue on loyalty. This legend aptly finds its place in this booklet, in as much as it reminds usof the horrors of anarchy preva lent inIndia just before the British had undertaken to rule over Bharatavarsha. It is the pleasure of Almighty to bring order out of chaos, to unite the different peoples of India under one Raj, to teach them their civic rights and duties, to develop them in the various sciences, arts, and industries, and to make them one nation the advent of the binign British Raj.——

Ayyagari NarayanaMurty,
B.A. & B.L. Editor,
Andhra Pracharini Grandha Nilayam.

# రాజభక్తి.

## స్వాగతము.

---

మ. మును రాజేంద్రకుమారచంద్రుఁ డిను స ♦ మ్మోదంబు రెట్టింపఁగాఁ
గనుమా కిప్పుడు చక్రవర్తివయి రాఁ ♦ గాఁ గ్రమ్మఱం గల్గె ద
ర్శనలాభంబు, కృతార్థులైతిమి మహా ♦ రాజేంద్రచూడామణీ!
ఘనతేజస్ద్యుమణీ! శ్రితావనమణీ! ♦ కల్యాణచింతామణీ!

సీ. [illegible]ంబు నాల్గుపా ♦ దములఁ దప్పకయుంట
నర్థంబు సంపదయ ♦ మందమునుండ
విజయరమాహృదం ♦ బుజము కందకయుండఁ
గీర్తికామిని కోప ♦ గింపకుండ
సుప్రతాపానల ♦ [illegible]
గుణముల లోపంబు ♦ [illegible]
ప్రజలచిత్తంబుల ♦ భక్తి తప్పకయుండ [illegible]
బగవార లున్నతిఁ ♦ [illegible]
తండ్రిపోలిక, నాలని ♦ తల్లిపోలె
[illegible] ♦ [illegible]
[illegible] పట్టి ♦ [illegible]
సత్యపథవర్తి! శ్రీరాజ్ఞి ♦ చక్రవర్తి!

గీ. జానకీరాములను, శచీ ♦ శచిముఖులను,
శారదాబ్రహ్మలను, నుమా ♦ శంకరులను,
శ్రీరమామాధవులఁ, బోలి ♦ వెలుఁగు సార్వ
భౌమదంపతులకు మీకు ♦ స్వాగతంబు.

---

సీ. వాహినీమండలి • వస్తుమాత్రమెగాని,
యతనిప్రతాపమే • యరినేఁచు
అంగరక్షకసైన్య • మంగమాత్రమెగాని,
యతనితేజమె గుప్త • లతినడంచు
న్యాయసభాపాళి • నామమాత్రమెగాని,
యతనియాజ్ఞయె ధర్మ • గతుల నిలుపు
ఛత్రాదికంబు భూ • షామాత్రమేగాని,
యతనిరూపమె ప్రభు • త్వస్ఫూర్తి వెలుపు
తలఁప మాగధు ల్విభవమా • త్రంబెగాని
యతనిభాగ్యంబె యాశము ది • క్కృతుల నింపు
రాజమాతుండె యతఁడు వి • రాజమాన
విక్రమార్క, శ్రీజార్జి • చక్రవర్తి
సీ. చత [illegible] సేనుసేగ • జరుగుచుండుటెగాని,
యజాఁడె [illegible] • [illegible]
విశ్వరక్షకుఁడను • పేరుసేయుటెగాని,
హరిజ్ఞాతివైరంబు • గట్టువాఁడు
మంగళప్రదుఁడను • మాటమాత్రమెగాని,
హేమచాపుఁడు బిచ్చ • మెత్తువాఁడు
సతతసన్మార్గగసు • చరణుఁడంటయెగాని,
రవి యంటముట్టఁగా • రానివాఁడు
పొగడికలుగావు మువ్వురు • మూర్తులైన
మూఁడుమూర్తులరూపొందు • పోఁడిమైన
నాతనికి నెందు నీడుజో • డనఁగరాదు
సర్వసామాన్యుఁడే జార్జి • చక్రవర్తి.

సీ. తనరాజ్యమున నెప్పు ♦ డినుని వెలిఁగించు
నన్నఁ బరితాపంబు ♦ నెన్న నేల?
తననివాసంబె తె ♦ ల్లనిదివిగాఁ జేసె
నన్న యశస్స్ఫూర్తి ♦ నెన్న నేల?
తనభూమి విమలవా ♦ హినులఁ దన్పఁగఁ జేయు
నన్న దయారసం ♦ నెన్న నేల?
తనముద్రికనె జగ ♦ ద్భాగ్యంబుగా నెంచు
నన్న మహాత్మ్యంబు ♦ నెన్న నేల?
శిష్టజనముల మన్నించి ♦ దుష్టతతుల
నొంచి దయతోడ జగతిఁ బా ♦ లించుచుండె
నమ్మహారాజ్ఞి సార్వభౌ ♦ మాపతంసుఁ
గన్న మహి వేఱె విస్తరం ♦ బెన్న నేల?

సీ. విబుధరక్షణమునకుఁ ♦ విద్యాలయమ్ముల సద్వసనముఁ దను
ఖిలదైవిజనముల ♦ కనులు గట్టునినాంపు
పరిజలకన్నులఁ జల్లఁ ♦ బఱచు రాజ్ఞి
అపమృత్యుభయముల ♦ నడఁగించు నీశుండు
జగమెల్లఁ బాలించు ♦ సార్వభౌముఁ
డిష్టార్థములనెల్ల ♦ నిచ్చువదాన్యుండు
పాపభారముఁ దీర్చు ♦ భూపమౌళి
ఆశ్రితులకుఁ గొంగుబంగార ♦ మైనవాఁడు
ఆశ్రితులయింటికల్పకం ♦ బైనవాఁడు
అఖిలభూమీజనుల కాధ్యుఁ ♦ డైనవాఁడు
సత్యసత్వవర్తి శ్రీరాజ్ఞి ♦ చక్రవర్తి.

గీ. భరతఖండాధీశ్వరీయశో ◆ భాగ్యగరిమ
భారతీయులపైఁ బరి ◆ పాకకలన
మేరియుతుఁడౌచు భాగ్యభూ ◆ విభవిభుఁడు
చేరి యిచ్చుటఁ గ్రొత్తాభి ◆ షిక్తుఁడయ్యె.

---

## ఆభిజాత్యము.

---

సీ. జగమెల్ల నేలఁగాఁ ◆ జాలి యోర్పులఁ
గమలు పట్టంగాఁగ ◆ గన్నతల్లి
పతిని దైవంబుగా ◆ భావించి సేవించి
కమనీయభక్తిఁ ◆ గన్నసాధ్వి
ప్రజల బిడ్డలవలెఁ ◆ బాలించి యొసఁగిన
గౌరవభావంబుఁ ◆ గన్నరాజ్ఞి
నిజశత్రులకు గర్భ ◆ నిర్భేదముగఁ బ్రతా
పోన్నతిఁ [illegible] యుంపఁ ◆ గన్నదేవి
ఈశ్వరానేక సత్ప్రీతి ◆ భాగ్యములఁ
గాంచినయే దేవి యట్టివి ◆ క్టోరియాంబ
యొప్పఁ దనదండి తల్లిగా ◆ నెసఁగవాఁడు
సర్వసామాన్యుఁడే జార్జి ◆ చక్రవర్తి.

సీ. దిశలెల్లఁ గీర్తిచం ◆ ద్రికలఁ గప్పినదెవ్వ
రన, నాతఁడన సర్షుఁ ◆ డైనవాఁడు
అరు లైదుపదిసేయ ◆ నవని నేలినదెవ్వ
రన, నాతఁడన గుణి ◆ యైనవాఁడు
వసుధ సప్తమసార్వ ◆ భౌమ శేఖరుఁ డెవ్వ
రన, నాతఁడన యోగ్యుఁ ◆ డైనవాఁడు
ప్రఖ్యాతవిక్టోరియాతపః ◆ ఫలము నైన
సాంద్రతరకీర్తి యెడ్వర్డు ◆ చక్రవర్తి
తనకు జనకుండుగాఁ బొంది ◆ గనినవాఁడు
భూపమాత్రుండె? శ్రీజార్జి ◆ భూపమౌళి.

సీ. దీనపాలనకు నం ◆ దనచేయి, సత్యప్రి
యత్వంబునకును ప ◆ ట్టైనకొమ్మ
ఋజువర్తనమునకు ◆ నిజమైనమార్గంబు
గౌరవంబునకు నా ◆ కల్పకంబు
అనఘపాతివ్రత్య ◆ మునకు నిదానంబు
తరుణీమణులకు నా ◆ దర్శకంబు
శాంతిసద్ధర్మశౌ ◆ చముల కావాసంబు
సద్గుణంబులకును ◆ జన్మభూమి
యగునలెగ్జాండ్రియా, శ్రీ ◆ యాభిజాత్య,
ధన్యచారిత్ర, సాధ్వీమ ◆ తల్లి, తల్లి
కూరిమిని బెంపఁబెరుగుకు ◆ మారమూర్తి
సర్వసామాన్యుఁడే జార్జి ◆ చక్రవర్తి?

గీ. పూర్ణచంద్రునితోడికా ◆ ముదినిబోలి
వెన్నఁ బాయక యొప్పుచు సే ◆ వించుచుండు

వట్టికిఁ బ్రేమేరిరాజ్ఞి య ♦ ర్థాంగిగాఁగఁ
కీర్తిఁ దనరారుజార్జి వ ♦ ర్ణింపఁదగునె?

---

## పరిపాలనము.

---

సీ. మున్నున్నదనియైన ♦ నెన్నఁడే వింటిమే,
రమణీయతఁ దివా ♦ రాత్రపరిశంస
మున్నున్నదనియైన ♦ నెన్నఁడేఁ గంటిమే,
యత్యద్భుతాకాశ ♦ యానకలన
మున్నున్నదనియైన ♦ నెన్నఁడే వింటిమే,
కమనీయలోహమా ♦ ర్గపరిస్థి
మున్నున్నదనియైన ♦ నెన్నఁడేఁ గంటిమే,
విద్యుత్ప్రదీపికా ♦ విలసనంబు
విన్నవియుఁ, గన్నవియుఁ, గాని ♦ వింటిమెల్లఁ
గాంచుచుంటిమి; నెమ్మదిఁ ♦ గాంచుచుంటి
మవనిలో స్వర్గసౌఖ్యంబు ♦ లందుచుంటి
మహాహా! యాంగ్లేయధర్మరా ♦ జ్యంబువలన.
సీ. రాజవీథులనైన ♦ రత్నాలమూటలఁ
బడవేసికొనుటకు ♦ భయము లేదు
నడురేయినైన నొం ♦ టరిగ మార్గంబున
జరగిపోవుటకును ♦ జంకు లేదు

అపవిలోపులైన ◆ వ్యవసాయ మొనరించి
శరణంబుఁ జేర సం ◆ శయము లేదు
అంబుధిసైనఁ బ్రి ◆ యాణంబుఁ గావించి,
దేశాంతరగతు లేగ ◆ దిగులు లేదు
పచ్చలతోఁటపూవు ◆ వాఁడకయుండఁగా
గనుపుల్లోనిచల్ల ◆ గదలకుండ
పరులఁ జేయుచుండు ◆ పరిపాలనము గల్గె
ననహహా! మునుపె యదృష్ట ◆ మెగ మెఱుఁగను!

సీ. గ్రామపేటల బంపెని ◆ చట్టుసేతులుగూడ
మహానీయసన్మార్గా ◆ మంబు లయ్యెఁ
గాఁపైన నిశిరాత్రి ◆ గహనభూములుగూడ
సముచితయానమా ◆ ర్గంబు లయ్యెఁ
గట్టైన నెలుఁగని ◆ మెట్టచెర్వులుగూడఁ
గమనీయసోపాన ◆ గతము లయ్యె
గహనైన నెలుఁగని ◆ కారుకాల్వలుగూడ
పరిశోభవాహిని ◆ పరిసు లయ్యె
నెవ్వనిచే సృష్టియు నిట్టి ◆ నెవ్వఁ డేలును
నెవ్వనిచే రాయిరాజ్యము ◆ నెవ్వఁ డెఱుఁగు
నెవ్వనిచే యుస్థిరశక్తిం ◆ బెవ్వఁ డెఱుఁగు
ని తలఁపఁబ్రసిద్ధ మున్నదే ◆ యెవ్వఁడైన?

సీ. పిటకాంపులవారు ◆ లే లేవుదిడివార
మంయుధిమప్వల ◆ నరయు చుంటి
మూపమప దినమున ◆ కరుగ నేరనివార
మయిశౌరాజనముల ◆ నరుగుచుంటి

పుపలివీథిప్రసంగ ♦ మార్గోపహార
హెల్లగ్రామములనార్త ♦ తెలుగుచుండె
మాతృదేశము వీడి ♦ యమును దాటినార
మెల్లకోశంబుల ♦ కేగుచుంటి
అహాహా! యెన్నండు నెఱుంగని ♦ యట్టిభాగ్య
మట్టిసౌఖ్యంబు సత్యము ♦ హాయిపించులు
ననుభవించితిమే యెట్టి ♦ ప్రైజ మునము
నమరరాంగ్లేయపాలన ♦ నమునగాక!
సీ. సాహసికంబైన ♦ సహగమన మెసంగ
శిశుహత్య లెల్లను ♦ సంపఁబోయె
గాలపుసిసులు ధి ♦ క్కారంబు నందెను
నరబలులెల్లను ♦ నాశమయ్యె
పాశకారులమస్త ♦ వర్తనంబు లడంగె
దొంగతనంబులు ♦ దూర మయ్యె
బందిపోటు లసుని ♦ గ్రంథముల్ ఘటయిల్లె
సకలదుష్కార్యముల్ ♦ సమసిపోయె
ప్రాణిమానధనాళి గా ♦ పాడఁబడియె
దివ్యసత్యధర్మములు బో ♦ ధింపఁబడియె
క్షితిజనాళికి సౌఖ్యంబు ♦ చేర్పఁబడియె
ఘనతరాంగ్లేయపాలనా ♦ కౌశలమున.
సీ. సంకేతములఁ దెల్పు ♦ జాబులందింప తే,
ఖా ప్రేషణస్థాన ♦ కలనఁగలిగె
క్రియవిక్రియముల సౌ ♦ కర్యంబు గలిగింప,
రాకపోకలకు మా ♦ ర్గములు గలిగె

వ్యవసాయ మభివృద్ధి ♦ పఱుపంగఁ బ్రవిమలాం
బుపూర్ణపంటకా ♦ లువలు గలిగె
విద్యాభివృద్ధిఁగా ♦ విపుల సూరుంకికే,
సగవి నొకొన్కకిశా ♦ శాల గలిగె
పరిజనకుంగలమూఢభా ♦ వములు వోయె
స్త్రీలనుంగూడ విద్యనే ♦ ర్పింపఁబడియె
జగతినెల్లెడలంగూడ ♦ శాంతినొందవె
ఘనతరాంగ్లేయపాలనా ♦ కౌశలమున.

సీ. అవనివార్తలకెల్ల ♦ నాధారమైనవా
ర్తాపత్త్రికాప్రచా ♦ రంబుఁ గలిగె
నారోగ్యమునకు మూ ♦ లాధారమైయున్న
వైద్యాలయాధిక ♦ వ్యాప్తిగలిగె
నగరంబులకు లోహ ♦ నాళమార్గంబుల
నమలోదకప్రవా ♦ హము లభించె
స్ఫోటకామయము లు ♦ ద్ఘాటించి యపమృత్యు
భయముపోకార్చత్రో ♦ వలు లభించె
ఇన్ని యన్ని యనఁగనేల ♦ యెన్నియేని
సౌఖ్యకరమార్గములు ప్రజా ♦ సమితి కొదవె
సత్యధర్మతకు మాదయా ♦ సక్తమైన
ఘనతరాంగ్లేయపాలనా ♦ కౌశలమున.

సీ. ఆంగిలేయులప్రభు ♦ త్వాప్తి యబ్బుటఁగదా
ధర్మపాలనమహ ♦ త్వంబుగలిగె
ధర్మపాలనమహ ♦ త్వంబుగల్గుటఁగదా
జగమంతయుసుఖిత ♦ మగుచునుండె

జగమంతయుసుభిక్ష ♦ మగుచుండుటనెగడా
దుర్వృత్తిజనులకు ♦ దూరమయ్యె
దుర్వృత్తిజనులకు ♦ దూరమౌటనెగడా
ప్రజలకుసౌఖ్యంబు ♦ పడయఁగలిగె
సకలభూభాగమునడంగె; ♦ శాంతిరాజ్యపదె;
అహహా! మనభాగ్యమెంతని ♦ యనఁగవచ్చు!
వసుధాకరతారార్క ♦ మగునునిట్టి
విశ్వపరిపాలనంబు వర్ధిల్లుఁగాక!

---

## మంగళాశాసనము.

---

సీ. మహనీయతరసర్వ ♦ మంగళాకలితమై,
యలరారుదుర్గము న ♦ ర్ఘాంగితోడ
ననుపమానందదా ♦ యకమౌచు సౌఖ్యాళుఁ,
గాంచుకుమారవ ♦ ర్గంబుతోడ
విద్యాన్విభవ్యాప్తి ♦ విలసిల్లువిమలను
వాహీనమణిభూష ♦ జాలితోడ
నాజ్ఞానుసారవి ♦ హారమైభక్తిసం
గతిఁగొల్చుసద్భృత్య ♦ గణముతోడ
సదమలవిభూతితోడఁ దే ♦ జంబుతోడ,
వరలి, రాజశేఖరత నా ♦ ర్యామరాగ

పరతఁ జెలువొందు, జాహ్నవీభూ ◆ పాలతిలక!
లీలఁ బెకేరుచు లవనిఁ బా ◆ లింపుమయ్యా!

---

## మంగళమహాశ్రీ.

---

శ్రీనిలయుఁ డార్యజన, ◆ సేవ్యుఁడు, పరాన్నుఁడు
శేషజనపాలుఁడు, డనంతుం
డానతశరణ్యుఁడు, మ ◆ హామహుఁడు మేయగుణాఁ
ఢ్యాఢ్యుఁడు, దయామయుఁ డజుండున్
జ్ఞానమయుఁ, డీశ్వరుఁడు ◆ ఖండమగున ట్లోసఁగుఁ
గావుత కృపామతిని మీకి
మానవతి, కీర్వరస ◆ మానసగుణా ర్థికిని,
మంగళము, మంగళమహాశ్రీన్

---

## కథాప్రారంభము.

---

శ్రీమదిలాంతనూజను వ ◆ రించెడిపట్టునఁ దన్ముఖాంబుజా
తామితరామణీయకసు ◆ ధాసవ మానఁదలంచి యాదలన్

చేరిమరు భారిలునించె కత ◆ లీన్ గిడపాగఁగఁగోలిరికారిలునా
రామునిశ్రీకళదాళులు ని ◆ సంగరమున్ గ్రపఁ జూటుమునుమ్రోఁన
సీ. దర్శనీయంబైన ◆ దైవంబు భూపాలుఁ
డిహము పెంగింప ◆ నిసుకు శిభుంబు
చనప్రజఁ బోషించు ◆ జనకుఁడు స్వపరాళి
లమిమిరా సంచరించు ◆ తల్లిప్రభున,
గుణదోషములఁ దెల్పు ◆ గురుఁడు మహిఁ జక్కఁ
హితము చెప్పు పురో ◆ పెంపుడు రాజు
మేలొనఁగూర్చు స ◆ మిత్రుఁడు రక్షితుఁడు
తల్లిఁ బ్రసేవ్య ◆ దాత స్వరాజ
మహితమహామాయుతుఁడు, శ్రీ ◆ మహాప్రస్థానం
నను మజారఁ పమ్మఁ ◆ హారిసుప్ర
భావకలిసుంకు, గునగి ◆ సాంగెద
యవనిజనులకు నన్నియు ◆ దైనవారఁడు!
ఉ. కోరిలియొయమ్ము మాగుత్తయ ◆ ఇంతిరపరిపుఁడై యుపాసి
ఖ్యాతిపయోనిధి గగనఁ ◆ గగ్గెను, నూటుఁ దెయయ్యోఁగర్ణఁడా
శీఘచరితుఁడై నృపతి ◆ సేవితుఁ డయ్యెఁ; దలంచి చూడఁగా
నాలత రాజభక్తులకు ◆ నంబగరంగియభీష్ట ముండునే!
సీ. శ్రీమద్వసుంధరా ◆ స్థిరజనోన్నతిఁ గూర్చు
పరిణతిప్రభావశక్తి ◆ రాజభక్తి
ధర్మార్థకామము ◆ లాచయంబు లొసంగు
రమణీయలలితశక్తి ◆ రాజభక్తి
సంతతసన్మార్గ ◆ సగణిఁ బరిబోధించు
పాలించదాగమసూక్తి ◆ రాజభ

అనవద్యభువనయా • త్రాణనందనము ఘటించు
రమ్యసౌఖ్యాయుక్తి • రాజభక్తి
సకలభూమండలీకని బరి • కాంతలైన
తేజమిదు సద్భూతిర్వ్యక్తి • రాజభక్తి
సకలజనుల కనంటే సౌ • ఖ్యంబునిచ్చు
రాజితామృతభుక్తి కీర్తి • రాజభక్తి.

క. వేదశాస్త్రముఁ బఠించుము
వేదంబుల సారస్ఫూర్తి • విమల పవిత్రం
బాదర్శంబుగఁ జేసి ?
పేర్కొనుము రాజభక్తి • విశుద్ధిగ సద్గతిన్

సీ. తుదమొదలెఱుఁగక • తోఁచునన్నియుఁ బ్రాసి,
సూత్రగ్రంథమును నింప • పనసు గాదు
అస్వభావంబులో • నాఖ్యాయికలఁ గూర్చి
కొత్తపద్యము లల్లఁ • గోరఁగా లేను
కల్లవార్తలతోడఁ • గాగితంబుల నింపి
సుఖము లేమె మెచ్చుకో • సుఖుల లేను
కలుగు లేదనుకొనక • గలిగించి పాంశకం
గ్రంథాలఁ గలగింపఁ • గాంక్ష లేదు
అచటను రాసనుఁడగు బ్రిహస్త్ర, • యపరవిష్ణుఁ,
పత్రిలోచనుఁడగు హరుఁ • దైనవ్యాస
మూర్తి భావించి స్వాంతము • సుస్థిరము చేసి
కడఁగుచుంటిమి సత్యావా • గ్రిచనకొఱకు.

సీ. ఇది మంచి ఇది చెడ్డ • దిది యధర్మంబిది
ధర్మంబని విశదము • తాత్రిత సేక

అది తప్పుఁ జేసిన ♦ నీతిజ్ఞ యగునని
నిల్చి శాసించెడి ♦ నేత లేక
దుష్కృతు లొనరించు ♦ దుష్టులఁ గనిపెట్టి
తగురీతి దండించు ♦ ధాత లేక
అది వారి దిది వీరి ♦ దని స్వార్థపరవృత్తుల
నియమింపఁజాలు ♦ నేత లేక
యల్లకల్లోలమై విప ♦ దంధకార
మందుఁ బడి రాజ్యశ్రీ ♦ యామడఁగి
ప్రతిభ చెడి రవిలేనట్టి ♦ పగటికరణిఁ
దొల్లి యొకరూపమగు జగంబు ♦ గల్లడిల్లె.

క. ఆకాలంబునఁ బ్రజ లె
ట్లాకులపడుచుండిరో య ♦ థార్థ మెఱుఁగ ని
ర్వ్యాకులచిత్తంబున నా
లోకించినఁ దెలియు నెంత ♦ లోనిది మనకున్.

ఉ. ఉన్నదిలేనియట్లెఱుఁగ ♦ నోపెడు తెల్వియు, లేని దున్నయ
ట్లెన్నఁగఁజాలు నెమ్మనము, స ♦ హించిన మానసదివ్యశక్తియున్
విన్నది కన్నయట్లుగ స ♦ విస్తరభంగి సహేతుకంబుగాఁ
జెన్నసలార భావనము ♦ చేయుట కష్టముగాఁగఁదోఁచునే.

ఆ. రామ! రామ! యేమి వ్రాయఁగ నేర్తు మా
నాఁటిభూమిప్రజల ♦ పాటులెల్ల
పెద్దమీను వచ్చి ♦ చిల్లమీనును బట్టి
పొట్టఁ బెట్టుకొన్న ♦ యట్టులుండె.

సీ. తలఁకొంచుచుండి రం ♦ దఱో హింసకార్యతతులు,
ధాటీపవిత్రంబు ♦ దద్దరిల్ల

దండించుచుండి రెం ♦ దజో హేమకశ్యపుల్,
సాధుసంతానంబు ♦ బాధనొంద
చెరఁబట్టుచుండి రెం ♦ దజో రావణాసురుల్,
కోమలాంగులు ♦ గోలుగోలుఁగ
తెరలించుచుండి రెం ♦ దజో నరకాసురుల్,
విబుధసంఘంబులు ♦ వెతలఁగుంద
దుష్టచక్రంబు నొంచు ♦ నాథుండు లేఁడె
దీనజనముల రక్షించు ♦ దిక్కు లేదె
భూమిభారం బడంచు ♦ విభుండు లేఁడె
యనుచు జగమెల్ల భీతి నల్లాడుచుండె.

సీ. బలవంతముగ నొకరి ♦ పరకాంతఁ జెరబట్టు
వారి మేనులు కాల్చు ♦ వారు లేరు
ధనవంతు తలఁగొట్టి ♦ ధనమెల్లఁ దరలించు
వారి బంధించెడు ♦ వారు లేరు
పగఁబూని యొరులకొం ♦ పలకు నిప్పులువెట్టు,
వారిచేతులఁ జెండు ♦ వారు లేరు
నరులేయి నిండ్లలోఁ ♦ బడి భాగ్యాలొంగిలించు,
వారితలల్ గొట్టు ♦ వారు లేరు
జారచోరుల, లభాగ్యుల ♦ జ్ఞానుల, లనద
లవినయుల, లధర్మమార్గవి ♦ హారుల, లల్పు
లపరిమోజకుల, లపిరియుల ♦ లసురమూర్తు
లౌరి ప్రజలెల్ల శాసించు ♦ వారు లేక.

సీ. సంపదగలవన్న ♦ సంతోషమున్నదే,
కొట్టిచోరులు దోఁచు ♦ కొనుచునుండ

నాలుబిడ్డలు గల ♦ రనుతృప్తి యున్నదే,
పట్టి జారులు భంగ ♦ పఱచుచుండఁ
బండించుకొంటిమన్ ♦ బరితోషమున్నదే
తెగ్గించి ముష్కరులు తి ♦ ల్లించుచుండఁ
బొలములు గలవన్న ♦ నిలుకడయున్నదే,
మించి దుర్మదు లాక్రి ♦ మించుచుండ
నన్న మున్నది యని తృప్తి ♦ యున్నదా కొఱ-
పొగరుఁబో తెవ్వఁడో తిని ♦ పోవుచుండ
లేదనెమ్మది; సంతుష్టి ♦ లేదు; సుఖము
లేదు; గతిలేదు; శరణంబు ♦ లేదులేదు.

చ. అనయము హెచ్చె; ధర్మ మను ♦ గంటెను; వర్తక మంతరించె, దు
ర్జనత విశేష మయ్యె; స్వవ ♦ సాయము చచ్చె; నధర్మమార్గవ
ర్తనములు వృద్ధిఁ బొందెను; మ ♦ తంబులు మాసె; గుణంబు గూలెఁ, బీ
డన మతిరేక మయ్యెను; గ ♦ డంకలు వోయె మహీజనాళికిన్.

సీ. కామంబునకు యథే ♦ చ్ఛామార్గ మొనఁగూడె,
క్రోధంబునకుఁ బట్టు ♦ గొమ్మలబ్బె
లోభంబునకు భృత్య ♦ లోకంబు చేఁజిక్కె,
మోహమ్మునకు జయ ♦ మ్మలు ఘటిల్లె
మదమున కధిక స ♦ న్మానంబు సమకూరె,
మత్సరంబునకు సా ♦ మ్రాజ్య మొదవె
దుర్గుణంబులకును; ♦ దోలునోము ఫలియించె
దుర్ణయంబుల కున్న ♦ తులు లభించె
ధర్మమే లేదు; కలదేని ♦ ధర్మహతము;
సాధులే లేరు కలరేని ♦ సాధుహతులు;

కటకటా! మంగలములోని ♦ కందిరీఁగ
బోలె జగ మంతయును వేఁగ ♦ పోవుచుండె.

కం. తగవులు, వల్లరు, లంచము,
లగబా, ట్లారషలు, తిట్లు ♦ లాడిక, ఖులిఫ్తుల్,
జగడంబులు, హత్యలునై
జగము పరిభ్రాంత మగుచు ♦ నసిచెడిపోయెన్.

సీ. సంఘంబునున్నీతి ♦ సమయించుటకుఁ గాదు,
చోట్ల గ్రామముల దోఁ ♦ చుటకుఁ గాని
ప్రాబల్య మబలలఁ ♦ బాలించుటకుఁ గాదు,
సిద్ధాంతములఁ గలం ♦ చుటకుఁ గాని
ఖడ్గంబు దుష్టుల ♦ ఖండించుటకుఁ గాదు,
పొడిచి కన్నములు త్రి ♦ వ్వుటకుఁ గాని
ప్రాభవం బనదలఁ ♦ బాలించుటకుఁ గాదు,
చుఱుచుఱు ప్రజలఁగా ♦ ల్చుటకుఁగాని,
అకట! యీనాఁటిప్రజలయం ♦ దడరియున్న
శక్తు లన్నియు దుష్క్రియా ♦ చరణమునకె
పాలుపడుచుండ దీమల ♦ ప్రాణములకు
గడియ కొక్కొక్క కష్టంబు ♦ గలుగుచుండె.

చ. బలమున విక్రమంబునను ♦ బాపపథోన్ముఖవర్తనంబునన్
జలమున నొక్కనిం గెలువఁ ♦ జాలినవాఁడు మఱొక్కఁడుంట దు
ర్బలబలభేదభావములఁ ♦ బాల్పడి పోరెద రంతెగాని యీ
యిలపయి నొక్కఁడేని సుఖి ♦ యించుటలే దదియేమి పాపమో.

చ. కఱవులచేత, దుర్జనని ♦ కాయముచేతఁ, బరస్పరంబు ము
ష్కరులయిపోరుదుర్మదులఁ ♦ ఘూర్ణణచేత భయంబునొంది ది

క్కరి దరిలేనియాపదలఁ ♦ గ్రాఁగుచు దూఁగుచుఁ నొక్కరీతిగా
హరి! హరి! యప్పు డట్టుడికి ♦ నట్లుడికెన్ బ్రజయెల్ల నెల్లెడన్.

శా. ఆరీతిం జనులెల్లఁ దల్లడిల న ♦ న్యాయంబు వర్ధిల్లుటన్
దౌరాత్మ్యంబుఁదొలంచి తోడిప్రజకా ♦ ధారంబుఁగల్పింపఁగా
ధీరస్వాంతుఁ డొకండుగావలయుఁ గా ♦ దే నాయకుండంచు నూ
రూరన్ జర్చలు సేయఁ జొచ్చిరిజనా ♦ హాయంబుఁ గావించుచున్.

చ. పదుగురు చేరి యొక్కరుని ♦ బాలకుఁగా గొని యూరనూర దు
ర్మ్మదుల నడంచి సాధుజన ♦ మండలిఁ దన్పుచునుండ నాతనిం
గుదు రొనరించి భక్తిమెయిఁ ♦ గొల్చుచు నాతనిశాసనంబు నె
మ్మదిఁ దలఁదాల్చుచుండుటకు ♦ మేకొనుచుండిరి కొన్నినాళ్లొగిన్.

క. అంతటితో నేమగుఁ గ
ల్పాంతజ్వలనంబు నార్పఁ ♦ జాలునె సమిధల్
సంతప్తములై కీలా
సంతానంబునకుఁ దోడొ ♦ సఁగుఁగాకవియున్

క. ఆపాలకు లధికారము
ప్రాపునకు మదించి ధర్మ ♦ పద్ధతిఁ బ్రజలం
గాపాడనేరక యధే
చ్ఛాపరతంత్రులయి తిరుగ ♦ సాగిరి పెలుచన్.

చ. తనతనకాసఁగొల్పినల ♦ తాలలితాంగుల వాహనంబులన్,
ధనముల, మానికంబుల ను ♦ దారమతిం గొనితెచ్చి యిచ్చునా
తనిఁదమ వానిగా మనిచి ♦ తక్కినవారల దండనార్హులం
చును నలయించుచుండి రవి ♦ శుద్ధచరిత్రులై క్రమంబుగన్.

చ. తనుదావచ్చినస్వాధికారములచే ♦ తం బొంగి మత్తిల్లి దు
ర్జనతం బూని చరించువారిఁ గనియా ♦ శంజెంది యాస్థాన మొ

య్యనఁ జెందదగు మాక, మాక, యని పో ♦ రాడంగఁ దొల్లిఁటిమిం
చినకల్లోలము పుట్టి భూపతులకుం ♦ జేకూర్చెఁ గష్టంబులన్.

క. ఒకరొకరుగ, నొకసంఘము
నొకసంఘముగాఁగ, యుద్ధ ♦ మొనరించఁగ నూ
టిక రక్తనదులె కాని
[illegible]ము జయము చేరదొకఁడు ♦ [illegible]టికి నైనన్.

ఆ. [illegible]నిఁ జంపి యొకఁడు ♦ పున్నెమహింపఁ
పతినిఁ జంపి మఱొకఁ ♦ డగిమాదించు;
కొఱిడిఁ దన్ను వాని ♦ తలఁదన్ను వాఁడునౌ
[illegible]న్న యార్యసూక్తి ♦ సార్థకముగ.

మ. [illegible]గమ్మెల్లన్ రణరంగస్థాయియెసఁగె వే ♦ శస్త్రంబుల్ శస్త్రశానంబులై
[illegible]రంబుల్ గహానంబులై చెడెమెను ♦ స్మశ్రాకృతుల్ దాల్చి దు
[illegible]ణంబుల్ చలరేఁగి యుబ్బుచు యథే ♦ చ్ఛావృత్తి సన్మార్గ దూ
[illegible]లై తాండవమాడుచుండిరి జగ ♦ ద్రంగంబు భంగించుచున్.

[illegible] [illegible]కల్లోలము [illegible]ండి
[illegible]శోకము తల్లడము నొందెఁ ♦ లోగఁగఁబ్రజల
న్యాకులమతులై శరణము
నాకాంక్షించి పరమేశుఁ ♦ బ్రార్థింపిరొగిన్.

మ. [illegible]రతిన్ సృష్టియు, బాలనంబును వినా ♦ శంబున్ద్రిభంగింబొన
[illegible] నీవేగద కర్త వాధ్యుఁడవు గే ♦ వా! యార్తులన్, దీనులన్,
[illegible]ములు, నిస్సహాయుల, విపద్వి ♦ భ్రాంతులన్ మమ్ముఁ బో
[illegible] వే దయఁజూడవే యనద్యలం ♦ బాలింపవే యీశ్వరా!

[illegible] [illegible]సాపముపండె, సాధుజనముల్ ది ♦ క్కేడియున్నారు; రా
[illegible]న దుష్టమృముల్ పరిలిగు ♦ ద్వారాపకారక్రియల్

గావింపన్ వెనుదీయకుండెని, మహా ♦ కాలావతారుండవై
రావే! రక్షణశిక్షణంబులను వి ♦ ర్పం బెద్ద నిర్మింపవే!

మ. గరముల్ గొంపలఁ గాల్చువారలు కసత్ ♦ ఖడ్గాదిశస్త్రాస్త్రముల్
పరదారాభిరతుల్ పరస్వహారిణ ♦ పాపిష్ఠుల్ పరపీడితప్రసం
హరణు ల్మున్నగునాలతాయులు యశే ♦ చ్ఛాయుత్తులై సాహసో
ద్ధురులై యుండిరి విశ్వరక్షక! జగ ద్ద్రోహంబు వారింపవే!

చ. బలమును విక్రమంబును బ్రి ♦ భావము సర్వసమత్వమున్ దయా
కలనముఁ గల్గు సాధ్యాంశు ఱ ♦ గంబు ధరించుటలేక యెగ్గడన్
దలతలపెట్టసంబును న ♦ ధర్మపథావరణంబుఁ గల్గి వి
చ్చలవిడ రేఁగుచుండి రత ♦ సాహసులై ఖలులై మహీజనుల్.

సీ. చోరులు, జారులు, ♦ జూదరుల్ మద్యాసే
వనులును, దుర్మార్గ ♦ వర్తనులును,
నన్నృతవాదులు, న్యాస ♦ హారులు, పర్యాక్రి
మాచారపరులు, ల ♦ న్యాయపరులు,
శఠులు, నాస్తికులు, హిం ♦ సాపరు, లార్యవి
ద్వేషులు, సత్క్రియా ♦ దూషకులును,
పరుషభాషణులు, ము ♦ ష్కరులు, దుర్మతు, లహం
కారు, లున్మత్తులు, ♦ మారకులును,
స్వార్థపరతంత్రులై చూసి ♦ జగము నెల్ల
కలఁచుచున్నారు దీనులు ♦ నిలువనీడ
లేదు చేరుటకును దిక్కు ♦ లేదు, వేగ
రావె! రక్షింపవే! మహా ♦ దేవ! దేవ!

సీ. కరుణారసముఁ జిల్కు ♦ కడకంటిచూపుతో
దీనులఁ బాలించు ♦ దిక్కు నీవ

జగతికిభద్రంబు ♦ సమకూర్చి సమబుద్ధిఁ
బరిపాలనము సేయు ♦ ప్రభుఁడవీవ
లోకకంటకుల నా ♦ లోకించి తగురీతి,
శాసింపఁజాలుఁశి ♦ క్షకుఁడవీవ
ఆర్తులౌ భక్తుల ♦ యభిమతార్థంబుల,
దయచేసిప్రోచెడి ♦ దాతవీవ
శిష్టజనరక్షణము, దుష్ట ♦ శిక్షణంబు
నెరపి భూభారమడఁగింప ♦ ధరణి నవత
రించు సాధ్యుఁడవీవ హ ♦ రీ ! మహాత్మ!
అగతికుల మమ్ముఁ గాపాడు ♦ మయ్యదేవ!

మ. అనియీరీతి విపత్పయోధిఁబడి హా ♦ హాకారముల్ సేయుచున్
ఘనభక్తిన్ ధరణీజనంబులు జగ ♦ త్కర్తన్, జగన్నాథుఁ, బా
వను, నీశుం, బ్రణతార్తిసంహరణునిన్, ♦ వందారుమందారు, వి
శ్వనిదానుం, బరముం, బ్రభావమహితుం ♦ బ్రార్థించి రొక్కుమ్మడిన్.

సీ. దుష్టశిక్షణమును ♦ శిష్టరక్షణమును,
నొకచేతనే చేయు ♦ చుండువాఁడు
ఖలులదుర్మార్గంబు ♦ ఘనులసన్మార్గంబు,
నొకకంటనే చూచు ♦ చుండువాఁడు
నాస్తికులదురుక్తి ♦ యాస్తికులనతోక్తి,
యొకచెవినే విను ♦ చుండువాఁడు
నిరుపేదబిడ్డల ♦ నరపాలసూనుల,
నొకరీతినే పెంచు ♦ చుండువాఁడు
రాతిలోఁ గప్పకును చెట్లఁ ♦ గ్రోఁతులకును
నొక్కగతిభుక్తి నొనఁగూర్చు ♦ చుండువాఁడు

సర్వసమవర్తి దేవతా ♦ చక్రవర్తి
యపుడు వారలయెదుటఁ బ్ర ♦ త్యక్షమయ్యె.

సీ. నిప్పచ్చరంబున ♦ నెగులొందు పేదకుఁ,
బెన్నిధి యెదుటఁ గా ♦ న్పించినట్లు
నట్టేటఁబడిమున్గి ♦ కొట్టాడునార్తుని,
చేతికిఁ గూలంబు ♦ చిక్కినట్లు
అంధకారమున న ♦ ల్లాడుజాత్యంధున,
కాకస్మికముగ ♦ జూపైనయట్లు
కడుపుమండంగ నా ♦ కలిగొన్నవానికి
నిష్టాన్నములులభి ♦ యించినట్లు
అఖిలభూతదయాపరుఁ ♦ డైనవిభుఁడు
కట్టెదుట నొక్కసారి ♦ సాక్షాత్కరింప
నామహాజనమండల ♦ మద్భుతప్ర
మోదరసమగ్నమై తేలి ♦ పోవుచుండె.

సీ. చాతకాళికిఁ బిపా ♦ సానుస్ఫూర్తి తీరదే,
కమనీయమేఘోద ♦ కంబువలన
కుముదావళికిని సం ♦ కోచంబుతీరదే,
లలితేందుచంద్రికా ♦ విలసనమున
కుజషండమునకు నా ♦ కులపాటు దీరదే,
మహితవసంతస ♦ మాగమమున
కోకసంతతికి వ్యా ♦ కులపాటుతీరదే,
తరుణప్రభాకరో ♦ దయమువలన
ఘనుఁడనంతలసత్ప్రభా ♦ కరుఁడు విధుఁడు,
కాలరూపుఁడు సర్వజ ♦ గత్స్వరూపుఁ

డైనదేవుఁడె ప్రత్యక్షు ♦ డైనయపుడు
దీనజనులయభీష్టముల్ ♦ తీరకున్నె?

శా. ఆయానందరసాతిరేకమున నా ♦ హ్లాదంబు దీపింప ని
త్యా, యానందమయాయ, విశ్వపతయే ♦ ధర్మస్వరూపాయ వే
ద్యాయ గోవిద్యాయ సన్నమోస్తు తేయనుచు సా ♦ ష్టాంగంబు లర్పించి భ
క్త్యాయత్తాత్మకు లప్పుడా జనులు లో ♦ కారాధ్యుఁ బ్రార్థింపఁగన్.

శా. ఆర్తత్రాణపరాయణుం డఖిలలో ♦ కాధీశుఁ డుద్యత్కృపా
సక్తిన్ దక్షిణ, హస్త మెత్తి వినుఁడో ♦ భూమీజనుల్! విస్ఫుర
త్కీర్తిన్ సాత్త్వికమూర్తి సర్వసమవ ♦ ర్తిన్ భర్తగాఁ గూర్చి మీ
యార్తిం దీర్చెద నోడకుండుఁడనిస ♦ ద్యస్సిద్ధసంకల్పుఁడై.

మ. అనహంకారుఁడప నీతికోవిదుఁడు శౌ ♦ ర్యౌదార్యవీర్యోన్నతుం
డనసూయాపరుఁ డార్యధర్మనిరతుం ♦ డార్తార్తినిర్వాపణుం
డనుకంపామతి, సాత్త్వికాకృతి యమే ♦ యప్రాభవోపేతుఁడౌ
ఘనతేజోనిలయున్ సృజించెను జగ ♦ త్కల్యాణసంసిద్ధికిన్.

క. ఆరీతిన్ సృజియించి కృ
పాకరుఁ డయ్యీశ్వరుండు ♦ ప్రజలం గనుచున్
మీరా జీతండే మీ
యారాటముఁ దీర్చునని క ♦ టాక్షింపఁగన్.

గీ. రాజుఁ గని పొంగు నాజల ♦ రాశి పోలి
రాజుఁ గని పొంగెనా ♦ జనరాజి యపుడు
ఘనతరానందరసతరం ♦ గములతోడ
విజయఘోషంబు లెల్లెడ ♦ విస్తరిల్లె.

క. మాకోరికలు ఫలించెను;
మాకన్నులు చల్లనయ్యె ♦ మాకాదతిరన్

మాకార్యము సిద్ధించెను
లోకావన మయ్యె సత్య ♦ లోకాధీశా!

క. అని యిటు లేకగ్రీవం
బున నానందంబు పొంగి ♦ పొరలఁ బలుసభన్
జనులు జయధ్వనులఁ బ్రీతి
ధ్వనితంబుగఁ జేసిరఖిల ♦ ధరణీతలమున్.

క. ఆకలకల మడఁగించి క్ర
పాకళితుం డీశ్వరుఁడు ♦ వారిం గని యీ
భూకాంతుఁడు మనునామము
చేకొని పాలింపఁగలఁడు ♦ క్షితితల మెల్లన్

చ. అనిమను సార్వభౌమునిఁ గ ♦ టాక్షములన్ దిలకించి పల్కె! నీ
వనితరధీశితాగదుఁడ ♦ వై సమదృష్టిని ధర్మమార్గ
ర్తనమున, సాధుభావమున ♦ ధారుణిఁ బాలనసేయు మస్త శా
సనమున దుష్టశిక్షణము ♦ సల్పుము నిల్పుము ధర్మ మెల్లెడన్.

సీ. ధర్మంబు నిలుపుము ♦ తఱచి వేచి శత్రుల
నడఁగింపు, మనదల ♦ మఱవి వినుము,
బలములఁ గూర్పుము; ♦ వ్యసనంబు లెడలింపు
మవినీతుల నడంపు; ♦ మవని గొనుము
సైనికుల్, పరిజనులను ♦ సచివు లేకభావ
మందునట్లుగఁ జూడు ♦ మర్థధర్మ
కామమోక్షంబుల ♦ గాంచుము; విషయాస
క్తుండవు గాకుము ♦ గురుపురోహి
తాదుల, నమాత్యభృత్యుల ♦ నాదరింపు;
మవనిజనముల నీబిడ్డ ♦ లట్లు చూడు

మర్థదండంబు గొనుము, మ ♦ హాపరాధుఁ
డైన సుతుఁడైనదండింపు ♦ మనఘచరిత!

చ. ప్రతినిధియుం;బ్రధానుఁడును ♦ పండితుఁడున్,సచివుండుమంత్రియుఁ
మఱియుఁ తుడౌనమాత్యుఁడు,సు♦మంత్రుఁడు,ధీనిధి ప్రాడ్వివాకుఁ
బతులకు నెందునుం బ్రకృతి ♦ వర్గము కావున నట్టివార లా
యతమతులున్, సధర్మ్యులుగ ♦ నారసి చేకొనఁబోలు ఁనికిన్.

గీ. రాజు లేని ప్రజ వి ♦ రాజిల్లనోపదు
రాజు ప్రజలు లేక ♦ తేజరిలఁడు
కాన, స్వామిభక్తి ♦ ఘనతరం బగునట్లు
నృపతి ప్రజల నాద ♦ రింపవలయు.

గీ. మించుశక్తిత్రయంబు సా ♦ ధించి చతుర
పాయములమర్మములెఱింగి ♦ పంచకరణ
మును నిరోధించి షాడ్గుణ్య ♦ మును నెఱింగి
కొనుచు సప్తాంగములఁ గాచి ♦ కొనఁగవలయు.

క. తానుగ నవమానించుట
దానము సేయమియుఁ బ్రబల ♦ దండము, కపటం
బైనగతి; పలుకుప్రల్లద
మూనుటయును దోసఁగు దెచ్చు ♦ నుర్వీశునకున్.

క. అని యుపదేశించి కన
ద్ఘనతేజుం డీశ్వరుండు ♦ కరుణామయుఁ డ
ల్లన నంతర్ధానుం డై
చనియె జగద్రంగ మెడలి ♦ సత్యపథమునన్.

క. అంతట జను లమ్మనుభూ
కాంతుం గని భక్తి వినయ ♦ గౌరవముల న

త్యంతముఁ బార్థించిరి సు
స్వాతంబున సార్వభౌమ ♦ పదముం గొనఁగన్.

గీ. ధరణిజను లసత్య ♦ నిరతులై యుండుట
రాష్ట్రజనులయఘము ♦ రాజుదగుట
తలఁచి మనువిభుండు ♦ తలఁకి మహీరాజ్య
పాలనమున కిష్ట ♦ పడక యుండె.

క. జను లప్పుడు సంభ్రములై
మనువుం గని సార్వభౌమ! ♦ మము దయతోడం
గని పాలింపుము బిడ్డలఁ
దనుపక జనకుండు విడువ ♦ ధర్మం బగునే.

క. ధరణీశ! విపజ్జలధిం
దరి గానఁగ లేనిమమ్ము ♦ దయఁ గన, నిన్నున్
దరణికి బ్రియఁ జూపి చనె నీ
శ్వరుఁ డాతనిపనుపు సేయ ♦ వలవదె నీకున్.

గీ. "లోకములు, లోకధర్మంబు ♦ లును నృపాల!
రాజమూలములే; రాజవి ♦ రహితమైన
పుడమిజనులకు నింకేన ♦ మడువులోని
జలచరంబులు వడుపాటు ♦ సంభవిల్లు.

క. తరణి శశాంకుల తేజ
స్స్ఫురణము లేకున్న యట్లు ♦ భూజనములు ని
ర్భరదురితతఁ జేష్టుదురు
నరపాలకవిహితపాల ♦ నము లేకున్నన్.

క. తనధన మిది యని యూఅడి
మనఁ; బరిణయమాదియైన ♦ మహితోత్సవముల్

కొనియాడ నెవ్వరికి వ
చ్చునె? జనపాలుండు లేని ♦ చో నిర్భయతన్?
గీ. విభుఁడు లేకున్న జనములు ♦ సభయహృదయు
లగుచు హాహానినాదంబు ♦ లడరఁ దల్ల
డిల్లుదురు; రాజు లేమియు ♦ యెల్లవారు
లేమి; కల్మియు కల్మి; ని ♦ శ్లేషహృదయ!
క. యోగములును భోగములును
ద్యాగములును, బహువిధముల ♦ ధర్మములు మహా
భాగా! నరపతిరక్షా
యోగంబునఁ జెల్లుఁ బ్రజకు ♦ నుల్లాసమునన్
క. రాజునకుఁ బ్రజ శరీరము
రాజు ప్రజకు నాత్మ గాన ♦ రాజుం బ్రజయున్
రాజోత్తమ! యన్యోన్యవి
రాజితులై యుండవలయు ♦ రక్షార్చనలన్.,,
గీ. ఈశ్వరోద్దేశమును నిర్వ ♦ హింపుమయ్య!
నియతితోడ స్వధర్మంబు ♦ నెఱపుమయ్య!
ప్రజల బిడ్డలఁబోలెఁ గా ♦ పాడుమయ్య!
విశ్వమూర్ధ్వహావిఖ్యాతి ♦ వెలయుమయ్య!
గీ. హేమగోగణములు ♦ నేఁడు దియవపాలు
ధాన్యలక్ష్ములుఁ బొంగను ♦ ప్రసన్నభాగ
మున్నటుఁ బాఁగ ♦ నంది రాజ్యాంగంబు
నిలిపి పాలించఁగ ♦ జాలు ప్రభువయ్య!
గీ. జగతిఁ గల్గిన నెల్ల ♦ శస్త్రజీవుల నీకు
చేపికొనుచు దుష్ట ♦ శిక్షణంబు

శిష్టరక్షణంబు ♦ సేయుదు రాజధ
ర్మంబు నిలిపి ప్రజల ♦ మనుపుమయ్య!

క. మనుజాధీశ్వర! యీనీ
జనముల ధర్మంబునందు ♦ షడ్భాగంబున్
గొని బలతేజస్స్ఫూర్తిం
గని సురలమహేంద్రుఁడట్లు ♦ కావుముకూర్మిన్.

సీ. అనిప్రజలెల్ల ని ♦ ట్లర్థింప మనుధర
ణీశ్వరుం డంగుల ♦ కియ్యకొనుచు
నోమహీజనులార! ♦ మీరొసఁగు డిమ్మహీ,
భారంబువహియించి ♦ భద్రగతులఁ
బరిపాలనము చేసి ♦ పరమేశ్వరునియాజ్ఞ,
ననుసరించెద నని ♦ యభయమొసఁగ
నెనలేనిసంతోష ♦ మున నంగప్రజలెల్ల,
జయజయారావదిగ్ఘో ♦ షములతోడ.

గీ. భక్తితోడ ననం[illegible] ♦ గానములతోడ
మంగళాశాసనములతో ♦ మనుక్ష్మాపాలు
నవ్యమణిమయసింహాస ♦ నమున నునిచి
వేడ్కఁ బట్టాభి[illegible] ♦ [illegible]రంత.

సీ. సకలభూమీజన ♦ [illegible] విలసిల్లె
[illegible] ♦ వర్ధనయ్యె
సకలసస్య[illegible] ♦ [illegible]గుచుండె
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

సకలసౌఖ్యంబులు ♦ సంకల్పితము లయ్యె
సకలేప్సితంబులు ♦ సఫల మయ్యె
సకలలోకాభినంద్యప్ర ♦ శస్తకీర్తి
సకలకల్యాణగుణసుప ♦ న్నమూర్తి.
సకలసమవర్తయమ్మను ♦ చక్రవర్తి
సకలభూపాప్రజలలర రా ♦ జ్యంబు సేయ.

చ. ప్రియజనకుండుఁ,దల్లియును, ♦ విశ్వవిభుండు గురుండు దేవుఁ,
దయయును బ్రేమమున్నతియు ♦ దాంతియు శాంతియుఁగల్గిలో
నయగతిరక్ష సేయుచుజ ♦ నంబులఁబోచుప్రభుండుకల్గుటన్
భయములుతీరె నీధరణి ♦ భారముతీరెనుజేరె సౌఖ్యముల్.

గీ. కరము కరముఁ గొనక ♦ కడుఁగృపామతితో డ
నేల నేల సాధు ♦ శీలమునను
ప్రజలు ప్రజలుబోలెఁ ♦ బ్రభుభక్తి యుతులైరి
రాజు రాజుపోలెఁ ♦ దేజరిల్లె.

Part. 2.

# HARAVALI

OSMANIA UNIVERSITY
COLLEGE LIBRARY.

By

Venkataparwateeswar kavulu.

# హారావళి.

( రెండవసంపుటము )

ఇది

వేంకటపార్వతీశ్వరకవులచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు.

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

నిడదవోలు.

౧౯౧౪.

దీనివెల 0—4—0 పోస్టేజిగాక.

# ఉపోద్ఘాతము.

వివిధవిషయములంగూర్చి వ్రాయఁబడిన యిట్టిపద్యమాలికలు గలగ్రంథములు మన గ్రాంథికభాషయందంతగా లేవు. అంతగా నననేల — లేవనియే చెప్పవచ్చును. ఇట్టిగ్రంథము లింగ్లీషుభాషయందు విశేషముగ నున్నట్లు వినియుంటిమి. అనేకకారణములచేఁ జాలకాలమునుండి నసిచెడియున్న మనమాతృభాష పరమేశ్వరానుగ్రహమున మరలఁ దలయెత్తుకొని తిరుగజూచుచున్న యిక్కాలమున నిట్టినూతనమార్గములను జూపుగ్రంథము లావశ్యములై యుండు నను నుద్దేశముతోడనే మేమప్పుడప్పుడు రచియించిన పద్యమాలికల నన్నిటిని సేకరించి "హారావళి" యను నామముతో నిట్లొకసంపుటముగాఁ బ్రకటించితిమి. పాఠకులు, పండితులు, కవులు మొదలగుభాషాభిమానులయనుమోదమునుబట్టి మేమింకను నిట్టిసంపుటముల మఱికొన్నింటిని వెలువఱింపఁదలఁచి యున్నారము. ఇది రెండవభాగము.

ఇట్లు భాషాసేవకులు

వేంకటపార్వతీశ్వరకవులు.

శ్రీరామచంద్ర.

# హారావళి.

---

## ద్వితీయభాగము.

---

### అష్టగగీతము.

ఎంచఁగా నానిశ్శబ్దసంగ్రహ ◆ ప్రధానము
వేఱువేఱుహారంబుల ◆ వెలయునిది
విమల పదములనాత్మస్థా ◆ విందుచుండుము
మనిశమును మాకుఁదోఁచునఁట ◆ మాతురంబౌ
మహా నైయొప్పు రుద్రాక్ష ◆ మాలికన్నఁ
జేరుఁగాంచిన ముత్యాల ◆ పేరుకన్నఁ
గ్రొప్పుమీఱెడు రతనాల ◆ కోవకన్న
నెందు నతిరమాలిక ◆ యే ఘనంబు.
దైవదత్తంబులైనవే ◆ దంబులకును
ధర్మవిహితంబులైన శా ◆ స్త్రంబులకును

న్యాయసుపంబులా ఘ్రా ◆ ణంబులకును
మూలమగునది యక్షర ◆ మూలగాదె
అఖిలమైన జగద్వ్యా ◆ పారమునకు
సకలమైన ప్రపంచ వి ◆ జ్ఞానమునకు
వివిధమైన మనోభావ ◆ విసరమునకు
నిరత మాధారమైన ద ◆ క్షరము కాదె?
ఒక్కటై యొక్కరూపు రాం ◆ డొంటిఁగలసి
వేఱువోలిక నందుచు ◆ వివిధగతుల
వలన వివిధాకృతులఁదాల్చి ◆ వరలుచుండు
నట్టి యక్షర తత్త్వంబు ◆ సరయ వశమె?
ధరణిలో నామరూపభే ◆ దంబులైన
సకలజీవ భావంబులు ◆ సకలలోక
గతులు, సకలేప్సితార్థ సం ◆ తతులుఁ దుదకు
నక్షరమునందె సంక్రాంత ◆ మగును గాదె?
నిత్యమై, నిర్మలంబయి ◆ నిశ్చలమయి
నిఖిలమున కాదియై వర్ణ ◆ నీయమైన
ప్రణవమోంకార రూపశ ◆ బ్దంబుగూడ
మఱిమఱింజూడ నక్షర ◆ మయమె కాదె?
ప్రకృతి నన్యోన్యవస్తు సం ◆ పర్కకలన
నాకృతి గుణంబులను భేద ◆ మైనయట్లు

శ్రీలసన్నోర్ణ్యస్వపర్ణన ♦ మేత్రీశమున
నర్థఫలసిద్ధులకు భేద ♦ మగుచునుండు.
ప్రకృతి రూపంబుఁగని పర ♦ బ్రహ్మమూర్తి
యఖిల భావంబులకును దా ♦ నైనయట్లు
గ్రంథ రూపంబుఁగాంచి య ♦ క్షరచయంబు
నఖిలభావంబులకును దా ♦ నగుచునుండు.
ఆకసమునుండి పుట్టిన ♦ యట్టి శబ్ద
మాకసమువోలె నీరూప ♦ మగుచునుండు
నక్షరంబునఁబుట్టిన ♦ యట్టి శబ్ద
మక్షరాకృతితో నిత్య ♦ మలరుచుండు.
ధారుణి, నదీప్రవాహప్రాప్తి ♦ సారవంత
మర్థవంతము, ఫలవంత ♦ మైనయట్లు
భావమక్షరసంస్ఫూర్తి ♦ వలన సార
వంత, మర్థవంతము, ఫల ♦ వంతమగును.
వికలితనదీతరంగ మా ♦ లికలలోనఁ
బ్రకటితాక్షర రూపమా ♦ లికలలోన
శబ్దములెప్పట్లునైన న ♦ క్షరభవంబు
లైన శబ్దంబులే సుమీ ♦ సార్థకములు.
వివిధమతములవారిచే ♦ వివిధరూప
భావముల బ్రహ్మమర్చింపఁ ♦ బడినయట్లు

వివిధభాషలవారిచే ♦ వివిధరూప
భావము లక్షరము కాదఁ ♦ బడుచునుండు.
ఆత్మనిర్వృతికో, పర ♦ మాత్మసేవ
నరయుటకో, పరమాత్మ తా ♦ నగుటకో యకో
సంతరింపంగఁదగిన వి ♦ జ్ఞానమునకు
సాధనంబైనదట్టి య ♦ క్షరము కాదె ?
ఒకనిఁ బ్రేమించి తగుకేళి ♦ నోముటకును
నొకనిఁ గోపించి తగుకేళి ♦ నొంచుటకును
వలఁతియైయున్న నరపాల ♦ పరునిచేతి
కలమునకుఁ గల్గుశక్తియ ♦ క్షరము కాదె ?
జగతిఁ బుట్టింప, రక్షింప ♦ సమయఁజేయఁ
గర్తృకర్తృక్రియాశూన్య ♦ గతి వెలుఁగు
పరమతేజంబు నక్షర ♦ వాచ్యమెకద!
ప్రకృతిజీవులలోన నీ ♦ శ్వరునివెనుక
నిలువఁబడియున్న మానవ ♦ కులము నెల్ల
నెలమిఁ బైమెట్టునెక్కింపఁ ♦ గలుగుటకును
సాధనంబైన దక్షర ♦ జ్ఞానమెకద!
సృష్టికర్తకు నీజగ ♦ త్సృష్టివేళఁ
దత్తమచిత్తు విజ్ఞానంబు ♦ దనరఁజేయు
నేమహాశక్తి? యట్టివా ♦ ణీమతల్లి

యక్షరాకృతియే గదా ♦ యరసిచూడఁ!
నీలములు, రత్నములు, గుణ ♦ నియతిఁ జేసి
పరిబలియును నలంకార మూం ♦ తరముఁగాఁగ
సార్థకమ్ములు, నుతపర ♦ మార్థకములు
నైన యక్షరవర్ణిత ♦ ల్యంబులగునె?
అక్షరంబీజగద్వ్యవ ♦ హారమునకు
నెన్నియొ పదంబులను సృష్టి ♦ యించుచుండ
నలపరబ్రహ్మలోకమూ ♦ తార్థమనుచుఁ
బారిశికొక కొన్నియొఁగుటే ♦ ప్రాటిఘనత.
విశ్వమెల్లను వార్తచే ♦ వెలయుచుండు
వార్తవెలయును పత్రికా ♦ వ్యాప్తివలన
పత్రికా సూక్తి యక్షరా ♦ వాప్తిఁగలుగుఁ
గాన నక్షరమే జగ ♦ త్ప్రకంబు.
అక్షరము వాణికాధార ♦ మగునొ? వాణి
యక్షరంబున కాధార ♦ మగునొ? యక్ష
రాకృతియె వాణియొ? యెఱింగి ♦ యూనటింపుఁడు ?
పదమ లాక్షర తత్వవి ♦ జ్ఞానులార!

---

# కవిగీతము.

---

కవితకవిపుత్రాలయమునఁ గవి ♦ కవితవలన
ఘనతర స్థితినందుట ♦ గలుగుచుండుఁ
గవితఁ బోలిన మధురవ ♦ స్తువులు లేవు
కవులఁ బోలిన ధన్యమా ♦ నవులు లేరు.
విమలనవనీత మృదులశ ♦ బ్దములఁ గూర్చి
రమ్యశాంతి పరిబోధకా ♦ ర్థములఁ గూర్చి
పరిమళామోద మధురభా ♦ వములఁ గూర్చి
తారమనోహరలసదలం ♦ కృతులఁ గూర్చి
యనుపమాన్వక్తిసు మధుర ♦ ధ్వనులు నింపఁగ
సలలితశ్లేషసుకుమార ♦ శయ్యలలర
నూతనమనోజ్ఞ చాతురీ ♦ రీతు లెసఁగఁ
బటుతరాద్భుత వివిధక ♦ ల్పనలు వెలయఁ
ధ్వనుచు దొలుకరి మెఱపులు ♦ మెఱపినట్లు
మెఱపి క్రొవ్విరి సోనలు ♦ గురిపినట్లు
కురిపి సౌరభమెల్లెడ ♦ దొరసినట్లు
మహితమై మానితంబైన ♦ మనసుతోడ
భవ్యమై పావనంబైన ♦ పల్కుతోడ

విమలస్నేహ విస్ఫురితంబైన • స్వచ్ఛమైత్రీ తోడ
దివ్యప్రియ యుక్తంబైన • స్నేహితోడఁ
బదములు నిరర్థకంబులుగ • నిమురకుండఁ
బదముల రసభావములు చెక్కు • చెదరకుండ
సుస్వభావ మాధుర్యంబు • సుడియకుండఁ
గాంభీర్యంబు లేమను • గదియకుండ
భావనాగరంబు దృశ్యకా• వ్యములైనఁ
జనులఁ గాంచు శ్రవ్యకో• శములనైనఁ
దానవస్థాలిఁ గని పద• ద్యములైనఁ
దారహారాళిఁ గలుగ • ద్యములైన
మహాంతగతివారియుమా! వారియు•మా! కవీంద్ర!
ప్రకృతి నీతోడు పేరుకు•పంబుకు మంచె
స్వపరిచితగతుల దంతె • చాలు నీకుఁ
గాంభీర్యనిర్మాణమునఁ గని•కరము లరసె
చూచుకొన నేల ? కవితని•సొమ్ముకాదె!
భావనాబల మున్నది•ప్రకృతియున్న
దిష్టముండినఁబదముల•కేమి కొఱఁత?
వారిదవిహారసగ శృంగ•పదము లరసి
స్వాదు జలపూర్ణనదనదీ•పదము లరసి
పంకజామోదతాసార•పదము లరసి

ఘుంభరిత దివ్యకేదార•పదము లరసి
సదమల స్నిగ్ధసైకత•పదము లరసి
పావనతపోవనాశ్రమ•పదము లరసి
భవ్యతరమందిరారామ•పదము లరసి
భవనగోపుర పట్టణ•పదము లరసి
సార్థకంబుగ భావించి•సరసకావ్య
మొకటివ్రాయుము! వ్రాయుము! • సుకవిచంద్ర!
సమదకోకిల కలకూజి•తములలోనఁ
బ్రముదిత మయూరకేకార•వములలోనఁ
పంజరశుకీశుకానులా•పములలోన
సుమనసమారోహ దళిశింజి•తములలోన
వర్షపాద ప్రచారార•వములలోనఁ
దుములకల్లోల జలధిఘో•షములలోన
ధరణిధర నిర్ఝరప్రపా•తములలోన
విమలతటినీ తరంగవే•గములలోన
సుమధురానిల సంచాల•నములలోనఁ
దరుణకాదంబినీ గర్జి•తములలోనఁ
బ్రకృతి యవ్యక్తమంజుల•ధ్వనులు నెఱపి
వినుచుచున్నది చెవియొగ్గి•వినుము! వినుము!
రమణ నొకసారి నీలాంబ•రంబుఁదాల్చి

చెలఁగి యొకసారి వెన్నెల♦చీరఁ దాల్చి
పొసఁగ నొకసారి మంచుమే♦లుముసుఁగుఁ దాల్చి
లీల నొకసారి మేఘమా♦లికలఁ దాల్చి
ప్రీతి నొకసారి చుక్కల♦పేరు దాల్చి
పరగ నొకసారి క్రొన్నెల♦వంకఁ దాల్చి
వరుస నొకసారి సస్యగ♦ర్భంబుఁ దాల్చి
సరస నొకసారి బాలభా♦స్కరునిఁ దాల్చి
గడియకొకరీతిగా నలం♦కార సరణి
నెఱపుచున్నది ప్రకృతిసీ♦రికటమందు
లసదలంకారముల లక్ష్య♦లక్షణములఁ
దెలిసియుంటి విఁకేమికా♦వలయు నీకు ?
కమ్రపుష్పాళి నెత్తావి♦గ్రుమ్మరించి
వేగుఁజొక్కలఁ దెమ్మెరల్♦వీచునపుడు
ప్రౌఢకాంతల ప్రణయకో♦పములు దీరఁ
గొక్కొరోయని తొలుకోడి♦కూయునపుడు
కాఱుచీఁకటి గుంపులఁ♦గడలఁద్రోసి
తూర్పునఁ బ్రభాతకాంతులు♦తోఁచునప్డు
నుదయశైలంబు మాటున♦నుండి బాల
సూర్యుఁడల్లనల్లనఁ దొంగి♦చూచునప్డు
నరుణకిరణంబు లల్లనఁ♦దరులమీఁద

నలరుపవడంపుఁ దీవల♦నల్లునపుడు
ప్రకృతికాంత ప్రసన్నభా♦వంబుఁ దాల్చి
కలవిహంగమ రుతములఁ♦గులుకునపుడు
విమలమా నీహృదంతరా♦ళమున నెన్ని
యెన్నియూహాలు పుట్టునో♦యెవరి కెఱుక!
కలికి చూపులనెంత రా♦గంబు గలదో
వెలఁది నవ్వులలో నెంత♦చలువగలదో
విరిశరంబులలో నెంత♦చుఱుకు గలదో
కాంచి తెలుపంగ వలఁతినీ♦కవితగాదె!
సమయ సముచిత సరస♦స్పందనమున
హృదయకేదారముల నెల్లఁ♦బదను చేసి
లలితనీతి బీజంబులఁ♦జిలుకరించి
మొలకలెత్తింపఁగాఁ గృషి♦సలుపుమయ్య!
నీతితత్త్వబోధకుఁడవై♦నెగడునపుడు
తోఁచినన్ని త్రోవల నీవు♦దాఁక వచ్చు
లేదు నిర్బంధమనఁగనీ♦లేఖినికిని
కలదుగాదె "నిరంకుశాః♦కవయ" యనుట;
వెలయు ప్రకృతికిఁ బరిమితి♦కలదుగాని
భావనాప్రకృతికి లేదు♦పరిమితిభువి
భావవీథి యనంతమై♦పరఁగుఁగాన

వివిధగతులఁ జరింపుమీ ♦ కవివరేణ్య!
నిస్తులంబగు నీ లేఖ ♦ నీముఖంబు
కలుషపూర్ణమషీరస ♦ కలితమయ్యు
నవరసంబులఁ జిల్కుచు ♦ న్నది సతంబుఁ
గృతులచే పట్టుగలవారి ♦ కేమికొఱఁత?
నీమనోభావముల నెల్ల ♦ నేర్పుమీఱ
నక్షరాకృతి విలసిల్లు ♦ నట్లుచేసి
మనసువెంబడి నీలే ♦ ఖిని చరింపఁ
గలముగా ప్రసఁగవిత్తైఁ ♦ దలఁపఁ జేసి
ప్రకృతిని వీరహాస్యాద్ ♦ న్వయము చేసి
యఖిలవస్తు గుణంబుల ♦ నవధరించి
వివిధరూప స్వభావముల్ ♦ విశదపఱచి
దేశకాలపాత్రంబులఁ ♦ దెలియఁజెప్పి
ననయదుర్నయగతులబో ♦ ధనము చేసి
కష్టసుఖసంతతుల నెల్ల ♦ గణనఁ జేసి
పాపపుణ్యాకర్మంబులఁ ♦ బరిగణించి
యనుపమపవిత్ర చరితంబు ♦ లనువదించి
సకలవిద్యాకర్తృధర్మముల్ ♦ సంతరించి
సర్వశాస్త్రముల్ శోధింపఁ ♦ జాలఁ గలవు
సర్వధర్మముల్ వివరింపఁ ♦ జాలఁ గలవు

సత్వశక్తులు గలిగింపఁ • జాలఁగలవు
సర్వశుభముల సమకూర్పఁ • జాలఁగలవు
జగతి నీమాట మీఁదుగా • జరుగుచుండు
జగతి నీచేత సన్వర్థ • మగుచునుండు
జగతి నీచూపుతో ప్రవ • నేచనుచునుండు
జగతి ధన్యుండ నఁగ నీవె • సత్కవీంద్ర !

---

## కావ్యగీతము.

---

సుకవిమూర్ధన్యభావబో • ధకములైన
లలితసూక్తుల నక్షరం • బులుగఁ జేయు
నిస్తులంబైన వరలేఖ • నీముఖంబు
సుప్రసన్నప్రభావంబుఁ • జూపుఁగాక !

---

రథ్యములఁ దోలిదినరాజు • రథముఁ ద్రిప్పి
మహిజనంబుల వడఁకించు • మంచు విప్పి
తరువరంబుల జీర్ణప • త్త్రముల దూసి
విశ్వమెల్లెడ నాశల • వెలయఁజేసి

వత్సరముతోడ శిశిరంబు • వదలిపోవ
విరిసరులతోడ నలరుఁదె • మ్మెరలతోడఁ
దలిరుగొమ్మలతోడఁ గో • కిలలతోడఁ
గమ్మపుప్పొళ్లతోడ భృం • గములతోడ
వల్లరులతోడ నిత్యోత్స • వములతోడ
మేలిదినములతోడ యా • మినులతోడ
నల్లనల్లన మధుమాస • మరుగుదెంచె;
నైననేమాయె శాశ్వత • మైనదేది?
కాంచుచుండంగనిదియును • గడచిపోవు;
నిట్టిశిశిరవసంతంబు • లేమిలెక్క?
యెన్నికల్పాంతరంబులె • న్నెన్నియుగము
లెన్నియేం డ్లెన్నియయనంబు • లెన్నిఋతువు
లెన్నినెల లెన్నిపక్షంబు • లెన్నిదినము
లెన్నిరే లెన్నియామంబు • లెన్నిగడియ
లెన్నినిమిషంబు లీరీతి • నేగినవియొ?
వడివడిగఁ బోవుకాలప్ర • వాహమందుఁ
బొడముసుడిగండములలోనఁ • బడిమునింగి
పాంచభౌతికవస్తుప్ర • పంచమెన్ని
యెన్నిమార్పులనందలే • దింతదనుక?
ఎట్టయెదుటనో, వెనుకనో • యెఱుకపడి

యొకొకపదమున్డనోభూమి ♦ జగతిఁబోవు
చున్నయీపరిణామంబు ♦ లన్నిటికిని
మనముగాంచఁజాలునానవా ♦ ళ్లను శిక్షించి
పరిష్కృతిచూపుచునేయుండు ♦ ప్రకృతిగెల్ల;
భౌతికంబైనయట్టిపరి ♦ పంచమునకుఁ
గేవలాదర్శనంబు స్వా ♦ భావికంబు
గాదిదానికి, మనమంత ♦ గాగ్రహింపఁ
గలము మాయనెనుకంక ♦ గలుగఁబోదు;
ఆనయుఁగావ్యపరిపంచంబు ♦ సంపుఁగూడ
నష్టకాలాతిపాతంబు ♦ లట్టిపూర్వ
లట్టిచిహ్నంబులేపోడ ♦ కట్టుచుండు;
నైననుబ్రిదర్శంబున ♦ యుండెకాన
బోధనంబునఁగూడఁబ్రి ♦ బుద్ధమైన
దగుటఁగావ్యంబెపరణీయ ♦ మగునుగాదె!
పరమమైనట్టికావ్యపరి ♦ పంచమందు
దర్శితములైనపరిష్కృతిచి ♦ త్రింబులెల్లఁ
గాలవాహినివడిలోనఁ ♦ గలసిపోక
యుండునప్పటికెప్పటి ♦ కొక్కగతినె;
నగరరాజమయోధ్యయె ♦ న్నటిదో? పుణ్య
వనగిరినదీనదంబులె ♦ ప్పటివో? సేతు

కెలనమేనాఁటిదో? హాహా • జలధిలోని
లంకయెప్పటిదో? నిష్క • ళంకుఁడైన
వే శ్రీరామచంద్రుఁడే • నాఁటివాఁడో?
పరమసాధ్వీమహీజయె • ప్పటిదో? ఖలుఁడు
వక్త్రకంధరుఁడెప్పటి • వాఁడొ? చూడ
నాస్థలం బలుమున్నటి • యట్లె ప్పు;
తెలుపునాకాలపంక్తియుఁ • దిరిగిపోయె
నాఁటి నాగరికు లైననీ • నాఁడు లేరు
కాని తత్తత్స్వరూపల • క్షణము లెల్ల
సతుల కావ్యప్రపంచమి • హిన్నరముల గుటఁ
గాంచమూనఁబూర్వమెల్లెల్ల • కాంచగలము.
ఉచితకాలను దగ్గ • నుచితకాల
నుచితసమయంబులను దగ్గ • నుచితవేల
నుచితపాత్రంబులను దత్త • దుచితవృత్తి
నుచితభంగిఁబ్రదర్శించి • యుచితవచన
గతులనుచితానుచితధర్మ • గతుల నెల్ల
నెఱపి కావ్యప్రపంచంబు • గఱపుచుండు.
ధర్మదేవతా నిర్మలో • త్తమపవిత్ర
సుప్రసిద్ధానురూపవ • చోమధురిమ,
శ్రీరమారమణీమణీ • చిరదయార్ద్ర

పావనాలోకనాతిప్రి ♦ భావపటిమ,
ప్రియసతీహృదయాంభోజ ♦ విలసదతను
భావనిస్తులనిశ్చల ♦ ప్రణయమహిమ,
మోక్షలక్ష్మీమనోజ్ఞన ♦ ముత్సుకప్రి
భాసమానాభినుత మంద ♦ హాసగరిమ
మెల్లనొకచోటఁబడయంగ ♦ నెంతువేని
పడసినెమ్మదినలరారఁ ♦ గడఁగుదేని
నలరియనుభావములఁజొక్కఁ ♦ దలతువేని
వొక్కపరమార్థము గ్రహింపఁ ♦ జూతువేని
నలఘుతరదివ్యవస్తునం ♦ కలితమైన
కలితగుణభావవర్ణనా ♦ లలితమైన
లలితశబ్దార్థమధురసో ♦ చ్ఛలితమైన
చలదమేయాభినవరసో ♦ ల్లలితమైన
సరసకావ్యంబునొకసారి ♦ చదువుకొనుము!
తలుపుచాటున నిలుచుండి ♦ తమివెలార్చు
వలపుటిల్లాలినునుముద్దు ♦ పలుకువోలె
మెలపునంజేరికౌఁగిట ♦ నలముకొనిన
కలికిజవరాలి వగగుల్కు ♦ పలుకువోలె
నలసియలయించితలపించు ♦ నలవెఱింగి
కులుకుప్రాయాలి నెఱనీటు ♦ పలుకువోలె

నేఁడినీమానసము నెల ♦ యింపఁగలదో?
యేదినీమాతృకాసంద ♦ మీయఁగలదో?
యేదితనతోడనిన్నన ♦ యింపఁగలదో?
అట్టిసద్వస్తువిస్తులం ♦ బైనదాని,
నట్టినవరసబంధురం ♦ బైనదాని
నట్టిపరమార్థసాధనం ♦ బైనదాని
నెఱిఁగినతత్కావ్యముగ గ్రహిం ♦ యింపుమయ్యా!
మించుసంసారజలధి దాఁ ♦ టించునావ
మంచిచెడ్డలగతు లేర్ప ♦ రించుత్రోవ
మానసికరోగములనెల్ల ♦ మాన్పుమందు
మహితదీప్తికరంబైన ♦ మంచివిందు
సరసకావ్యంబున నెనీకు ♦ దొరకఁగలదు.
పొదలుపరితాపమున మది ♦ చెదరునపుడు
దొరలుదుఃఖంబుననుదారి ♦ తోఁపనపుడు
వడఁకునెమ్మికలసత ♦ వాడమునపుడు
జీవితమునందు నిస్పృహఁ ♦ జెందునపుడు
మదిఁగుదురఁజేసి, చల్లని ♦ మాటచెప్పి
కలఁకనెడలించి, ధైర్యంబు ♦ గలుగఁజేసి
తల్లిదండ్రులఁబోలి, పె ♦ ద్దలనుబోలి
యిష్టసఖుఁబోలి, ప్రాణనా ♦ యకునుబోలి

గుమ్మపు పమ్ముఁ గ్రోలి, పలయునె ◆ ల్లైనపుం గ్రోలి
యెల్ల విధములవి మేలు ◆ నేఘటింప
నదుప దేశంబు సీఁజాలు ◆ నది గలంపఁ
గావ్యమునకంటె వేఱొండు ◆ గానరాదు.
అరసిచూడ నిరర్థ ◆ మగు నయోని
నతపసమస్త్రి సాడ ◆ మానఁగరాదు;
లోకహితలక్షణాయుతంబు ◆ గాక యున్నఁ
బద్యగద్యాత్మకంబ కా ◆ వ్యంబు గాదు;
హృదయభావంబులను వెల ◆ యింపకున్నఁ
గలము పట్టిన మాత్రనఁ ◆ గవులు గారు;
ఉచితగతి రసభావంబు ◆ లొప్పకున్నఁ
గవులు వ్రాసెడు దంతయుఁ ◆ గవిత గాదు;
పరువు పెట్టియ ప్రాదశ ◆ పర్ణసములఁ
గాంచి వర్ణించి మొక్కు చె ◆ ల్లించుకొఱకె
ధరణి కాకాశమునకు సూ ◆ త్రములఁ గట్టి
తలతిరుగఁ జేయు కల్పనల్ ◆ తార్చుకొఱకె
అస్వభావపదంబుల ◆ ననుగమించి
కడఁగి తడఁబాటుగాఁ గథ ◆ నడపుకొఱకె
తగనిచిక్కులఁ బెట్టి బం ◆ ధంబులనుచు
వల్లిబిల్లిగఁ బద్యంబు ◆ లల్లుకొఱకె

గణయతిప్రాసములఁగట్టి • గాఁగుదించి
పద్యములలోనఁ బద్యముల్ • పన్నుకొనకె
ఓష్ఠ్యమస్పర్శకంబు ని • రోష్ఠ్యమనుచుఁ
ద్విత్రిచతురద్వ్యక్షరీకాతు • రంబులనుచుఁ
ప్రాసగతులంచు శబ్ద చి • త్రంబులనుచు
సర్వగురులఘువర్ణ ప్ర • సారమనుచు
నర్థవాక్యసరళి పేరం • బనముకొనకె
వ్రాయఁబడినవియెల్లఁ గా • వ్యంబులగునె?
అర్థములతోడ వాక్యంబు • లమరుచుండఁ
జిత్రముఁగరంచుగతిధ్వనుల్ • సెలఁగుచుండ
భావము సెలంగ రసముట్టి • పడుచునుండ
సమయసముచితవర్ణనల్ • సాగుచుండఁ
బాత్రరూపంబు లెదుటఁగ • స్పష్టించుచుండఁ
దత్తదుచితస్వభావముల్ • తెల్పుచుండ
సరణిపడకుండఁగాఁగథ • జరగుచుండఁ
బాఠకులమానసములలోఁ • బడఁగఁజేసి
నిశ్చయజ్ఞానగరిమసం • దీపఁజేసి
పాత్రపాఠకతతికైక్య • పడఁగఁజేసి
మోదమో! ఖేదమో, కష్ట • మో, సుఖంబొ,
ధైర్యమో, దైన్యమో యద్భు • తంబొ, భయమొ,

## హారావళి.

కోపమో, యీర్ష్యయో, మోహ ♦ తాపభరమొ
యనుభవింపంగఁ జేసియ ♦ య్యాదనులందు
నెల్లధర్మంబులక్షరా ♦ కృతిగఁ జేసి
హృదయఫలకంబులందుఁ జి ♦ త్రింపఁజాలు
నట్టికావ్యంబె సత్కావ్య ♦ మగునిజంబు.
కలితగంగాప్రవాహావ ♦ గాహనమున
గాత్రముపవిత్రమైకాంతిఁ ♦ గాంచినట్లు
అనుపమానప్రభాసది ♦ వ్యాంజనమున
నేత్రములునిర్మలంబులై ♦ నెగడినట్లు
కమ్రతరశాణయంత్రసం ♦ ఘర్షణమున
జీవమణిదీప్తమై విరా ♦ జిల్లినట్లు
పటుతరానలసంపుట ♦ పాక కలనఁ
గనకముత్తప్తమై వన్నెఁ ♦ గన్నయట్లు
సరసకావ్యరసామృతా ♦ స్వాదనమున
హృదయసీమపవిత్రమై ♦ సదమలమయి,
దివ్యమై, తీక్ష్ణమై, సము ♦ ద్దీప్తమగుచు
నిశ్చలానందపదవినం ♦ దించుచుండ
నీనరుఁడుకోరఁదగినదిం ♦ కేమిగలదు ?
విధివిధానంబులెప్పుడుభా ♦ వింపఁబోము
ప్రకృతిసూత్రంబుకరమునఁ ♦ బట్టఁబోము.

విశ్వమని యెడు కావ్యంబు ♦ విప్పఁ బోము
అంతరాళంబులో నున్న ♦ దరయఁ బోము
కాంచెదము నిన్ను కావ్యమా! ♦ కన్నులార
వినియెదము నిన్ను సతతంబు ♦ వీనులార
చదివెదము నిన్ను నోరూరఁ ♦ జవులు దేర
మననమొనరించెదము నిన్ను ♦ మనసు దీరఁ
గడఁగి ధర్మార్థకామమో ♦ క్షంబుల నెడి
పూరుషార్థచతుష్కంబుఁ ♦ బొందఁ జేసి
యనితరజ్ఞాన సంపద ♦ నందఁ జేసి
మమ్ముఁ జరితార్థులను జేయు ♦ మా సతంబు !

---

## సంశయము.

---

ఎవనిగతిభేదమునఁ జేసి ♦ యీ జగంబు
వివిధ పరిణామములతోడ ♦ వెలయుచుండు
నట్టి కాలాంతకునకు ని ♦ రంతరునకు
ననితరాధీనగతికి వం ♦ దనశతంబు.
నిత్యమై యద్వయంబయి ♦ నెగడుదాని

నాకృతిగుణాహ్వయాభావ • మైనదాని
నాదిమధ్యాంతరహితమై • యలరుదాని
నఖిలకర్మంబులకు సాక్షి • యైనదాని
నఖిలశక్తులకును మూల • మైనదాని
నఖిలపరిణామకారణ • మైనదాని
నఖిలమును జూచి చూడని • యట్టిదాని
నఖిలమును జేసి చేయని • యట్టిదాని
నఖిలమును నంటి యంటని • యట్టిదాని
నఖిల మగుదాని నవ్యయ • మైనదాని
విమలవిజ్ఞానఘను లైన • విబుధు లెల్ల
నైకకంఠ్యంబుగాఁ బర • మాత్మ యనిరి;—
కాని యామూర్తి నేరీతిఁ • గాంచ నగునొ
తెలిపి చూపంగ లేక య • దృష్టమనిరి;
పలికి బోధింప లేకని • ర్వాచ్య మనిరి;
అతితరానుభవంబున • నామహాత్మ
లేది పరమాత్మ యని నిశ్చ • యించినారొ
యావిశేషంబు లెల్ల నీ • యందుఁ గూడ
నగపడుచునుండె నిది యేమి • యద్భుతంబొ?
కాలమా! శాశ్వతత్వంబు • గలదె నీకు?—
దైవమునకును నీకును భే • దంబు గలదొ,

నీవద్దైవంబో తెలియంగ • నేరకుంటి
నుగము గుర్తింగుగునంటె నే • మున్న దింక!
నాత్మనిర్వృతి కెవ్వరి • నాశ్రయింతు
నెవరి నడుగుదు సంశయం • బెట్లు తీరుఁ
గాలమా! యించుకాగుము • కరుణతోడ
నాదుసంశయమును దీర్చి • పోదుగాని—
అఖిలలోకానుభవయుక్తి • గన్నవారు
అనుభవంబున విజ్ఞాన • మున్నవారు
తెలిసికొన్నంత యడిగిన • దెల్పువారు
ప్రకృతిలో ముందు నీకంటె • బుట్టినారు
పేరుగలవారు, నాకంటె • పెద్దవారు
పుడమి విడనాడి యెచటికో • పోయినారు;
ఉన్నవారెల్ల నాకంటె • చిన్నవార
లెవరి నడుగుదు సంశయం • బెట్లు తీరు?
గాలమా! యించుకాగుము • కరుణతోడ
నాదుసంశయమును దీర్చి • పోదుగాని;—
తల నరసియుండె; మేనిర • క్తము హరించె;
చూపులు నశించెఁ; బలుగమి • శూన్యమయ్యె;
నడుము లేవదు; కాళ్లకు • నడక లేదు
శల్యములు సంధులను బాయు • సమయ మయ్యె.

నేను నీతోడఁ బరువెత్త • లేను గాన
నేను గన్నార నినుఁ గాంచ • లేనుగాన
నాదువిన్నప మొక్కటుం • న్నయదిగానఁ
గరుణ నీదీనమానవు • మొఱ వినంగఁ
గాలమా ! నీవొకించుక • కాలమాగు !
నాదుసంశయమును దీర్చి • పోదుగాని;—
తల్లియొడిలోనఁ జేరి తా • తాయటంచుఁ
గాలుసేతులు గదపుచుఁ • బాలు ద్రావి
చిన్నిచిఱునవ్వ వెన్నెలల్ • చిందువారఁ
గన్ను లరమోడ్చి నిద్దురఁ • గనుట కాని
నీవు తారుట యే చూడ • నేరనైతి
నాఁటియవ్యక్తడోలికాం • తరమునుండి
నేఁటివఱకును మేలుకో • నేరనైతి
నిపుడు నీవొండు గాక నా • కేమి కలదు?
కాలమా ! యించుకాగుము • కరుణతోడ
నాదుసంశయమును దీర్చి • పోదుగాని;
వనవిహారంబులను జేయు • వాంఛతోడఁ
గుసుమసౌరభములఁ గాంచు • కులుకుతోడ
మలయమారుతముల మెచ్చు • మమతతోడఁ
గోకిలాలాపముల విను • కోర్కెతోడఁ

దమిఁ బ్రియాన్వేషణము చేయు ♦ తలఁపుతోనె
తెలిసి తెలియనిరీతిని ♦ దిరిగితిరిగి
నావసంతంబు కడచని ♦ పోవుచుండఁ
జోద్యముగ నంతయును జూచి ♦ చూడనైతిఁ
గాలమా ! యించుకాగుము ♦ కరుణతోడ
నాదుసంశయమును దీర్చి ♦ పోదుగాని;—
మోహమృగతృష్ణ యొకవంక ♦ ముసరుచుండ,
విరహపరితాప మొకవంకఁ ♦ గెరలుచుండ,
వేఁడినిట్టూర్పు లొకవంక ♦ వెడలుచుండ,
నుష్ణసంకల్పరుచిరారు ♦ ణోదయములు,
నప్రసన్ననిదాఘసా ♦ యంతనములు,
జాగరీకృతయామినీ ♦ సముదయములు
జరగె నెన్నియొ నాగ్రీష్మ ♦ సమయమందుఁ,
గాని నాకప్పుడీయూహ ♦ కలుగ లేదు
కాలమా ! యించుకాగుము ♦ కరుణతోడ
నాదుసంశయమును దీర్చి ♦ పోదుగాని;—
కైరవశ్యామసుందరాం ♦ గంబుతోడఁ
జారువిద్యుద్విలాసహా ♦ సంబుతోడ
మేలిచూపుల నర్ధాంగి ♦ లీల వచ్చి
సమధికానందబాష్పవ ♦ ర్షంబు గురిసి

చల్లగా మేను మఱపించి ♦ నాగిపోయె
నతిచమత్కృతి నాదువ ♦ స్థావసరము
పోవువేళను దుఃఖాస్రు ♦ పూరమయ్యె
నింక నితరంబు నామది ♦ కెట్లు తోఁచు?
తోఁచి యిప్పుడు పరిక్షింపఁ ♦ జూచుచుంటిఁ
గాలమా ! యించుకాగుము ♦ కరుణతోడ
నాదుసంశయమును ♦ దీర్చిపోదుగాని;—
జీవనకళంకమంతయుఁ ♦ బోవఁజేసి
మానసాకాశవీధి ని ♦ ర్మలముచేసి
కలుషపంకంబు నెల్లనిం ♦ కంగఁజేసి
హృదయకమలంబు నలరించి ♦ పొదలఁజేసి
నా శరద్వాపరంబులు ♦ నడచునాఁడు
విస్మృతవేణిక యగునదీ ♦ విలసనంబు
వెలువడుచునున్న యిసుకతి ♦ న్నెలతెఱంగు
కలసియాడెదు రాయంచ ♦ కవ డెడంగు
తనివిదీఱక నిరతంబుఁ ♦ గనుటకొఱకె
మఱగి నీమాటఁ దలపోయ ♦ నెఱుఁగనైతిఁ
గాలమా ! యించుకాగుము ♦ కరుణతోడ
నాదుసంశయమును దీర్చి ♦ పోదుగాని;—
నలుగడల మంచుకావిరు ♦ లొలయువేళ

హంససంస్ఫూర్తి యత్యల్ప • మైనవేళ
దడదడంగూర్చి కంపంబు • దొడరువేళ
ననలసాన్నిధ్యమును గోరు • నట్టివేళఁ
దమివిశేషించి యసుఖంబుఁ • దార్చువేళ
మదిఁ గలంగించు నాదు హే • మంతవేళ
ముడుచుకొని కన్నులను మూసి • గడపినాఁడఁ
గాని యావేళ నాముందు • గతిని గూర్చి
తృణముసేపైన నూహింపఁ • జాలనైతి
నుగము గుర్తించుచుండె; నే•మున్న దింకఁ?
గాలమా! యించుకాగుము • కరుణతోడ
నాదు సంశయమును దీర్చి • పోదుగాని——
నామనోరథగతికి భి • న్నత ఘటిల్ల
శైశిరము వచ్చెఁ, బ్రకృతియు • నరమయ్యె;
జీవితలతాలవాలంబు • జీర్ణమయ్యెఁ;
బాటపము తగ్గె నాకుల • పాటు దోఁచె;
నాశ కింకను చిగిరించు • నాశ కలిగెఁ;——
బతనశీలంబు లగుజీర్ణ • పత్త్రవితతు
లెల్లఁ దలపోయ మున్ను చి • గుళ్లకావె?
ముందుఁ దలసూపఁబోవు నా • మోసు లెల్లఁ
బండుటాకులు గాకుండ • నుండఁగలవె?

బెండువడి రాలి పడకుండ♦నుండఁగలవె?
ఇట్టిచర్విత చర్వణ♦మెందుకొఱకు?
ఇంతమాత్రన కాసించు♦టెందుకొఱకు?
అట్టి తలసూపుచుండెడు♦ నాచిగుళ్లు
పండి రాలెడు నీజీర్ణ♦పత్త్రములును
నెచటికో యెటకేగునో ♦యెఱుఁగరాదు
కాన నామార్గ మంతయుఁ♦గట్టిపెట్టి
పుట్టుటయుఁ గిట్టుటయు లేని♦పట్టుకొఱకు
సుఖముదుఃఖంబు నెఱుఁగని♦చోటుకొఱకు
బంధమును మోక్షమును లేని♦పదముకొఱకు
వెదకుకొనుచుంటి; దానికై♦వెడలనుంటి
నుగముగ్రుంగుచునుండె; నే♦మున్నదింక!
నాత్మనిర్వృతి కెవ్వారి♦నాశ్రయింతు?
నెవరి నడుగుదు; సంశయం బెట్లుతీఱుఁ?
గాలమా! యించుకాగుము♦కరుణతోడ
నాదుసంశయమును దీర్చి♦పోదుగాని.

---

# సంవత్సరాది.

---

సకలసచరాచరప్రపం • చకము సరయ
నిరత మభినవముగఁ గానఁ • బఱచుచుండు
ప్రకృతికో పరమాత్మకో • పలుకరాని
సర్వశక్తికి మా నమ • స్కారశతము.

మ. కలమా! నీ విపు డేమి వ్రాయుటకు సం
కల్పించితో? నేఁటి నీ
కులుకుంజెయ్వులు మైచకచ్చకలు మా
కున్ వింతగాఁ దోఁచె; ను
జ్జ్వలభావస్ఫురణంబునం దభినవ
ప్రాగల్భ్యముం జూపు నీ
జిలుగుంబంగరువ్రా లమోఘవిజయ
శ్రీకంబు లౌఁగావుతన్!

అస్మదీయమనోభావ • నానురూప
కామగామినీ! యో లేఖి • నీమతల్లి!
చల్లచల్లగ నటునిటు • జరగె దేల?
తెల్లముగ మాకు నీజాడ • తెలిసిపోయె.

నాయికానాయకుల నట • నంబు లెల్ల
నెలమిఁ జిత్రింపఁగా మది • నెంచ లేదు;
వికృతసందర్శనాలాప • విభ్రమముల
నలరు పురుషులఁ జూపింపఁ • దలఁపలేదు;
జీవితం బంకెయును దేశ • సేవఁ గడపు
పుణ్యులచరిత్రమును వ్రాయఁ • బూనలేదు;
బవరమున జయలక్ష్మినో • స్వర్గరమనో
చూఱఁగొను వీరుల వీక్షింపఁ • జూడ లేదు;
పరికిత దేశభాషోపన్య • సంబుఁ గూర్చు
తెంపరుల విమర్శింప నూ • హింపలేదు;
ఘనదురాచారపంకసం • కలితులైన
కుమతులఁ దిరస్కరింప నూ • ల్కొనఁగ లేదు;
అవని కపకారకారణు • లైనయట్టి
దుర్మదాంధుల దూషింపఁ • దొడరలేదు;
ప్రకృతితత్త్వాద్భుతగుణాను • భవము గలుగు
ధీమతులచిత్రగతులఁ జిం • తింపలేదు;
విపులవైరాగ్యనిష్ఠాప్ర • విష్టులైన
మౌనులమహాత్మ్య మెఱిఁగించు • మమత లేదు;
కాని, నవరసంబులకు ని • ధానము లైన
యిందఱకు నాట్యరంగమై • యొసఁగుచున్న

యిందఱకు నాశలను వెల ♦ యించుచున్న
యిందఱకు నూతనోత్సాహ ♦ మిచ్చుచున్న
యిందఱకు నొక్కరూపుగా ♦ నెదుగుచున్న
యట్టి నూతనసంవత్స ♦ రాదిఁ గూర్చి
లేఖినీ! వ్రాయఁదలఁచుకో ♦ లేదె చెప్పుము!

*   *   *   *   *   *   *

క. వ్రాయుటయు నిర్మలభావి
ధేయమ్ముగ బుధజనాతి ♦ థేయముగ జగ
ద్గేయమ్ముగ లలితసుధా
ప్రాయమ్ముగఁ బాఠకశ్ర ♦ వణపేయముగన్.

ప్రమదమందానిలాంకూర ♦ పటలితోడ
లలితకుసుమపరిమళ ♦ లహరితోడఁ
గలితనవమంజరీలతా ♦ గణముతోడ
నమితఫలపుష్పఘనతరు ♦ సమితితోడఁ
దనరు నుపవనముల, మహా ♦ వనములందు,
నలరు పొదరింటిచల్లని ♦ నెలవులందు,
జలజవిలసితకాసార ♦ తలములందు,
బలియు చక్కనిపచ్చిక ♦ బయళులందు
నెసఁగెడు మనోజ్ఞభావంబు ♦ నెంచుకొనుచు
ననితరానందలీలల ♦ నానుకొనుచు

భ్రమరఝుంకారములతోడఁ ♦ బాడుకొనుచుఁ
బ్రకృతిచిత్రింబులను గానఁ ♦ బఱచుకొనుచు
వసరమం గూడి క్రీడింప ♦ వచ్చినట్టి
తరుణసుందరమూర్తి మా ♦ ధవునిఁ గూడి
వచ్చినది నేఁడు నూతన ♦ వత్సరంబు.

* * * * * * *

అస్మదీయసుఖస్థితు ♦ లందుఁ గాని
యలఘుతరకష్టకాలంబు ♦ లందుఁ గాని
యరనిముసమైన మము ♦ విడనాడకుండ
నీడపోలిక నెప్పుడు మా ♦ తోడఁ దిరిగి
కాలవశమున నేఁడు మా ♦ కనుమొఱంగి
పూర్వవత్సర మెచటికో ♦ పోయె ననుచు,
దానితోఁగూడఁదలచూపి ♦ ద్రఢిమఁగాంచి
పొదలు నాశాలతలు తెగి ♦ పోయె ననుచు
డెందములఁగుందువడి దిగు ♦ లొందనేల?
దానిపోలికనే పూని ♦ దానివెనుక
దానిసర్వస్వమునకు స్వ ♦ త్వంబుఁగాంచి
దానియధికారమున నిల్చి ♦ దానిగతినె
కలసి మిమ్ముల్రఁ దనవారిఁ ♦ గాగ్రహించి
భావుకాన్యోన్యబంధుసం ♦ బంధభావ

బోధకంబుగఁ దానెమి ♦ ముల్లను జేర
వచ్చినది గాదె నూతన ♦ వత్సరంబు!
కాని, యొకచింత యున్నది! ♦ దాని నిదియు
దీని నదియును జూడఁగా ♦ లేనిగతికిఁ
దలఁచి తలఁచివిచారింప ♦ వలసినదియె.
కడచిపోయిన వత్సర ♦ గర్భమందుఁ
గలసిపోయినసంస్థితి ♦ గతులయందు
జరగిపోయిన కార్యసం ♦ చయమునందు
మనసుపోయినచోఁ బోవఁ ♦ జనును గాక,
మనకు నాస్థితి మరల రా ♦ దనుట నిజము;
మనము నచటికిఁబోఁజాల ♦ మనుట నిజము.
ఏరు గతమున కొక యుప ♦ కారమైనఁ
జేయునది లేదు; కాన నా ♦ చింత మాని
హృదయముల నాశలను వెల ♦ యించుచున్న
యట్టి యీ వర్తమానంబు ♦ ననుసరించి
యొదవనై యున్నభావిఫ ♦ లోదయమున
కెదురుసూచుచు ముందుఁబో ♦ వుదముగాక!
అనయ మెలమావిలేఁజిగు ♦ రాకె మెసవఁ
దలఁపుఁగాంచుట కోకిల ♦ తప్పు గాదు;
ఎపుడు వికసించియేయుండ ♦ నిచ్ఛగించి

సంభ్రమించుట తమ్మిదో ♦ సముద్రగాడ్పు;
ప్రకృతిసంబంధులగు జీవు ♦ లకు సతంబు
భావ మాంశార్ద్రమగుట స్వా ♦ భావికంబు.
అవనతోన్నతగతుల కా ♦ శాభిరతులె
కారణము లని, పరిణామ ♦ కాలమందుఁ
గష్టసుఖదాయకము లని ♦ కాంచి, వాని
నెవఁడు మొదలంటఁ దెగఁగోయ ♦ నెంచఁగలఁడు!
జీవులప్రచారములకు, నా ♦ కావకాశ
విస్తృతికి, వర్తమానభ ♦ విష్యములకు
ననిశసంబంధబాంధవ్య ♦ మమరుఁ; గాన
సాగిపోయిన పూర్వవ ♦ త్సరముకంటె
నరుగుదెంచిన యీ నూత ♦ నాబ్దమందె
యెల్లవారలకును బ్రేమ ♦ హెచ్చుఁగాదె!

*        *        *        *        *        *        *

"క్రొత్త యొక వింత యని యెంచు♦కొనుటకాని,
జగతికిం గ్రొత్త యున్నదే? ♦ సఖులార!
సరిగ దినములలోన మా ♦ సములలోన
సమరు ఋతువులలో నయ ♦ నములలోనఁ
గాలములలోన నొక్కటే ♦ గతిని గాంచి
తలఁగి చన్న ప్రమాదివ ♦ త్సరముకంటె

నేఁగుదెంచిన యానంద ♦ మెంత గొప్ప?
జరగిపోయినయట్టి వ ♦ త్సరమునకును
వచ్చి జరగుచున్న యీ ♦ వర్షమునకు
నెంచి చూడంగ వ్యత్యాస ♦ మేమి కలదు?
కాలగతికిని భేదంబు ♦ కలదె?"—యనుచుఁ
జెప్పుచుందురు కొంద ఱ ♦ చ్చెరువుగాఁగ
విశ్వసింపంగఁజెల్లునే ♦ వీరిమాట?
కాలపరిణామముల కాన ♦ వాలువైచి
ప్రకృతి కన్నారఁగాఁ గనం ♦ బఱచుచుండఁ
దెలిసి యెవ్వారు కాదని ♦ పలుకఁగలరు?
అస్మదీయోక్తు లనృతంబు ♦ లందు రేనిఁ
బ్రక్కమీఁదనె యటునిటు ♦ పడుట మాని
లలితగతిఁ బ్రాఁకుచుండు బా ♦ లకునిఁ జూచి
తప్పటడుగులఁ దిరుగాడు ♦ దారి మాని
పరువులెత్తుచునుండు డిం ♦ భకునిఁ జూచి
జననిచెంగటనే యాడు ♦ కొనుట మాని
సకులతోఁ గూడి యాడు కొం ♦ డికనుజూచి
మంటిలో వ్రాసికొను నోన ♦ మాలు మాని
బాలబోధను చదువు శా ♦ బకునిఁ జూచి
చదువుసాములు నేర్చుకోఁ ♦ జనుట మాని

వలపుజవరాలిఁ జేరు జ ♦ వ్వనునిఁజూచి
భవనమున భార్యతో నొంటి ♦ పాటు మాని
తనయులం గాంచు బిడ్డల ♦ తండ్రిఁ జూచి
యంతయును నాది యని దొర్లు ♦ నాస మాని
ముక్తికై చూచు ముక్కాలి ♦ ముసలిఁ జూచి
ముఖ్యముగ వారిదరి కేగి ♦ ముచ్చటించి
కాలగతికిని భేదంబు ♦ కలదొ, లేదొ
తిరిగిపోవక వలసినఁ ♦ దెలిసికొనుఁడు !

* * * * * * *

నిన్న నేఁడును నొకకీర్తిఁ ♦ జన్నైన
జీవులకుఁ గ్రొత్తయే చేసి ♦ పోవుచుండు.
రాజ్యములఁ గ్రొత్త, సమయధ♦ర్మములఁ గ్రొత్త
పాత్రములఁ గ్రొత్త, నెఱనడ ♦ వడులఁ గ్రొత్త
గుణములం గ్రొత్త, పలుపలు ♦ కులను గ్రొత్త;
వేసములఁ గ్రొత్త, యాచార ♦ విధులఁ గ్రొత్త
చదువులం గ్రొత్త, కవితార ♦ సములఁ గ్రొత్త,
దినదినంబును గ్రొత్తయై ♦ తనరుచుండు.
నూత్నజీవధర్మాసక్తి, ♦ నూత్నశక్తి,
నూత్నవైభవసంపత్తి, ♦ నూత్నవృత్తి,
నూత్నమార్గానుగతబుద్ధి, ♦ నూత్నసిద్ధి

నూత్నభావోదయమున నే ♦ నూలుకొనును ;
గానఁ బ్రకృతియో పరముఁడో ♦ కరుణఁ జేసి
జీవులకు నూత్నమతి దయ ♦ చేసియుంట
నిట్టిసంవత్సరాదు లె ♦ న్నేనిఁ జనిన
మనకు నీవత్సరాది నూ ♦ తనమె యయ్యె.
నెల్లవారల హృదయముల్ ♦ పల్లవించె;
మరల నాశాలతలు పూచి ♦ పరిమళించె;
జనుల కెల్లను నూతనో ♦ త్సాహ మొదవె;
నవ్యభావోదయం బయ్యె ♦ నరులలోన.
జనుల జీవమానమున వ ♦ త్సరమొకండె
యరయ సర్వప్రధానమై ♦ వఱలుఁ; గాన
జీవితంబున నొకయేఁడు ♦ చెల్లిపోయె
ననుచుఁ బెద్దలు తమధర్మ ♦ మాచరింప,
వయసు వెలయింప నొకయేఁడు ♦ వచ్చె ననుచు
నలరి బాలురు పెద్దల ♦ ననుకరింప,
నేఁడు గడచిన ఫల మింత యెఱుఁగలేమి
జడమతులు పండుగలె చేసి ♦ సంతసింప,
నందఱకు నన్నిరూపులై ♦ యవతరించి
యుత్సవముఁ గూర్చుచుండె సం ♦ వత్సరాది.
ఉదయభానుని కోమల ♦ మృదుకరముఁ

దరవికసితాబ్జినీనవ • పరిమళములఁ
జారుశీతలమందస • మీరణములఁ
గలవిహంగకలాలాప • కలకలముల
నిట్టులంబుగ నాశలు • నిండియుండె.
నేక్షణంబునగతవర్ష • మిట్టిచనియె
నేక్షణంబున నవవర్ష • మేఁగుదెంచె.
నాక్షణం బెప్పు డేరీతి • నరిగినదియొ
యెట్లు మాఱిచి మాఱెనో • యెవ్వఁ డెఱుఁగు?
జననమరణంబులకు నట్టి • క్షణమె కలదు;
జాగరస్వప్నముల కట్టి • క్షణమె కలదు;
ఆక్షణం బెట్లుగా మాయ • మైన నేమి ?
గతవినూత్నవర్షములకుఁ, • గాలగతికిఁ
దిరుగు లేకుంటఁ జూపులు • దొరకకున్నఁ
బ్రజల కివ్వాడు కలిగిన • బాధ యేమి ?
ప్రభువనంతరమునఁ గుమా • రప్రభుండు
పైతృకపదం బధిష్ఠింప • వచ్చినపుడు
లోకమునకును గలిగిన • లోప మేమి?
కాని, గతమునకంటె నా • గతముఁ జూచి
సంశయంబులు పుట్టుట • సహజ మరయ.
" పూర్వవత్సర మేరీతిఁ • బోయినదియొ

మరల రాకుంట దానికి ♦ మార్పు లేదు;
మనల లోఁగొని, మనతోడ ♦ ననుగమించు
చున్న యీయేటిగతి యెట్టు ♦ లుండు!" ననుచు
మనుజులకు సంశయము తోఁచు ♦ మాట నిజము.
ప్రజలజీవితము లను కా ♦ వ్యంబులందు
వఱలు సర్గలవంటి వీ ♦ వత్సరములు;
జరగిపోయిన వత్సర ♦ సమితి నెల్లఁ
జదివివైచిన సర్గల ♦ జాడ విడిచి
వానిలోఁ గన్న సుఖదుఃఖ ♦ భావములను
నెడఁదలోఁ బెట్టుకొని యాత్రి ♦ పడెద రేల!
వచ్చు సర్గను నే కత ♦ పట్టు గలదో
చల్లఁగాఁ బత్త్రముల విప్పి ♦ చదువుకొనుఁడు !

# ప్రకృతిప్రబంధకర్త.

---

దేవదేవ! మహాత్మ! త్వ ♦ దీయదివ్య
భావబోధకవిశ్వప్ర ♦ బంధమందు
నెచట శ్రీరామ మట్టితి? ♦ వెచటఁ జిత్ర
గింపవలెనని వ్రాసిము ♦ గించినావు?
మొదలు తుది లేని నీగ్రంథ ♦ మును సతంబు
నెంతచదివిన, నెంతయు ♦ హించుకొన్న
నెవ్వ రీకావ్యమును రచి ♦ యింపు మనిరో
యెవరికే కృతి నొసఁగితో ♦ యెఱుఁగ రాదు.
సుమధురమనోజ్ఞమృదుపదా ♦ ర్థములతోడఁ
బ్రిస్ఫుటప్రౌఢరుచిరభా ♦ వములతోడ
సలలితస్నిగ్ధసౌలభ ♦ శైలితోడ
నీప్రబంధంబు సర్వంబు ♦ నిండి యుండె
నీప్రబంధంబె సర్వమై ♦ నెగడుచుండె
నిట్టిసత్కావ్యమును రచి ♦ యించునూహా
మనఘ! యెప్పుడు కలిగిన ♦ దయ్య నీకు?
ఆకసంబున నోంకార ♦ మైనయపుడొ?
విపులగతి రేఁగి వాయువుల్ ♦ వీచినపుడొ?

కేలి కీరాకలాపంబు క్రమ్మై ♦ కేరలినప్పుడో?
ఉదకము కల్లోలతరంగమ్మై ♦ యొదవినప్పుడో?
భూతపంచకమ్మై భూమి ♦ పుట్టినప్పుడో?
మింటఁ జుక్కలుమిలమిల ♦ మెఱసినప్పుడో?
ధరణి జీవులు కన్నులఁ ♦ దెఱచినప్పుడో?
యెప్పుడు మొదలిడితో తెల్పు ♦ మీ మహాత్మ!
సర్వరక్షక మంగళా ♦ శాసనముగ
నీవు తొలుదొల్త వ్రాసిన ♦ నియమమాను
దివ్యగీతంబు నీదయా ♦ దృష్టిఁ జేసి
యేసుకృతిముల గానంబు ♦ చేసెనాఁడొ
యూఁతఁ దేగనధన్యాత్ముఁ ♦ డైనవాఁడు.
సదయ! సచరాచరప్రపం ♦ చమునఁ జేన
న్యాయభావసంస్కారార్థ ♦ మెల్లయెడల
నన్ని యెన్ని కీర్తులఁ బొంద ♦ లున్న యవియొ
యన్ని పాపలక్షలరాదు ♦ సఖిలమునకు
నఖిలమును నిండియున్న నీ ♦ యందికావ్య
మర్మగతిఁ బరసియున్నై ♦ యలపుచుండె.
అనఘ! నీవచించుచిస ♦ యవినె చేవ;
ఏమియు నీ గ్రంథములకు నెందుఁ ♦ దిరుగు లేదు;
దివ్యశిఖరి నీను నవ్వ ♦ నీసమయ్యె;

గ్రంథకర్తలకును గ్రంథ ♦ కర్త వీవు.
అమలతర మైన నీప్రబం ♦ ధమునఁ దక్కఁ
దనుసుఖావహముగఁ జల్లఁ ♦ దనముఁ గూర్చు
మలయమారుత మెచ్చోట ♦ మఱయుచుండు?
నేత్రపర్వంబుగాఁగ వె ♦ న్నెలలఁ గాయు
చందురుం డెందువాహ్యాళి ♦ సలుపుచుండు?
శ్రుతివిమోహనముగ దివ్య ♦ రుతులఁ దేల్చు
విహగసంతాన మేయెడ ♦ వెలయుచుండు?
జిహ్వ కింపగు రుచులచేఁ ♦ జెలఁగుచుండు
సరసవాహిను లెచ్చట ♦ జరగుచుండు?
ఘ్రాణతర్పణముగను సు ♦ గంధ మొసఁగు
కుసుమవిసరంబు లేకడ ♦ నెసఁగుచుండు ?
కవులు నిన్ననుసంధించు ♦ కాంతఁ జేసి
కావ్యములు వ్రాయుచుండు టొ ♦ క్కటియె గాని
యూహకొలఁది వర్ణించుట ♦ యొకటికాని
ప్రకృతిమర్మంబు గ్రహియించు ♦ పాటివారె ?
ప్రకృతిమాయల కెందులోఁ ♦ బడనివారె?
ప్రకృతి కెల్ల ననీతుఁ డౌ ♦ ప్రభుని నిన్నుఁ
బ్రకృతిఁ జేబంతిగాఁ బట్టు ♦ ప్రభుని నిన్నుఁ
బ్రకృతిశాసన మొనరించు ♦ ప్రభుని నిన్నుఁ

ప్రకృతియుఁ దెల్ల నిండిన ♦ ప్రభుని నిన్నుఁ
నూహసేయుట కేని వా ♦ రోపఁ గలరె?
వారుక విజాతిలోఁ జేరు ♦ వారె కాని
ని న్ననుసరించి వ్రాయఁగా ♦ నేర్తు మనుట
సాహసముగాదె కవిరాజ ♦ చక్రవర్తి!
అనుపమం బైన నీదు కా ♦ వ్యంబు నిట్టు
లెట్టి యోజనతోఁ దెల ♦ యించినావొ
యెంత యోచించుకొన్న నా ♦ వంత యైన
హృదయమున నయనంబులకు గోచ ♦ రింపకుండె.
నేను దిరిగాడు తెరువను ♦ నియతిఁ గాని
యాంత్రశక్తిని బ్రకటించు ♦ నాసఁ గాని
లోకములు మెచ్చునని నెడిలో ♦ లుపతఁ గాని
నాకు యశమబ్బునను చింత ♦ నమునఁ గాని
యర్థసంగ్రహణాపేక్ష ♦ నండి గాని
యీ మహాకావ్యమును రచి ♦ యించినావె?
జగములఁ దరింపఁజేయంగఁ ♦ జాలు నీకు
నఖిలశక్తులకును మూల ♦ మైన నీకు
సకలముఁ బ్రకాశింపఁజేయంగఁ ♦ జాలు నీకు
లోకమంతట నిండివె ♦ లుంగు నీకు
నందగా రాని పరమార్థ ♦ మైన నీకు

నుల్లమునఁ గోరఁదగిన దే ♦ మున్ననయ్యా!
మేము నీకృతిఁ జూచుచు ♦ న్నాము గాని
మేముఁ దన్మయశీలము ♦ న్నాము గాని
తెలిపినట్లుండి యేమియుఁ ♦ దెలియకుండఁ
దెలియకుండియు నట్లయు ♦ దెలిసినట్లు
నటనమును జేయుచుంటి మ ♦ నాథనాథ!
యెవరు నీకృతిమర్మము ♦ లెఱుఁగఁగలరు
దేవ ! యూహాద్యంతరహితమ్మై ♦ దివ్యగీతిని
భవ్యమై యొప్పుమహా ♦ కావ్యమునకు
నీవె వ్యాఖ్యాతవై ప్రీతిఁ ♦ నెరపకున్న
నెవఁడు వ్యాఖ్యానమును రచి ♦ యింపఁగలఁడు ?
నీమహాకావ్యమహిమం బ ♦ దేమొ కాని
పూర్వసందర్భముల బొంతఁ ♦ బోవకున్నఁ
జదువ మొదలిడ్డ నెచటికి ♦ చ్చోటి కెప్పటి
పై వలె రసభావములు బొంగి ♦ పొరలుచుండు;
నిట్టిమృదుశైలి సెక్కట్లు ♦ పట్టుపడెనో
దేవ! యెవ్వరికేని బో ♦ ధింపరాదె !
తాము వ్రాసినదొక్కప ♦ ద్యంబు నైన
నొరుఁ డొకండైనఁ బఠియించు ♦ చున్న యపుడు
కవుల కెంతియానందమో ♦ కలుగుచుండు

విశ్వమయ ! విశ్వమందు నీ • విపులకావ్య
మఖిలజీవులు గూడని • రంతరంబు
నెంతొ సంతోషమునఁ బఠి • యించుచుండఁ
గాంచునీకెంతి యానంద • గరిమ కలదొ
కాలఁదిపెట్టి వర్ణింపఁగాఁ • గలమటయ్య !
రమ్యమగుసాంద్ర ! యోకవి • రాజచంద్ర !
ఎన్నిజన్మాంతరంబులో • యెత్తి యెత్తి
యెచటొ దొరకిన సచ్చట • నేగ్రహించి
యిమ్మహాకావ్యమును పఠి • యించుచుంటి
మారొ ! యెప్పటి కప్పుడే • యభినవముగ,
నతిమనోహరముగ, సుర • సాశ్రియముగ,
సత్యముగ, సార్థకమ్ముగ, • సమధికముగ,
సర్వజనసమ్మతమ్ముగా, • సలలితముగ
ననుభవంబునకుం దోఁచు • నంతెకాని
పిసుఁ గొకింతయుఁ గలుగ దీ • వింత యేమొ!
కొక్కొరోయని తొలికోడి • కూసినపుడు
తొలుదెసఁ బ్రభాతకాంతులు • దోఁచినపుడు
కులుకుటెల్గునఁ బక్షులు • పలికినపుడు
తరులతాదులఁ బూవులు • విరిసినపుడు
తరుణభృంగాళి మొఱయుచు • నరుగునపుడు

వెడలి ప్రత్యూషపవనంబు ♦ వీచినపుడు
పూర్వరాగంబు కుంకుమఁ ♦ బూసినపుడు
చివురు లాకాంతి నైక్యంబుఁ ♦ జెందినపుడు
కూసి కోకిల కన్నెఱ్ఱ ♦ చేసినపుడు
పొడుపుఁగొండపై నెఱపొద్దు ♦ పొడిచినపుడు
తరణికిరణంబు లవనికిఁ ♦ దిరిగినపుడు
మెచ్చి తామరమొగ్గలు ♦ విచ్చినపుడు
బాలభానుండు మింటిపైఁ ♦ బ్రాకునపుడు
జరగిసకొలంది నీడలు ♦ దరియునపుడు
తలకు సూటిగ దినమణి ♦ నిలిచినపుడు
తరలి పడమటిదెసఁ బొద్దు ♦ తిరిగినపుడు
నాస విడి చాయ పెడమొగ ♦ మైనయపుడు
సపరగిరి ధాతురాగంబు ♦ లలమినపుడు
నపరవారిధి మిలమిల ♦ లాడునపుడు
కనకకాంతుల నీరెండఁ ♦ గాయునపుడు
నిట్టి పవ లంతయును ముద ♦ ముట్టినపుడు
మిన్ను తనభాగ్యమణి దాఁచు ♦ కొన్నయపుడు
వెలుఁగుఁ జీఁకటియును గాక ♦ వెలయునపుడు
సఖిలజగతిఁ దమోలత ♦ లలమినపుడు
పొలుపుగా మింటఁ బూవులు. ♦ పూచినపు

డాశ లన్నియు నేకంబు ♦ లైనయపుడు
మిణుగురుంబుర్వు లెగయుచు ♦ మెఱసెనపుడు
నించుమించుగ నెల యుదయ ♦ యించునపుడు
వెలఁదివెన్నెలకుప్పలు ♦ పెరిసినపుడు
పలుదెసలు చూచి కలకల ♦ నవ్వెనపుడు
కలువపూవులనెత్తావు ♦ లొలసినపుడు
దేవ ! యెక్కడప్పుడా ? దిన ♦ దినమునందు
గాఢనిద్రను బొందిన ♦ గడియయేమొ
కాని నిక్కంబుగాఁ గల ♦ లోనఁగూడ
నవరసాశ్రియ మగునీయ ♦ నంత కావ్య
గతులు సూచుచు నానంద ♦ గరిమఁ గాంచి
చదువుకొనుచుందు మొకపంత ♦ చవులు దేర.
చదివినకొలంది మాకు నో ♦ సదయహృదయ
దినము నీమీఁది భక్తి వ ♦ ర్ధిల్లుచుండు.
ప్రబలగౌరవమో యని ♦ ర్వాచ్యమైన
ప్రేమయో మాహృదయవీథిఁ ♦ బెరుఁగుచుండు
నేమహాకావ్యమును బఠి ♦ యించునప్పు
డామహాకావ్యకర్తపై ♦ ననుపమాన
భక్తిగౌరవప్రేమముల్ ♦ ప్రబలుచుండు;
నదిగదాయుత్తమోత్తమ ♦ మైనసుకృతి !

అట్టిమహిమంబు నీకావ్య • మందె కలదు,
అట్టిరచనాప్రశస్తి నీ • యందె కలదు,
కాన, త్రికరణశుద్ధిగా • గౌరవించి
దేవ! నీమీఁదిప్రేమ వ • ర్ధిల్లుకొఱకుఁ
బ్రవిమలజ్ఞానసంపత్తిఁ • బడయుకొఱకు
నవ్యయానంద పరిపూర్తి • నందుకొఱకు
నెపుడు నీకావ్యమే పఠి • యింతు మయ్య!
పఠన మిటు సేయఁ జేయ నె • ప్పటికి మేము
దీని ముగియింపఁగల మయ్య! • దేవదేవ!
ఇమ్మహాకావ్యజలధిలో • నెంతకాల
మీఁది యవ్వలియొడ్డున • కేఁగఁగలము?
ఈవలావలి యొడ్డులం • దెచటికేనిఁ
గష్టపడి యెట్టులో చేరఁ • గలమయేనిఁ
దీరమునఁ గూరుచుండి నీ • దివ్యకావ్య
మహిమ యెంతటిదో యొక్క • మాటలోన
యింతలో నంతయును గ్రహి • యింపఁగలము.
కాని తొలిగాథ తెలియంగ • రానిమాకు
నవల నేమున్నదో చూచు • నంతకంటె
నాది గాంచుటకే యాస • యధికమయ్యె.
సర్వభూతదయాపర • సాధుహృదయ!

మాయభిమతంబుఁ దీర్పవే • మానసీయ !
తాపకనమహాప్రబం • ధంబునందు
నాదిసింహాసనంబుపై • నధిగమించి
సర్వశక్తిస్వరూపప్ర • సన్న మగుచు
సనుపమానాతిలోకర • హస్య మగుచు
మూలకారణతత్త్వప్ర • బోధ మగుచు
నిర్మలానందవిజ్ఞాన • నిలయ మగుచు
నాదులకు నాదియైన నీ • యందిగీత
మెప్పు డుపదేశ మొనరింప • నెంచినావు ?
ఎప్పుడు గానంబు సేయింప • నెంచినావు ?
ఎప్పుడు మాకభిముఖముగా • నెంచినావు ?
ఎప్పుడు పిలిచిన నోయన • నెంచినావు?
అప్పుడు నీవేమి బోధింతు • వయ్య మాకు ?
అప్పుడు కోరుట కేముందు • వయ్య మాకు ?
అప్పుడు నీవలె రచియింప • నగును గాదె !
అప్పుడు నీవంటి పూర్ణానంద • మగును గాదె !
సచ్చిదానందమూర్తి ! వి • శాలకీర్తి !

# ప్రేమ.

---

ప్రేమమున లోకముదయించె • నేమొ ? కాక
ప్రేమమే లోకమునఁ బుట్టె • నేమొ ? కాక
ప్రేమ లోకమయం బయ్యె • నేమొ ? కాక
లోకమే ప్రేమమయమ్మైవె • యుండునేమొ !
ఏమయిననేమి, కొంచెమూ • హించిచూడఁ
బ్రేమమయుఁ డీశ్వరుఁడు; సృష్టి • ప్రేమమయము;
ప్రేమమయములెల్లజీవులు • ప్రేమయొకటె
పావనంబైనదని బోధ • పడుచునుండె.
అంతరంగమునిండి తో • ల్కాడు నేది ?
యితరభావంబులను పోఁగ • నీనిదేది ?
కష్టసుఖములభేదంబుఁ • గననిదేది ?
ప్రతివిధానంబునకు వాంఛ • పడనిదేది ?
యవిరతానందదాయక • మైనదేది ?
యదిగదా యుత్తమోత్తమ • మైన ప్రేమ.
అట్టి ప్రేమంబునకు విష • మమృతమగును;
కాలకాకోదరము పూల • మాలయగును;
దావపావకజ్వాల సుఖేనవో • ద్యానమగును;

జ్వలనకుండంబు చందన • కలశమగును;
బండఱానేల యరవిరి • పానుపగును;
మండువేసవియెండ రే • యెండయగును;
మృత్యుదేవత పరమాప్త • మిత్రమగును;
అట్టిపేర్మిపరాక్రమం • బెట్టయెదుట
నట్టి పేర్మిసుధావృష్టి • యెట్టయెదుట
నట్టిపేర్మిపరితాపాగ్ని • యెట్టయెదుట
నట్టిపేర్మిమాపథరంబు • నెట్టయెదుట
నట్టిపేర్మిమృగేంద్రంబు • నెట్టయెదుటఁ
గలుషకామాంధకారంబు • నిలువఁగలదె?
నిర్గళక్రోధదావాగ్ని • నిలువఁగలదె?
ఖలవిలోభపతంగంబు • నిలువఁగలదె?
నీచమోహాపికారంబు • నిలువఁగలదె?
నిష్ఠురమదోన్మత్తేభంబు • నిలువఁగలదె?
నింద్యమాత్సర్యవిషఫణి • నిలువఁగలదె—
ధన్యమగునట్టిపేర్మిపవి • వంచకమున
కమరపట్టణ మొకపల్లె • యైనఁగాదు;
హద్దులేనట్టిపేర్మిమర • సాలయమున
కంబునిధి యొకశీకర • మైనఁగాదు.
వేయుగన్నులవెలయు నా • పేర్మిగతులఁ

గన్నుగనతోడ నెవ్వాఁడు ♦ గాంచఁగలఁడు?
తూరుపునఁ బుట్టి మిన్నెక్కి ♦ తొంగిచూచి
యబ్ధిఁ బొంగించి కువలయ ♦ మలరఁ జేసి
కమలజాండకటాహంబుఁ ♦ గలయఁ బ్రాకి
చలువలనుగు ప్రమ్మరించి ప్ర ♦ శాంతి నెసఁగు
పావనప్రేమచంద్రికా ♦ పటలమందు
నెంతయమృతంబు గలదొకో ♦ యెవరి కెఱుక?
యెంతమాధుర్యమున్నదో ♦ యెవరి కెఱుక?
యెంతలావణ్యమున్నదో ♦ యెవరి కెఱుక?
యెంతయానందమున్నదో ♦ యెవరి కెఱుక?

---

ఆంధ్రపత్రికాగ్రంథనిలయము.
అనుబంధగ్రంథమాల. 38.

# సన్న్యాసిని.

ఇది

కర్ణాటకగ్రంథమునుండి

బాలాంత్రపు వేంకటరావుగారిచే

నాంధ్రీకరింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే

సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు

ఆంధ్రపత్రికాముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1916.

వెల రు 0—2—0.

నళిని ప్రిఖ్ల్పవదనయై, బాల్యసఖుఁడగు కుమారసింహుని కరకమలములనుబట్టుకొని, నవ్వుచు నవ్వుచు నీ నదీతీరమునఁ గూర్చుండి మాటలాడుచును — నదీజలములఁ బుష్పములను వైచి చిన్నిచిన్ని పాదములతోఁ బుష్పనిచయమును దరంగమాలికలపై పునకుఁ ద్రోయుచును — జలములదిగి, పరుగువారుచు, వాడుచు, నీఁదులాడుచును — ఉన్న కాలమునందా మెపరిణామ మెట్లగునని యెవ్వ రెఱుంగుదురు?

ఆనాఁడు — ఇదే నదీతీరమునందుఁ గుమారసింహునితోఁ దమభవిష్యద్విషయమునుగూర్చి మాటాడుచున్నప్పుడు — కల్పనాచక్షువులచే వారిరువురును తమభావిసుఖసుందరచిత్రమును జిత్రించుచున్నప్పుడు — ఒకదినమునఁ గాకపోయిన నొకదినమునైన శ్మశానవాసినియగు సన్న్యాసినీవేషమునఁ దా నీనదీతీరమునకు వచ్చి యీతీరవాలుకయునను సంగతి నళిని యొకనాఁడైన స్వప్నమునందైన భావించుకొన్నదియా? —

వసంతకాలమునందలి యొకప్రభాతసమయము — నదీచంచలవక్షమునందు బాలభానుని యరుణకిరణములు తరంగమాలికలతో నాడుకొనుచుండెను. తీరమున గుబ్బగ బెరిఁగియున్న యొక లేఁతమామిడిచిగురుఝొంపములోఁ జేగండుగోయిల స్వరయుక్తముగఁ గూయుచుండెను — అక్కడఁ గుమారసింహుఁడును, నళినియుఁ గూర్చుండియుండిరి.

లినిముఖమునం దిప్పుడానగవులేదు. ఆమెకన్నుల నశ్రువులు
నిండెను—మీవాడ సేనాపతియగు నజయసింహుడు యవ
నసేనాపతి యగుబహాబత్ఖాను నరికట్టుటకై నేడు కొండదారి
గుండ బ్రయాణముచేయును. కుమారసింహుడు నాసమ
యమున దనసేనతో నజయసింహునకు సాహాయ్యము
బయలుదేరును— అను నీవిషయమున నళిని కాతరతా
నొందెను. ఒకసు స్త్రీలోంగొట్టినపుష్పయుగ్మమువ
రుపోడబాయకుండ కట్టిగెపెద్దవారై—
ను విడలిపోయినపిమ్మట నేకాకినినై నె
సేయుదు నని యోచించుచుండుటచేత నే
వులునిండెను—

కుమారసింహుడు నళినికన్నులన
ఏడ్చుటకేమిటుందులకు? నేనీసారి వేగముగనే
యెను. నళినిమాటాడలేదు. నీరవమై, య
ములతో గుమారసింహునిముఖమునే చూచు
మారసింహుడు మరల నిట్లనియెను. "శతృసం
మహారాజద స్త్రమగు జయమాలికనుదెచ్చి యెప్పుడ
మునం దరిమెదనో, అప్పుడు—" చెప్పుచుండగనే
సింహుని ముఖముద్దీప్తమయ్యెను—కన్నులు సజలములై
జ్యోతిర్మయములుగను మారెను. ఆజన్మమునైన య

యూశాకల్పనలు, సంపూర్ణరూపములతో, నాకనులయందు,
మూర్తిమంతములై కనఁబడసాగెను. మఱియొకసారి మృ
దుస్వరముతో మెల్లమెల్లగ నాతఁడిట్లనియెను. "అప్పుడు—
నళినీ!—అప్పుడు—"—ళినియు సజలనయనయై యించుక
న్నెను. కుమారసింహుఁ డింక మాటాడుట కవకాశము లే
ళినికరయుగమును నిజహస్తమధ్యమున నుంచుకొని,
హ్యానేత్రములతో, ముగ్ధునివలెఁ గేవలమామె ము
కే చూడఁదొడంగెను. ఎంతకాలమట్లు జరగెనో
?ఁ దెలియును? అంతలోఁ గొండదారినుండి,
ను, గుఱ్ఱములడెక్కలచప్పుడులును, రణ
న్నులును, వినఁబడియెను. నిద్రనుండి
నై కుమారసింహుఁ డిట్లనియెను. "రా
ము వచ్చుచున్నట్లు తోఁచుచున్నది. స
నిజాతము!"
ను లేచివచ్చి మార్గపార్శ్వమున నిలువఁబడిరి.

## రెండవ ప్రకరణము.

మార్గమునందు మహాజనసమ్మర్దము — కోలాహలము! గిరిమార్గపార్శ్వములందున్న గ్రామనివాసు లిట్టి కోలాహల మింతవఱ కెప్పుడును గాంచలేదు. రాజధానినుండి సైన్యమువచ్చియున్నది. సుసజ్జితులగు నాశ్వికసైనికులు తండోపతండములుగఁ దిరుగుచుండిరి. వారి శస్త్రాస్త్రములు సూర్యుని కాంతికిరణములతోఁ దళతళ మెఱసిపోవుచుండెను. గ్రామవాసులందఱును నేఁడు తమతమ గృహములను విడిచివచ్చి యీసైన్యసమారోహమునఁ జూచుచు మార్గమున కుభయపార్శ్వములను జేరియుండిరి. ఈనూతన మహోత్సవమునుజూచి నళినియు ముగ్ధయైపోయెను. జనప్రవాహాఘాతములచేఁ గుమారసింహుఁడు నళినిపార్శ్వమునుండి యెప్పుడు ప్రక్కకుఁ దొలఁగిపోయినదియు నామె యెఱుంగదు. అకస్మాత్కముగా నాబాలిక స్నిగ్ధనేత్రములనుండి భయవిహ్వలకటాక్షము ప్రకటీకృతమయ్యెను. నళినియల్పదేహము వాయుతాడితవల్లీపల్లవమువలెఁ గంపింపఁ దొడంగెను. విశృంఖలాశ్వమొకటి జనసమూహమును ద్రొక్కికొనుచు ద్రుతగతితోఁ దనసమీపమునకు వచ్చుచుండుటను నళినిచూచెను. ఇఁక నవకాశము లేదు—ఒకటి రెండంజెలు!— ఒకటిరెండు నిమిషములు!— ఆపై నిఁక గుఱ్ఱపుడెక్కలక్రిందఁబడి

తుత్తునియలుకావలయును !—బాలిక భయమునఁ జీత్కారముసేయుచు నిలిచినచోటనే మూర్ఛితయై పడిపోయెను. పడెనో, లేదో—తెప్పపాటుకాలములో నశ్వారోహకుఁడగునొకపురుషుఁడు గుఱ్ఱమునుండిదిగి యామెనెత్తి తనతొడలపైఁ బరుండఁబెట్టుకొనియెను.

మూర్ఛ తెలిసినపిమ్మట నళినికిఁ దాను, తనతండ్రిగృహమునఁ దనశయ్యయందుఁ బరుండియుంటిననియు, అపరిచితుఁడగుయువకుఁ డొకఁడు సమీపమునందుఁ గూర్చుండియౌత్సుక్యముతోఁ దనముఖమునే చూచుచుండెననియు బోధయయ్యెను.

## మూఁడవప్రకరణము.

నదీతీరమునఁ గుమారసింహుఁడొక్కఁడే యుండెను—తీరమునందున్న వకుళవృక్షము పూలచేనిండి పరిమళించుచుండెను!—పూలమాలలనుగట్టుటకు నళినియింకనురాలేదు!—కుమారసింహుఁ డొక్కఁడేకూర్చుండియుండెను! —నళినిమునుపటివలెఁ బ్రతిదినము నాడుటకై యిప్పుడక్కడకు వచ్చుటలేదు. ఒకవేళవచ్చినను మునుపటియట్లు కుమారసింహునితోనిప్పుడంతగా మాటాడుటలేదు! పూవులనేరి తెచ్చి మాలి

కలుగాఁగట్టి మునుపటివలెఁ గుమారసింహునికంఠము నలంక రించుటలేదు!—కుమారసింహుఁడలంకరించినప్పుడుగూడ మునుపటివలె నవ్వుచునవ్వుచు నుత్ఫుల్లనయనములతో నిపు ణతనిని జూచుటలేదు!!—వేయేల?—కుమారసింహునిసహ అనునయప్రయత్నములచేతనుగూడ నామెముఖకమలమున మును పటివలె సరళమును, అనురాగసూచకమునగు నాపూర్వమం దహాస మంకురించుటయే లేదు!!!—కాని, యజయసింహు ని దూరమునుండి చూచినచోఁ జాలును!—ఆమెభావమే మాఱునంతను! ఆమెనయనముల స్వాభావికకాంతి— అధరము నందలియనురాగవ్యంజకమగునగవు—అన్నియును మొదటి కంటె నధికముగఁ బ్రకటీకృతములగుచుండును!!!

శైశవమునుండియు, కుమారసింహుఁడును, నళినియు నిరువురు నొక్కచోఁ బెఱిఁగి పెద్దవారైరి—ఇరువురునొక్క చో నాడుకొనిరి. ఇరువురిజీవనము నచ్ఛేద్యస్నేహపాశముచే దృఢముగఁగట్టఁబడియెను. ఇరువురిమనస్సునొక్కటియే— ఇరువురిహృదయములును నొకరికొకరికిఁ దెలియకుండనుం డుటలేదు. ఒకరిప్రేమయందు మఱియొకరి కవిశ్వాస ము లేదు—అయినను, యిరువురకింకను వివాహముకాలేదు. నళినిని జేపట్టు యోగ్యతనుసంపాదించినపిమ్మట, నామెతండ్రిన డిగి యామెను భిక్షగాఁగొనియెదనన్న కుమారసింహుఁడు భావిం

చియుండెను. ఆతనియాశ పూర్ణమగుట కిదియే సుసమయము—
యుద్ధము ముగిసిన పిమ్మట, దాన సంపాదించుకొన్న వీరత్వగౌర
వములను నళిని చరణకమలముల కుపహారము నొసంగి యామె
కరకమలములనుండి స్వయంవర పుష్పమాలికలను బరిగ్రహిం
చెదనని కుమారసింహుఁ డెంతయో యాశతో నుండెను. ఆక
స్మికముగా నాయాశాదుర్గము—ఆ స్వప్నరాజ్యము—సమస్త
మును బిడుగుపాటున భస్మపటలమై పోవునా యేమి?—ఆతఁ
డు తెలివిదెచ్చుకొని చూచెను—నళిని తనది కాదు!—ఆ నళిని
యజయసింహునకుఁ జేరిపోయినది!!!

కుమారసింహుఁ డొక్కఁడే కూర్చుండి యీవిధము
గా భావించుచుండెను. మఱియు, నళినిరాకకై యెదురుచూ
చుచుండెను. యుద్ధమునకు బయలుదేరుటకుముందు, ఒకసా
రి, యామెను జూడవలయునని యాశ—పిమ్మట, నొకవేళ
మఱచిపోవలసియున్నను, మఱచిపోయెదను!—గ్రామము
నకుఁ దిరిగివచ్చినచో నెట్లయిన నగును. రాకున్నచో నిదియే
కడసారి చూపుగాదా! ఎందువలన నేనామెను మఱవఁజాలకుం
టిని?—అని యనుకొనియెను. తనజీవనసంబంధమైన యా
శాజ్యోతి యారిపోవుటయేమో నిజము—కాని, ఇదియే యాత
నిజీవనసర్వస్వమా యేమి? యుద్ధక్షేత్రమునందు యశస్సును
సంపాదింపవలయునని యాతనికిఁ జిన్నప్పటినుండియు మఱి

యొకయాకాంక్షగలదు. చిన్ననాఁడు, తల్లితోడ పైఁగూర్చుండి దుష్టయవనుల యత్యాచారచరిత్రమును వినుచున్నప్పుడాతని హృదయశోణిత ముత్తప్తమైపోవుచుండెడిది-శత్రురక్తముచే రంజితుఁడనై తండ్రివలెనే వీరనామమును పొందెదఁగాక!—అనునాకాంక్ష యప్పుడాతనికి జనించెను. ఆయాకాంక్షను నివృత్తి చేయుటకు నళినీప్రేమకును శక్తిలేదు-అది, ఆయాకాంక్షను నివృత్తిచేయుటకు మారుగ నదియింతవృద్ధిచేయుచుండెను. యశోగౌరవమే నళినీలాభమున కుపాయమని యాతఁడు భావించుచుండెను. అందువలన యశస్సంబంధమైనయాయాకాంక్షయుఁ బ్రేమాకాంక్షయు నింతవఱకాతని హృదయమునందపూర్వమైన యొకరాసాయనిక సంబంధమును (Chemecal Combination) గలిగించినవి. అంతలో నీయజయసింహుఁడు మధ్యనడ్డమువచ్చి యారెండింటి సమ్మేళనమును బాడుచేసివైచెను. కేవలము నాయశస్సంబాధమగునాకాంక్షయే యిప్పుడాతని హృదయమున స్వయముగ నధికారము సేయఁదొడంగినది!—నళినియిప్పుడజయసింహుని ప్రేమించుచున్నది—నళినియిప్పుడజయసింహునకిచ్చుటకే నిశ్చయింపఁబడినది!—యుద్ధావసానమున నజయసింహుఁడిక్కడనుండి తిరిగివచ్చి యామెను పెండ్లిచేసుకొని తీసికొనిపోవును! !

కుమారసింహుఁ డొక్కఁడే కూర్చుండియుండెను-నది.

మునుపటివలెనే కలకలనినాదముతోఁ బ్రవహించుచుండెను. ఆకాశ మపరాహ్ణసువర్ణకాంతిచే రంజితమై నదీనిర్మలవక్షోభాగమునఁ బ్రతిబింబించుచుండెను. తీరమునందున్న వటవృక్షముయొక్క యొకవిశాలశాఖ, మునుపటివలెనే యిప్పుడుకూడనాసువర్ణప్రవాహముపైఁ గృష్ణవర్ణచ్ఛాయను బ్రసరింపఁజేయుచుండెను. తరంగితములగుచున్న యీఛాయాకాంతులను జూచుచుఁ గుమారసింహుఁడొక్కఁడే కూర్చుండియుండెను. అపరాహ్ణాలోహితకాంతియు క్షణక్షణమునకును వృద్ధిఁబొందుచు నాకృష్ణవర్ణచ్ఛాయపై మఱియొకవిధమగుఛాయగాఁ బ్రతిబింబింపఁదొడంగెను. కుమారునిహృదయము గుబగుబ యుద్రేకింపసాగెను. స్వల్పకాలమాత్ర మామనోహరచ్ఛాయను ఱెప్పవేయకుండఁ జూచుచునుండి పిమ్మట వకుళవృక్షముక్రిందినుండి లేచి మెల్లమెల్లగ నావటవృక్షముక్రిందికివచ్చి నిలుచుండెను-ముందునకుఁ జూచెను—పశ్చిమాకాశప్రశాంతలోహితకాంతి, అతిప్రకృష్టమైననళిని విషణ్ణవదనము మధురభావముతో నుజ్జ్వలింపఁజేయుచుండెను. నళినియు నాయాకాశముపై పునకుఁజూచుచు నేడ్చుచుండెను. నళినినయనములయందశ్రుజలము లుండుటనుజూచిఁ గుమారుఁ డీవఱకెప్పుడును సహింపలేను—ఇప్పుడును సహింపలేకపోయెను. అతఁడు తన దుఃఖమునుమఱచి కాతరస్వరముతో "నళినీ! ఏడ్చుట యెం

దులకు! " అని యడిగెను.

కుమారసింహుఁడేనళినినిబ్రేమించుచుండెనో యానళినియు నొకకాలమున నాతనిని బ్రేమించుచుండెను. ఇప్పుడామెయనురాగము భిన్నపాత్రియం దర్పితమగుటను జూచి యాతఁడు సహింపఁగలఁడా?—ఆతనిహృదయమున కెంతటి వ్యథకలిగియుండునోగదా!—నళినిమనసునకించుకంతయు నిట్టివిచారమేకలుగలేదు. ఆమె కేవల మాకులహృదయయై మొదటివలెనే విశ్వాసపూరితహృదయముతో బాల్యసఖునియొద్దఁ దనహృదయమునువిప్పి, రోదనము సేయుచు "కుమారసింహా! ఏమిచెప్పుదును? అజయుఁడు యుద్ధమునకుఁబోవును. ఇఁక నాతనిసందర్శనములభించునా ? "అనియెను.

కుమారసింహునిహృదయకుహరమునుండి దీర్ఘమును, రుద్ధమునగు నొకనిశ్వాసము మెల్లమెల్లగనిర్గతమయ్యెను. బహుకష్టముతోసహించుకొని యాతఁడు సమస్వరమున "లభింపకపోవుటయేమి?" అనియెను.

## నాలుగవ ప్రకరణము.

ఇంక నాశలేదు! అజయసింహుండు శత్రువులనిరోధించుట కసమర్థుండై పోయెను. మిడుతలదండువలె శత్రుసైన్యము మేవాడసైన్యసమూహము నాక్రమించెను. హతబుద్ధులును, విశృంఖలులునగు రాజపుత్రసైనికులలోఁ గొందఱు యుద్ధభూమియందు నిలిచి శత్రువుల శస్త్రఘాతములను సహించుచుండిరి. కొందఱు శూన్యప్రదేశములఁ దమకత్తుల నిష్కారణముగ విసరుచుండిరి. కొందఱు సైన్యాధీశునియాజ్ఞనవహేళనముచేసి పలాయనపరులగుచుండిరి. హిందూసైన్యమునం దెక్కడఁజూచినను, భయము—నిరాశ—హాహాకారము—మొదలగునవియే నిండియుండెను. నిరుపాయుండై యజయసింహుండు నధికప్రస్తావమును జేసెను. యవనసైన్యమునందుగర్వాపూర్ణమగు జయధ్వని బయలుదేరెను.

ఇంతవఱకును కుమారసింహుండు తన రెండువేలసైనికులతోడను నింకనొకవైపున శత్రుదమనకార్యమునఁ బ్రవేశించియుండెను. సౌభాగ్యవశమున వారలనోడించి యిప్పుడాతఁ డజయసింహునకు సాహాయ్యముగా వచ్చిచేరెను. విజయశాలురగు కుమారసింహునిసైనికుల హుంకృతులతో భీతచిత్తులై పలాయనోద్యోగులయియున్న యజయసింహుని

సైనికులు మరల యుద్ధౌత్సుక్యమున శౌర్యబద్ధులుకాఁదొడంగిరి. జయోన్మాదముతోఁ గుమారసింహుఁడు సైన్యపంక్తులఁ బఱుగువారుచు నంతటనుజ్ఞాపూర్వకమైనయుత్సాహవాక్యములఁ జెప్పసాగెను. అప్పుడందఱును సముత్సాహులై జయధ్వనులను జేయుచుఁ బరిబరిప్రతాపముతో — ఆహిందూసైనికులందఱును — అస్త్రప్రచాలనము సేయఁదొడంగిరి. భాగ్యప్రవాహము వెనుదిరిగెను. యవనసేనాపతియగు బహాబ్ఖాను పలాయితుఁడయ్యెను. ఈసారి యవనసేనయందెల్లెడల భీతియే నెలకొనియెను — అందఱును నదరి పాఱిపోవఁదొడంగిరి. కుమారసింహుఁడు పలాయితుఁడగుచున్న బహాబ్ఖానుని వెన్నంటి గుఱ్ఱమును బఱుగెత్తింపసాగెను.

గాయపడియున్న బహాబ్ఖాను గుఱ్ఱము స్వల్పదూరముపోయినపిమ్మట భూమిపైఁబడిపోయెను. కుమారసింహుఁడు గుఱ్ఱమునుండిదిగి యాతనిసమీపమునకుఁ బోయెను. బహాబ్ఖాను ప్రాణహీనుఁడై పడియుండెను. తన్ననుసరించి వచ్చుచున్నసైనికుల కాతనినెత్తికొని తీసికొనివచ్చుట కాజ్ఞయిచ్చి కుమారసింహుఁడు నిజశిబిరాభిముఖుఁడై బయలుదేరెను. మార్గమధ్యమునం దజయసింహుఁ డొకచెట్టుక్రిందఁ బడియుండుటనుజూచి — ఆహతుఁడైన యాతఁడు సాహాయ్యము లేకుండనుండెనని యూచించి — ఆసైపునకుఁ దనయశ్వము

ను బరుగత్తించెను.

అప్పుడు కుమారసింహుఁ డశ్వమునుండి క్రిందికిదుమికెను—అజయసింహునకును, నాతనికిని, రెండుమూరలదూరమేయుండెను—ఇఁక నేమున్నది?—కొంచెము సేపటిలో—కాని, యంతలో దూరమునుండి యొకయవనసైనికుఁ డజయునినైవునకు ఫిరంగినిగుఱిపెట్టియుండుట, కుమారసింహుని కంటఁబడియెను! మెఱపుమెఱసినంతలోఁ బరుగెత్తికొని వచ్చి యావీరుఁ డజయసింహున కడ్డముగానిలుచుండెను. అరనిముసములో గుండువచ్చితగిలెను-ఆహతుఁడగు కుమారసింహుఁడు భూశాయియయ్యెను.

భూమిపైఁ బడుచుండఁగనే నళినిని వీడ్కొనివచ్చిన యానాఁటియామె యశ్రుపూర్ణవదనము కుమారసింహున కు జ్ఞప్తికివచ్చెను.

## ఐదవప్రకరణము.

యుద్ధమునందు జయముకలిగినపిమ్మట సేనాపతియగు నజయసింహుఁడు ససైన్యుఁడై రాజధానికివచ్చియుండెను. ఆహతుఁడగుకుమారసింహుఁడును నక్కడకుఁదీసికొనిరాఁబడియెను. ఆఘాతముచే నాతఁ డింకను స్మృతినందకపోయినను

బ్రదుకుననునాశమాత్ర మత్యల్పముగానుండెను.

సంసార మింద్రజాలక్షేత్రము. అదృష్టుఁడనునైంద్రజాలికుఁ డెట్టికౌశలముతో నీయింద్రజాలక్రీడనారంగమునఁ జూపుచున్నాఁడో దేవతలే యెఱుంగఁజాలకున్నారు. అట్టివారలకే యది యసాధ్యమైనప్పుడు, మనుష్యులమాట చెప్పుటయెందులకు? కుమారసింహునికాలముననే యుద్ధముజయింపఁబడినది. అయిననేమి? సేనాపతియగు నజయసింహుని యశోగౌరవముల యభివందనముచేతనే రాజధాని నిండిపోవుచుండెను — ప్రాబల్యప్రభావము సర్వత్ర వ్యాపించును. న్యాయముకూడ దానియెదుటఁ దలయెత్తఁజాలనంతటి దుర్బలమైనదగును—కుమారసింహునిసైనికులుగూడ జరగుచున్న ప్రసంగమునకు విరుద్ధముగ మాటాడుటకు సాహసింపలేరు. తమప్రతివాదమునువిని, అజయసింహుఁడుక్రుద్ధుఁడై తమకెట్టిశిక్షవిధించునో యెవ్వరెఱుందురు! మొట్టమొదట సత్యమును బ్రకటించుటకు వారు సంకోచింపకపోయినను, రాజధానియందలిప్రజలు వారిమాటలనువిని పరిహసింపసాగిరి–ఎంతమాత్రము నామాటలను నమ్మలేదు. దీనితో నామాటలనువినినయజయసింహునిసైనికుల భయప్రదర్శనము చేరెను. అందువలన నదిమొదలుకొని వారు సత్యస్థితినిరహస్యముగాఁ జెప్పుకొనుచు, బహిరంగముగా నజయసింహునివిజయమును

బహిష్కరింపసాగిరి.

కుమారుఁడు శయ్యాగతుఁడై యీప్రాబల్యరాజ్యమునుండి చాలదూరము పోయియుండెను. పాపము! అతనిపక్షమువా రెవ్వరైనను దీనిని సహింపఁగలరా?

నేఁడు రాజధానియందు మహోత్సవము! మహారాజు నేఁడే సేనాపతిని సన్మానింపనుండెను! దుర్గప్రాంగణమునందు సభకూడియుండెను!! వేలకొలఁది సైనికులును నగరవాసులును నుత్సుకచిత్తులై సభనలంకరించియుండిరి. అప్పుడు మహారాజు సింహాసనమునుండి లేచి వజ్రఖచితమగు పిడిగలఖడ్గము నొరనుండితీసి సైన్యాధిపతికభిముఖుఁడై యిట్లు చెప్పఁదొడఁగెను—

"సేనాపతీ! అజయసింహా! నీమూలముననే నేఁడు మేవాడరాజ్యము శత్రుప్రముక్తమైనది! నీవేమహాత్కార్యమును జేసితివో దానికనుగుణమగుపురస్కారమిదిగాదు—ఇది కేవలము—"

రాజుమాటలుముగియులోపల దర్శకులజయధ్వనిచే దిగంతములు పరిపూరితములైపోయెను. జయధ్వని శూన్యమునందు విలీనమైపోయినదో లేదో—అంతలోనే యొక వృద్ధ సైనికుఁడు ద్రుతగతితో ముందునకువచ్చి యుచ్చస్వరమున "మహారాజా! రాజాధిరాజా! అపరాధమును మన్నింపవల

యును. ఏకార్యమును చేసెనని మహారాజుగారాయనకు బహుమానమునిచ్చుటకుఁ బ్రస్తుతులై యుండిరో, ఆతఁడందులకు యథార్థమైనయధికారికాఁడు. యుద్ధమున జయించినవాఁడజయసింహుఁడుగాఁడు. యుద్ధమునఁ బరాజితుఁడై సంధినిజేసికొనుటకై ప్రవృత్తుఁడై యున్నప్పుడు ప్రభుశిఖామణియగుకుమారసింహుఁడు యుద్ధము చేసి నిజబాహుబలంబునజయించెను. !!" అనియఱచెను.

నలుదెసలవారును విస్మయముతో నిస్తబ్ధులైపోయిరి. ఆజయసింహునిముఖ మెఱ్ఱఁబడియెను. ఏమియును నిశ్చయింపఁజాలనివాఁడై మహారాజు బహుమానఖడ్గము నొరలోఁ జేర్చి" సేనాపతీ! చెప్పుము! ఈతఁడువచించుదానిలో నేమైన సత్యమున్నదియా?" అనియెను.

రక్తవర్ణవిశిష్టమగు నజయసింహునిముఖ మాకస్మికముగా వివర్ణమైపోయెను. క్షత్రియుఁడైన యాతనినోటినుండి మిథ్యావాక్యమెట్లు బయలువెడలును? కాని, ఏయశస్సు—ఏ గౌరవము—కేవలము తనదనియే యనుభవించుచుండెనో—ఏదిపరధనమని యింతవఱకును—ఒకక్షణమైన మనస్సునఁబొడకట్టలేదో—అట్టిదాని నాకస్మికముగా దొంగవలె విడిచి పెట్టుట యెట్లుసాధ్యమగును? ఏమిచేయవలయునో తెలియఁ గఁజాలక, అజయసింహుఁడు—" మహారాజా! ఎవ్వఁడు న

న్నపరాధిగాఁ జేయుచున్నాఁడో యాతఁడే దానిని సప్రమాణముగ ఋజువు చేయునుగాక! నా పక్షమున నేను సత్యమును చెప్పినను, అది సత్యముగా నెన్నఁబడదు—" అనియెను.

అజయసింహుని యీ వాక్యములను విని సభ్యులందఱును సాధువాదములఁ జేయసాగిరి. మహారాజా వృద్ధసైనికునిఁ జూచి "సైనికా! నీ ప్రభువే యుద్ధమున జయించెననుటకుఁ దగిన ప్రమాణ మేమియున్నది?" అనియడిగెను.

సైనికుని పేరు రణసింహుఁడు. సత్యబలముచే శరీరము ప్పొంగ నా రణసింహుఁడు "ఇఁక నేమి కావలయును? నా మాటయే ప్రమాణము! నేను క్షత్రియుఁడను గానా?" అనియెను.

మహా— "నిశ్చయము! నీవు క్షత్రియుఁడవే!! కాని, నీవలెనే యజయసింహుఁడును క్షత్రియుఁడు!! నీ మాటయే నిజమైనచో నజయసింహుఁడు చోరుఁడగును!!!

రణసింహుఁడు కోపము నాపఁజాలక "అజయసింహుఁడు చోరునికంటెను నధముఁడు! కుమారసింహుఁడే యాతని ప్రాణములను గాపాడియున్నాఁడు!" అనియెను.

మహారాజు కోపముతో "సైనికా! ఊరకుండుము! ఇది రాజసభ! తిల్లాడు తావు కాదు. సరియైన సాక్ష్య మేమైన నున్నచోఁ జెప్పుము! లేనిచో నడువుము" అని గద్దించి పలికెను.

రణ—సాక్షులా! కుమారుని రెండవేల సైనికులున్నారు!

మహా—రెండు వేరెండులకు? ఇరువురను బిలిపింపుడు!

రణసింహుఁ డిరువురుసైనికులను దీసికొనివచ్చుటకు బయలుదేరెను. అప్పుడు "నీవుపోఁగూడదు! ప్రతీహారీ! నీవు పొమ్ము" అని మహారాజాజ్ఞాపించెను.

జనమండలిమధ్యనిలుచుండి యాప్రతీహారి "కుమారసింహునిసైనికులెక్కడ? వారిలో నిరువు రిటురండు! సాక్ష్యముచెప్పవలయును!" అని యుచ్చస్వరముతోఁ బిలిచెను.

ఇప్పుడు కుమారసింహునిసైనికులు చిక్కులలోఁబడిరి. అజయసింహునకు విరోధముగఁ బరస్పరమును దా మేమి మాటాడుకొనుచుండిరో యదియంతయు నిప్పుడు బయటికి వచ్చెను. అందునుగూర్చియే యిప్పుడు విచారణము జరగును—మొదట సాక్ష్యము! పిమ్మటఁ బ్రాణదండనము—. ఎట్లును దాము బ్రదికి బయటఁబడునట్లు లేదు—ఈభీతి యందఱిహృదయములను బ్రబలముగ వ్యాపించెను. ప్రతీహారి పిలుపున నొక్కఁడును బ్రత్యుత్తరమీయలేదు. ప్రతీహారి మఱియొక్కసారి "మహారాజుగారియాజ్ఞయైనది! కుమారసింహునిసైనికులలో నిరువురురండు!" వేగముగా రండు!" అని కేకవైచెను. నలుదెసల నిస్తబ్ధతయే!—ఒక్కఁడును గూడ నొక్కయడుగైన ముందునకిడలేదు. ప్రతీహారి వెనుదిరిగిపోయి "కుమారసింహునిసైనికు లెవ్వరు నిక్కడ లేరు.

కేకవైచినను గూడ నెవ్వరును బలుకలేదు!" అని విన్నవించుకొనియెను.

రణసింహుఁడు కోపముతో ఘూర్ణిల్లుచుండెను. కాని, యేమియును మాటాడలేదు. మహారాజు "సైనికా! నీపక్షమున నీకనెట్టిసాక్ష్యమైననున్నదియా?" అనియడిగెను.

రణసింహుఁడు "స్వామీ! ముఖ్యముగఁ గుమారసింహుఁడే యిందులకుఁ బ్రబలప్రమాణము! — అతనిసాక్ష్యమును వినుట కనుగ్రహింతురుగాక!" అనునంతలో విజయసింహుఁడు "ఇప్పుడాతఁడు శస్త్రాఘాతుఁడై యున్నాఁడు! ఈసమయమున నం దిక్కడకుఁ దీసికొనివచ్చినచో నొకవేళ నాతఁడు మరణించినను మరణింపవచ్చును." అనియెను.

రణక్షత్రియునకుఁ బ్రాణముకంటెను, మానము, శౌర్యము, యశస్సు మొదలగున వధికమైనవి. అతని మానరక్షణార్థమైనను, అతని నిక్కడకుఁ బిలిపింపవలయును.

"మంచిది. అతనిని బల్లకిలోఁ బరుండఁబెట్టి యిక్కడకుఁ దీసికొనిరమ్ము." అని మహారాజాజ్ఞాపించెను.

ఇరువురుప్రతీహారులతో రణసింహుఁడు కుమారసింహుని దోడ్తెచ్చుటకై బయలుదేరెను. ఉన్నతమగు నొక శిబికను దీసికొనిరావలయునని ప్రతీహారుల నియోగించి రణసింహుఁడు కుమారసింహుఁడు పరుండియున్న గదిలోనికి వచ్చి

నిలిచెను. కుమారసింహుఁడాతనినుద్దేశించి" రణసింహా! నీవెక్కడనుఁబోయియుంటివి? చాలసేపటినుండి నిన్నుఁ బిలుచుచుంటివి! ఎవ్వరును బ్రత్యుత్తరమీయలేదు" అనియెను.

అప్పుడా రణసింహుఁడు" ప్రభూ! యుద్ధము నజయించినందులకై యీదినమున నజయసింహుఁడు రాజహస్తములచే బహూకరింపఁబడుచున్నాఁడని వింటిని. ఎవ్వరు యథార్థముగ నజయులై యుండిరో వారు శత్యాగితులై యుండిరి. ఎవ్వరినోటను వారిపేరే యుచ్చరింపఁబడుటలేదు! భీరుఁడును పాషండుఁడునగు నజయసింహుఁడు కేవలము మిథ్యావాదముతోడనే నేఁడు గౌరవలాభము నొందుచున్నాఁడు! అదికని సైరింపఁజాలక తమ్ము నొంటరిగా విడిచి సత్యమును ప్రకటించుటకై రాజసభకుఁబోయియుంటిని" అనియెను.

విస్మయముచేఁ గుమారుఁడు నిస్తబ్ధుఁడై పోయెను— అజయసింహుఁడు కుమారసింహునియొక్క గౌరవముల నకుంఠితచిత్తముతో నపహరించుచుండెను!

రణ—ప్రభూ! మహారాజులును నామాటను విశ్వసింపలేదు. సాక్ష్యమునిచ్చుటకు మీరేదయచేయవలసియున్నది!

క్రోధోద్రేకముచేఁ గుమారసింహునిసర్వాంగములును గంపించెను—తనకీర్తినపహరించియు, నజయుఁడు తృప్తుఁడుకాలేదు! స్వసామర్థ్యముచే, స్వపక్షశ్రమచే—ఏయశస్సు

ను, ఏగౌరవమును తాను సంపాదించుకొనియుండెనో—అట్టి దానినంతను దొంగిలెనెజయసింహుఁ డపహరించుట కు ద్యుక్తుఁడయ్యెను—మనస్సునందలియతిశయావేశముచే శ య్యాగతుఁడై యున్న కుమారసింహుఁడు వెస్తగ లేచికూర్చుం డెను. హృదయమునందలి క్షతస్థానము మఱియొకసారి రక్త ముచే నాప్లావితమైపోయెను. అతఁడు వారల మెల్లమెల్లగ శ య్యపైఁబరుండి "రణసింహా! పల్లకిని దెప్పింపుము. నేనురాజ సభకుఁ బోవలయును." అనియెను.

రణసింహునికన్ను లశ్రుపూరితములయ్యెను. అతఁడు, "ప్ర భూ! పల్లకిని దెచ్చుటకు మనుజులనంపియుంటిని." అనియెను.

కొలఁదిసేపటిలోఁ గుమారసింహునిఁ గూర్చుండఁ బెట్టిన యున్నతమగు శిబికయొకటి పరిచారులచే రాజసభకుఁ దీసి కొనిరాఁబడియెను. క్షీణమైయున్నను, ఉదారమైయున్న యా కుమారసింహునివీరమూర్తిపై ప్రజ కందఱిదృష్టులును వ్రాలె ను. కుమారుఁడు కేవలము జయసింహునిపై పునకుఁ దీవ్రదృ ష్టితోఁ జూడఁదొడంగెను.

కుమారసింహునిపల్లకి మహారాజుసమీపమునకుఁ దీసి కొనిరాఁబడియెను. మహారాజు "కుమారసింహా! నిన్నొకటి యడుగఁదలంచియుంటిని. ఇప్పుడు నీవు మృత్యుశయ్యయందు బడియుంటివి. నీవేస్థలమునకుఁబోయెదవో, అక్కడకు—ఈప్ర

పంచసంబంధమైన యశోగౌరవములు మొదలగునవి నీవెంట రావు. సత్యముమాత్రమీ సమయమునందు నిన్ననుసరింపఁదగినది. అందువలన యోచించి సత్యమునుజెప్పుము. విజయి, అజయసింహుఁడా కాక, నీవా ?" అనిప్రశ్నించెను.

ప్రత్యుత్తరమునిచ్చుటకు ముందుగనే కుమారసింహుఁడొకసారి యజయునిసహృదయముఖమును నిరీక్షించెను—చూచుచుండఁగనే యాతనిమనస్సునందనేకవిచారములు తలసూపసాగెను!

"ఒకసారి యీతనికిఁ బ్రాణదానమును జేసియుంటిని. ఈసారి ప్రతీకారమును జేసినైతినా—కాని, ప్రతీకారమా! ఇదియెవ్వరికిఁ బ్రతీకారము?—ఎవ్వరికిఁ జేసినట్లగును? అజయునకా? కాక, నళినికా? అజయుని యీయవమానవార్త విన్నచో నెవ్వరిజీవనసుఖము నష్టమైపోవును? నళినికొండెప్రి యీవృత్తాంతమును విన్నపిమ్మట నజయు నల్లునిగాగ్రహించుట కొప్పుకొనునా? అందువలన నెవ్వరిహృదయము చిరనిరాశచే దగ్ధమైపోవును? ఒకవేళ, వివాహమైనపిమ్మట, నజయుని యీయవమానవార్తను నళిని యెప్పుడైనవిన్నచో—ఆతఁడు కేవలమును వంచకుఁడగుచోరుఁడని యామెకుఁ దెలిసినచో—అప్పుడామె కెట్టిభయంకరమానసకలఁగవచ్చునోగదా!"

ఈవిధమగు యోచనాతరంగము లాతనిహృదయమున

ముదిమినం దధికారము సేయఁదొడంగెను. ప్రియాణమునాఁటి యానళినియశ్రుపూర్ణప్రసన్నముఖమండలము కుమారసింహునిమనస్సునందు మరల జాగరితము కాఁజొచ్చెను. ఇఁకఁ గుమారసింహుఁడు సత్యమును వచింపఁజాలకపోయెను—ఇట్లనియెను.

"మహారాజా! ఈవిషయమై నన్నుఁ బ్రశ్నింపఁగూడదు. ఆశనడంచుకొనుట మనుష్యులకు సాధ్యముకాదు."

మహా—మృత్యుశయ్యపైఁబడియుండియునా ?

కుమా—అవును.

మహా—అట్లయినచో నిన్ను విచారణముచేయుటవలన ఫలములేదు. బహుమాన మజయసింహునకే యీయఁబడును !

కుమా—కానిండు!

పిమ్మట మహారాజుచ్చైస్స్వరముతో "అజయసింహుఁడే విజయి. ఇఁకనెట్టివిచారణము నక్కఱలేదు" అనియెను.

అజయసింహునిపేరున నలుదిక్కులనుండియు జయధ్వనులు బయలుదేరెను. హృదయావేగమును బలాత్కారపూర్వకముగ సంవరణముచేసికొని కుమారసింహుఁడు మౌనముతో నాజయధ్వనులను వినుచుండెను. తనగౌరవవీరత్వములింకొకరిపేరున నుద్ఘోషింపఁబడుచున్నవి!—విఫలమగు హృ

దయాకాంక్ష పాణిమునే మధించివైచెను! అప్పుడు కుమారసింహుడు రణసింహునితో నిట్లనియెను.

"వేగముగా నన్నిక్కడనుండి తీసికొనిపొమ్ము!"

వాహకులు పల్లకిని నెత్తిరి. అశ్రుపూరిత నేత్రములతో రణసింహుడు వెనుకనే పోయెను. అర్ధమూర్ఛితుడగు కుమారసింహుడు మనస్సులో నళినీనామము నుచ్చరించుచుండెను—

బహుమానఖడ్గము నజయసింహుని కటిప్రదేశమునంగట్టి మహారాజు "అజయసింహా! సేనాపతీ! నీవు చేసిన మహాత్కార్యమునకు సామాన్యములగు ధనరత్నములు యోగ్యబహుమానములు కాజాలవు—ఏరత్నజ్యోతి, నా హృదయమునంతను వెలిగించుచున్నదో,—అట్టి,— సర్వశ్రేష్ఠమును, అసామాన్యమును, నాగృహాలంకారమునగు నాకజీవరత్నమును నీకు సమర్పించి, నాకృతజ్ఞతాహృదయపరిచయమును వ్యక్తపఱచుచున్నాడను" అని చెప్పెను.

ఆనాడే రాజధానియందు రాజకన్యకయగు మాయావతికిని, అజయసింహునకును వివాహము జరగిపోయెను.

## ఆఱవప్రకరణము.

---

"యుద్ధముముగిసినది. అజయసింహుఁడు మహావిజయలాభమును పొందెను—" అను సీవార్త రాష్ట్రమునందెల్లెడల వ్యాపించెను. ఆశుభవార్తను నళిని హృత్పుండరీక ముత్ఫుల్లమయ్యెను. గర్వస్ఫారితమగుచున్న హృదయముతో నళిని యజయసింహుని రాక కెదురుచూచుచుండెను!—అయిన నేమి?—దినములు జరిగిపోయినవి—వారములు జరిగిపోయినవి—కాని, యజయసింహుని యాగమనచిహ్నమేమియు నగపడలేదు. ఆతని యుత్తరములును జాలదినములనుండి వచ్చుట లేదు—నళిని ప్రఫుల్లవదనము నిష్ప్రభముకాఁజొచ్చెను. ఆమె హృదయతలమున వికసితమైయున్న యాశాలతలు నానాఁటికి మ్లానమగుచువచ్చెను. ఏయుపత్యకాప్రాంతమున నజయసింహుని మొదట నామెచూచినదో, అక్కడనే బ్రతిదినము నామెయొక నిభృతమగు శిలాతలముపైఁ గూర్చుండును. ప్రతిముహూర్తమునందును దూరోత్థితములగు నాయశ్వఖురపుటధ్వనులనువిని చకితయగును. తుదకు సంధ్యాకాలమైనతోడనే హతాశయై క్లాంతహృదయముతో గృహమునకుఁ బోవును.

ఆమె యీయనుమానమే యొకనాఁడు నిజమయ్యెను. అనుమానింపఁబడిన యాయశ్వపదధ్వని యాకాశమున లీనము

కాక క్రమముగా సమీపమగుచుండెను. నళినీయానందపూరితనయనముల కెదురుగ జనులగుంపొకటి యగపడియెను. నళిని యావైపునకుఁజూచెను. బహుసంఖ్యాకులగు నాశ్వికులు సొగసుగ నలంకరింపఁబడిన యొకపల్లకికి వెనుకను ముందును శ్రేణీబద్ధులై వచ్చుచుండిరి. పల్లకిలో వచ్చుచున్నవాఁడు పెండ్లికొడుకగు నజయసింహుఁడేయని యాబాలిక నిశ్చయించుకొనియెను.

పల్లకి యొకచెట్టుక్రింద దింపఁబడియెను. బాలిక యిఁకస్థిరచిత్తముతో నుండఁజాలకపోయెను— పెండ్లికొడుకు పల్లకినుండి యీవలకువచ్చుటకగు విలంబమునకుఁగూడ సహింపఁజాలకుండెను. ఆమె కంపితహృదయముతో వేవేగముగఁ బల్లకిప్రక్కకువచ్చినిలిచెను. ముందునకుఁజూచెను— సగముమూసియున్న పల్లకితలుపులను దెఱచి రణసింహుఁడు గుమ్మమువైపునకుఁ దొంగిచూచెను. రణసింహుఁడు కుమారసింహునిభృత్యుఁడు. అతని నళిని యెఱుంగును. కుమారసింహుని భృత్యుఁడే యజయసింహునిభృత్యుఁడుగా నేందులకువచ్చెననుయోచనయే యామెకుఁ గలుగలేదు. ఆమె యాతురహృదయయై పల్లకిరెండవప్రక్కకుఁబోయి తలుపులను దెఱచిచూచెను పిమ్మటఁ బల్లకిలోనికివంగి పరుండియున్న యాతనిముఖముమీఁదఁదనదృష్టులఁబరగించెను. ఆమె స్తంభితయైపోయె

ను—ప్రసన్నాం ద్రజయసింహుండను గాంచెను! కుమారసింహుండే పరుండియుండెను! మృత్యువుయొక్క ప్రశాంతభావ మాతని ముఖమండలమున విరాజమానమగుచుండెను!

*   *   *   *   *   *

వళిని సమస్తవృత్తాంతమును దెలిసికొనియెను! కుమారసింహుని యామరణాంతమగు సమస్తవిషయములను, అజయసింహునిశరశ్వము మొదలగు విద్యమానములను రణసింహుండామెకువిశదముగఁ జెప్పివైచెను! — ఇప్పుడానళిని సన్యాసినియైయున్నది! శ్మశానము వాసస్థానము. కుమారసింహుని చితాభస్మమే ఆమెకు—ఏకమాత్ర విభోగార్హమగు దర్శనీయవస్తువు!!'

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.
అనుబంధగ్రంథమాల. 31.

# సమస్య.

ఇది

కర్ణాటకగ్రంథమునుండి

బాలాంత్రపు వేంకటరావుగారిచే

నాంధ్రీకరింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే

సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1916.

వెల రు 0—2—0.

# పీఠిక.

ఇది భాషాపయికమగునొకవిచిత్రకథ--ప్రస్తుతకాలానుగుణముగ నిది మొదట బంగాళాభాషలో వ్రాయఁబడినది. దానినాధారముచేసికొని ఉడిపిలోఁ బ్రకటింపఁబడుచున్నకర్ణాటకమాసపత్రికయగు " శ్రీకృష్ణసూక్తి " యీవిచిత్రకథనుప్రకటించినది. ఆపత్రికాధిపతులయనుమతిచే నేనీచిన్నికథను మాతృభాషలోని కాంధ్రీకరించితిని. ఇందలివిశేషములు చదువరులే గ్రహింతురుగాక !

తమపత్రికలోఁ బ్రకటింపఁబడు చిన్ననవలల నాంధ్రములోనికిఁ బరివర్తనముచేసికొనుట కనుజ్ఞయిచ్చిన శ్రీకృష్ణసూక్తి పత్రికాధిపతులకు నేననేకవందనము లాచరించుచున్నాఁడను.

ఇట్లు

బాలాంత్రపు వేంకటరావు.

శ్రీరామచంద్ర.

# సమస్యా.

---

౧

ముద్రాలయములవారితోఁ జాలకాలము పోట్లాడి, "బంగాళాజ్యోతి" యను పత్రికయొక్క నవరాత్రిసంచికను దుర్గాపూజకుముందుగనే ప్రకటింపవలసియుండుటచే నేను చాలశ్రమలకు లోనైతిని. నేను కార్యనిర్వాహకునితో "పత్రులను టపాకుఁ బంపించుఁడు" అని చెప్పుచు నావిషయమును గూర్చి మాటాడుచుండఁగా, సతీశబాబు దొరగారిదుస్తులవంటిదుస్తులనుదాల్చి "సిగరెట్టు"ను గాల్చుచు నాయెదుటికివచ్చి నిలిచెను. వచ్చినవాఁడు "డార్జిలింగునకు బయలుదేరి పోదమురమ్ము." అనియెను.

సతీశుఁడు నాకు బాల్యస్నేహితుఁడు. మేమిరువురము ను సహాధ్యాయులము. ఒక్కచోటనేయుండి విద్యాభ్యాసము చేసితిమి. మేమిరువురమును జాలఁ గొంటెపనులను జేయుచుండెడివారము. మాచేష్టలను గనిపెట్టి మాయుపాధ్యాయుఁడు మమ్ములనిరువురను గరటకదమనకులనిపిలుచుచుండెడివాఁడు.

మెట్రిక్యులేషన్ పరీక్షయందుత్తీర్ణులమై మేము కలక

న్యాయకళాశాలకు వచ్చితిమి. అప్పటినుండియు, మాజీవనమార్గమునందును, సద్గుణములయందును సతీశునకును నాకును జాల వ్యత్యస్తభావము గపడుచుండెను. సతీశుఁడు ప్రతివిషయమునందును, ఆంగ్లేయపద్ధతులనే యవలంబించువాఁడు—నేనో—నామాతృభాషయందు విశేషగౌరవమును వహించియుంటిని. సర్వదా బంగాళాపుస్తకములనే చదువుచు, దేశభాషలోఁ జిన్నచిన్నవ్యాసములను వ్రాయుచున్న నన్నుఁజూచి, సతీశుఁడు నిత్యమును బరిహాసముచేయుచుండెడివాఁడు. మాటిమాటికిని అసలవిజాతీయానుకరణమునుగూర్చి హద్దులేకుండ నేనధిక్షేపించుచుండెడివాఁడను. పిమ్మట సతీశుఁ డింగ్లాండునకుఁబోయి న్యాయశాస్త్రమునందుఁ బరీక్షనిచ్చి, గొప్పబారిష్టరై యిక్కడకుఁ దిరిగివచ్చెను. యంతటితో నాతనియనుకరణవ్రతము సాంగమైపోయినది.

మేమిప్పుడు బాల్యమునందున్నట్టువలెనే, ఏకశరీరులమై,ఏకహృదయులమైయుండలేము. సతీశుఁడు సంపూర్ణముగా మారిపోయెను. మునుపటివలె నాతఁడు తనయాలోచనములనుగూర్చి నాతో మాటాడుట లేదు. అయినను, మాస్నేహాచారముల కేమియును లోపము లేకుండ నుండెను. సతీశుఁ డిట్లనియెను.

“డార్జిలింగునకు బయలుదేరుము.”

"నీవెప్పుడుపోయెదవు?"

"ఇప్పుడే."

"అయ్యో! ఇప్పుడెన్నిగంటలైనది?" మునిపళ్లతో సిగరెట్టును గరచి పట్టుకొని సతీశుఁడు తనజేబుగడియారమును బైకిఁదీసిచూచి "ఇప్పుడు పదిగంటలుమాత్రమే. పొగబండి నాలుగుగంటలకుసరిగా బయలుదేరును. ఆఱుగంటలు—360 నిమిషములు—ఒకపెద్ద పెండ్లిచేయుటకవకాశమున్నది"

"మిత్రమా! నీవు తెల్లటోపిదొరగారవైతివి. నేను నల్లవాఁడను—నీవలెఁ బనులనన్నిటి నంతశీఘ్రముగఁబూర్తిచేయఁగలనా? స్నానముచేసి, భోజనముచేయుసరికే పండ్రెండుగంటలగును. తరువాత స్వల్పనిద్ర—"

"పిచ్చిమాట! ఈనెపములనునాముందుఁ జెప్పఁబోకుము!"

"డార్జిలింగునకుఁ బోవలసియున్నచో, రెండుదినములకుఁ బూర్వమే నాకేందులకుఁ జెప్పవైతివి?"

"డాక్టరుసేనునుండి యాహ్వానమువచ్చిన దీదినముననే—ఇప్పుడే."

"డాక్టరుసేనుడార్జిలింగునందెక్కడనుండునో?—కుటుంబముతోడనేనా?—ఆతనికుమార్తె?—"

సతీశుఁడు నవ్వుచు "గోపువెనుకనేతోకయుండును" అనియెను.

## స మ స్య .

డాక్టర్ సేనునికూతురు—విద్యావతియగు సామోహిని నా స్నేహితుని దనవలపుఁ బలుకులఁ గట్టివైచినదనుమాట బహిరంగరహస్యమే—కష్టమువచ్చినది! నాలుగుగంటలవఱకును గనిపెట్టుకొనియుండవలయును. అప్పటికి గాని బండి బయలుదేరదు—నేనిట్లుపాడఁదొడఁగితిని—

"ఉల్లమున నెంతు నిన్నురే • యుంబవళ్లు
కాని, జరుగవు నాకవి • కలికిమిన్న!"

ఇదివఱకే స్త్రీమీఁదను బ్రేమకలవాఁడను గాకపోయినను, ప్రణయస్వభావమెట్టిదైనదియు నేను బాగుగ నెఱింగియుంటిని. ఇఁక నొకనాఁడు వచ్చెదనని చెప్పుట బాగుగనుండదని యోచించుకొని, నేనక్కడకుఁ బోయితీరవలయునని నిశ్చయించుకొంటిని. జాగరూకతతో నాబట్టలు మొదలగునవి పెట్టెలోవైచికొంటిని. నాలుగుగంటలబండికి మేముబయలుదేరిపోయితిమి.

---

### ౨

డార్జిలింగురైలుస్టేషనునకు బండివచ్చునప్పటికి డాక్టరుసేను భార్యతోడను, కుమార్తెతోడను, ప్లాటుఫారముమీఁద నిలిచియుండుటను నాకన్నులార నేనుచూచితిని. బూట్సును, మేజోళ్లను దొడుగుకొని, బంగాళాకన్యకయొక్కతె,

జనసమూహముమధ్య బహిరంగముగా నిలిచియుండుటను జూచి, నేనించుకచకితుఁడనైతిని. నాజీవమానమునందెందఱి నో బ్రహ్మసమాజస్త్రీలను నేనుచూచియుంటిని. ఒకతెద్దరిపరి చయముఁగూడ నాకుఁగలదు. ఆకారణమున నీవిషయ మంత క్రొత్తదిగా నాకగపడలేదు. అయినను, సతీశునిభార్యకాఁ బోవునామెను, అత్తను, ఇట్టినూతనపద్ధతులలోఁజూచుట, నాకువజ్రాఘాతమువలెనుండెను. నేను స్త్రీవిద్యాభ్యాసమునకు విరోధముగ మాటాడువాఁడనుగాను. కాని, పూర్వసంప్రదాయకమగు "జనానా" పద్ధతిని బొత్తిగ విడిచివేయుటయనిన నేనించుకంతయు సహింపలేకుండనుంటిని. ఈవఱకే యీవిషయమునుగూర్చి నేనొకలేఖను బ్రకటించియుంటిని. ఇప్పుడు గూడ నాకధమగు విషయమునుగూర్చిన విమర్శనమునే చేయుచు, మనస్సునను నూతనాలోచనములఁగూడఁ బెట్టుకొనుచుంటిని. క్రూరమగు— తీక్ష్ణమగు— అనేకశబ్దములు తమంతట నవియేవచ్చి నాతలలోఁ జేరికొనుచుండెను. కాని, యుత్తరక్షణమునకే యవి యెక్కడకో చెదరిపోయినవి.

రైలునుండిదిగి సతీశుఁడు నాపరిచయమును దనమిత్రమండలియందుఁ బ్రకటించెను. ఆజాతిస్త్రీలతో నెప్పుడును జేరినవాఁడనుగాకపోవుటచే నాయుద్యోగమునందుండఁదగినవాఁడు. ఏమిచేయవలయునో యనుదానిని నేను తెలిసికొనఁ

జాలకపోయితిని. ఒక్కమాటయైన మాటాడకుండఁగఁ గేవలము పిచ్చివానివలెఁ ద్వారమునకొక మూల నొకచెట్టుమొదట నిలుచుండియుంటిని.

అంతలో మోహిని సమీపమునకువచ్చి చిఱునవ్వు నవ్వుచు "మనోహరబాబూ! మీపత్రికను నేను గ్రహముగఁ జదువుచున్నాను!" అని మరలనేమియో చెప్పఁదలఁచి— ఏకారణముననో యామె మాటనాపివైచెను. మోహినితల్లి "బంగాళాజ్యోతియొక్క పూజాసంచిక యెప్పుడు బయలుదేరును?" అనియడిగెను.

"ఈవఱకే బయలువెడలినది" అని నేనంటిని.

ఆమె మోహినిముఖముఁజూచి "నీకువచ్చినదా?" అని యడిగెను.

"ఇంకనురాలేదు"

"దయయుంచి క్షమింపుఁడు. మీపత్రికవచ్చుటకింకను సమయముకాలేదు. నిన్ననే యది బయలువెడలినది. అన్ని ప్రతులను నొకేసారి మేము పంపించుట లేదు"

మోహిని "అవును. నాప్రతి మొదట డక్కాకుఁబోయి పిమ్మట నిక్కడకువచ్చిచేరును. మనోహరబాబూ! మీయొద్దఁబ్రతియొకటిలేదా?" అనియెను.

"బంగాళాజ్యోతి" యందు మోహినికిఁగలయభిరుచి

నిగ్రహించి సంపాదకీయమగు వాఙ్మాత్రసంతోషించెను. “ఉన్నది. రేపటిదినమునఁ బంపించెదను.” అని చెప్పితిని.

“తొందరపడకుఁడు. మీకువీలుగనున్నప్పుడే పంపవచ్చును” అని యామె ప్రత్యుత్తరమిచ్చెను.

నేనుగారిభార్య—మనోహరబాబూ! ఈమధ్యాహ్నము మీరు మాయింటఁ దేయాకునీటిని గ్రహింపనను గ్రహింపుఁడు” అనియెను. నిత్యాచారమర్యాదతో నేను వారియాజ్ఞనుబొందినపిమ్మట వారు వెడలిపోయిరి.

విద్యాభ్యాసప్రాబల్యమింతగఁ దలమీరిపోయినదే! మానవతియగు నొకబంగాళాకన్యక యపరిచితుఁడగు నొక గొప్పగృహస్థునితో భయములేకుండ కళవళపడకుండ నింతటిధైర్యస్వాతంత్ర్యములతో బహుసులభముగ మాటలాడెడి కాలము తోసికొనివచ్చినదా” అని యోచించుచు నేను పత్రముకొద్దకుఁ బోయితిని. రాత్రి శయ్యపైఁబరుండి యట్లే, యెన్నియో సాంఘికవిషయములనుగూర్చి యోచింపఁ దొడంగితిని—“అర్వాచీనవిద్యాభ్యాసమునకుఁ బ్రతిఫలముగారాఁదగిన యీ వేషభాషలనుండియు, నీయాచారవ్యవహారములనుండియు, దేశమునకుఁగలుగుప్రయోజనమేమియున్నది? కాక, దీనియంత్యఫలితాంశమేమి?—ఆలోచనము చాల దూరముపోవుటకుముందే నేను నిద్రాపరవశుఁడనైతిని.

## ౩

మఱునాఁటి యుదయమునఁ దేయాకునీటిని బుచ్చుకొనుచు నిన్నటివిషయములనుగూర్చి సమాలోచనముచేసి చూచితిని. ఇట్టిస్త్రీపురుషుల స్వేచ్ఛాప్రవర్తనము సాంఘికనీతిసూత్రములకు సర్వవిధముల హానినిగలుగఁజేయునని భావించితిని. ఆకారణమునఁ దేయాకునీటిని త్రాగుట కక్కడకుఁ బోరాదని నిశ్చయపఱచుకొంటిని. నేను నావిశ్వాసమునకువిరోధముగా నెందులకు నడవవలయును? "బంగాళాజ్యోతి"ని సేవకునిచేఁ బంపవచ్చును. కాక, సతీశుఁడువచ్చినచో నాతనికీయవచ్చును. కాని, సతీశుఁడా! ఇఁకనెక్కడఁ? నాకుముఖమునే చూపించుటలేదు! బహుశః మోహినిని విడిచి రాఁజాలకుండనోపు! వారివారిప్రణయసంభాషణములను మనస్సునందే చిత్రించికొనుచు, విశేషవినోదము ననుభవించుచుంటిని.

భోజనమైనపిమ్మట—నేను, ఈతేయాకునీటినిత్రాగ వారితోఁజేరకున్నచో నానడవడికవిషయమున నేమైన మర్యాదలోపముసంభవించునేమో?—" అను ననుమానముకలిగెను. ఆహ్వానమునుస్వీకరించుటచే నవశ్యము వారున్నచోటికి నేను పోవలసివచ్చెను. అది నాయిష్టమునకు విరుద్ధముగనున్నచో నేనప్పుడే "వచ్చుటకు వలనుగాదు" అనిచెప్పివేయవదా? ఆహ్వానమునుస్వీకరించి నేనెట్లుపోకుండఁగలను?

ముందెన్నఁడైన నిట్టివిషయములకొప్పికొనవలసివచ్చినచో నేను మిగులజాగరూకుఁడనై యుండవలయునని యనుకొనుచు నక్కడకుఁబోవుటకు సంసిద్ధుఁడనైతిని. ఉడుపులను ధరించుటలో నేనించుకజాణతనము నేచూపింపవలసియుండెను. పురుషులసంఘమైనచో వీనినింతయు వివరముగ మనసుంపనక్కఱయుండదు. కాని, స్త్రీలమధ్య—"అని నాలో నేననుకొంటిని. అనేకపర్యాయములు నేను డార్జిలింగు కుఁబోయియుంటిని. ఆవీధులన్నియు నాకు బాగుగఁదెలియును. నాలుగు గంటలకింకను బదినిమిషము లుండఁగనే నేను వారిగృహమునకుఁబోయితిని. నియమితసమయమునకింకను బదినిమిషములున్నవి! ఇట్లనియోచించుకొంటిని. "వీరందఱును ఆంగ్లేయసంప్రదాయమునను సరించువారు. సమయమునకుముందుగనే లోపలకుఁబోయి యడవిమనుష్యుఁడనని నేనేలయనిపించుకొనవలయును?" అని యించుకసేపటునిటుఁదిరిగి నాలుగుగంటలకుసరిగ నావిలాసముగల కాగితమును లోపలకుఁబంపితిని.

వారు నన్నులోనికి రమ్మనివర్తమానమంపిరి. దేశభాషాపత్రికాధిపతుల కిట్టిసుశిక్షితమండలియం దింతటిగౌరవముండుటంజూచి యించుకసంతోషించితిని.

నేఁడు మోహినితనసౌందర్యముచే జగత్తునేమోహింపజేయునట్లుగానుండెను. నాఁడు రైలుస్టేషనునందు, అఘుం

గ్లీషుమనుష్యులతో నున్న యాయువతినింజూచినప్పుడు నాకొక విధమగు నసహ్యముగలిగెను. నేడామె పంగిపండుచాయచీర నుగట్టి, కేశపాశమునందు వికసించిన గులాబిపువ్వును ముడుచుకొనియుండెను. మోహిని నిజముగా నేడు మోహినియై యుండెను.

వచ్చినతోడనే సతీశునిజూచి, యాతనినుద్దేశపూర్వకముగ వెదకిపట్టుకొని, యాతనిదేవీచరణసరోజసేవావిషయమునుగూర్చి చమత్కారముగ మాటాడవలయునని నిశ్చయించుకొంటిని. కాని, యాతఁడాయుత్తరక్షణముననే లోపలకుఁ బోయియుండుటచే నాజనసమూహమునందు నాచమత్కారపేటికను దెఱచుటకువీలుపడినదికాదు. తేయాకునీటిని త్రావుటయైనది. సభ్యసంభాషణముగూడనైనది. అటుతర్వాత మేమందఱమును వాయుసేవనమునకై బయలువెడలితిమి. బండ్లుదోలుటకనుజ్ఞను వేచినప్పుడు డాక్టరుసేనుగారిభార్య నన్నుఁజూచి "బాబూ! రేపుగూడ నీసమయమునకే వచ్చినచో నిట్లువినోదింపవచ్చును" అనియెను. ఆమె యాహ్వానమును స్వీకరించుటయందు నేను చాల జాగరూకుఁడనై యుంటిని. దానిని స్వీకరింపకుండుటకుఁ గారణమిట్టిదని నానోటితో నేనే ల చెప్పవలయును? నాయభిప్రాయమున గుప్తముగా నడఁగియున్న యాసంఘికతత్త్వమును పరీక్షించుటకు రేపటిదిన

మున నేను వారియొద్దకుఁ బోవకతప్పదని యనుకొంటిని. కాని, మరల యోచించుకొంటిని. ఇది యెట్టి యాహ్వానము? “ నీవు వచ్చినచో” అనియూ నన్నుఁ బిలువవలసినది? ఈ “ చో”అనుదాని కర్థమేమున్నది? అని యనేకవిధముల నామనసమునఁ దర్కించుకొనుచు నామెకుఁ బ్రత్యుత్తరమీయఁజాలకపోయితిని. ఆమె మర్యాదపూర్వకముగ నాకు నమస్కరించి వెడలిపోయెను.

---

౪

పదిగంటల కాసతీశుఁడు నాయొద్దకు వచ్చెను. “ అయ్యా! ఎట్లు వచ్చితివి? మోహిని నిన్ను రానిచ్చినదా? లేక విడిచివైచినదా? ఎన్నినిమిషము లనుజ్ఞను పొందివచ్చితివి? ఒక్కనినేపంపుట కామె యెట్లుసమ్మతించినది?” అని యడుగఁగా “ అదేమి! నీయపలక్షణపత్రిక! బంగాళాదర్పణమా!—జ్యోతియా!—ఏమివిచిత్రము!—దానితో నేవేగుండుచున్నది!—మాటాడుకొనుటకైన నవకాశములేదు. విసిఁగివిసిఁగి యిచ్చటకు వచ్చితిని. ” అనియెను.

నేను బ్రహ్మానందమునందితిని. మోహినికి దేశభాషయందెంతటిగూరాదరము!—ఆమె యేవిధమైన నుపన్యాసములు వ్రాసినచోఁ దప్పులనుదిద్ది, పత్రికలోఁ బ్రకటింపవలయున

ని నేను నిశ్చయించుకొంటిని. సతీశుఁడామె విషయమున నాతో నేవోమాటలు చెప్పఁదలఁచియుండెను—కాని, చెప్పలేదు—ఆప్రణయమూర్తుల సుఖసంతోషములను జూచి, నామనసు తనయాపనమును జ్ఞప్తికిఁదెచ్చుకొనియెను.

సతీశుఁడు "ఇఁక నేనుబోయెదను." అనియెను.

నేను "కాలినడకనా—మనోవేగముననా?"

"ఆమాటలకేమిలే. నేనుపోవుచున్నాను. నీబస్తీయను కూలముగనున్నదియో లేదో చూచుటకువచ్చితిని."

"ఇప్పుడైన నేనొకఁడ నిక్కడనుంటినని నీకు జ్ఞప్తికివచ్చినదే!"

"చాలులెమ్ము!—నిన్ను నాలుగుగంటలకుఁజూచెదను—వచ్చెదవుగాదా?"

"నాలుగుగంటలకా? రాను—నేనురాను—నన్నెవ్వరునుబిలువలేదు."

"ఏమి? పిలువలేదా?—నేనుగారిభార్య చెప్పినదేమి?"

"వచ్చినచో—ఇదేమియాహ్వానము?"

"అదియేయాహ్వానము"

"ఆలాగా?"

"కాకేమి? —వాద్యఘోషములతో నీయింటికివచ్చి శాస్త్రోక్తముగా, అక్షతలు బొట్టుపెట్టి—తేవు—గంటలకు

దయచేయుఁడు" అని యాహ్వానము చేయవలయునా?"

"వాద్యఘోషములు, అక్షతలు, బొట్టు—ఇవన్నియు నాకెందులకు? నేఁడు చాఁబనియుండుటచే రాఁజాలనంటిని—కాని, యది నాగరికత యని వారు భావించుచున్నారు కాఁబోలును! అయ్యో! నేను నల్లవాఁడను. మీ తెల్లమర్యాదలు నాకుఁ దెలియవు—కొంచెము చెప్పుము"

"నిజముగా నది యసాధారణమని నీవు భావించితివా?"

చిక్కుఁబడితిని. నేనుగారిభార్య యీమాటలను జెప్పుచున్నప్పుడు "పనియున్నది-నేను రాఁజాలను" అని విస్పష్టముగఁ జెప్పక, ఆహ్వానవాక్యమునందలి పోకారమును గూర్చి యాలోచించుట యెట్టి మూర్ఖత?" అని నన్ను నేనే నిందించుకొనుచుండఁగా—"అంతగా యోచింపనక్కఱలేదు. నీవిఁక నొకసారి వచ్చినప్పుడు "దయయుంచి క్షమింపుఁడు" అని వారు చెప్పవలెనునా—కాని, నీవెందులకు రావు?" అని యామె యడిగెను. నిజమైన కారణమును జెప్పకయే నేను "పనియున్నది" అని చెప్పితిని.

"నీకెప్పుడును బనియే—ఇట్టి నాగరికతయలవాటులను నేఁటికొక్కనాఁటికిఁ గట్టిపెట్టఁగూడదా?"

"అట్లు చేయఁజాలను."

"అట్లయినచో నేనొక్కమాట చెప్పెద నాలకింపుము—నవ్వులయుత్సాహము-నవ్వులకై ప్రయత్నించుట

మధ్యమము—రాకుండనుండుట యధమము—"

అని సతీశుఁడు వెడలిపోయెను. పాపము! ఏమియా తొందర!

ఏమైననేమి? నేనెట్లును" దయయుంచి క్షమింపుఁ "డని చెప్పి వారిమర్యాదపద్ధతులనతిక్రమింపవలయునని యనుకొంటిని.

ఇంతలో నాకొక యుత్సాహము కలిగెను. బంగాళా జ్యోతియందు ప్రకటింపఁబడిన" స్త్రీజీవన" మను వ్యాసము విషయమున మోహినియభిప్రాయమును దెలిసికొనవలయునను గౌతూహలమును గలిగెను. అది మోహినివంటి స్త్రీల యుపయోగమునకేగదా వ్రాసియుంటిని! మోహినియభిప్రాయము నెంతవఱకావ్యాసముమార్పు చేసినదో తెలిసికొనవలయునను నాతమితో మనసులో నిష్టములేకపోయినను, నేను బయలుదేరవలసినవాఁడనైతిని! అయ్యో! చీత్కారము—నామర్యాద—ఇవన్నియు నెక్కడకుఁబోయినవి? ఇంచుక యోచించిచూతముఁడు!

నేను వచ్చుసరికెవ్వరును గృహమునలేరు. కాని, మోహిని స్వల్పకాలములో నేమోకాని నేనున్నగదిలోనికివచ్చి "మీదర్శనమువలన నాకుఁ జాలసంతోషముగా నున్నది. మీరు రారని మేమందఱమును హతాశులమైయుంటిమి. నాతలి

చంద్రియును, సతీశుఁడును బూవుదోఁటకుఁ బోయియున్నారు. సతీశబాబు మీరు రారని చెప్పియున్నాఁడు. చాలఁబనియున్నదికాఁబోలును!—ఏదోయొక క్రొత్త వ్యాసమును వ్రాయుచుంటిరేమో!" అనియెను.

" జాను—నాకుఁ బనియున్నదనియే భావించుచున్నాఁడను."

" దినమున కెంత కాలము పత్రికాసంబంధమైన కార్యములకుపయోగించెదరు?"

" వ్రాయుశః నాసమయమంతయు దానికిక్రిందనే వినియోగింపఁబడును. నాజీవనమునే దానికి ధారవోసియున్నాఁడను."

" నేను నల్లే—ఆపనియందే—రేయుంబవలు గడపవలయునని తలంచుచున్నాను. కాని, యీసంగతి మీయెదుటఁ జెప్పుటతప్పుకాదా?"

" ఏమి?"

" గృహమే సతికి యోగ్యమైనస్థలము. ఎవ్వతె సంసారరాజ్యకర్తవ్యమునమగ్నయై యందున్నవారిసుఖములను హెచ్చింపఁగలదో, ఆమెయే నిజముగ సతీమణి!" అని మీరే వ్రాసితిరిగాదా?"

" ఇవన నావ్యాసమును జదివితివా!—"

" చదివియుంటిని. ఆపత్రికయంతయును జదివివైచితిని. నిన్నరాత్రి శయ్యమీఁదఁబడియుండి దానిని చదువుచుండఁగా నాకు నిద్రపట్టిపోయినది— లేచిచూచుసరికి మైనపువత్తి కాలిపోయి యడుగున నుండుచుండెను. నేనదరిపడిచూచి " అయ్యో!" అని కేకవైచితిని.

" భగవదనుగ్రహము! ఏదియు నంటుకొనలేదుగద!"

" నేను చదువులోఁబడి మైమఱచియున్నప్పుడు దోమతెరయంటుకొని నన్ను భస్మముచేసివైచినచో— ఆవిషయమై యనేకవర్తమానపత్రికలయందుఁ బ్రకటింపఁబడఁదగిన వ్యాసములు బయలువెడలవలసివచ్చియుండును. మీపత్రికకవి యనుకూలించియుండును. "

మొదట నాకందులకుఁ బ్రత్యుత్తరమే దొరకలేదు. నేను, అర్థములేనినవ్వు నవ్వుచు "నీకుభాషాభిమానమింతగా నున్నచో, నీవే యెందులకు వ్రాయరాదు ?" అంటిని.

"నేను వ్రాయనా ?— దానిని చదువువారెవ్వరు? కాక యచ్చువేయించువారెవ్వరు? "

మోహిని రహస్యముగ వ్రాయుచున్నదని నాకు సంశయము కలిగినది. కాని, నేను బహిరంగముగ నడుగఁజాలక పోయితిని. క్రమముగా మేము చిన్నకథలవిషయమునఁ జర్చింపనారంభించితిమి. మోహిని—"చిన్నకథలను వ్రాయఁ

గలనాస్నేహితుఁడొకఁడు నాకొకలేఖనమును బంపియున్నాఁడు. చూపింతునా?—" అనియెను.

ఈవిధముగా నన్నామె యడకత్తెరలోఁ జిక్కుకొనఁజేయునని తెలిసియున్నచో నేనెప్పటికిని నీచిన్నకథలనుగూర్చిన ప్రస్తావమునే యెత్తకుండనుండియుందును. ఈనాసంపాదకీయకర్తవ్యములయందు, తలనొప్పియెత్తుపని మృదుశైలికలకథలను జదివిచూచుటయు, నొకభాగ్యవిశేష మే—నేనెన్నియోకథలనుజదివి తలనొప్పిచే బాధపడుచుంటిని—ఇప్పుడు నేనొకనెలదినములు సెలవుమీఁద వచ్చియుంటిని. రామేశ్వరమునకుఁబోయినను శనీశ్వరుఁడు విడువలేదన్నట్లయ్యెను. ఉపాయాంతరమునుగానక "కానిమ్ము—తీసికొనిరమ్ము! "అని చెప్పితిని.

" చూచుటమాత్రమేకాదు—మీయభిప్రాయమును గూడ నీయవలయును. "

" అట్లనుగానిమ్ము!"

"ఆతఁడు నాస్నేహితుఁడని యేమియును మఱుఁగుపఱుపరాదు."

" అంతటిమాత్రమున్నచో. నాయభిప్రాయమునే చెప్పివైచెదను. "

మోహినిలోపలకుఁబోయి వ్రాతప్రతి నొకదానిని తీ

సికొనివచ్చెను. మేలికాగితముపై రూలువైచి యర్థభాగము నువిడిచి, యొక్కప్రక్కనే మనోహరముగా వ్రాయఁబడిన యాప్రతినిజూచి, "ఎవ్వరోక్రొత్త లేఖకులు!" అంటిని.

"ఔను. మీకెట్లు తెలిసినది?"

"నూతనలేఖకులు సామాన్యముగా వ్రాతప్రతులను విశేషశ్రద్ధతో సిద్ధముచేసెదరు. పేరు ప్రఖ్యాతిగల లేఖకుల వ్రాత కొన్నిసందర్భముల బ్రహ్మలిపికంటెను గహనముగా నుండును."

ఇట్లుచెప్పి నేను తుదిపత్రమునుద్రిప్పిచూచితిని. అచ్చట సాధారణముగా నుండునట్లే లేఖకునిపేరు వ్రాయఁబడియుండ లేదు. నాయికానాయకులిరువురును విషపానముచే మృతినందిరేమో చూడవలయునని ప్రతిపుటయును వెదకుచువచ్చితిని. ఇప్పటి లేఖకులలోఁ జాలమంది తమనాయికానాయకులను జీవములతో విడిచిపెట్టుట లేదు—ఇప్పటికథలయందలి ముఖ్యపాత్రము లెట్లును మరణింపకుండనుండుట లేదు. కాని, దీనిలోని నాయికానాయకులు సజీవులై యుండుటను జూచుటచే నాకించుక యాశకలిగెను. అప్పుడు నేను "మోహినియే యెందులకు దీనినివ్రాయఁగూడదు?" అని యనుమానించితిని. అనేకనూతనలేఖకులు తమప్రథమప్రయత్నమునఁ బేరు ప్రకటించుకొనుటకై జడియుచుందురు అది త

మన్నిహితులదని యసత్యములు చెప్పెదరు.

"దీనినిదీక్షికొనిపోయి తేఁపునాయభిప్రాయమును జెప్పెదను."—అనిచెప్పితిని.

మోహినియే దీనిని వ్రాసినదని నిస్సందేహముగాఁ జెప్పవచ్చును—ఇఁక—ఏవిధముగా నాయభిప్రాయము నీయవలయుననునది నేనప్పుడే నిశ్చయించివైచితిని. నాజీవితకాలమునందెప్పుడును నామిత్రుల పుస్తకములవిషయమున "సొగసైనకథ! నవరసభరితము! నూతనసృష్టి! శోకము, హాసము, కోపము,—దగ్గు, జ్వరము—ఏకకాలమునఁ గలుగును! స్వల్పప్రతులుమాత్రమేయున్నవి—ఆలసించిన నవియును దొరకఁబోవు!—వెలసులభము! వాంఛిముద్రణము! తెల్లనికాగితములు! వేగముగా జాబువ్రాసికొనుఁడు!"—అని వ్రాయుచున్నప్పుడు—పాపము!—శ్రీ—ఈమెవిషయమున నేమివ్రాయవలయునో — ఏమివ్రాయుదునో — పాఠకులే యూహింపఁజాలరా?

అంతలో వెలుపలకుఁబోయిన వారందఱును లోపలికి వచ్చిరి. తేయాకునీటిని ద్రాగితిమి. అనేకవిషయములనుగూర్చిసమాటలైనవి. నేను బయలుదేరితిని—నాఁడు వాయుసేవనమునకుఁ బోవునిచ్ఛయేలేకపోయెను.

ఇంటికిఁబోయి కథనుజదివి నేను మహాగాఢమునఁ

బడితినని భావించుకొంటిని. అది పరిశ్రమప్రయత్నము కాదు. అనుభవశాలివలనే యది వ్రాయఁబడినట్లుండెను. కథ చమత్కారముగ మనోహరముగ వ్రాయఁబడియుండెను. మఱియు నది మోహినిలేఖనము కాదని యప్పుడు నాకుఁ దెలియవచ్చెను. నేనింకను ఆకును చేతియందుధరించుచున్నది సంపాదకుని లేఖినిగాని గడ్డికోయు కొడవలి కాదు—ఆకథను వ్రాసినవాని పేరును నేను నిమిషములో గ్రహించివైచితిని! ఆతనిపేరు గౌరీకాంతరాయలు—నేనాతని నెప్పుడును జూచి యుండలేను. కాని, డాక్కాసమీపమునం దెక్కడనో యీతఁడు వసించుచున్నాఁడనిమాత్రము చెప్పఁగలను. ఆతఁడు చాలఁ బుస్తకములను జదివియుండెను. అభివృద్ధికి రాఁదగిన పురుషులలో నాతఁడే యత్యుత్తమలేఖకుఁడై యుండెను. అయినను నాతనివ్రాతలలోఁ దప్పులు లేకుండ నుండలేదు. అది బహుశః ఆతనియౌవనదోషమై యుండవచ్చును. కాని, వానిని దిద్దుకొనుటకు విశేషప్రయత్నమక్కఱలేదు.

మఱునాఁడు మోహినియెదుటనే యీలేఖనమునందలి తప్పులనేరిచూపి యామె స్తోత్రమునకుఁ బాత్రీభూతుఁడనైతిని. "లేఖకుఁడు యువకుఁడా?" అని యడిగితిని.

"అవును. నాకంటెఁ గొంచెము పెద్దవాఁడు."

"నీకుఁ బ్రాణస్నేహితుఁడై యుండవలయునని భావిం

చుచున్నాఁడను."

"అవును."

ఆప్రత్యుత్తరము నాకు రుచింపలేదు. ఈమెయో—ప్రాయమువచ్చినచిన్నది— అతఁడో— వయసువచ్చినవాఁడు —ఇదియేమి? వీరిరువురకింతటిమైత్రియేమి?—" అని యాలోచించుకొనుచు—"ఇంకను నీయొద్ద లేఖనము లేమైన నున్నవా—?" అని యడిగితిని.

"ఉన్నవి—అతఁడు వ్రాసినప్పుడెల్ల నాయొద్దకే పంపుచుండును. నిన్న నొకదానిని బంపియున్నాఁడు."

"ఇదేమో బాగుగ లేదు —ఇరువురును—పరమమిత్రులా?—ఇది కేవలమును బాగుగ లేదు—" అని నాలో చేసను కొనుచుఁ బ్రకాశముగా "అట్లయినచో నీవే యాతని వాచకులలో ముఖ్యమైనదానవు" అంటిని.

"అవును—ప్రథమవాచకురాలనునేనే. నాకాతనియం దుండెడిపూజ్యభావము మఱెవ్వరియందును లేదు."

"ఆతనిపేరు నడుగవచ్చునా?"

ఆమె యించుక యోచించి "గోపీకాంతరాయలు" అనియెను. చెప్పుచుండఁగనే యామెముఖమువికసించెను.

సతీశుఁడుచెడినాఁడు! ఈచిన్నది యాతని మార్గమధ్యముననే విడిచివేయుట నిజము!" అని నాలో నేననుకొంటిని—

---

౬

ఇంతపట్టునను సతీశుఁడు మోహినిపాణిగ్రహణవిషయమున నామెతలిదండ్రులయంగీకారమును బొందియుండలేదు. సతీశుఁడా ప్రస్తావమునెత్తినచో—వారిరువురు నందులకంగీకరించుట కెట్టిసందేహమును లేదు. డాక్టరు సేను సతీశుని నల్లునిగాఁ జేసికొనుట కెంతతొందరపడుచుండునో, సతీశుఁడాతని "మామ" యని పిలుచుటకంతటి యాతురమునందుచుండెను. ఇది నాకనుభవైకవేద్యమే—ఇందులకు నేనే సాక్షిని—సతీశునిగృహమునందే యుండుకొని, నన్ను మాత్రము తేయాకునీటిచేఁ దృప్తినొందించుటచూడఁగా — పాఠకులారా! మీరైన నేమనిభావింతురు? 'అల్లుఁడు నెత్తిమీఁదిదేవత!"—అని భావింపరా?—కాని, గౌరీకాంతరాయ లీనడుమ నడ్డమువచ్చి నిలిచెనే!—ఇది నాకు విశేష విషాదమును గలిగించుచుండెను. మోహిని యాతనినే పూజించుచున్నదనుసంగతి నాకు బాగుగఁ దెలియును. కాని, వారియందింతటి ప్రేమమైత్రులు నాకెందులకుండవలయునో—నేను చెప్పఁజాలను. నామనస్సునకీవ్యాపార మీవిధముగాఁ దోఁచుచున్నది—మోహిని సతీశుని పెండ్లియాడును. మోహిని బంగాళాభాషయందు విశేషాదరము కలది. సతీశుఁడో—దానిపేరుచెప్పినచో నుగ్రరూపమునుదాల్చుచుండును—అతనికిని భాష

కును సగమెఱుక — అనదగు గారీకాంతరాయఁడు — అత్యు
త్తమలేఖకుఁడు — మోహినిని దనగృహిణిగా సేరికొనియు
న్నాఁడు. మోహినియు నాతనినే మోహించి యాతనివశ
మైయున్నది — ఇది గుర్తింపరాని బీజముగానున్నది — ఇం
దువలన నెట్టివృక్షము పైకి లేచునో — ఎట్టిఫలములు గలుగునో —
యెవ్వరు చెప్పఁగలరు'

మోహిని — ఇఁకనొకనికి — మెడలోహారమునునై
చునా? — ఇదిసాధ్యమా? — కాదు. నాముక్కున నూపిరు
న్నంతవఱకు నది సాధ్యముకాదు — నేను నామిత్రమార్గ
మును పరిష్కరించుటకు సమర్థుఁడనై యుంటిని — కంటకిత
మగు నాతనిదాంపత్యజీవనమును, సుఖమయముగాఁ జేయు
టకు శక్తిమంతుఁడనై యుంటిని. ఎవ్వనిని మోహిని తనమ
నోవాక్కాయములఁ బూజించుచున్నదో, యట్టివానికై క
ట్టఁబడియున్న యాదేవమందిరమును, విమర్శనారూపకమగు
పిడుగులను గురియించి ధ్వంసముసేయుకున్నచో — నేను ప్రతి
భాసంపాదకుఁడనుపేరున కర్హుఁడనగుదునా? నూతనలేఖకుల
లో గారీకాంతునికంటె నత్యుత్తమలేఖకు లెందఱోకలరని
మోహినికి దృష్టాంతపూర్వకముగఁ జూపించెదను. భావయం
దును, వ్యాకరణమునందును, గలతప్పులనువెదకి బైటఁబెట్టె
దను — పాశ్చాత్యులప్రాచీననవీనసాహిత్యములను బరిశోధిం

చి నేనుగూడ నా గౌరీకాంత రాయుని యభిప్రాయములట్లేయుం డులాగున లేఖనములను వ్రాసెదను. అతఁ డేయే గ్రంథముల నాధారముచేసికొని వ్రాయుచుండెనో యాయా గ్రంథముల నాధారముగఁగైకొని నేనును వ్రాసి గౌరీకాంత రాయలు ప్రపంచమునం దెంతటిచోరుఁడైనదియు నుద్ఘోషించెదను— ప్రకటించివైచెదను— ఈవిధముగా నెడతెగని వ్రాతలచే మోహినివానస్సుందరి భ్రాంతిని దొలఁగించి యామె యూదేవతాస్వరూపుఁడు గడ్డిచేఁబూరింపఁబడిన తోలుబొమ్మయని—నిశ్చయముగ—నిదర్శనపూర్వకముగ— నిమిషములో బయలుపఱచెదను—నేను బంగాళాజ్యోతికై సర్వమును త్యజించివైచితిని. నావిమర్శనాయుధము—పిన్న పెద్దతనములతోఁ బనిలేకుండ—అందఱిలేఖకులకును యమ స్వరూపమునఁ దాండవమాడుచున్నది. ఇప్పు డాయమదండముచే, ఆగౌరీకాంతునిఁగొట్టి నాస్నేహితు నుద్ధరించితీరెదను. కాని, యొకయనుమానముమాత్రమున్నది. ఇట్లుచేయుట-పత్రికాసంపాదకునికర్తవ్యమునకు విరోధముకాదా? ఇపుడు-నేను స్థిరప్రతిజ్ఞాబద్ధుఁడనై యుండుటచేఁ గర్తవ్యసాధనమును నామనస్సాక్షినిదూరముగా-నొకమూలకు-ద్రోసిపాఱవైచితిని.

విమర్శనమునకని గౌరీకాంతునిచేఁ బంపఁబడిన యా "శాంతరాణి"ని బైకిఁదీసి తీక్ష్ణమగు నొకక్రూరవిమర్శనము

ను వ్రాసి కం. కత్తా కార్యాలయమునకుఁ బంపితిని. స్వల్పకాల
ములోనే యది యచ్చుకూర్పఁబడి దానిమొదటప్రతి దిద్దు
టకై నాయొద్దకువచ్చెను. దానిలో మరలఁ గొన్నితావుల వి
మర్శనకార్యమును మఱింత హెచ్చించితిని.

నాఁటిమధ్యాహ్నము సతీశుఁడు నాయొద్దకువచ్చెను.
ఆతఁడు బల్లపైనున్న నందగాణిని దీసికొనియెను. నేనాత్రి
ముతో "పోయి వ్రాయుశ్రమ్రము చేసికొనుము! నీవిప్పుడీ
బంగాళాపుస్తకమును ముట్టుకొంటివి —" అని చెప్పితిని.

"పాడుపుస్తకమునుబట్టుకొని ప్రాకులాడుచున్నావు.
ఒకవారమైపోయినది-ఇంకను నీవొద్దుపకుఁజేరకుండనున్నావు.
ఎప్పుడువచ్చినను, ఈపుస్తకముతోడనే కాలక్షేపముచేయు
చుంటివి! నేఁడు దీని నిక్కడనుండి పట్టుకొనిపోయితీరుదును."

"దానిమీఁద విమర్శనము వ్రాయుచుంటిని. అది యి
ప్పటికి ముగిసినది—ఇఁక నీవు తీసికొనిపోయినను బాధకమే
మియును లేదు."

"విమర్శనముముగిసినదా?"

"అవును. మొదటిప్రతిని దిద్ది నేఁడే పంపినాఁడను."

"సతీశుఁడు దేశభాషపేరుచెప్పినంతనే చెవులుమూసి
కొని మూఁడుమైళ్లదూరము పరుగెత్తుకొనిపోవువాఁడు. అట్టి
యాతఁ డిట్లయినాఁడేమి?" అని యాలోచించుచుండఁగా నా

తేఁను నాముఖమునఁ జూచి గట్టిగా నవ్వెను.

"ఏమి? ఎందులకు నవ్వెదవు?"

"ఒకచిన్నరహస్యమును జెప్పవలయునని యనుకొనుచుంటిని. నీ విమర్శనము జ్ఞప్తికి రానిమ్ము."

నేనాశ్చర్యముతో "నందరాణి విమర్శనమా?—నీకు దానితో నేమిసంబంధము?" అనియడిగితిని.

"ఉన్నది—వివాహసంబంధమేయున్నది. తండ్రికిని గొడుకునకునున్నసంబంధము! తల్లికి బిడ్డకునున్నసంబంధము! భార్యకును భర్తకునున్నసంబంధము! ఉప్పునకు నూరుగాయకు నున్నసంబంధము! చంద్రునకును సముద్రమునకు నున్నసంబంధము! నస్యమునకును సున్నమునకు నున్నసంబంధము! బొబ్బట్టునకు నేతికినున్నసంబంధము! బ్రాహ్మణునకును దక్షిణకునున్నసంబంధము! విటునకును త్రాగుబోతునకునున్న సంబంధము! వంకాయకును కారమునకునున్నసంబంధము! పనసకాయకును ఆవకు నున్నసంబంధము! దోసపగుగునకును తైలమునకునున్నసంబంధము! చింతకును బులుసునకునున్నసంబంధము! శ్రీకాంతునకును—సతీశునకుఁగలసంబంధము!—తెలిసినదా?—

"అనఁగా?"

"అనఁగానఁగానేమి?—కథ చెప్పవలయునా?— ఒక్క

మాటలోఁ జెప్పవలసివచ్చినచో నేనే నీగౌరీకాంతుఁడను!"

"నేనాకాశమునుండి పాతాళమునకుఁ బడిపోయితిని."

"నీవా?"

"నేనే — రెండుకన్నులున్న మనుష్యుఁడను— అవును— నేనే యాసతీశుఁడను — ఆగౌరీకాంతుఁడనునేనే—సమ్మతిలేదా? నాకును దేశభాషకును గలసంబంధము, నారాయణభానునకును ఉస్మానాచార్యులకునుగలసంబంధమువంటిదనుకొనుచున్నావా?"

అట్లుకాదు—ఇట్లునగాదు— ఎట్లుచెప్పుటకును నా బుద్ధికేమియును దోఁచుటలేదు."

"ఇన్నిసంస్కృతపుస్తకములను జదివియు నేమిప్రయోజనము! సతియనఁగా=గౌరి; ఈశుఁడనఁగా=కాంతుఁడు;—ఈమాత్రము తెలిసికొనలేకపోయితివిగదా! ఈసమస్య నీవంటిపండితుఁడే పూరింపలేనిచో—ఇఁకనెందుల కీపాండిత్యము!—ఈపత్రికాధిపతిత్వ మింకెందులకు?"

"నీవా!!!" అనిచెప్పుచు నేనుసేవకునిబిలిచి "జలిగ్రాఫుఫారము" నుదీసికొనిరమ్మనిచెప్పితిని. ఇంగ్లాండునందున్నప్పుడు, ఆంగ్లేయవస్తుప్రదర్శనశాలయం దనేక వంగభాషపుస్తకములనుజదువుచుంటిననియుఁ బిమ్మటస్వతంత్రముగ నుపన్యాసములను వ్రాయుఁదొడఁగితిననియు, సతీశుఁడు నాతోఁజెప్పె

ను. నందరాణి యాతనిచేతనే వ్రాయఁబడినదని మొదటనే తెలిసినచో నాకీకష్టమెందులకు? — ఈహృదయాందోళనమెందులకు? — ఈకార్శ్య మెందులకు? — సతీశుఁడును గౌరీకాంతుఁడు నొకఁడేయని, నాకు మొదటనే తెలిసియున్నచో, నేనొక వంరమువఱకును నిద్రాహారములను విడిచి చేసినయీకార్యము -- ఈశ్రమ — నాకు మిగిలియుండును — కాని, యిపుడేమిచేయఁగలము? — జరిగిపోయినది జరిగిపోయినది !

సేవకుఁడు ఫారమును దెచ్చినపిమ్మట " నేఁడు నేను విమర్శనపత్రిని బంపియుంటిని. దానిని బ్రకటింపవలదు — దానికి బదులుగ మఱియొక వ్యాసమును బ్రకటింపవలయును — " అని వ్రాసి నాకార్యదర్శికి తంతిమూలకమైనవర్తమానమంపితిని.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.
అనుబంధగ్రంథమాల. 38.

# కోకము.

ఇది

కర్ణాటకగ్రంథమునుండి
బాలాంత్రపు వేంకటరావుగారిచే
ఆంధ్రీకరింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే
సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాల

ముద్రింపఁబడినది.

1916.

వెల రు 0—

శ్రీరామచంద్ర.

# కాకము.

ఆవకుళవృక్షము మీఁద—తీయమామిడిగున్న మీఁద—చిగురుజొంపములలోఁ జేరి, తనకృష్ణశరీరమును మఱుఁగుపఱచికూర్చుండి కోకిల కూయుచుండెను!—కూయనిమ్ము! అది సుదినమందు—సుఖదివసమునందుమాత్రము మనబంధువు! వసంతసమాగమమునఁ బ్రపంచము పరిపూర్ణయౌవనముచేఁ బరిశోభించుచున్నప్పుడు—శిశిరమునందలి జడత్వమునుండి విడివడినజగత్తు, వసంతానిలమృదుసంస్పర్శమున, నూతనజీవమునొంది, ఆనందముచేఁ బూర్ణీభవించియున్నప్పుడు—గుచ్ఛగుచ్ఛములుగ వికసించిన సుమసమూహము సర్వేశ్వరునిమహిమ నుద్ఘోషించుచున్నప్పుడు—హిమసమమున శీర్ణీభూతములై క్రమముగఁ బత్రములనురాల్చి
దువడిన వృక్షములన్నియు మరల నవపల్లవములఁ
ములై, యావేగభరమునఁ దలలల్లాడించుచు,
నితోనాందోళనక్రీడలఁ బ్రారంభించుచున్న
దపుష్పపరిమళముచేఁ బరిపూరితహృదయ
లమూనిలుఁడు మెల్లమెల్లగ మనుప
ముద్దిడుకొనుచున్నప్పుడు—అప్పు

ష్ణాంగియునగు నాకోయిల, యెక్కడనుండియో పరుగెత్తికొని
వచ్చి—ఎంతయో ప్రేమ గలదానివలె—ఎంతయో యాత్మ
బంధువువలె—ఆసహకారతరువుపై —ఆనవకోమలపల్లవాం
తరాళమున గూర్చుండుచున్నదికాదా? ఆపిమ్మట—వర్షకా
లమేఘగర్జనములచే— అశనిపాతములచే— బ్రాణములే
యెగిరిపోవుచున్నప్పుడు—దరిద్రనివసనశాలలను భేదించుకొని;
ధారాకారముగ నీరుప్రవహించుచున్నప్పుడు—శీతవిశీర్ణమై
సౌందర్యవిహీనమైపోయిన యీజగత్తు హాహాకారమయమై
యున్నప్పుడు—గ్రీష్మప్రచండతాపముచే వేదననొందుచు
బ్రాణికోటి కల్లడిల్లుచున్నప్పుడు—అప్పుడెక్కడ? కుహూరా
వకారిణియు, కృష్ణాంగియునగు నాకోయిల యప్పుడెక్కడ?—
ఆగానరవమప్పుడెక్కడ?—అప్పుడవి కనబడవు!!

సుకోమలములను, సుందరములను, నామదుర్లభము
లెన్నియో విషయములచే—సుఖభాగినియగు—దుఃఖ
మును సహభాగినిగాని యాకృష్ణాంగినిగూర్చిన యీ
గవిశిరోమణులు పాడుచుందురుగాదా?—
ము నాకుహూధ్వనులను బ్రజ్వలితమైన
హృదయులైన విరహిణుల "ఊహూ" ధ్వ
నిసాగరము జ్జ్వలితమగుచుండుటతో
— సామాన్యమనుష్యులము—ఆ

కృష్ణశరీరమునందెట్టి కవిత్వాంతర్గతమైయున్నదియుఁ దెలిసి
కొనఁజాలము. అట్లుకాక—ఆకుహూరవముచే, పరహింసోత్పా
దకమాంతరమునం దాకస్మికముగ లేచిన యా "ఊహూ" ధ్వ
నియం దెంతటిసత్యమున్నదియు మేము నిర్ధారణముచేయఁజా
లము. మేమెఱింగియున్నది— అన్నా కాకమా!—నిన్ను
మాత్రము—కేవలమును నిన్నుమాత్రమే! నీయందును, నీ,
నా, భేదములేదు—నీవందఱకును సమిష్టిసంపత్తువు—కేవల
హిమకాలమునఁ బాడవునుగాదు—వసంతకాలమునఁ బాడవునుగా
దు— వర్షకాలమునఁ బాడవునుగాదు— నీవన్నిఋతువులయం
దునుందువు—నడివానయందును నీవుందువు—కాని, అన్నా!
చెప్పఁగలవా?—మా పవసమాజమునందు నీకింతటినిందయేం
దులకు? జనులు వ్యంగ్యముగా "కాకిమఱి సుందరుఁడు" అని
యెందులకనుచున్నారు?—"కాకస్వరము!" అని యెందుం
దురో !—మేము భారతవాసులము—హిందువులము
మాకుఁ గృష్ణవర్ణశరీరముల కనాదరము లేదు.
దుసలువు; కాళివలువు—మఱియుఁ గవిసు
నాకోకిల యెట్లునున్నదిదేకదా! ఛీ! ఛీ మన
పాతము ! !

ఆపిమ్మట—అన్నా! నీయొక
ను, శత్రుభేదకారకమునగునా కా

లునీకంఠస్వరమును పరిపోల్చుచుందురు. కాని, వారెఱుంగరుస్న
మా!—ఎవ్వరెట్టియుద్దేశముతో నీకాధ్వని నొసంగిరో?—నిర్ఝ
రిణీశీకరఝురఝురశబ్దమును, కల్లోలినికిం గలకలనినాదమును, వా
యువునకు శనశనస్వరమును, మేఘమాలకు గుడగుడధ్వని
యును, సముద్రమునకు హూంహూంరవమును, ధూళికి గునగు
నస్వరమును, వర్షబిందువులకుం జిటపెటస్వనంబును, కోకిలకుం
గుహూగుహూరవంబును,—ఎవ్వం డిచ్చినాండో,—ఆతండేక
దా నీకీభగ్నస్వనంబునకుం గాకాస్వరమును సంయోజనము
చేసినది!—ఆభగ్నస్వరమును నీకిచ్చిన దాతండేగాదా!—ఆ
తని—ఆసర్వజనపాలకుని, ఆసర్వజనశాంతిదాయకుని, ఆసర్వ
నియామకుని, సర్వగుణాధారుండగు నాజగదీశ్వరుని విశ్వమో
హనమగు నాకీర్తిగాథను—ఆవృక్షశాఖపై—ఆనీలాకాశము
నసంచరించుచు గానము సేయవలయునని, యాతండేగదా
రమునిచ్చినది!—నీకంఠస్వరము భగ్నము—ఈమా
టికిని నిజము. నీశబ్దము కర్కశమగుటయును నిజము—
యినంగాక మాకు సంయోగమునం దాదరమెట్లు
శగుణము లేనిచో, మృదువునందలి మార్దవము
టయెట్లు? ఇంతకును సారాంశ మేమనం
సృష్టికిని జీవనము! కాని, యేదిన
వం దైక్యమును, సామంజస్యము

ను సంస్థాపింపఁబడుచున్నవో—ఏదినమునందు సమస్తమా నవకులమును—నిర్ఝరిణి, వాయువు, మేఘము, సముద్రము ధూళి, కోకిలము, మొదలగుప్రపంచమునందలిసమస్తవస్తువులును, ఏకీకృతములై, ఏకకంఠముతో నాజగజ్జేతనుఁడగుపరమాత్ముని జయగీతమును గానముచేయుచున్నవో—ఆదినమే యీసమస్తసృష్టికిని చరమపరిణతి! మూర్ఖులమగు మేము—ఆ విషయము లేశమును గ్రహింపఁజాలక, వృథాకలహమునందు, వృథాకోలాహలమునందు, మాకాలమును బోఁగొట్టుకొనుచుంటిమి!!

సామాన్యదృష్టిచేఁ జూచినను—అన్నా! నీయాభుగ్నస్వనమునందొకవిధమగుమనోజ్ఞార్థము నెలకొనియున్నదని చెప్పవలయును. ఉషఃకాలమునందీవు మదురుగోడమీఁదనో, యింటికప్పుమీఁదనో, గృహమునకుఁజేరియున్నయేవృక్షశాఖ మీఁదనో, కూర్చుండి "కా—కా—కా" యని—కేవలమును "కా—కా—కా"యని పిలుచుచుంటివి. ఆనీమాటకర్థము—"ఓగృహవాసులారా! ఓకుటీరవాసులారా! లెండు లెండు! జాగ్రతపడుఁడు! ఇఁకనిద్రింపవలదు. ఇదిగో! చూడుఁడు! సుదీర్ఘమగురాత్రి గడచిపోయినది. సూర్యుఁడు రక్తదేహధారియై పూర్వాకాశమునం దుదయించుచున్నాఁడు. ఉషాదేవికిరణములు పొదలను చెట్లను భేదించుకొని కుడ్యరంధ్రములగు

డ, గవాక్షములగుండ మీయిండ్లలోనికిఁ దొంగితొంగిచూచు చున్నవి. విశ్రాంతికాలము ముగిసినది. మీరు కార్యప్రవృత్తులగుకాలము సమీపించినది. అందువలనఁ బండ్లుకడ లేచి మీమీకార్యములయందుఁ బ్రవృత్తులుకండు!"—అనియేకాదా? నిజముగా, ఆనీ" కా" కా" శబ్దమునందుఁ గార్యసంబంధమగు నాహ్వానము మిళితమైయుండుటను మేము చూచుచున్నాము. ఆనీ "కా—కా" శబ్దమును వినినతోడనే "తెల్లవాఱినది. విశ్రాంతికిఁకసమయములేదు" అని మేము తెలిసికొనుచుంటిమి—అదిగో;—మనుష్యులు ప్రాతఃకాలనూతనతేజఃప్రసారంబున—నవజీవనంబునం దుజ్జీవితులై కార్యప్రవృత్తులగుదురు. అలసత్వంబునకుఁ బ్రియశిష్యులైనకొందఱుమాత్రము దీర్ఘరాత్రి యింకను దీర్ఘముగ నుండవలయునని కోరువారుమాత్రము, కార్యాహ్వానమిళితమగు నీ" కా—కా" శబ్దమును విన్నవెంటనే, సమార్జని చేతఁగొని నిన్నుఁగొట్టవచ్చుమాట నిజము—వారందులకు వెనుదీయరు—చెడనిమ్ము! వారిని—వారిమూర్ఖత్వమువలన నీప్రపంచమున కెట్టిలోపమ్మును గలుగఁబోదు—కాని, అన్నా!—కోపపడవలదు! నీవు చిరకాలముప్రాతఃకాలమునందు" కా—కా" యని పిలుచుచుండుము!—అత్యుచ్చతరకంఠస్వరమునఁ గూయుచుండుము! ఆనీ" కా—కా" శబ్దమును కార్యాహ్వానముగా గ్రహించి మే

ము మామాకార్యములయందుఁ బ్రిస్తులమయ్యెదము! మనపరస్పరబంధుత్వమునకు నిదర్శనముగ నీమాత్రముపకారమైనను నీవు చేయఁజాలవా యేమి ?

గ్రామ్యసమాజమునందు నీవు నాతియొకవిధమగు కీర్తిని సంపాదించుకొనియుంటివి. మధ్యాహ్నసూర్యునిప్రచండకిరణములచే నుత్తప్తమగుప్రపంచమంతయు హాహాకారము చేయుచున్నప్పుడు—గంభీరశోకవ్యాపితమై జగమంతయు నిశ్చలభావమునందున్నప్పుడు — సంధ్యాకాలసూర్యుఁడు పశ్చిమగగనమునుండి పదచ్యుతుఁడైనపిమ్మట, లోకమంతయు నుదాసీనభావముతో నేదియో పోఁగొట్టుకొన్నట్లుగఁ దోఁచుచున్నప్పుడు—అప్పుడు— అత్యంతజగిత్సంబంధమైన దుఃఖముచే నీవు దుఃఖితుఁడవై సహానుభూతినిసూచించు స్వరముతో "కా—కా—" యని చెప్పుచుందువు. అప్పుడేకాదా ఇంటిపెత్తనముసేయుచు నశిక్షితులైయున్న యావృద్ధులు సమ్మార్జనీహస్తులై నిన్నుఁ గొట్టుటకుఁ బరువెత్తుకొనివచ్చుచుందురు!—నిన్ననేకవిధముల నిందింతురుగాదా? వారు "నీవే మాయమదూతవు" అని చెప్పుచుందురుకాదా! ఆనీకూత యింటిలోనివానికెవ్వనికో మరణసూచకమైనదని భయపడుచుందురుకాదా! అయ్యో! ఎంతటికుసంస్కారాచ్ఛన్నులీవృద్ధులు! నీవు సహానుభూతినగపఱచుటకై వచ్చియుంటివి!"అట్టి

నీకు—నీయదృష్టమునకు— సంఘటింపఁదగినది. సమ్యగ్జ్ఞాన వ్యవస్థయా యథార్థబంధుత్వమర్మమును జగమెక్కఁడఁ దెలిసికొనఁగలదు?"

ఒప్పుకొంటిమి—అనీ "కా—కా" ధ్వని వేయుసుద్దులను జ్ఞప్తికిఁదెచ్చుచున్నదని యొప్పుకొంటిమి—కాని, అందులోనైన నీయపరాధ మేమియున్నది? ఆనీధ్వని యెంతమాత్రమును మరణమునకుఁ గారణముకాదు. నీవు లోకమునకు జ్ఞప్తికిఁదెచ్చుటమాత్రము— చావున్నదని—అదిగో! అన్నా! కూయుచున్నావు!—కా—కా—కా—చావు—చావు—చావు "ఓమనుసంభవులారా! ఓగృహవాసులారా! చావు—చావు—చావు—మీకందఱకును జావున్నది! మీలో నెవ్వరును నమరులై భూమికి వచ్చియుండలేదు. అందఱును జావవలసినవారే! చావనేఁడలయును— క్షణకాలమే యాలస్యము! యముఁడు భీషణపాశములను జేతఁబట్టుకొని, మీగృహద్వారమునొద్దకు వచ్చును! అలసులై కూర్చుండవలదు! వేగముగా మీమీకర్తవ్యములను ముగించుకొనుఁడు!" అని కూయుచున్నావు—పరమమిత్రునివలె నీవు లోకమునకంతకు నీమహోపదేశమును జేయుచున్నావు—ఈమిత్రత్వమునకుఁ బ్రతిఫలముగా నీవేమిసంపాదించుకొనుచుంటివి!—కటూక్తులనా?—సమ్మార్జనీపరిహారములనా?—మను

ష్యులకు వివేకమెక్కడనున్నది?

అన్నా! కాకకులభూషణా! ఇంతమాత్రమైన నుదాసీనుఁడవై నీవు నీబంధుసంబంధమైన కర్తవ్యమును సాధింపకుండెదవేమోసుమా!—అన్నా! నామాట వినాలకింపుము! నీవును నేనును రెండుతెక్కలను సంపాదించుకొనఁగలిగినచో—ఆనీఘగ్నస్వర్గము నాకును వచ్చినచో — మనమిరువురమును—సోదరులమగు మనమిరువురమును సమ్మిళితులమై ఈశాఖనుండి యాశాఖ కెగురుచు నొక్కసారి యానీలాకాశరంగపమున మునిఁగితేలుచు—"ధన్యజగదీశ! నీసృష్టిధన్యమైనది! నీయుపారమహిమాధన్యమైనది!" అనిపాడుచుఁబాడుచుఁ దిరుగుచుండవచ్చునుగదా యని నాకెంతో యాశగనున్నది. ఈ పాడుజన్మమునందా యాశను సాధించుకొనలేను! అందువలన—అన్నా! నీపైననుహృదయపూర్వకముగ నాశీర్వాదవిజయగీతమును గానముచేసికొనుము! వేయిబాధలను, విఘ్నములను తుచ్ఛముగఁ దీసిపాఱవైచి సహస్రజనాపవాదములను తలపైఁబెట్టుకొని యుచ్ఛైతమకంఠస్వరమున "కా—కా—కా—" జయ!—జయజయ!—జయజగదీశ!—" అని పాడుకొనుచుండుము!!!

# అణాగ్రంథములు.

బాలునివీరత్వము.
ఇదియొక చిత్రము.
బ్యారిష్టరు.
జాతీయగీతము.
అనాధప్రేతము.
కాకము.
ప్రేమాంజలి.
మీరాబాయి.
రాణీతారాబాయి.
కాబూలుసాహేబు.

# అరణా గ్రంథములు.

గోదావరిపాట
అనుమానపురుషులు.
ఆలుమగలు.
సంవత్సరాది.
గర్దభస్తోత్రము.
చిత్రకథ!
కపోతము.
మంగళహారతులు.
రామకీర్తనలు.
చిలుక.
నవ్వులో—పువ్వులో.
చందమామ.
ప్రణయకోపము.

# నాటకములు.

| | | | |
|---|---|---|---|
| సతీసంయుక్త. ... ... ... | 0 | 8 | 0 |
| యాచకశూరేంద్రవిజయము. ... | 0 | 8 | 0 |
| చిత్రకథాసుధాలహరి. (పద్యములు.) | 0 | 6 | 0 |
| సురస. (నవల.) ... ... | 0 | 8 | 0 |
| స్త్రీలపవిత్రకథలు. (మొదటిభాగము) ... | 0 | 6 | 0 |
| స్త్రీలపవిత్రకథలు. (రెండవభాగము) ... | 0 | 6 | 0 |

బి. వి. రావు అండ్ బ్రదర్సు,
నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.
అనుబంధగ్రంథమాల. 37.

# బాలునివిధేయత్వము.

ఇది

కర్ణాటకగ్రంథమునుండి

బాలాంత్రపు వేంకటరావుగారిచే
ఆంధ్రీకరింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే
సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు
ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో
ముద్రింపఁబడినది.

1918.

వెల రు 0—1—0.

సరఫ్రాజఖానుని పైకి వెంటనే దండెత్తి పోయి బంగాళా సింహాసనమును నాక్రమించుకొనవలయునని మహమ్మదాలీకి ఢిల్లీ బాదుషాహాయొద్దనుండి యాజ్ఞాపత్రము వచ్చెను. మహమ్మదాలీ విలంబము సేయకుండ సర్ఫ్రాజఖానునకుఁ బోయెను. అంతవఱకును సర్ఫాఖానునకుఁ దన్నుగూర్చి యింతటికుట్ర జరుగుచున్నదని తెలియదు. ఆకస్మికముగా మహమ్మదాలీ వచ్చి గిరిజ యనువిస్తృత ప్రాంతమునందుఁ దనరణభేరిని మ్రోగించెను.

ఈసమాచారము తెలిసి, తోడనే సాధ్యమైనంతవఱకు సైన్యమును గూడఁ బెట్టుకొని, సర్ఫాఖు గిరిజాభిముఖుఁడై బయలుదేరెను. సర్ఫాఖు సేనయందుఁ జాలమంది జగత్ శేఠు నిపక్షమునఁ నుండిరి—వారు మిక్కిలి లేనిదె బలవంతముగ నీయుద్ధమునఁ బ్రవేశించిరి. యుద్ధము ప్రారంభమైన తోడనే యనేకులు పాఱిపోయిరి. అయినను సర్ఫా భయపడలేదు! మహమ్మదాలీని శిక్షింపుఁడని తనసైనికులఁ బ్రోత్సహించుచు ముందునకుఁ బోయెను. ఘోరతరయుద్ధము ప్రారంభమయ్యెను! రణరంగము భీభత్సాకారమునుదాల్చెను!!

సర్ఫా చేతికిఁ జిక్కిన శత్రువులఁ జెండాడుచుఁ గోపరోషభీషణాకారుఁడై ముందునకుఁ బోవుచుండెను. రణవిశారదుఁడగు మహమ్మదాలీ తనసైన్యముతో వచ్చి తన్నుఁజుట్టు

ముట్టినను నవాబు భయపడలేదు. మోహనలాలుఁడు నవాబుతో "హుజూర్! పాఱిపోవుటకిప్పటికి నుపాయమున్నది. అశ్వదైనచోఁ బ్రాణములతోఁ దప్పించుకొనిపోవచ్చును" అనియెను. నవాబు విరక్తచిత్తుఁడై "పొమ్ము! ముందునకుఁ బొమ్ము!" అని చెప్పుచుండఁగనే శత్రుబలమునుండి యొకగుండువచ్చి యాతని వక్షస్థలమునఁ బ్రవేశించెను. ఆయాఘాతముతో నాతఁడు ప్రాణవియోగమునందెను.

నవాబు సరఫరాజఖానుని ప్రధానసేనాపతి గయాజుఖానుగూడ రణక్షేత్రమునఁ దనయపూర్వశౌర్యమును జూపి వీరశయ్యయందు సుఖముగా శయనించెను! నవాబు మృత్యుదేవతచేఁ గబళింపఁబడుచున్నప్పుడు ముసల్మానువీరుఁడగు గయాజుఖాను శత్రుపక్షసేనాధ్యక్షుఁడగు నందలాలుతో యుద్ధము చేయుచు బంగాళావీరుఁడగు నానందలాలును సంహరించి నవాబు సాహాయ్యార్థము వచ్చుచుండెను. శత్రువులయగ్నిగోళముచే నవాబు లోకమునకుఁ బోయెనని వచ్చుచున్న యావీరుఁడు తనచెవులార వినియెను. వీరవరుఁడగు సాగయాజ్‌ఖా నంతమాత్రమున నిరుత్సాహుఁడు కాలేదు. "బిడ్డలారా! రండు! మనశాశ్రయదాతయు, అన్నదాతయునైయున్న ప్రభు వేమార్గమునఁ బోయెనో, ఆమార్గమునే మనము ననుసరింతము. అట్లుకానిచో — ప్రతిహింస చేయుట

యందైనఁ జరితార్థులమై ప్రభుఋణమునుదీర్చికొని యశ యకీర్తిలాభమునొందుదము! రండు! రండు!" అనిచెప్పుచు నిర్భీకుఁడగు నాసేనాపతి కుమారులనిరువురఁదీసికొని భీభత్సముగనున్న యారణక్షేత్రముఁ బ్రవేశించెను. అక్కడ లెక్కలేనిశత్రుసైనికుల జక్కాడి, యావీరాగ్రేసరుఁడు— ఆప్రభుభక్తిపరాయణుఁడు— ఇరువురుపుత్రులతోడను, అమూల్యములగు ప్రాణములను విసర్జించి తనప్రభుభక్తిపరాకాష్ఠను బ్రదర్శించెను.

భయంకరమగు నీయుద్ధమునందు నవాబుపక్షమునఁ జాలమందిసైనికులు హతులైరి. హిందూముసల్మానువీరశ్రేష్ఠులు తమనామకర్తవ్యముల విముఖులుగాక, ఘోరయుద్ధమొనర్చి వీరస్వర్గతలంబున సుఖనిద్రాగతులైరి. వారిలో క్షత్రియవీరుఁడై యున్న విజయసింహుఁడను నాతఁడు నవాబు సేనకురక్షకుఁడై వెనుకనైపునవచ్చుచుండెను. ఆతనితో— ఆతనితనయుఁడు తొమ్మిదిసంవత్సరముల యీడుగల బాలకుఁడు రణక్షేత్రమునందలి భైరవతాండవమును జూచుటకు వచ్చి యుండెను. రణక్షేత్రమునందలి యమానుష వ్యాపారములను జూచి యానవకాలమున వారును నిర్భీకులై యుండఁగలందులకు—క్షత్రియవీరులు యుద్ధమునకుఁ బోవునప్పుడు తమ బాలకులను వెంటఁబెట్టుకొనిపోవుట చిరకాలమునుండి జరగు

చున్న యాకారముగా నుండెను.

ఆవిషయమునటుంచుఁడు!—నవాబుని భాగ్యసూర్యుఁడస్తంగతుఁడైనతోడనే వీరశ్రేష్ఠుఁడగు నాఁటి జయసింహుఁడును శత్రువుల యగ్నిగోళములచే ధరాశాయియయ్యెను!—రణక్షేత్రము రక్తప్రవాహముచేఁ దడిసిపోవుటచే నాప్రదేశమంతయు భయంకరాకారమును దాల్చియుండెను!—విజయసింహుని పతనముతో నవాబునరఘరాజ గౌరవమంతయు భస్మీభూతమైపోయెను—సమరవిజయమను మహామృదాలి జయోల్లాసముచేఁ బ్రమత్తులైన పఠాయినులగు మన్న శత్రుసైనికుల వెన్నంటి తఱుముచుండెను!—

వీరుఁడగు విజయసింహుఁడు భూగతుఁడగుటను జూచి వీరకుమారుఁడగు నాజాలిమసింహుఁడు క్రోధదీప్తుఁడయ్యెను. తోడనే యాతఁడశ్వమునుండి క్రిందికిదిగి సమీపమునకువచ్చి తండ్రిహస్తమున ప్రకాశిల్లుచున్న యాకరవాలమును దీసికొని దానిని దనచిన్ని చేతితోఁ ద్రిప్పుచు జనకుని మృతదేహము చుట్టును దిరుగుచు ననుపమానమగు శౌర్యమున్నచే శత్రువీరులకు వెఱపును గల్పింపనాగెను. శత్రుసైన్యమువారు సమీపమునకువచ్చిరి. వారు సమీపించుటనుజూచి యాబాలకుఁడు సింగపుఁగొదమువలె గర్జించుచు "మాతండ్రిమృతదేహము ముట్టుకొని యపవిత్రముచేయునో యట్టివా

నిని తీక్ష్ణమగు కత్తిమొనచే నింతలో యమసదనమునకం పంపెదను. పొండు! దూరముగాఁ దొలఁగిపొండు!" అని వారలనందఱ నిరోధించి పలికెను. సింహశాబక మితరమృగములను జూచినతోడనే గంభీరముగ గర్జించుచు భయపెట్టినట్లే తామ్రదివత్సరములప్రాయముగల యావీరబాలకుఁడును గర్జింపసాగెను. పసికూనయైయుండియు నాబాలుఁ డసమానసాహసియు, సాత్త్వికవీరపురుషుఁడునై యుండెనని యెల్లరకును బోధయయ్యెను. ఒకసారి చేతియందున్న ఖడ్గమును ద్రిప్పుచు శత్రువులకు భయోత్పాదనమును జేయుచుండెను—ఇంకొకసారి భూగర్భస్థితుఁడగు భుజంగునివలె బుసకొట్టుచుఁ దనలోనడఁగియున్న యసమానవిక్రమసాహసములఁ బ్రకటించుచుండెను! మహమ్మదాలీ సైనికులువచ్చి చుట్టుముట్టినప్పుడావీరబాలకుఁడు మహోజస్సుచే ననుప్రాణితుఁడై చేతియందున్నకత్తిని గిరగిరఁద్రిప్పుచు "దురాత్ములారా! రండురండు! మీయుద్ధకాంక్షనడంగించెదఁగాక!" అని గర్జించెను.

హృదయవిదారకమును, మర్మస్పర్శియునగు నాదృశ్యమును దూరమునుండిచూచి, మహమ్మదాలి ముగ్ధుఁడై, తన సైనికులకు వెనుకకురమ్మని సైగచేసెను. సైనికులు వెనుకకు మరలిరి. అప్పుడు మహమ్మదాలీ స్వయముగ నాబాలునియొద్దకువచ్చి "బిడ్డా! శ్రమపడవలదు. ఊరకుండుము!" అనియెను.

# బాలునివీరత్వము.

భయశూన్యుండగు నావీరబాలకుండు "సేనాపతీ! ఏమనుచున్నావు? సింహశాబకుండగు నీక్షత్త్రియబాలకుండు దూరకుండుటయుండునా? ఇష్టమున్నచో రమ్ము!—ఇరువురము యుద్ధము చేయుదము. యుద్ధము సేయవలయుననుచో నీ సాంగి సేటితోంబోరి చేసెదను. నీమహాసైన్యముంజూచి నేను భయపడుదుననియెన్నండు ననుకొనవలదు." అని ప్రత్యుత్తరమిచ్చెను.

వీరునిహృదయమును వీరుండె తెలిసికొనంగలండు!—సమరవిద్యావిశారదుండగు నామహామ్మదల్లీయు "బిడ్డా! స్థిరచిత్తుండవగుము! శాంతభావమును వహించి నీవు చెప్పవలసిన దానిని చెప్పుము. నీయిష్టము వచ్చినట్లు చేసెదను." అనియెను. ఆబాలుండు మొదటివలెనే భయంకరముగ గర్జించుచు నారక్తలోచనుండై యాస్ఫాలనము సేయుచు, "నాయిష్టమునకు విరోధముగ నాజనకుని మృతదేహము నెవ్వండు ముట్టుకొని యపవిత్రము సేయునో, అట్టివానిశిరము నాయీఖడ్గముచే నిమిషములో ఖండింపంబడును!" అనియెను.

ఆమానుషికమైన యాబాలునివీరత్వమునుజూచి, వీరసేనాపతియగు మహామ్మదల్లీయును, వీరసైనికులును ప్రేమానంద బాష్పములం గురియింపనగిరి. వారానందబాష్పములం గురియించుచున్నప్పుడు జాలిమసింహుండు గంభీరభావముతోం జేతంగత్తిని ధరించి తండ్రిమృతదేహమునకు, సమీపమున

# అణాగ్రంథములు.

| | |
|---|---|
| బాలునివీరస్వర్గము. | కాకము. |
| ఇడయుకి చిత్రము. | ప్రేమాంజలి. |
| బ్యారిష్టరు. | మీరాబాయి. |
| జాతీయగీతము. | రాణీతారాబాయి. |
| అనాధ ప్రేతము. | కాబూలుసాహేబు. |

# అరణాగ్రంథములు.

గోదావరిపాట

| | |
|---|---|
| అనుమానపురుషుడు. | మంగళహారతులు. |
| ఆలుమగలు. | రామకీర్తనలు. |
| సంవత్సరాది. | చిలుక. |
| గర్భస్తోత్రము. | నవ్వులు—పువ్వులు. |
| చిత్రకథ | చందమామ. |
| కపోతము. | ప్రణయకోపము. |

# నాటకములు.

| | | | |
|---|---|---|---|
| సతీసంయుక్త. ... ... .... | 0 | 8 | 0 |
| యాచశూరేంద్రవిజయము. ... | 0 | 8 | 0 |
| చిత్రకథాసుధాలహరి. (పద్యములు) | 0 | 6 | 0 |
| సురస. (నవల.) ... ... | 0 | 8 | 0 |
| స్త్రీలచరిత్రకథలు. (మొదటిభాగము) ... | 0 | 6 | 0 |
| స్త్రీలచరిత్రకథలు. (రెండవభాగము) ... | 0 | 6 | 0 |

బి. వి. రావు అండ్ బ్రదర్సు,

నిడదవోలు, కృష్ణాజిల్లా.

# ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

## నిడదవోలు, కృష్ణాజిల్లా

---

## అనుబంధగ్రంథములు.

| | | | |
|---|---|---|---|
| రాధారాణి ... ... ... | 0 | 4 | 0 |
| యుగళాంగుళీయకము. ... ... | 0 | 3 | 0 |
| రాజభక్తి. ... ... ... | 0 | 3 | 0 |
| లీల. ... ... ... | 0 | 4 | 0 |
| సాధన. ... ... ... | 0 | 7 | 0 |
| ఇందిర. ... ... ... | 0 | 4 | 0 |
| ప్రభావతి. ... ... ... | 0 | 3 | 0 |
| మాలతి. ... ... ... | 0 | 2 | 0 |
| కమలాకాంతుడు. ... ... | 0 | 2 | 0 |
| రజని. ... ... ... | 0 | 8 | 0 |
| సీతావనవాసము. ... ... | 0 | 7 | 0 |
| ఉన్మాదిని. ... ... ... | 0 | 4 | 0 |
| సంతాపకుడు. ... ... ... | 0 | 5 | 0 |
| అరణ్యక. ... ... ... | 0 | 8 | 0 |
| వియోగిని. ... ... ... | 0 | 4 | 0 |
| కృష్ణకాంతునిమరణశాసనము. ... ... | 0 | 8 | 0 |
| చంద్రసేనుడు. ... ... ... | 0 | 5 | 0 |
| వ్యాఘ్రాచార్యబృహల్లాంగూలము. ... | 0 | 2 | 6 |
| ఉస్త్రత్త. ... ... ... | 0 | 2 | 6 |

| | | | |
|---|---|---|---|
| భారతమహిళ. | 0 | 7 | 0 |
| భారతీయులయుపనివేశములు. | 0 | 2 | 6 |
| హారావళి. (ప్రథమభాగము.) | 0 | 4 | 0 |
| హారావళి. (రెండవభాగము.) | 0 | 4 | 0 |
| విషవాహిని. | 0 | 3 | 0 |
| మాధవసేనుఁడు. | 0 | 8 | 0 |
| హైమవతి. | 0 | 3 | 0 |
| సమస్య. | 0 | 3 | 0 |
| మీరాబాయి. | 0 | 1 | 0 |
| రాణీతారాబాయి. | 0 | 1 | 0 |
| కాబూలుసాహేబు | 0 | 1 | 0 |
| అనాథప్రేతము. | 0 | 1 | 0 |
| బ్యారిష్టరు. | 0 | 1 | 0 |
| సన్యాసిని. | 0 | 2 | 0 |
| కాకము. | 0 | 1 | 0 |
| ఇదియొకచిత్రము.... | 0 | 1 | 0 |
| ప్రేమాంజలి. | 0 | 1 | 0 |
| బాలునివీరత్వము.... | 0 | 1 | 0 |

సెక్రటరీ,

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము,

నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.
అనుబంధగ్రంథమాల. 34.

# అనాథక్షేత్రము.

---

ఇది

కర్ణాటకగ్రంథమునుండి

బాలాంత్రపు వేంకటరావుగారిచే

ఆంధ్రీకరింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే

సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1916.

వెల రు 0—1—0.

ఇది ఉడిపిలోఁ కర్ణాటకభాషయందు వెలువడుచున్న " శ్రీకృష్ణసూక్తి " యను మాసపత్రికనుండి తెనిఁగింపఁబడినది.

శ్రీరామచంద్ర.

# అనాథప్రేతము.

---

అది హేమంతఋతువు; చలి విపరీతముగా నుండెను. అందునను బ్రభాతసమయము! నలుదిశలనుండియు నింకను మంచుపడుచునేయుండెను. పూర్వాకాశమున సూర్యభగవానుఁడు రాగపరిపూర్ణుఁడై యుదయించుచుండెను. అంతలో న ఘోరచంద్రుఁడు శయ్యనుండి లేచి ప్రాతఃకాలకృత్యములను దీర్చుకొని పోలీసుస్టేషనునొద్దకువచ్చి నిలుచుండెను.

అంతలో రైల్వేకర్మచారియొకఁడు దక్కఱకువచ్చి యా ఘోరచంద్రునిచేతి కొకయుత్తరము నిచ్చెను. అది స్టేషనుమాష్టరుగారిచే వ్రాయఁబడినది. ఆయుత్తరమును జదివినవెంటనే యఘోరచంద్రునిహృదయము కంపింపనారంభించెను. ఎట్లయిన నిందవలన ముందనేకకష్టములకు లోనుగావలసివచ్చునని యాతఁడనుకొనియెను. ఆయుత్తరమునందున్నదిది—

“ఇనస్పెక్టరుగారికి—నిన్న రాత్రి నాలుగుగంటలసమయమున నిక్కడకువచ్చిన రైలుబండిలో రిజర్వుచేయఁబడిన యొకబండియుండెను. ఆబండియం దెందఱు ప్రయాణికులున్న దియుఁ జెప్పుటకు వలనుగాదు. కాని, రైలుబండి స్టేషనుసమీ

వచ్చి చేరునప్పటి కాబండిలో బ్రదికియున్నవారెవ్వరును లేరు—ఒకస్త్రీయాత్రియు మరణించినదానివలెఁ బడియుండెను. టిక్కెట్టులను బరీక్షించునాతఁడు ఆసంగతిని ముందుగఁగని పెట్టి నాకుఁ దెలియఁజేసెను. ఆబండిని వేఱుగా నిలిపియుంచితిని. పైయధికారుల కావిషయము వెంటనే తంతివార్తామూలకముగాఁ దెలియఁజేసితిని. వారును వెంటనే యిక్కడకు వచ్చెదరు. మీరును వెంటనే రాఁగోరినాఁడను."

వ్యాపారము రహస్యపూర్ణమైనది—రిజర్వుచేయఁబడినయొక బండిలో నొకస్త్రీయుండెను. ఆమె మరణించియున్నది!—ఇంతకంటె నిఁకనేమియుఁ దెలియదు. అఘోరచంద్రుఁడేక నాలసింపలేదు. వెంటనే తగినయుడుపులను ధరించుకొని యొకకాన్‌స్టేబిలును వెంటఁబెట్టుకొని తిన్నగా రైలుస్టేషనునకు బయలుదేరెను. పోలీసుస్టేషనునుండి రైలుస్టేషనున కొక్కమైలుకంటె విశేషదూరములేదు. అతిశీఘ్రముగ నఘోరచంద్రుఁడు రైలుస్టేషనునకుఁ బోయిచేరెను.

అతఁడు స్టేషనుమాష్టరును వెంటఁబెట్టుకొని మృతరమణి దేహము రక్షింపఁబడుచున్న యాబండియొద్దకుఁ బోయెను.

ఆబండి మధ్యమతరగతిది—అతఁ డాబండిగుమ్మమును తెఱచి లోపలకు వంగిచూచెను. ఆబండిలోఁ గూర్చుండు

రెండుబల్లలకును నడుమ పల్లముగా నున్నస్థలమున బల్లపై నొకనారీమృతదేహము పడియుండెను — నల్లబడియుండెను. ఆపుష్పకోమలి జవ్వనపుపొలిమేర నతిక్రమించియుండలేదు. ఆమృతదేహమునందును — అప్పటికిని సౌందర్యముప్రకాశించుచుండెను — విశాలములగునామెకన్నులు రెండును సుస్థిరములైయుండెను — ఎవ్వరైన నాకస్మికముగా నామెనిజూచినచో నేదోయొక భయంకరచింతయందామె మగ్నయైయున్నట్లు బోధకాకమానదు — ఆరమణిపెదవులు రెండు నించుక వ్రాలియుండెను — తలయందలి దీర్ఘకేశపాశము సర్వమును జారియుండెను. ఆమెకట్టుకొనియున్నది నల్లముబ్బుచీర — చేతులను సువర్ణవలయము లుండెను. — మొగమునఁ గుంకుమబొట్టుండెను — పార్శ్వమునందున్నబల్లపై నొక (స్త్రీలుట్రంకు) పెట్టెయుండెను — దానియొద్దనే తాళపుఁజెవికూడనుండెను.

ఆమృతమణి యాకారవిశేషములను వేషభూషణములనుజూచినచో నామె సత్కులసంభూతయనియు, గొప్పయింటిదనియు, సనాథయనియుఁ దెలియుచుండెను. కాని, రిజర్వు చేయఁబడిన యీబండిలో నామెయొక్కతెయేయున్నదేమి? కులవధువును, సనాథయు నగునామె యేకాకినియై ప్రయాణముచేయునా ? — ఛీ ! ఛీ ! — అదియసంభవము. అట్లెన్నటికిని జరుగదు. ఆత్మీయులగు స్వజనులతోడనైనను, భర్త

తోనైనను, ప్రయాణముచేయును కాని, కులబాలయు, యువతియునగు నీరమణి యెన్నఁడైనఁ దనగృహమును విడిచి బయలుదేరునా? అందునను రైలుబండియందు ? —అట్లయినచో నామెతో నెవ్వరైన వచ్చియుండవలదా ? —వారిప్పు డెక్కడికిఁబోయిరి? ఆకస్మికమరణముచే భయభ్రాంతులై పలాయనులై పోయిరా యేమి? దేహమునం దెక్కడను సందేహజనకచిహ్నము లేవియు నగపడుట లేదు. కంఠమునందుఁగాని, యితరాంగకములయందుఁగాని, యాయుధప్రహారచిహ్నము లేవియు నగపడుట లేదు. రమణి కేవలము నిద్రించుచున్నట్లు తోఁచుచున్నది. ఈమె వాసస్థాన మెక్కడ? ఈమె యెక్కడనుండి వచ్చినది ? ఎందువలన మృతినొందినది ? —మొదలగు విషయములను దెలిసికొనుట యెట్లు ? వానిని దెలిసికొనుటకు మార్గమేమైన నున్నదా ?

ఆయువతి మృతదేహము రైల్వేస్టేషనునకుఁ దీసికొనిరాఁబడెను. విశేషపద్ధతి నాశవమును బాగుగఁ బరీక్షించుటయైనది—అయిననేమి? — రక్తపుగుఱుతులుగాని, యాఘాతచిహ్నములుగాని, యెక్కడనైనఁ గనఁబడవలదా? ఆరమణి యెవ్వరో గ్రహించుట కాధారమగుపదార్థమేదియైన దొరకునేమో యనునాశతో నఘోరచంద్రుఁ డాట్రంకుపెట్టెను దెఱచిచూచెను. దానియందుఁగూడ నేమియు లేదు. అదివట్టి

పెట్టెయే. మడఁచియున్న యొకకాగితము మాత్రమందులో నగఁబడెను. అఘోరచంద్రుఁడా కాగితమును దీసికొనివిప్పి చదువఁదొడఁగెను. చదువుచు నాతఁడు విస్మితుఁడై పోయెను. ఆయుత్తరమం దీక్రిందివిధముగ వ్రాయఁబడియుండెను.

“పతితులకుఁ బతియే దైవము. దైవమునకు దయ లేనప్పుడు బ్రదికియుండుట ధర్మముకాదు. అణఁపశక్యముగాని మనోవ్యథచేఁ బ్రాణవిసర్జనముఁ జేయుచుంటిని. ఈహతభాగిని మృతదేహమునుజూచి పోలీసువారెట్టివిచారణమును జేయనక్కరలేదు. రమణీజాతిబుద్ధి కెంతవఱకుసాధ్యమో యంతవఱకు విచారణమార్గములనన్నిటిఁదప్పించియే నేను నాప్రాణములను విడుచుచున్నదానను. అపరాధరహస్యపరిశోధకు లీవిషయమున విశేషశ్రమను దీసికొననక్కఱలేదు. ఎందులకు?—నన్నెవ్వరును జంపనప్పుడు మీకీశ్రమయెందులకు? నే నాత్మహత్యను చేసికొనుచున్నదానను. ఈయంశమును మీకు దెలుపుటకొఱకే నాయాసన్నమరణమునఁగూడ నీయుత్తరమును వ్రాయుట కుద్యుక్తనైతిని—”

చివర నెట్టిచేవ్రాలును లేదు.

కాని, యీహస్తాక్షరములు స్త్రీచే వ్రాఁయబడినవి యేయని యఘోరచంద్రుఁ డాయుత్తరమును జూచినప్పుడే గ్రహియించి నిశ్చయింపఁగలిగెను. స్టేషనుమాస్టరుగూడన

స్త్రీ యభిప్రాయపడియెను.

విషమసమస్య!— కులవధువు!— స్వామిపవిత్రప్రేమనుండి వంచితయై యాత్మహత్యను జేసికొనియున్నది—కాని, యా రైలుబండియందొకబండిని ప్రత్యేకముగఁ బుచ్చుకొని గృహత్యాగినియై యింతదూరమువచ్చి యాత్మహత్యనుజేసికొనుట యెందులకు?—రమణి యాకారవిశేషములచే నామె కొకరిద్దఱుబిడ్డలుండిరని ధారాళముగఁ జెప్పవచ్చును ఆమెవయసిరువదినాలుగు—ఇరువదియైదువత్సరములకు మించియుండదు. దేహము పరిపుష్టినందియుండెను.—మరణమున కనేకమార్గములు—ఈరమణియు నామార్గములలో నొకదాని ననుసరించియే యాత్మహత్యను జేసికొనియున్నది. గృహమునందుండియే యీయకార్యమును సాధింపవచ్చునుగాదా? రైలునందింతటిదూరదేశమునకువచ్చి యాత్మహత్యఁజేసికొనుట యెందులకు? —

ఒకవేళ నెవ్వరయినను—కాక, యీమెపతియే యీమె ప్రవర్తనమున సంశయగ్రస్తుఁడై యెక్కడకో తీసికొనిపోయెదనని యీమెను నమ్మించి యందుకే యొకబండిని బ్రత్యేకముగఁ దీసికొని రైలులో నీమెతోఁగూడవచ్చి యర్ధరాత్రిసమయమున నీమెను జంపివైచి దూరమునందున్న యేదియోయొకస్టేషనులో దిగి పాఱిపోఁగూడదా? పోలీసువా

గినేరము విషయమున శ్రద్ధవహించకుండఁజేయుటకై యాతఁడే యీయుత్తరమును వ్రాసి ట్రంకుపెట్టెలో నుంపఁగూడదా?—ఈవిధమగుసందేహము లన్నియోఁచేరి యాఘోరచంద్రునిహృదయముపై నధికారముచేయఁదొడఁగెను. ఆరమణి యితరులచేఁ జంపఁబడుటయే నిశ్చయమైనచో నేదైన నొకవిధమగు నస్త్రఘాతచిహ్నముగాని, దంతప్రహారచిహ్నముగాని, కంఠము మొదలైనవి నొక్కఁబట్టినసూచనములు గాని, కనఁబడియేయుండును. రమణిశరీరమునందు నేనిచెప్పినచిహ్నములలో నొక్కటియు నగపడలేదు. ఆమృతరమణి పడియున్నవిధమును జూచినచో నిశ్చింతయై, శాంతయై యామె తనప్రాణములను విడిచినట్లగపడుచున్నది. ఇతరులవలన బలాత్కారమగుమృతియేకలిగినచో నామెమృతదేహము ప్రశాంతభావముతో నుండుట కేవలమసంభవము.

ఈహత్యనుగూర్చి నరహత్యావిషయములన్నిటిని దెలిసికొనుట కఘోరచంద్రున కెట్టిమార్గము నగపడలేదు వేళకుసరిగా పైయధికారులుగూడ వచ్చిచేరిరి. వారుగూడ నావిషయములన్నిటి నడిగితెలిసికొని యాశ్చర్యపడసాగిరి. పిమ్మట నీనేరమును జాగ్రత్తగాఁ బట్టుకొనుఁడని యాఘోరచంద్రుని హెచ్చరించి వారు వెడలిపోయిరి. పోలీసు పైయధికారులకును తంతిమూలకసమాచారము పంపఁబడి

యుండెను. వారుగూడ సకాలమున కక్కడకు వచ్చిరి. ఘటనావిశేషముల నడిగి తెలిసికొనియు, మృతదేహమును బరీక్షించియు, వారుగూడఁ బరమాశ్చర్యనిమగ్నమానసులై యాయనాథప్రేతమునుగూర్చిన సమాచారమంతయు శీఘ్రముగఁ దెలిసికొనవలయునని యఘోరచంద్రున కాజ్ఞాపించి వెడలిపోయిరి. పరీక్షార్థ మామృతదేహము డాక్టరునొద్దకుఁ బంపఁబడియెను. అఘోరచంద్రుఁడు నాఁదినముననే తిరిగి యింటికి వచ్చెను.

---

## రెండవప్రకరణము.

---

మఱునాఁడే డాక్టరుగారిపరీక్షాఫలితాంశము తెలియ వచ్చెను. మృతరమణిజీర్ణకోశమునందు "ప్రసిక్ ఆసిడ్" (Prussic Acid) అను మహోగ్రవిషము దొరకినదనియు, నావిషమువలననే యామె మరణించినదనియు డాక్టరుగారు వ్రాసిరి.

రహస్యమగు నాహత్యావ్యాపారమున నింతవఱకును నెన్నియోవిషయములను గ్రహింపఁగలిగిన యఘోరచంద్రుఁడా నేరమును గనిపెట్టువిషయమున ముందెట్లు ప్రవర్తింపవలయునో యింకను నిశ్చయించుకొనఁజాలకుండెను. పైయధికారు లాతనికి "ఎట్లయిన నీనేరమును శీఘ్రముగాఁ గ

నీపెట్టవలయును" అని పదింబదిగ జాబులను వ్రాయుచుండి రి. కాని, "ఈనేరమునుగనిపెట్టుట యెట్లు?" అని యఘోరచంద్రుఁడు చింతింపనారంభించెను. ఇట్లు చింతించుచుండగా ద్వన్నచో పట్టుదాకిపని యెట్లునిలుచును? ఎట్లయిన నీనేరమును గనిపెట్టియేతీరవలయు నను దృఢసంకల్పముతో నఘోరచంద్రుఁడు గృహమువిడిచి బయలుదేరెను.

ఆతఁడు తిన్నగ రైల్వేస్టేషనునకుఁ బోయెను. ముందుగ బండి యెక్కడనుండి బయలుదేరినదియుఁ దెలిసికొనియెను. స్టేషనుమాస్టరుసాహాయ్యముచే మృతరమణియున్న బండి యేస్థలమునుండి యెవరిచే రిజర్వుచేయఁబడినదో యను సంగతినిగూడఁ దెలిసికొనియెను. స్టేషనుమాస్టరు తనపుస్తకముల నటునిటుత్రిప్పిచూచి ఝకరపురమునుండి యనిచెప్పెను. అఘోరచంద్రుఁడు నాఁడే ఝకరపురమునకుఁ బయనమాయెను.

ఝకరపురమునకుఁబోయి స్టేషనుమాస్టరువద్దకు — ఆతనివలన రామరత్నసాధువను గృహస్థుఁడొకఁడు వచ్చి మధ్యమతరగతిబండినొకదానిని రిజర్వుచేసికొనియెనని తెలియవచ్చెను. కాని, "రామరత్న మెవరు? ఆతనిగృహమెక్కడ?" అనుప్రశ్నలకు స్టేషనుమాస్టరు ప్రత్యుత్తరముఁ జెప్పలేకపోయెను.

హత్యాకార్యము జరిగి దినముమొదలుకొని అఘోరచంద్రుఁ డక్కడను వ నదివసములలోను ఝికరపురమునందు స్టేషనుమాష్టరుగానున్న యాతఁ డక్కడి ఖాయపుస్టేషనుమాష్టరు కాఁడనియు, ఖాయపుమాష్టరు సెలవుఁదీసికొని పోవుటచే నాతనికిబదులుగ నింకొకఁడువచ్చి పనిచేయుచుండెననియు, నాతనికిఁ దెలియవచ్చెను. ఆకారణమున రామరత్నమునుగాని, యాతనిసమాచారమునుగాని, తెలిసికొనుట కవకాశము కలుగలేదు. స్టేషనునందున్న యిరువురుముర్గురు చిన్నయుద్యోగులు నావిషయమునుగూర్చి ప్రశ్నింపఁగా రామరత్నమునుగూర్చి వారెవ్వరికినిఁ దెలిసినట్లు యగపడలేదు.

అక్కడనుండి యఘోరచంద్రుఁడు పట్టణమునకుఁ బోయెను. అందందువిచారణముఁజేసినపిమ్మట రామరత్నమెవరో యక్కడివారి కెవ్వరికిని దెలియదనియు, రామతారకుఁడను నొకపత్రకుఁడుమాత్రము సమీపగ్రామమునందుండెననియు నాతనికిఁ దెలియవచ్చెను. పిమ్మట నఘోరచంద్రుఁడాసమీపగ్రామమునకు బయలువెడలి స్వల్పకాలములోనే రామతారకునిగృహమున కేగెను.

అఘోరచంద్రుఁడు రామతారకునిగృహమును జేరునప్పటి కాతఁ డాయింటియెదుటనున్న తోఁటయందుండెను.

నలుగురైదుగురు సేవకులు నూతులనుండి యేతములమూలమున మళ్లకు నీళ్లను దోడుచుండిరి. అఘోరచంద్రుఁడు రామతారకుని పేరుపెట్టి పిలిచెను. తనకొఱకెవ్వరో గొప్పవారు కనిపెట్టుకొనియుండిరని రామతారకుఁడు వెంటనే యీవలకువచ్చి యాతని గృహములోపలకుఁ దీసికొనిపోయి కచేరీచావడియందుఁ గూర్చుండఁబెట్టి తగువిధమున నాదరించెను. ఆచావడి విశాలమైనదికాదు. అయినను బాగుగనే శృంగారింపఁబడియెను. కుడ్యములయందు మనోహరములగు చిత్రపటము లనేకములుండెను. క్రిందఁ బేముకుర్చీలుండెను—మేజాబల్లమీఁద నీలవస్త్రపుదుప్పటము పఱుపఁబడియుండెను. అఘోరచంద్రునిఁ గూర్చుండఁబెట్టినపిమ్మట రామతారకుఁడు తానేస్వయముగ లోపలికిఁబోయి తంబాకును సిద్ధపఱిచి తీసికొనివచ్చెను.

ఆతఁడు పరస్పరపరిచయసంభాషణమును కుశలప్రశ్నములునైనపిమ్మట హుక్కాను సిద్ధముచేసియిచ్చెను. తరువాత నఘోరుఁడు తానువచ్చినసంగతినిగూర్చి యిట్లుప్రశ్నించెను.

అఘో—ఇరువదియొకటవతేదిని మీరు మధ్యమతరగతి రైలుబండినొకదానిని రిజర్వు చేసియుంటిరిగాదా?

రామ—అవును.

ఇఁకఁబోవుట యెక్కడికి?

నేరమును వెదకుటకుఁ దగినమార్గము లేనియును దొరక లేదు. అఘోరచంద్రుఁడు చింతాసాగరమున మగ్నుఁడై పోయెను. నిన్నటిరాత్రినుండియు నఘోరచంద్రుఁడు రామతారకునియతిథియైయుండెను. రాత్రిజామైనపిమ్మట భోజనముచేసి పరుండెను. ఆరాత్రి ఝికరపురవృత్తాంతమునం దెట్టిబండియు నిలువకపోవుటచేతను, నేరమునుబట్టుకొనుట కెట్టిమార్గమును స్థిరముగ దొరకకపోవుటచేతను నఘోరచంద్రుని ప్రయాణము నిలిచిపోయెను.

స్థలమా కొత్తది—మనసా చింతాసాగరమున మునిఁగియుండెను. ఇఁక నిద్రపట్టుట యెట్లు? శయ్యపైఁబడుండి యటునిటు దొరలుచు నఘోరచంద్రుఁడు కాలహరణమును జేయుచుండెను.

అప్పుడే రామతారకుఁడు తనశయనమందిరమున నిరంతరనిద్రాముద్రితుఁడయ్యెను. అంతలో ద్వారము నెవ్వరో తట్టినట్లయ్యెను.

అఘోరచంద్రుఁడు ద్వారమును దెఱచెను. వెలుపలనున్నమనుష్యుఁడు లోపలికివచ్చి "స్వామీ! ఈగృహము మీదియా?" అనియెను.

అఘో—ఎందులకు?

మనుష్య—ఆవశ్యకమున్నది.

అఘో—అంతటి దేమి వచ్చినది?—ఏమైనది?

మనుష్యు—మహావిపత్తునకుఁ జిక్కికొని యీనాఁడు మీసన్నిధానమునకు వచ్చితిని. నా యజమానుని భార్యకొన్ని దినములక్రిందట గృహమును విడిచి యెక్కడికో పోయినది. వెదకుచు రాఁగా నామె మీగృహమునకు వచ్చియున్నదను వర్తమానము తెలిసినది. గొప్పవంశమునకుఁ గళంకము కల్గినది. ఆమె యిప్పు డెక్కడనున్నదో దయయుంచి చెప్పవలయును.

అఘోరచంద్రుని హృదయము కంపింపసాగెను. ఆ మనుష్యుఁడు చెప్పినదానికిని, తాను పరిశోధనము చేయు హత్యావ్యాపారమునకును గంభీరసంబంధమున్నదని యాతఁడు తెలిసికొనియెను. పథికుని గూర్చుండఁబెట్టి వానినన్ని విషయముల నడిగెను. ప్రసంగవశమున వృత్తరమణి రామచంద్రపురపు జమీన్దారగు గిరీంద్రనాథ సుబ్రసకు భార్యయను వంశము దాని యంతటనదియే వ్యక్తపడియెను.

మఱునాఁడే—యరుణోదయమగుటకు ముందుగనే యఘోరచంద్రుఁడు లేచి యామనుష్యుని వెంటఁబెట్టుకొని యనతిదూరమునందున్న రామచంద్రపురమునకుఁ బ్రయాణమయ్యెను. అక్కడకుఁ బోయి విచారింపఁగా, గిరీంద్ర

నమస్కారము—మీకును మీసహోదరునకును శుభమ
గుఁగాక!"

ఇట్లు
హతభాగిని కుసుమ.

* * * * *

దురభిప్రాయముతో నొకవితంతువును నిర్బంధించినందులకై విచారణమున గిరీంద్రబాబునకు మూఁడుసంవత్సరములు కఠినకారాగారవాసశిక్ష విధింపఁబడియెను.

***

ఆంధ్రపత్రికాధీనగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల. 39.

# బ్యారిష్టరు.

ఇది

కీర్తిశేషులగు గ్రంథకర్తలగు

బాలాంత్రపు వేంకటరావుగారిచే

సంగ్రహింపబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే

సంపాదింపబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు

ఆంధ్రపత్రికాముద్రాక్షరశాలలో

ముద్రింపబడినది.

1916.

వెల రు 0—1—0.

శ్రీరామచంద్ర.

# బ్యారిష్టరు.

---

ఏదినమున దుస్తరమగుసాగరమునుదాఁటి దూరమునందున్న ఇంగ్లాండునకుఁ బోవుటకై బయలుదేరితినో ఆదినము జ్ఞప్తికివచ్చుచున్నది! ఆయకూలార్ణవవక్షంబునందు, ఆభయంకరమగుతరంగమాలికలయందు నృత్యక్రీడలనెరపుచున్న యానౌకాపతంగమునం దల్పారోహినైననేను కన్నులు తెరచుకొని, కేవలమాయంధకారమునుజూచుచు భయవిహ్వలచిత్తుఁడనై యెప్పుడువడంకనారంభించితినో, తిరుగాడుటకవకాశములేక, వ్యాకులచిత్తయగుక్రొత్తకోడవలెనెప్పుడు వికలచిత్తుఁడనైతినో, ఎప్పుడు మరలగృహమునకువచ్చుట కుపాయముదొరకక శయ్యపైఁబడి పొరలాడఁదొడఁగితినో, అప్పటిమానసికగతులన్నియు నాకిప్పుడు జ్ఞప్తికివచ్చుచున్నవి! అంతయు నప్పటివృత్తాంతము!—నేనింగ్లాండునకు బయలుదేరితిని. పైతృకసంబంధమైనయాస్తినిగుదువఁబెట్టియప్పుఁదీసికొని తల్లికూడఁబెట్టినధనమును రహస్యముగా కైవసముచేసికొని—భార్యనగలనన్నిటిని గౌశలమునలాఁగికొని—దొరికినంత ధనమునుసంపాదించుకొని—సంసారమమత్వమునుండిముక్తుఁడనై

న నేను—ఇంగ్లాండునకు బయలు దేరితిని—ద్వాపరయుగమునందు వేణునాదమునకు ముగ్ధములైన ధేనువులు యమునానది వంతెనదాటి శ్రీకృష్ణుని జూచునాశతో మధురానగరమునకు బయలుదేరినవి. త్రేతాయుగమునందు భక్తిచే ముగ్ధుడైన వాయునందనుడు సీతను గ్రహింపవలెనను నాశతో సముద్రమునుదాటి లంకకు బయలుదేరెను. కలియుగమునం దేడుసముద్రములను, పదునేడు నదులను దాటిపోయి బ్యారిష్టరుపరీక్షయందు త్తీర్ణుడనగుటకు ముగ్ధుడనైన నేను—ఇంగ్లాండునకు బయలు దేరితిని.

బ్యారిష్టరీ!—ఇది చిరకాలముగ నుండి నా హృదయమున వెలుగుచున్నమాట—శైశవమునందు నాకాత్మీయుడగు నొకవకీలుతో నప్పుడప్పుడు హైకోర్టునకుబోయి, అక్కడ బ్యారిష్టరులకున్న గౌరవమర్యాదలు, అర్థలాభము మొదలగు వానినిజూచి విస్మయుడనగుచుంటిని. బెనర్జీ, ముఖర్జీ, పాలిత ఘోషు, వసుప్రు, సింహా, చౌధురి, మొదలగువారు బంగాళీలై యుండి బ్యారిష్టరులై పేరుమోయుచున్నప్పుడు రామిరెడ్డినైన నేనుపరుండియుండుటయెందులకు? అని యీవిధముగా భావించుకొనుచుంటిని. నేను, "బ్యారిష్టరీ, బ్యారిష్టరీ, అనువిచారముతక్క మఱియొక చింతయే లేకుండనుంటిని.

అదిమొదలుకొని, కలకత్తావిశ్వవిద్యాలయసంపర్క-

ముసు స్వజనసంపర్కమును దూరముగఁద్రోయుచు నింగ్లీషువారిచర్యల నభ్యసింపనారంభించితిని.

ప్రతిభ నెవ్వ రడ్డగింపఁజాలుదురు? మొసలిపిల్ల శిక్షణము లేకుండఁగనే యీఁదుటను నేర్చుకొనును — వానరశాబకము జనియించినతోడనే వృక్షశాఖావలంబనమున కలవాటుపడును. అట్లే నేనును — ఏకలవ్యునివలె నుపదేశము లేకుండఁగనే దొరలరీతి, నీతి, పోషాకు, భాషయు, మొదలగుచర్యల యందు విశేషముగఁ బారదర్శిత్వమునొందినవాఁడనైతిని. అట్లగుటనుజూచి స్వయముగ దొరగారే విస్మితులై సాశ్చర్య ప్రమోదావేగమడంగినపిమ్మట, నాకరచాలనము చేసికొని, "రాధామాధవులు సఖీసఖపక్షంగా మొక్కమారే దొరగారైనారు! బూటు, హ్యాటు, కోటు, మొదలగునస్త్రీలతోడను అచ్చముగ దొరగారైపోయినారే!" అని చెప్పెను—పిమ్మట నాకరము నెత్తి సిక్కృతముగా నాలుకమడతవైచుచు "ఆ సందరామ!" యనుటకుమారుగ "ఆహాంవాంహోమ" అని యుచ్చరించితిని. అప్పుడా దొర నన్నుఁజూచి "అంటురోగము బాగుగనంటుకొనినది. ఇఁక దీనికిఁ జికిత్స లేదు. ఇది నిలువెల్ల వ్యాపించినది!" అని యనుకొనియెను—నాకు విచారము మిమిరారిపోయెను—అంతలో సాగరకూలమును జేరితిని.

పదూఁడువత్సరములైనపిమ్మట వెనుకకు మరలితిని—

వెనుదిరిగివచ్చినపిమ్మట నన్నారులు గుర్తింతురనునాశయే నాకు లేకపోయెను—అట్టిది నాకిష్టము నులేకుండెను. కాని, నేనోడనుండిదిగుటకు ముందుగ నేనేనజ్ఞానావస్థలోనున్నప్పుడు నాబాల్యమున నాకు నెచ్చెలులుగనున్నవారుకొందఱు జయపతాకస్వరూపములఁదమవస్త్రపుంచములు కిందికివ్రేలాడుచుండ నన్నెక్కుఱుగొనుటకై యోడపైకెక్కివచ్చిరి. ఇంతలో నోడపైనున్న నానూతనస్నేహితులు వారియాకారవిశేషములు నాశ్చర్యముతోఁ జూడసాగిరి—నేను నాస్వజాతీయమిత్రులతోఁజేరి పరిధానాంచలములు వెనుకముందులవ్రేలాడుచుండఁ దిరుగునిష్టము లేనివాఁడనైతిని. కాని, విధాతృనియిష్టము వేఱుగానుండెను. నాపూర్వస్నేహితులు నన్నుఁజూచి తమ స్వాసఁదమును బ్రకటించుట కుపక్రమించిరి. అందువలన నోడనుండి వేగముగా దిగిపోవుటతక్క మఱినాకుగత్యంతరము లేకపోయెను.

పిమ్మట నామేనత్తకుమారుఁడు "హోటలునకుఁబోవుచుంటిమి. మొట్టమొదట నొకసారి మీయమ్మను జూచివత్తువుగాక రమ్ము" అనియెను. నేను మనస్సునందు "తల్లియొద్దఁజిక్కువడియుండుట చిన్నప్పటినుండియు నున్నదియే. హోటలునకుఁబోయి యక్కడ మిత్రులయెదుట సేవకులచే నవమానమును బొందుటకంటెఁ దల్లియొద్దకుఁబోవుటయే మం

చిది" అనియనుకొంటిని.

అకటా! నేనుపోవుతావును, గృహమని పిలువవలయును! ఇల్లనిపిలువవలయును! అదిహోము (Home) కాదుగదా! అక్కడ నుత్తప్తమగు (Warm affection) నాదరమునుపొందుసంభవములేదుకదా,—తల్లి నన్నుఁజూచి నవ్వి కన్నీరువిడుచుచు నస్థిరచిత్తయయ్యెను. మఱియు, గోడచాటునుండియుఁ దలుపుచాటునుండియు, మాటిమాటికిఁ జలించుచున్న ఛాయవలెఁ గనఁబడియుఁ గనబడకుండనున్న వ్యక్తి నేమనిపిలువవలయును?" సంసారము, కాక, కుటుంబము " అనిపిలువవచ్చును. ఇంటికోడలనియైనను చెప్పవచ్చును. ఎట్లుకావలెసిన నట్లనవచ్చును. కాని యామె సంగ్రహనామమై యున్నవైఫు (Wife) అనుశబ్దవాచ్యమునకర్హురాలగునా? ఆమె మిసెస్రుధర్ (రుద్రి) అగునా? ఆమెలజ్జావతియగు నొకదాసియో యగునుగాని, " డియర్ లిజి! " (Dear Lizzi!) అగునా ?

పిమ్మట నేలపైఁబఱచినవిస్తరిముందర పీటమీఁదఁ గూర్చుండి వామహస్తమునానుకొని దక్షిణకరముతోఁ జేయు ఘోరశబ్దసంయుతమగు విపరీతకార్యమునకు భోజనమనిగాని, ఖాదనమనిగాని, మఱియెట్లయినఁగాని పేరుంపవచ్చును. కాని దానిని " టేకింగ్ మీల్సు " (Taking meals) భోజనముచేయుట అనిపిలువవచ్చునా? దానిలోనొక బీఫ్ముక్క (Beef గో

మాంసము) అయిననుగాఁ గరాదే!

కలకత్తాలో మొట్టమొదట ననుకూలమైనగృహము దొరకనికారణమున హోటలులో నుండవలసివచ్చెను. పిమ్మట పార్కుస్ట్రీటునందు (Park Street) ఒకగృహమును రెంటు (Rent=అద్దె) నకుఁ దీసికొంటిని. నేను కలకత్తాకువచ్చి హోటలులో వాసముచేయుట కారంభించినతోడనే యేదోయొక యోచనతో మాయమ్మ కాశీక్షేత్రమునవసించుటకై వెడలిపోయెను. ఇఁకమిగిలినదేశ్వరుఁ మీహిందూమహిమచేఁ బాలింపఁబడుచున్న బాల్యవివాహసంబంధమైన పత్నీరూపకర్మఫలము నాపాలఁబడియెను. ఈకర్మము తలిదండ్రులచేఁ జేయఁబడినది. వారు దానినుండివిముక్తులైరి. వారికర్మఫలమిప్పుడు నాపైఁబడినది—నాదైనది. అదిజ్ఞానవృక్షఫలముకాదు. శైశవసంబంధమైనయజ్ఞానవృక్షఫలమగుటచే దానివలన నమంగళము సంభవించితీరునని నిశ్చయించుకొంటిని.

కాని, నాపాలికివచ్చినయాఫలము నొకటిరెండువత్సరములు శిక్షాపూర్వకముగ దిద్దుకొని యారంగభూమినుండి యవనిక నెత్తివైచితిననుసుద్దిని వినుటకు మీరు సంతోషచిత్తులగుదురు—ఇప్పుడు నాభార్య మునుపటియాయజ్ఞానవృక్షఫలముగా నుండలేదు—మేలిముసుఁగునుదీసివైచి ఘోషాయను కారాగారమునుండి విముక్తమై పాపులకుఁబోవుటకును బెన్నీ

పాటపాడుటకును, సభ్యసమాజసంబంధమైనవసనాట్యాభి
నయములఁ జూపుటకును, సంసిద్ధురాలై వానిలో నెక్కుడు నే
ర్పరితనమును జూపనారంభించెను! మధ్యమధ్య చేత డబ్బులే
క, ఋణముచేసి కొనఁబడుచున్నను, ఆపచారమే మన
స్సున మాత్రముండఁబోయెను.

నాభార్య గొప్పగొప్ప కుట్టుపనివాండ్రయంగడుల
కుఁ బోయి (Tailoring Shops) క్రొత్తక్రొత్తయుడుపులనుదీ
సికొనివచ్చి ధరించి విజాతీయదంభముతో సభ్యమండలి
యందు సంచరింపనారంభించెను. ఆమెనాయుడుపులతోఁ జూ
చినచో దేహ మొకవైపున నసంగతమై స్ఫీతమైయున్నదని
యు, వేఱొకవైపున నిగ్గయుపాదయముతోఁ గట్టఁబడియు
న్నదనియుఁ దోఁచుచుండుటయేగాక, ఆయుడుపొకవైపుఁ
జాలకుండనున్నదనియు, ఒకవైపున నిరర్థకముగ బహుళీకృత
మైయున్నదనియు, వేఱొకవైపున సపర్యాప్తమై భూలుంఠిత
మగుచున్నదనియుఁగూడఁ గనఁబడుచుండెను. అమూల్యవ
స్త్రములును, గుప్పసములును, తయారగుచున్నప్రదేశములు
గు, వారణాశిమొదలగు నగరములలో మొదలిటికి భూపటమునం
డి (World map) యంతర్హితములై పోయినట్లుండెను. ఇది శీత
కాలము—ఇదియెండకాలము, అను భేదములేకుండ నాభార్య
చేతియందు ఏనుఁగుదంతము వంటి దొమ్ముకతోఁ జేయఁబడిన

విసనకఱ్ఱలలితగతి నిటునటునూఁగుచున్నప్పుడు, సూర్యోదయమునందున్న చంద్రకళవలెఁ బ్రకాశించుచున్న కాచవలయము లదృశ్యము లై పోయినవి!—ఆ మెకుడిచేతి మణిబంధమున నూతననభ్యతకు రక్షాబంధస్వరూపముగ ప్రశస్తములగువిలాయతిబ్రాస్లెట్లు (Bracelets) ప్రకాశింపసాగెను. కనకవలయసంబంధమగు నాపూర్వసౌభాగ్యశ్రీవిలాసములక్కడ నంతరించిపోయినవి! అప్పుడు నేనామెనుజూచి యింగ్లీషుభాషలో "ప్రియసీ! నిజముగా నీవిప్పుడు నాదానవు'" అనిచెప్పితిని. నాప్రేయసియు నదేభాషలో "రాధామాధవా! నాప్రియురుడా! నీవొకనిర్బోధహంసవు' (You are a stupid goos) అని ప్రత్యుత్తరమునుజెప్పెను. ఇంగ్లీషునందు నిర్బోధకునకును, హంసకును, గూస్ (Go os) అనుపదము వర్తించును. అంతియేగాక ప్రేమాలాపములయం దాపదము సంబోధనరూపముగఁ బ్రియునకుఁగూడ వర్తించుచుండును. ఇఁక నాభాగ్యమునేమనివర్ణింతును! నాభార్య ఆంగ్లేయభాషలో నిట్టివిశేషార్థములతో మాటాడునంతటివిద్వాంసురాలయ్యెను!

నేనొకనాఁడు బార్ లైబ్రరి (Bar Library—) వకీల్లపుస్తకాలయము) లో నక్షత్రమండలియందలి ధూమకేతువువలెనే ప్రవేశించితిని—అక్కడ నా యానందమునకుఁ బరిమితియున్నదా! అప్పటి నాసుఖస్మృతి యిప్పటికిని నాహృదయ

మునం దంకితమైయున్నది. ఏగృహమునందు, ఉడ్రోప్, ఇవాన్సు, జ్యాక్సన్, పాల్, బానర్జీ, పాలిత, ఘోషు మొదలగు మహాగౌరవముగలలాయర్లు, ఇంద్రసభలోని దేవతలవలె విరాజిల్లుచుండిరో, అట్టిసభయందు నేను సభ్యుడనై కుర్చీమీఁదఁగూర్చుంటిని. ఒకానొక దినమున నేనాసభకు సభాపతిఁగూడనయ్యెదనేమో యెవ్వరు చెప్పఁగలరు? నామనస్సునందాయాశ యుండెడిదో, లేదో, యిప్పుడు నేను చెప్పఁజాలను. కాని, నాతోడిసభ్యుల కాయాశయుండెననిమాత్రము వ్యక్తపడింది — ఏమందురేని — నేనక్కడఁబ్రవేశించినతోడనే తెల్లనాణెమువలెనున్న ఉడ్రోఫుదొరగారిముండితశ్మశ్రుముఖము దలమునను, ఘర్మబిందువులు గానవయ్యెను. ఇవాన్సుదొరగారి పిశీర్ణవదనపంకజము వివర్ణముగ నగుడినట్లయ్యెను. యోజనవ్యాప్తియగు బానర్జీగారిగడ్డము, పవనతాడితకదళీపత్రమువలె దీర్ఘవిశ్వాసముచేఁ గంపింపనారంభించెను. సులోచనములక్రిందదాగియున్న ఘోషుగారికన్నులశ్రుపూరితములయ్యెను. పాలితునికృష్ణవదనము కాలిమాస్పర్శమయ్యెను. రాయిగారిక్షీణదేహము లీనముకాఁజొచ్చెను. అవన్నియు నాపక్షమునకు శుభలక్షణములుగాఁ దోఁచెను — అదిచూచికొని — ఆయాశచే ధైర్యముతో దినములనుగడపుచుంటిని.

ఆశతోడను ధైర్యముతోడను దినములుగడచినవి — ౨

ఒకమాసము, రెండుమాసములు, మూఁడుమాసములు గడచి పోయినవి—క్రమముగా సంవత్సరముజరిగిపోయినది. పిమ్మట నాయాశ సందేహముగా మాఱిపోయెను. దేశవాసులగు కక్షిదారులందఱును నాకు విరోధముగానున్నట్లు కనఁబడియెను. నాపేరుసరిగాఁ దెలియక వారువచ్చుటలేదేమోయని మఱింత పెద్దయక్షరములతో బోర్డుగట్టించితిని. వీథినుండియెవ్వరైనఁబోవుచున్న చప్పుడైనచో నాయింటికివచ్చుచున్న కక్షిదారనియే నేననుకొంటిని. కొంతసేపైనపిమ్మట—నిరాశ-నిస్పృహ—అనైక్యప్రధానమైన మనదేశమునందందఱు నీవిధముగా నైక్యభావముతోనుండుట నేనెప్పుడును జూడలేను—అదినాదురదృష్టమో, దేశముగదృష్టమో నేనెట్లు చెప్పఁగలను?

నాకొకగుమాస్తాదొరకెను. నాసౌభాగ్యముచేతనో, దౌర్భాగ్యముచేతనో, అతఁడించుక చతురమతియగుటయేగాక, ఊరియందున్న టౌటుల(Touts-కక్షిదారులవెంటఁబెట్టుకొని, వారిని, వకీళ్లనుగూడఁ దినివేయువిచిత్రవర్తనముకలవారు) కు మిత్రుఁడై యుండెను. అతఁ డప్పుడప్పుడు పోలీసుకోర్టునందలి యొకటిరెండు చిల్లరఫిర్యాదులను దీసికొనివచ్చుచుండెను. ఎప్పుడోయొక్కసారి—ఒకటికాఁబోలును!—హైకోర్టుసంబంధమైనవ్యాజ్యమును దీసికొనివచ్చినట్లు జ్ఞప్తియున్నది—అదైననెంత? అందువలనవచ్చినదొకమోహరీ సొ

ముత్రకంటె హెచ్చుండదు-చేయునదేమి? ఏదోవిధముగఁ గాలముగడపవలసివచ్చినది. ఆస్వల్పసంగతులనన్నిటిని చెప్పుకొనుట సిగ్గులచేటు—దహాకిగాండ్రను పడిచినచో గతిలేదు. ఎక్కడికక్కడకే—దొరకినంతకే—సంతోషింపవలసిన దినములు వచ్చినవి! ఇఁక విశేషముగఁ జెప్పుకొనుటవలనఁ బ్రయోజనమేమియున్నది?

తుదకు దరిద్రులగువారి వ్యాజ్యములలో రుసుము పుచ్చుకొనకుండఁ బనిచేయుటకు నిశ్చయించుకొంటిని—అందులకును మార్గములేకపోయినది—నాకంటెఁ బెద్దవారుగనున్న వారనేకులు స్వార్థమునువిడిచి పరోపకారమును జేయుటకు బద్ధకంకణులై నిలిచియుండిరి.

నాయవస్థ యిట్లుండఁగా మొదటఁ జెప్పిన కర్మవృక్షఫలమగు నా "లిజ" క్రమముగా వేగముగా ఫలములనీయ నారంభించెను. నాసంతానము కక్షిదారుల దృష్టాంతము ననుసరింపలేదు—ఆదినమున కాదినము— అక్కఱలేకపోయెను—సంతానమభివృద్ధినందుచుండెను. దీనినేగాదా "అయాచితానుగ్రహము" అనిచెప్పెదరు.

ఋణము నాసంతానమార్గమునే యనుసరించెను—తుదకు నేను మహాజరులు, పిటీషనులు మొదలగువానికిఁగూడఁ దిరుగవలసినవాఁడనైతిని—

నేను మొదట విలాయతినుండి తిరిగివచ్చినప్పు డిది యంటియుష్ణదేశమని యనుకొనలేదు. ఇప్పుడది స్పష్టముగాఁ దెలియవచ్చెను. ప్లానెలుమొదలగు హెచ్చువెలగలబట్టలను ధరించుటకు నేను సహింపఁజాలకుంటిని. తెల్లబట్టలు శరీరమునకు సుఖమిచ్చునవిగా నగపడియును. అంతియెకాక, దొరగారిభోజనముకంటె మనపాత్రములతో వండినయన్నము నాకు మిగుల నారోగ్యమైనదని యెక్స్పీరియన్సుచే (Experience—అనుభవము) తెలియవచ్చెను. కాని, యది యంతయు నాభార్యకుఁ దెలియఁజెప్పవారెవ్వరు? ఆకార్యమును నేనేవహించితిని.

హిందూసుందరి పాకకార్యమునందుఁ గేవలము ద్రౌపదివలెను, సహిష్ణుతయందు సీతవలెను, గృహకార్యములయందుదాసివలెను, కాక బంకిమచంద్రునిప్రఫుల్లముఖివలెను, ఉండవలయునని దృష్టాంతపూర్వకముగ ననవరతము నాభార్యకు నేనుపదేశింపఁదొడంగితిని. హిందూస్త్రీయగునామె సంబంధమునందు సహధర్మిణిగను, సేవయందుదాసిగను, ఆహారమునందు వాయుభుక్కుగను, కార్యమునందు విశ్వకర్మగను కోపము లేకుండఁగను నుండవలయునని యనేకశాస్త్రముల నాధారపఱచుకొని విశదముగ బోధించితిని. కాని, యీనాధర్మోపదేశములనువినువారెవ్వరు? ఆమె యీనాట్యమునకు నే

నేయుపదేశగురువునైయుంటిని. నాయందు నేనే మొదట నామె కావిద్యను నేర్పితిని. ఇట్లు చేయుటచేమి — నాగృహిణికి గృహసంబంధమైన యెస్టాబ్లిషుమెంటు (Establishment) నకగు కర్చుతగ్గలేదు.

మొదటినుండియు నెలకు రెండురూపాయలజీతమునకున్నయొకదాసిని తీసివైచి మాసమునకుఁ బదునేను రూపాయలనేర్పరచి యొకదాదిని నియమించితిని. అప్పుడు నాభార్యయగుమిసెస్ రుద్రి. విశ్వాసముగల మా మొదటిసేవకురాలిని దీసివేసెనందులకై అన్నపానాదులనుమానివైచి కన్నీటినివిడుచుట నాకు బాగుగ జ్ఞప్తియందున్నది. ఇప్పుడందులకుఁ దగినప్రాయశ్చిత్తమైనది. ఆదాదికిబదులుగ పూర్వపుసేవకురాలినే మరలఁ బెట్టుకొనుటకుఁ బ్రయత్నించితిని. అందులకును నొకగొప్ప యాటంకము కలిగెను. ఇప్పుడు నాభార్య పూర్వమువలెఁ గన్నీటిచే నేలనుదడుపుచుండు కరుణామూర్తిగనుండ లేదు. ఆమూర్తి రుద్రాణికిఁ దగినయుగ్రచండీమూర్తియైయుండెను. నేనిఁకఁ జేయునది లేక యాదాదిమాత్రముంచి యితరసేవకు లనావశ్యకమని తెలియఁజెప్పుటకుఁ బ్రయత్నించితిని. నాగృహిణి యందులకువిరోధముగా ననేకయుక్తులను జూపుచు "డ్రాయింగురూము నూడ్చి బాగుచేయువారెవ్వరు? గుమ్మములను నూడ్చువారెవ్వరు? చిల్లరపనులను నెవరుచే

యునను" అని చెప్పసాగెను డ్రాయింగురూమువ్యాపారము సామాన్యమైనదికాదు. అక్కడ జపానుదేశపుఁ బలు తెఱంగులవి సనకరలును, అద్దములును, పటములును, కాచపాత్రములును, నానావిధములగు కృత్రిమపక్షులును, గోడలకు వ్రేలాడవేయఁబడియుండెను. మూలమూలలయందు, మేజాలును, టేబిలులును, వాట్నాటులును (What nots) క్యాబినెట్టులును, (Cabinets) నానావర్ణములుగల రేశ్మన్ వస్త్రపుఁదునుకలచేఁ దయారుచేయఁబడిన విచిత్రమగు బెత్తములచౌకియును, సోఫాలును, పీకదానులును, పూలదానులును, గడియారములును, మంటిపాత్రలును, కర్రసామానులును, చీనాదేశపు మట్టిపాత్రలును కాగితపుసామానులును, ఇంక నెన్నియో నసంగతములును, అనావశ్యకములునగు పదార్థములు, ఫ్రాన్సు, జర్మన్ మొదలగు దేశములయందు నిర్మింపఁబడినవన్నియును, గది నాలుగువైపులఁ గిక్కిరిసియుండెను. వానినన్నిటిని నమ్మివేయవలయునని చెప్పితిని. అందులకు నాగృహిణి "పిలిచిన పెద్దమనుష్యులను గూర్చుండఁబెట్టుటయెక్కడ." అని యడిగెను. నేను "జనులను పిలువకుండుటమంచిది. ఈసామానులనన్నిటిని దీసివైచిన చో స్థలము విశాలమగునుగాదా!" అని చెప్పితిని. రుద్రాణివలెనింతి రౌద్రమూర్తి నిదాల్చెను. నేనూరకుంటిని. మొదటివలెనే వంటవాఁడు వంటనుజేయుచుండెను.

బట్లరు(Butlea) మేజాను సిద్ధము చేయుచుండెను. సేవకు లభ్యాగతులకార్డులను దెచ్చి చూపుచుండిరి. బండిసిద్ధముకాగానే గృహిణినన్ను వెంటఁబెట్టుకొని బారుతైబ్రికెనివిడిచి క్రొత్త క్రొత్తబట్టలను దెచ్చుటకు షాపులకుబయలుదేరి పోవుచుండెను. టీటేబిలు(Teatable) చుట్టును టెన్నిసుదుస్తులను ధరించిన వారందఱును వచ్చి చేరుచుండిరి. డిన్నరుటేబిలు(Dinner Table) మీఁద, శూలములును, చంచాలును, చాకులును, గాజుపాత్రలును ఝణఝణాశబ్దమును జేయుచుండెను. ఈవినింగుపార్టీ (Evening party) అయినప్పుడు గదిలోనొకమూలనున్న పియానాయను రాగమాలిక స్వరాపస్వరములు పాటింపకయె వాయింపఁబడుచుండెను.

సామానులు హెచ్చినకొలఁదిని బీదసంసారము నుంచుటకష్టము. పదార్థములుపగిలిపోవును. జోడుగానున్న వొక్కటొక్కటిగా మారిపోవును. క్రొత్తవి పాతవగును. రేష్మిన్ బట్టలయంచులనున్న రంగు వివర్ణమైపోవును. చీటిబట్టల పూలపై ధూళిపడిమాసిపోవును. సోఫాపైనున్న మెత్తవిడిపోవును. కాళ్లకుసులూడిపోవును. కుర్చీలకాళ్లుకదలిపోవుచుండును. పరదాలకసూతిపనియంతయు శిథిలమైపోవును—అవితూట్లుపడిపోవును. ఇఁక దారిద్ర్యము బయటఁబడుట కేమియభ్యంతరమున్నది?—ఆదారిద్ర్యమైశ్వర్యముయొక్క ముఁకుల ప్రతిరంధ్రమును

మున్నుండియుఁ దొంగిదొంగిచూచును. క్రొత్తగాఁగొని తీసి కొనివచ్చిన వస్తువుఁకూడ మెఱుఁగెడరి పాతతుక్కవలెనై మూలఁబడిపోవును. ఒకదానితోనొకటి యదుకదు— ఒకవస్తువొకవైపున మూసికొనిపోవును. వేఱొకవైపున నోరుదెఱచును. కష్టప్రయత్నములతో ననసామర్థ్యముయొక్క ద్వాంద్వలక్షణములు బయటఁబడి జనులకనేకవిధముల నగపడుచుండును.

నేనేసమాజమునకుఁ జేయిపడితినో యందు ముందునకుఁబోవుట కష్టముగానుండెను. వెనుదిరుగుటకునుమార్గము లేదు— ఈవిధముగ నాలోచించుచు సింధుసరక్తవర్ణమిశ్రితమైన కృష్ణవర్ణశరీరములతో నొప్పునాబిడ్డల, కాలరు, టై, ఫ్రాకు (Collar—Tie—Frock— మెడపట్టీ— చిన్నపిల్లల మేలంగీ—లుంగీ) మొదలగువానిచే నలంకరించి, ముఖములకు పౌడరు (Face powder) ను బూసి, వారి నొకవిధముగ నాంగ్లేయులుగఁజేసి, హిందీసంబంధమైనయపభ్రంశభాషను నేర్పుటకు దాదితోఁ బంపుచుంటిని. వారిభవిష్యమెట్లున్నదో తెలియుచునేయుండెను—నాప్రకృతస్థితియు దురవస్థలోనికివచ్చినదని చెప్పుట యనావశ్యకము.

మాయూరఁ గొన్ని భూములును, కలకత్తాయందు రెండుగృహములును నాకుఁగలవు— ఇంగ్లాండునకు బయలుదేరి

నప్పుడువానినన్నిటిని విఖ్యాతినొందినయొకవ్యక్తికివశపఱచి
తిని. ఆతఁడు చెప్పినమాటలచే—నేను వెనుదిరిగివచ్చినపిమ్మ
ట నాతఁడు నాకిచ్చువ్యాజ్యములమూలమున నాభూములను
ఇండ్లను విడిపించుకొనవచ్చుననెడియాశ యుండెడిది ఆతఁడు
నేను వచ్చినపిమ్మట నావైపునకుఁదిరిగిచూడలేదు. ఇతరుల
కు వ్యాజ్యములను దెచ్చియిచ్చుచుండెను—నేనభిమానము
తో నాతనినిబలుకరించుట మానివైచితిని. బ్యారిష్టరు గౌను
నువైచికొని, కాలర (Collar) స్వరూపమైనఘంటచే దండితు
డనై హృదయమునందు వ్యథనొందితిని—

మొట్టమొదట నేను సీమనుండిదిగివచ్చినప్పుడు నాటి
ఫిన్ (Tiffin—ఫలహారము) విషయమునఁ జాలగందరగోళ
మయ్యెను. బారులైబ్రరీమెంబరులలో నట్టిటిఫిను నెవ్వరును
దీసికొనుటలేదు. క్రమముగా మనస్సున దేశహితైషిత్వము
కలిగి దేశహితముకొఱకు ఇంగ్లీషునందుస్పీచస్సు (Speeches)
ఉపన్యాసములు) నిచ్చుచు, దేశభాషోన్నతికై, యింగ్లీషునందే
యుపన్యాసములను వ్రాయఁదొడంగినపిమ్మట నాటిఫిను,
దేశాభిమానమున బియ్యము, బెల్లము, నేయి వీనిలోనికిఁ బరి
వర్తనమునందెను! కాని, జనులు నాయున్నతోద్దేశములను
గ్రహింపఁజాలక, నన్ను హీనముగఁ జూడఁదొడంగిరి.

జిల్లాకోర్టులస్థితి విడ్డూరమైనది. అంతకంటెఁ బట్టణ

మైనకాంకత్వామే మేఁగగా నగపడెను. ఎందువల్లననఁగా — అకృషబుణమ్మునను దొరకును — పైతాపులనందులకును మార్గము లేకుండఁబోయెను.

నావలె నిశరులనేకులు *బ్యారిష్టరులును లాయరులు నుండిరిగాన కౌతూహలముగల పాఠకమహాశయులు వారినడిగి నాతరువాతి వృత్తాంతమును దెలిసికొందురుగాక! — అతి విస్తరమెందులకు?

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.
అనుబంధగ్రంథమాల. 32.

# జాతీయగీతము.

శ్రీ

బాలాంత్రపు వేంకటరావుగారిచే

రచియింపఁబడినది

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే

సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1918.

వెల రు 0—1—0.

శ్రీరామకృష్ణంత్రి.

# జాతీయగీతము

రత్నాకరావగాహనము.

౧

శంకరధామేశ్వర! సరసవిహార!

వరశారదాగమనాథ! వాహినీనాథ!

ఘనజీవనాధార! గంభీరసార!

శరగూఢఘనతేజ! సాగరరాజ!

పుణ్యులమాపూర్వపురుషులఁగూర్చి

మహితవిక్రములగు మావారిఁగూర్చి

పేరుగన్నట్టి మా పెద్దలఁగూర్చి

ఆర్యులగు పురాతనాంధ్రులఁగూర్చి

వారలకీర్తివైభవలక్ష్మిఁగూర్చి

వారల పుణ్యప్రవర్తనఁ గూర్చి

వారలధర్మతత్పరతనుగూర్చి

వారలవిజ్ఞానవల్లరిఁగూర్చి

ఆదికాలమునుండి యూఁగకయుండక

ఎంతోకాలమునుండి యెడతెగకుండఁ

కర్ణపేయంబుగా గానంబుసేయు

చున్నాఁడవని వినుచున్నాముగాన
మాభాగ్యసంచిత మాణిక్యరాశి
నుదరంబులోఁ దాఁచియుంచితిగాన
నీలోనఁ గుప్తమై కిపినిర్మలరత్న
మారత్నములఁ బొందు మమతచే నిందు
వచ్చితిమీవేళ వైభవం సఁగ
మాకోర్కెలను దీర్పుమా! దయయుంచి
రమణీయగుణసాంద్ర! రత్నాకరేంద్ర!

౨

పతితపావన! మోక్షప్రసాద! నీవు
పతితులన్నాగుమమ్ముఁ బాలింతువనియుఁ
బాపపంకిలమును బాపుదువనియు
నజ్ఞానతిమిరంబుఁ నడఁగింతువనియు
సుజ్ఞానతేజంబు జూపుదువనియు
మాతాతతండ్రులు మాపెద్దలెల్ల
నినుసమ్మబూనాఁడు నీకిచ్చినట్టి
మారత్ననిచయంబు మాకిత్తువనియు
స్నానమాడఁగ వచ్చినారముగాని
వాహ్యమాడఁగ వచ్చినారముగాని
అకుంభసంభవు నటులొక్కమాతె
తప్పమునినుఁ బట్టి త్రాగరాలేదు

బృందారకాసురబృందంబువోలె
తెంపుమైనిన్ను మథింపరాలేదు
రఘురామచంద్రునిరాజసవృత్తిఁ
గ్రూరాస్త్రములనిన్నుఁ గొట్టరాలేదు
సగరపుత్రులవలె నసిచెడిమేము
తటినీశ! నీయిల్లుత్రవ్వరాలేదు,
అటుగాఁ మాయెడ నాదరముంచి
ప్రస్తరసదృశతరంగహస్తముల
నలయింపఁగాఁబోకుమయ్యా! మమ్ములను
రమణీయగుణసాంద్ర! రత్నాకరేంద్ర!

3

ఆమహావిష్ణున కత్యాదరమున
నిందిరారత్నంబు నిచ్చితివనియు,
ఆయమరేంద్రున కత్యాదరమున
నిభరాజరత్నంబు నిచ్చితివనియు
ఆపార్వతీపతి కత్యాదరమున
నిందుమహారత్న మిచ్చితివనియుఁ
గౌస్తుభమణియును గామధేనువను
గల్పవృక్షంబును గడుఁబ్రీతితోడ
దానమిచ్చిన మహోదారుండవనియు

౨

నలుదిశలు చీఁకటులు గ్రమ్ము • నాఁడు లేగ
దినమణిని గప్పినట్టి దు • ర్దినము లేగ
గాఱుమబ్బులు గ్రమ్మెడు • కాలమేగ
జడలు పిడుగులు గురిసెడి • సమయమేగ
నేల్లఁ బూళ్లను నేకమౌ • నేఁడు లేగ
తటిన రాళహాసంబుల • తరుణమేగ
కాలమేఘంబు గర్జించు • వేళ లేగ
నవనిపంకిలమైయుండు • నదను లేగ——
అదె ప్రభాతకాంతులు దోఁచె • నరయుమిపుడు
సూర్యుఁడుదయించెఁ దూర్పునఁ • జూడుమిపుడు
ఆకము నిర్మలంబయ్యె • నరయుమిపుడు
కడలనెమ్మది వ్యాపించెఁ • గాంచుమిపుడు
తీరమగు సింధుకూలంబు • దోఁచెనిపుడు,
నిశ్చలత్వంబె యెల్లెడ • నెగడెనిపుడు
అంతటను శాంతిరాజ్యమే • యయ్యెనిపుడు.
అవనిసతి సస్యశాలిని • యయ్యెనిపుడు
అట్టియీవేళ నీయింట • నాంధ్రపుత్రి!
పాడిపంటలు గలవని • ప్రతిదినంబు
వచ్చుచున్నారలతిథు లు • వ్వారిగాఁగ

నీవు సోమరితనముం • లేవలేక
నీస్వధర్మంబులన్నియు • నీవు గలిపి
అన్యధర్మంబులన్నియు • నవలఁద్రోసి
పాశ్చాత్యధర్మంబులన్నియుఁ • బాఱఁద్రోసి
స్వజనులను బోషణముసేయుఁ • జాలనుచు
అతిథిపూజాపరాన్వ • న్నభావమున
ఉదరపోషణమునకైన • నోపకునుచు
సోలుపడికన్నమోహస్వర్గఁ • గోలునన్య!
దీనజనములకును గాన • ధేనువైన
అర్థిబృందంబులకును గ • ల్పవృక్షమైన
పూర్వసంచిత విజ్ఞాన • పూర్ణమైన
పూర్వసౌభాగ్య గౌరవా • పూర్ణమైన
యిట్టినీగృహమందు నీ • కేమికొదవ?
యిట్టినీయారామమున నీ • కేమికొదవ?
యిట్టినీభూమియందు నీ • కేమికొదవ?
యిట్టినీదేశమందు నీ • కేమికొదవ?
ఆలకించుచునుంటివా! • ఆంధ్రపుత్రి!—

౩

ఏశతాబ్దమున నేకజాతి • యేపుగనెనో
ఆత్మశక్తిగానేదు వా • హాదృష్టభోగముగ;

ఏమహాశోకమున నిగ • మ్మొల్లఁడకె
నామహాశోకమేగ నేఁ • డద్భుతముగ;
ఏశిశిరమందుఁ గారాకు • లెల్లఁ బడెనో
ఆశిశిరమేగ నేఁడు మ • హాద్భుతముగ;
ఎట్టివేళ నీకీనిద్ర • పట్టినదియొ
అట్టివేళయుఁ బోయె నేఁ • డద్భుతముగ
అలకించుచునుంటివా ! • ఆంధ్రపుత్రి !—
ఉదయమందుఁ గురియుచు • న్నయట్టి
లలితమూర్తుల సూర్యచం • ద్రులను గనక
అందరాని నీలాకాశ • మందుఁ జేరి
నవ్వుచుండిన తారాగ • ణంబుఁ గనక
అమలతరమైన వృక్షలతా • గ్రములఁ జేరి
పరిమళించుచునున్న పు • ష్పములఁ గనక
క్షితితలంబు పవిత్రంబుఁ జేసికొనుచు
నెపుడు ప్రవహించుచున్న వా • హినులఁ గనక
అద్భుతంబుగ ఱెక్కల • ల్లార్చుకొనుచుఁ
జనలదిరిగెడు పిట్టల • జాతిఁ గనక
ఆత్మజీవనోపాయంబు • వరసికొనుచు
తమను దిరిగెడు జంతుజా • లములఁ గనక
సకలమ్మును మోహమున ముంపఁ • జాలినట్టి

పరమసుందరిపతివ్రతవే ♦ నానాముగనక
ఎన్ని సంవత్సరములు నీ ♦ విందనుక
గాఢనిద్రామహావస్థఁ ♦ గడపినావొ
ఊపితరాజ్యాన్నిపై బడి ♦ యుండినావొ
హాః ఆపుమున్నిటియుచుగున ♦ మలఁగినావొ
ఇప్పుడైననులెక్కించి ♦ చెప్పఁగలవ ?
ఆలసించ మనుచుంటివా ! ♦ ఆంధ్రపుత్రి !—

౪

ఒడలు తెలియక నిద్రించు ♦ మన్నయపుడు
ఏమియయ్యెనో నీజాతి ♦ యెఱుఁగపుగద !
ఏమియయ్యెనో నీమత ♦ మెఱుఁగవుగద !
ఏమియయ్యెనో నీవేష ♦ మెఱుఁగవుగద !
ఏమియయ్యెనో నీభాష ♦ యెఱుఁగవుగద !
ఏమియయ్యెనో నీరూప ♦ మెఱుఁగవుగద !
ఏమియయ్యెనో నీపాల ♦ మెఱుఁగవుగద !
ఏమియయ్యెనో నీగృహ ♦ మెఱుఁగవుగద !
ఏమియయ్యెనో నీమాత ♦ యెఱుఁగవుగద !
పాఱఁజూడుము లేచియా ♦ పాటికైనఁ
దోడినారలతో నీవు ♦ గూడిమాడి
తల్లిసర్పించి తప్పిసా ♦ దంగశత్రు

అభ్యుదయపరంపరల నీ ♦ వందుకొంటకు
ఆలసింపఁగఁబోకుమా ♦ శాంతమైన
ఆలకించుచునుంటివా ! ♦ ఆంధ్రపుత్ర !—
ఏ మహాజ్ఞానవంతు నీ ♦ విట్టులైతో
ఏ మహాశాపవశత నీ ♦ విట్టులైతో
ఏ మహాపాపవశత నీ ♦ విట్టులైతో
ఏ మహాశత్రువశత నీ ♦ విట్టులైతో
బాధించుకనూహింపఁ ♦ బోనితేని
పూర్వదృష్టినిఁ గనఁదల ♦ పోసితేని
మానసానుతాపంబున ♦ మాఱిఁగదేని
పూర్వకృత్యముల నెఱుంగఁగఁ ♦ బూనితేని
అఖిలమును నెఱుంగఁగావచ్చు ♦ నంతలోన
అఖిలయాతనలును బోవు ♦ నంతలోన
అఖిలపాపంబులును బోవు ♦ నంతలోన
అఖిలకర్మంబులు నశించు ♦ నంతలోన
అమరవాక్యంబులను వీని ♦ నాదరమున
నాలకించుచునుంటివా ! ♦ ఆంధ్రపుత్ర !—

౫

పావనోద్యానమునఁ జేరి ♦ ప్రకృతిమాత
చిన్నిబాలిక చెప్పుచు ♦ నున్నయుపదు

చిగురుకొమ్మలం బాలోఁ జేరి ♦ నిగమసూక్తి
చిన్నకోయిల చెప్పుచు ♦ నున్నయప్పుడు
పుష్పగుచ్ఛంబు పైఁ జేరి ♦ పురుషసూక్తి
చిన్నితుమ్మెద చెప్పుచు ♦ నున్నయప్పుడు
ఫలగుళుచ్ఛంబు పైఁ జేరి ♦ పరమసూక్తి
చిన్నిరాచిల్క చెప్పుచు ♦ నున్నయప్పుడు
మేలిపరిమళములఁ గను ♦ కూలసూక్తి
చిన్నివాయువుల్ చెప్పుచు ♦ నున్నయప్పుడు
ప్రేమబద్ధానురాగులై ♦ ప్రేమసూక్తి
వరరమామాధవులు నిమ ♦ వాంఛదీర
నుత్సుకతఁ బ్రశ్నపుచ్చుచు ♦ నున్నయప్పుడు
సకలసౌభాగ్యమగు శుభ ♦ సమయమప్పుడు
మేలుసమయమప్పుడు నీవు ♦ మేలుకాంచి
తనఘ! శుభపరంపరలు నీ ♦ కగునుగాక
అతిథిసత్కారమునుజేయు ♦ మదనెఱింగి
ఇదియె నీకున్న సౌభాగ్య ♦ మెల్లయెడల
నిదియె నీకున్న గౌరవ ♦ మెల్లయెడల
నిదియె నీకున్నపిత్ర్యధన ♦ మెల్లయెడల
నిదియె కావింపుమమ్మ నీ ♦ యిష్టసిద్ధి
అలకింపు మా మనవిని నో ♦ యంధ్రపుత్రి! —

౬

పూర్వగౌరవము నుబొందు • పూన్కితోడఁ
బూర్వధర్మం బనుసరించు • పూన్కితోడఁ
బూర్వవిద్యలఁ బొందెడు • పూన్కితోడఁ
బూర్వభోగంబులను బొందు • పూన్కితోడఁ
బూర్వపురుషుల మర్యాద • బుద్ధినెంచి
పూర్వపురుషుల చర్యల • బుద్ధినెంచి
నీవు విశ్వభక్తధర్మంబు • నీవెఱింగి
నీవు సనాతనధర్మంబు • నీవెఱింగి
నీవు జాతిభక్తధర్మంబు • నీవెఱింగి
నీవు మానవధర్మంబు • నీవెఱింగి
కొండదండని యనిపించు • కొనెదవేని
గొప్పకర్తవనిపించు • కొనెదవేని
కులమహారత్నమనిపించు • కొనెదవేని
మానుజవర్యుండవనిపించు • కొనెదవేని
ఆత్మవేషంబు మార్చకు • మయ్యా! యెపుడు
ఆలకించుచుంటివా! • ఆంధ్రపుత్ర!—

౭

మఱవఁగారాని శత్రుల • మఱతుగాక
మఱవఁగారాని మిత్రుల • మఱతుగాక

మఱవగారాని బిడ్డల ♦ మఱత గాక
మఱవగారాని ప్రియురాలి ♦ మఱతు గాక
మాతృదేశంబు మఱవకు ♦ మా! కుమార!
మాతృభాషను మరవకు ♦ మా! కుమార!
మాతృభూమిని మఱవకు ♦ మా! కుమార!
మాతృదేవత మఱవకు ♦ మా! కుమార!

# అణాగ్రంథములు.

బాలునివీరస్వర్గము.
ఇంటియొక చిత్రము.
బ్యారిష్టరు.
జాతీయగీతము.
అనాధప్రేతము.

కాకము.
ప్రేమాంజలి.
మీరాబాయి.
రాణీతారాబాయి.
కాబూలుసాహేబు.

# అరణా గ్రంథములు.

గోదావరిపాట
అనుమానపురుషులు.
ఆలుమగలు.
సంవత్సరాది.
గర్దభస్తోత్రము.
చిత్రకథ.
కపోతము.

మంగళహారతులు.
రామకీర్తనలు.
చిలుక.
నవ్వులో—పువ్వులో.
చందమామ.
ప్రణయకోపము.

# నాటకములు.

| | | | |
|---|---|---|---|
| సతీసంయుక్త. ... ... ... | 0 | 8 | 0 |
| యాచశూరేంద్రవిజయము. ... | 0 | 8 | 0 |
| చిత్రకథాసుధాలహరి. (పద్యములు.) | 0 | 6 | 0 |
| సురస. (నవల.) ... ... | 0 | 8 | 0 |
| స్త్రీలచరిత్రకథలు. (మొదటిభాగము) ... | 0 | 6 | 0 |
| స్త్రీలచరిత్రకథలు. (రెండవభాగము) ... | 0 | 6 | 0 |

వి. వి. రావు అండ్ బ్రదర్సు,
నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల. 33.

# ప్రేమాంజలి.

ఇది

బాలాంత్రపు వేంకటరావుగారిచే

రచియింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే

సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1916.

వెల రు 0—1—0.

శ్రీరామచంద్ర.

# ప్రేమాంజలి.

---

ఏవిశుద్ధ సత్త్వంబున నీజగంబు
సృష్ట్యుదయమొంది క్రమ్మఱఁ బుట్టిగిట్టు
నష్టికష్టాడి కనయంబుఁ గట్టువడెనొ
యావిశుద్ధైకతత్త్వంబు నాశ్రయింతు.

## విన్నపము.

"భూమిపాలక! యొకయబలామతల్లి
కాదనాథ యనాథయై కాలవశత
నొక్క-విన్నపమును బంపుచున్న దిపుడు
దీని దయతోడఁ గాంచి యీదీనురాలి
ప్రార్థనం బాలకింపుమీ! పార్థివేంద్ర!
పాంచభౌతికమైన ప్రపంచమందుఁ
బార్థివశరీరమును దాల్చి ప్రకృతిగెల్చి
జగతినుండిరె యెవరైన శాశ్వతముగ?
శాశ్వతత్వంబుఁ గోర, రాజ్యమును గోర,
ధనము ధాన్యంబులో నిమిత్తంబు లేదు
చంచలము లస్థిరంబులై జరగువానిఁ

గొనుట కిసుమంతయును బ్రయోజనముగానఁ
గావున నస్వంత మైనట్టి లోకమునఁ బీడి
నొకసి మేషంబులోఁ జోవనున్న నాకు
వసుమతీశ్వర! యేమి కావలయుఁదు!
నిహాపములతోడి సంబంధ మింకేమియుండు?
నై సగరుశేంచి దీనితో సంపికొన్న
కొడుకు నాకిడే కోరికగాఁగనున్న
యట్టి ప్రేమాంజలిని దయయుట్టిపడఁగ
బ్రాణనాథుని పదసుమంపాని కనిని
జగ్రతేశ్వర! పుణ్యంబుఁ గట్టుకొనుము—
మొగి మెఱుఁగినిదేమి మోమోట మెడలి
నాకు నీపని చెప్పట న్యాయమగునె
తనకు నాకంతరంబును గనఁగవలదె
యనుచు నన్యథా భావింపఁ జనదు నీకు;
ధరణిపతి ప్రజలన్నను దండ్రిగాన
నేను నీప్రజయందలిదానఁ గాన
నామనస్తాపంబు లతిశయనాథఁ గాన
నామొరాలించుటయె నీకు న్యాయ మగును,
నన్ను మన్నించుటయె నీకు న్యాయ మగును,
నాదుకుదికోరిక తీర్చుటే న్యాయమగును;

ధరణిపతులకు నీకంటె దైవమెవరు?
దైవమే దీనులను బ్రోచుటకుఁ దలఁపకున్న
నక్కటా! నరులకిఁక శరణ్యంబు గలదె?—
కానఁగాఁడకుండఁ జనినయీ కాంతకొఱకు
నేను శ్రమపడఁ దలఁచినయది యేమి?
యెన్నియో రాజకార్యంబు లున్న నేను
కష్టపెట్టంగఁగలనె యీ చిన్నపనికి?
నిదియె జ్ఞాపకము గనుండు మెట్టులను మ
హీతలేశ! యుదాసీనబుద్ధిదాల్చి
నాదువిన్నప మలసేయఁగాదు నీకు;
ఒకయనాథ, జగతి వీడియున్న యబల,
దయితునిపవిత్రపాదపద్మములయందుఁ
జిత్తమిడి చన్నకోర్కెఁ దీర్చి, జీవనములు
విభునిప్రేమాంజలికి ధారపడిచి చనిన
యట్టి యిల్లాలు కోరినయట్టి కోర్కె
చిన్నకోరిక నీకంటికి క్షితిపుఁడకను
దీర్పకుండుట ధర్మంబు నేర్పె యనుచు,
సహారహంబును నీయంత రాత్రి నిన్ను
నోర్మిత్తోడఁ బ్రార్థించు చుండుఁ గాన
నాదువిన్నపము వదీర్పఁగాదటంచు

నీ ప్రశస్తింతువనుచు నే నెంచఁబోను—

* * * * *

లోకపాలక! నా మొఱ నాకళించి
నీ జగత్పాలకత్వసన్నియతి నెంచి
పుణ్యతత్పర మగుధర్మబుద్ధి నించి
చిరతరైశ్వర్య భోగసంసిద్ధిఁ గాంచి
శాశ్వతంబగు కీర్తి నొసంగుమయ్యా!"

---

## ప్రేమాంజలి.

---

(మంజరి)

"నామనోనాయక! నాప్రాణధనమ!
నాజీవితేశ్వర! నాతపఃఫలమ!
మగువలకుండుసామాన్యపులజ్జ
యనయంబు నామీఁద నధికారవృత్తి
నెఱపుచునుండంగ నృపశిఖామణికి
నామనోనాయక! నాప్రాణధనమ!
నీయున్కి, నీమన్కి, నీస్వరూపంబు,
నీనామవృత్తులు నీవిలాసములు,
చిటిముటిపాటునఁ జెప్పలేనైతి;

అటు చెప్పకుండినయంత నేమాయె
ప్రాణనాయక! నీదుపావననామ
మనయంబు సౌహృదయాంబుజమందు
శతసహస్రాదికసమదాళులట్లు
విరతినెఱుంగక విహరించుచుండె,
నీయునికి, నీమనికి, నీస్వరూపమున
నీనామవృత్తుల నీవిలాసముల
నైక్యానుభావంబు నందిననేను
విరహతాపమునకు విస్మృతి నొసఁగి
యతులితానందరసాంబుధిలోన
నీఁదులాడుచునుందు నేమియుఁ గనక—
అది మనోకల్పన మగు నంతెగాని
నిజముగా ననుఁగూడి నీ వుండలేదు
నను విడనాడితే నానాథ యనుచు
నంతరంగసమాధి నవ్వలఁ బెట్టి
కనుదోయి విచ్చి నేఁగనుఁగొనునంత
హృదయంబునకు సత్య మేర్పడఁదోఁచు,
నది తోఁచినంతనే యక్కటా! నాథ!
వివరింపఁగారాని విరహార్తిగుంది
నీకయి వెదకుదు; నిన్నుఁ గన్గొనక

చెలువల కుండినసిగ్గునువీడి
హానాథ! హానాథ! హానాథయనుచు,
ననువీడిపోయితే నానాథయనుచుఁ
"ప్రాణనాయక! నన్నుఁ బాసిన నేను
నిమిషార్ధమైనను నిలుపంగఁగలనె?
నానాథ వేగమే నామొఱాలించి
నాప్రాణవాయువుల్ ననుఁబాయువేళ
దగ్గఱెఁ గావునఁ దడయంగఁబోక
తలఁపులుమాని చింతాసముద్రమున
మునుఁగకమున్నె నామ్రోలను నిలిచి
నీప్రాణములలోన నిలుపుమువీనిఁ
గడసారి యిదెనిన్నుఁ గాంక్షించుచుంటి"
ననితలపోయుదు నావేళలందు—
ఒకమొగంబునఁ గన్ను లున్నపోలికను
నొకగుత్తిలోఁ బూవు లున్నపోలికను
నంటునాయక తిరుగాడెడుమనల
నేవిధి యీవిధి యెడఁబాపనోపె?
అక్కటా! యిదియేమి యనుతాప మయ్యెఁ
గంటికిఁ గంటికిఁ గడుదూర మయ్యెఁ
బూవులు గడు వాడిపోవంగ నయ్యెఁ

చిత్తానుసంధులు చెదరఁగఁగ నెయ్య
భావాబ్ధి యీగాలి నాసకుఁ బొంగి
యఖిలసంక్షోభంబు నందఁగ నెయ్య
భూనభోంతరములఁ బాలు ప్రపనవేడ
మాకస్మికంబుగా నడఁగింగ నెయ్య
నక్షత్రములుండియును గాఢాంధకారమున
డక్కడ యూరక నెఱుగింగ నెయ్య
హృదయేశ! హృదయేశ! యీపురిమధ్య
నీచిమ్మచీఁకటి యెందుండి వచ్చె!
నీమహాంభోనిధి యెందుండివచ్చె
నీప్రభంజనవేగ మెందుండివచ్చె
నంధకారాంబుధి నాఁపెనుగాలి
నదియేమొ యొకబడబాగ్ని జనించె
నీబడబానలం బెందుండివచ్చె?
హానాథ! నాగుండె లదరుచున్నండె
నిదియేమి ప్రళయమో యెఱుఁగింగ నేర
నేమి గానుంటినో యెఱుఁగంగ నేర
నీవెందు డాఁగితో యెఱుఁగంగ నేర
నీప్రళయాసలమ్మైన నేమి?
యీజగమంతయు నేమైన నేమి?

౭

# ప్రేమాంజలి.

ఈజన్మమందు నేనేమైన నేమి?
నాజీవితేశ్వర! నాప్రాణధనమ!
నిశ్చలమూర్తివై నీవుండఁగోరి
నిఖిలదైవములకు నే మ్రొక్కుదాన;
అక్కటా! యిదియేమి యన్యాయమయ్యె
హృదయేశ! నీకంటె నీజగమందు
దైవము నాకొండు తానేమిగలదు?
చిత్తక్షోభంబుఁ జెందిననాకు
భ్రాంతిమై నీరీతిఁ బలుకుటగాక—
అడుగుఁ దమ్ములక్రింది యవనీతలమ్ము
సకలేశ! యిదియేమొ! జారినట్లుండె,
నంతరాళములోని యమృతసరస్సు
హృదయేశ! యిదియేమొ యింకినట్లుండె,
నాహ్లాదకరమైన యుజ్జ్వలతేజ
మాత్మేశ! యిదియేమొ యడఁగినట్లుండె,
ముకుళపుటంబుల నున్న మునిమునియూర్పు
లధిప! యిదియేమొ! నే డాఁగునట్లుండె,
నౌదలపై నున్న యామిన్నుకూలి
ప్రాణేశ! నామీఁదఁ బడినట్టులుండె
సకల మీమెడనేక మైనట్టులుండె

నఖిలము హరించునట్లుగా నుండె
నట్టి యీవేళ నిన్నర్థించు నేను
అవసానకాలంబు నందిన నేను
నాథ! నావిలయంబునకు విచారింపఁ
గాని యవ్వల నేమి గలదో యటంచుఁ
దోఁచక యీరీతి దుఃఖించుచుంటి,
నెచటఁ బుట్టిన నేమి? యెట్లున్న నేమి?
భవదీయపాదసేవాభాగ్య మున్న
విభవతా! యదే పదివే లగునాకు;
అట్టిసౌభాగ్యంబు నందుటకొఱకు
ఈమహానుజ్ఞ నీవిచ్చుటకొఱకు
నంజలిపట్టి నిన్నర్థించుచుంటి
నామనోనాయక! నాతపఃఫలము!
యట్టిదీవనల నాకమరంగనిమ్ము,
కడసారి సెలవును గైకొనుచాన——"

---

## శాంతిగీతము.

---

"కాంత! నీ నేస్త్రపాల శేఖరున కిపుడు
కమ్రలిఖియించితో యట్టి క్షాత్రతేజఁ

కడు మోహన మగునలంకార మెసఁగ
మానితంబైన నునుమించు మేనితోడఁ
గలుము లీనెడునవ్వువెన్నెలలతోడ
రాజితంబైనకలకంఠరవముతోడ
నాదరంబున నెప్పటియట్ల వచ్చి
భవదనుపమాన ప్రకృతిప్రభావకలన
భవదనంతరకృపాపాంగపాశములను
నన్ను బంధించి సామేన నన్నుఁ జేర్చి
జన్మజన్మంబు నిట్లు నాసఖియవగుచు
మదవతీ! శాంతిసుఖము నందెదవుగాక!”

# ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

## నిడదవోలు, కృష్ణాజిల్లా.

| | | | |
|---|---|---|---|
| రాధారాణి. ... ... ... | 0 | 4 | 0 |
| యుగళాంగుళీయకము. ... ... | 0 | 3 | 0 |
| రాజభక్తి. ... ... ... | 0 | 3 | 0 |
| లీల. ... ... ... | 0 | 4 | 0 |
| సాధన. ... ... ... | 0 | 7 | 0 |
| ఇందిర. ... ... ... | 0 | 4 | 0 |
| ప్రభావతి. ... ... ... | 0 | 3 | 0 |
| మాలతి. ... ... ... | 0 | 2 | 0 |
| కమలాకాంతుడు. ... ... | 0 | 2 | 0 |
| రజని. ... ... ... | 0 | 6 | 0 |
| సీతావనవాసము. ... ... | 0 | 7 | 0 |
| ఉన్మాదిని. ... ... ... | 0 | 4 | 0 |
| సంతాపకుడు. ... ... ... | 0 | 5 | 0 |
| ఆరణ్యక. ... ... ... | 0 | 8 | 0 |
| వియోగిని. ... ... ... | 0 | 4 | 0 |
| కృష్ణకాంతునిమరణశాసనము. ... ... | 0 | 8 | 0 |
| చంద్రసేనుడు. ... ... ... | 0 | 5 | 0 |
| వ్యాఘ్రాచార్యబృహల్లాంగూలము. ... | 0 | 2 | 6 |
| ఉన్మత్త. ... ... ... | 0 | 2 | 6 |
| భారతమహిళ. ... ... ... | 0 | 7 | 0 |
| భారతీయులయుపనివేశములు. ... ... | 0 | 2 | 6 |
| హారావళి. (ప్రథమభాగము.) ... ... | 0 | 4 | 0 |
| హారావళి. (రెండవభాగము.) ... ... | 0 | 4 | 0 |
| విషవాహిని. ... ... ... | 0 | 3 | 0 |
| మాధవసేనుడు. ... ... ... | 0 | 8 | 0 |
| హైమవతి. ... ... ... | 0 | 3 | 0 |
| సమస్య. ... ... ... | 0 | 3 | 0 |

# అణాగ్రంథములు.

బాలునివీరత్వము.
ఇదయొక చిత్రము.
బ్యారిష్టరు.
జాతీయగీతము.
అనాధప్రేతము.
కాకము.
ప్రేమాంజలి.
మీరాబాయి.
రాణీతారాబాయి.
కాబూలుసాహేబు.

# అరణాగ్రంథములు.

గోదావరిపాట
అనుసూనపురుషులు.
ఆలుమగలు.
సంవత్సరాది.
గర్దభస్తోత్రము.
చిత్రకథ!
కపోతము.
మంగళహారతులు.
రామకీర్తనలు.
చిలుక.
నవ్వులో—పువ్వులో.
చందమామ.
ప్రణయకోపము.

# నాటకములు.

| | | | |
|---|---|---|---|
| సతీసంయుక్త. ... ... ... | 0 | 8 | 0 |
| యాచశూరేంద్రవిజయము. ... | 0 | 8 | 0 |
| చిత్రకథాసుధాలహరి. (పద్యములు.) | 0 | 6 | 0 |
| సురస. (నవల.) ... ... | 0 | 8 | 0 |
| స్త్రీలపవిత్రకథలు. (మొదటిభాగము) ... | 0 | 6 | 0 |
| స్త్రీలపవిత్రకథలు. (రెండవభాగము) ... | 0 | 6 | 0 |

బి. వి. రావు అండ్ బ్రదర్సు,
నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఆంధ్రపత్రికాగ్రంథమాలయందు.
అనుబంధగ్రంథమాల. 35.

# ఇది యొక చిత్రము.

ఇది

కర్ణాటకగ్రంథమునుండి
బాలాంత్రపు వేంకటరావుగారిచే
నాంధ్రీకరింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. ఏ. బి యల్ గారిచే
సంపాదింపఁబడినది.

రెండవకూర్పు.

నిడదవోలు
ఆంధ్రపత్రికాముద్రాక్షరశాలలో
ముద్రింపఁబడినది.

1916.

వెల రు 0—1—9.

శ్రీరామశంక్రి

# ఇది యొక చిత్రము.

"O God, that men should put an enemy in their mouths to steal away their brains! That we should with joy, pleasance, revel, and applause, transform ourselves into beasts!"

— *Shakespeare.*

## మొదటిప్రకరణము.

---

త్రాగుబోతువానిసంసారము—దినముజరుగుట యతికష్టముగా నుండెను. ఒకనాఁడుపవాసము—ఒకనాఁడు సగమాఁకలితీరుట—ఈవిధముగా నుండెను. నలుగురుచిన్నబిడ్డలతో నిర్భాగ్యయగు నశోక చాలఁగష్టపడుచుండెను. హతభాగ్యుఁడగు నామెభర్త సాయంకాలమైనను గృహమునకు వచ్చి సంసారస్థితిగతులను దెలిసికొనుటలేదు. భిక్షాన్నముతో నెన్నాళ్లుసాగును? ఒకనాఁడు—రెండ్నాళ్లు—నిత్యమును జరగునా? యోచనాపరంపరలచేత బ్రకాంచనసన్నిభమగు నశోకశానుఁత నల్లఁడిపోయెను—కృశించిపోయెను. ఆనిర్భాగ్యస్త్రీ చంద్రమండలసదృశంబులగు చిన్నిబిడ్డల ముఖమండలముల

నుజూచి మిగులదుఃఖించును—వారియాఁకలిబాధ నరయఁ జాలక తలమోదుకొనును—నయనాశ్రుధారలచే నామెవక్షము తడిసిపోవుచుండెను. హతభాగ్యయగు నాయశోక యేడ్చుచునేడ్చుచు భగవంతునిఁగూర్చి "ఓభగవానుఁడా! నీవిదాసిని—ఈనీచపాపిని—ఈయసహాయను—కన్నెత్తిచూడవా!" అనిప్రార్థించును—అశోకశోకవిహ్వలయైయుండుటను జూచి యెవరియాత్మయు సహింపకుండును!—హృదయశూన్యుఁడగు నరకభర్త కీసంగతియెట్లు తెలియును?—పాపలోలునకుఁ బ్రపంచమే లేదుగదా!

## రెండవ ప్రకరణము.

అశోకపెద్దకొమరుఁడు ఏడేండ్లప్రాయమువాఁడు—ఆతనిపేరనిలుఁడు—అంతటిచిన్నతనమునందే యనిలుఁడు తల్లిదుఃఖమును దెలిసికొనియెను. ఆమెకు దిక్కులేదనికూడ నాతనికిఁ దెలియును. తనచిన్నితమ్ముఁడును, చెల్లెండ్రును, ఆఁకలిచే నేడ్చుచుండుటనుజూచి వారల నూరడింపఁ బ్రయత్నించును—కాని, వారియాఁకలిబాధ నాతఁడెట్లు నివర్తింపఁజేయఁగలఁడు?—తనకుఁదినుటకేమైననున్నచో దానినితాను తినక దాఁచియుంచి వారలకుఁ బెట్టుచుండును. చిన్నబిడ్డ నిరుపొరుగువారియిండ్లకుఁ దీసికొనిపోయి యేమైనఁ బెట్టించుచుండును. అదిచూచితల్లి—నిసువులను పోషింపఁదగినతల్లి—

పెంచి పెద్దవారలఁ జేయఁదగిన తల్లి—ఎట్లు శోకింపకుండనుండఁగలదు? ఆమె కడుపు చెఱువగునట్లుగా నేడ్చెను—ఇఁక నేమి చేయఁగలదు? పాప మాయబల తన సిరుపేదతనమునకు మిగుల వగచుచు కుమారు నుద్దేశించి తనలో "బిడ్డా! భగవానుఁడు నీకు సుఖము ననుగ్రహించుఁగాక!" అని యాశీర్వదించుచుండును.

---

## మూఁడవ ప్రకరణము.

---

నేఁడు మధ్యాహ్నము తిరిగిపోయెను. అశోకచిన్నిని సుఁగున కుగ్గుగిన్నెఁడు పాలైన దొరలేదు. ఆనిసుఁ గాఁకలిచే వాడి వత్తియైపోయెను. అనిలునిచిన్నితమ్ముఁడును చిన్నిచెల్లెలును అన్నము లేక యాఁకలిచే మలమల మాడి సొలిపోవుచుండిరి. నేఁడశోక యన్ని విధముల నిరాశనందియుండెను. నిరాశచే సంతతధారగాఁ గన్నీటిని విడుచుచుండెను. పాపము నిరాధారయగు నామె యంతకంటె నేమి చేయఁగలదు?

ఆమె ప్రక్కనే యనిలుఁడు కూర్చుండియుండెను. ఆతఁడు తన కోమలహస్తముచేఁ దల్లికన్నీటిని దుడుచుచు నతి కష్టముతో దుఃఖము నాపుకొని గద్గదస్వరమున "అమ్మా! యేడ్చుట యెందులకు?" అని యడిగెను.

---

## నాలుగవప్రకరణము.

---

ఆసమయమునకు సరిగ ద్వారమునొద్ద నొకభిక్షుకురాలువచ్చి "అమ్మా! పిడికెడుబియ్యము పెట్టుమమ్మా! ధర్మముచేయుమమ్మా!" అని కేకవేయసాగెను.

ఆకరుణాస్వర మామెకు చెవిలోఁ బడెను. చినిఁగి పీలికలైయున్న చీరచెఱఁగును బట్టుచుకొని నేలపైఁ బరుండియున్న యామె లేచికూర్చుండెను. ఆమె కన్నులను బాగుగఁ దుడిచికొని గద్గదస్వరముతో—అధికకరుణాస్వరముతో "అమ్మా! నేఁటికిఁ బోయిరమ్మా! బియ్యమునిండుకొన్నవి." అని చెప్పెను.

ఈమాటలను చెప్పి ముగించులోపల నామె కన్నులనుండి జరజర రెండుకన్నీటిబిందువులుజారి క్రిందఁబడియెను.

అదియంతయు నచ్చటఁ జూచుచున్న యాభిక్షుకురాలిహృదయము కరఁగి నీరైపోయెను. ఆమె మఱింతకరుణాస్వరముతో "ఏడ్చెదవేమి తల్లీ!" అనియడిగెను.

అన్నాతి యతికష్టముతో దుఃఖమునడంచుకొని "లేదమ్మా! ఏమియును లేదు." అనియెను.

భిక్షుకురా లేమియో యోచించుకొనియెను. ఆమెసంశయము మఱింత హెచ్చయ్యెను. ఆమెసమీపమునకు వచ్చి "వలదమ్మా! దాచిపెట్టవలదు—నేను మీకెవ్వరికిని నాహో

రాదికములు లేవని తోఁచుచున్నది." అనియెను.

ఆమాటల కశోకతలవంచుకొనియెను—పాపమామె యేమనిప్రత్యుత్తరముచెప్పఁగలదు! మరలనామెకన్నులనుండి రెండుకన్నీటిబిందువులు క్రిందఁబడియెను—అందువలన భిక్షుకురాలిప్రశ్నకుఁ దనంతటఁదానే ప్రత్యుత్తరము వచ్చినట్లయ్యెను. ఆమె యాభాగ్యహీనులదుఃఖములనన్నిటిని దెలిసికొని తనలో "భగవంతుఁడీప్రాణులనొసట నేఁడనాహారతనే వ్రాసియున్నాఁడా ?" అని యనుకొనియెను.

ఆమె యొకదీర్ఘనిశ్వాసమునువిడిచి పిమ్మటనశోకను జూచి "అమ్మా! నేనపరాధముఁజేయుచున్నానని మనస్సున భావింపకున్నచో—ఈపిడికెడుబియ్యమును దీసికొని వండి పిల్లలకు రెండుముద్దలయన్నమును బెట్టుము—నేనువైష్ణవిని-నేనుజాతిలేనిదాననుగాను—" అనియెను.

ఇట్లుచెప్పి యాభిక్షుకురాలు తాను బిచ్చమెత్తికొని తెచ్చినబియ్యమును నేలపైఁబోసెను. అశోక వలదనిచెప్పుచు "వలదమ్మా! నీబియ్యమును నీవుతీసికొనిపొమ్ము—మాకు భగవంతుఁడేమియిచ్చియున్నాఁడో—"

ఆమాటముగింపకుండఁగనే భిక్షుకురాలు "వలదనిచెప్పకుఁడమ్మా! నిత్యమును మీయన్నమునే యడుగుకొనితినుచున్నదానను—ఒక్కనాఁటికి పిడికెడుబియ్యము నిచ్చిపోఁ

గూడదా ?—ఇచ్చిపోఁజాలనా ?— అట్లువలదన్నచో— మఱియొకనాఁడువచ్చి యీబిడ్డపుటప్పను దీసికొనిపోయెదను లెండు !" అనిచెప్పి యామె వేగముగ నక్కడనుండి వెడలిపోయెను.

---

## ఐదవప్రకరణము.

---

అంతవఱకు నూరకకూర్చుండియున్న యనిలుఁడికసహింపఁజాలకపోయెను. అతఁడుదీనవదనుఁడై యశ్రుపూరితనయనములతో "అమ్మా! ఈభిక్షుకురాలు నాలుగిండ్లకునుదిరిగి భిక్షమును దెచ్చుకొని బ్రతుకుచున్నది. నేఁడట్టిదీనురాలిభిక్షాన్నమును మనముతినవలయునా ?" అని యాబాలుఁడు బిగ్గరగ నేడ్చెను. ఏడ్చుచు నేడ్చుచు "అప్పయొద్దకుఁబోయిచూచెదను. అతఁ డేమి చెప్పునో వినివచ్చెదను." అనియెను.

ఈసారి యశోదగూడ నేడ్చెను. ఏడ్చుచు నామె పుత్రిముఖమును ముద్దిడికొని గద్గదస్వరముతో "నాతండ్రీ! నీవెక్కడకుఁబోయెదవు ? వారు మత్తుదిగి శాంతులైయుందురా ? అట్లేయున్నచో నీకీయవస్థ యెందులకువచ్చును రాతండ్రీ !" అనియెను.

"అట్లనకుమమ్మా! ఒకసారిపోయిచూచెదను."

"మధ్యాహ్నము తిరిగిపోయినది—అంటినఁబాలుగా రెడికోమలశరీరముగలనీవు— ఇంతవఱకును బట్టెడన్నమైనఁ దినకుండ నాఁకలిబాధచేఁ దూలిపోయినవీవు—అంతదూరమె ట్లుపోఁగలవుతండ్రీ! ఏమైననువంటచేసెదను! నాతండ్రీ! రెండుముద్దలనుతిని మఱిపొమ్ము!"

అశోక తనకోమలహస్తపద్మములచేఁ గుమారుని మేను నిమురుచు ననేకవిధములగు సమాధానోక్తులను జెప్పెను. కాని, యతఁడామెమాటలను వినలేను. తల్లిని మిగులఁ బీడించి చాలఁ బట్టుదలతోఁ దండ్రియొద్దకు వెడలిపోయెను.

## ఆఱవప్రకరణము.

అమరనాథుఁడు, మధుపానలోలురతో నఘోరవ్రతమును బూనియుండెను. తండ్రిసంపాదించినది కావలసినంత యుండెను. తాగుటలో నొక్కటొక్కటిగ నంతయుఁజెల్లిపోయినది. తుదకుఁ దినుటకుఁదిండిలేక యతనికుటుంబము బైటఁబడవలసివచ్చెను.

ఆతఁడు సమీపమందున్న యొకజమీందారునొక చేకి చావడిలో మధుపానప్రి[illegible] కూర్చుండి యుం[illegible] లోపలఁ దనచిన్నిబిడ్డ [illegible] యుండిరి—ఆహాతబుద్ధికొంగతియెటుల తెలియును!—నా

యంకాలమునకై నింటికివచ్చి యాతఁడు తనభార్యను బిడ్డల
ను జూచుకొనుబలేను— పతివ్రతయగునశోకయు నిష్ఠురుఁడ
గుతనస్వామిదుర్వ్యాపారములనుగూర్చి యేమియుననక దీన
వదనయై యెట్లోసహించుకొనుచుండెను. మఱియు దుఃఖావేగ
మున నొంటిగఁగూర్చుండి భగవానునిచరణకమలముల ధ్యా
నించుచు రేయుంబవలు కన్నీటిని విడుచుచుండెను. అందువ
లనమనసులోనిదుఃఖభారము కొంతవఱకు పశమిల్లుచుండెను.
కాని, అనాహారతచే సుష్కించిపోయినబిడ్డలముఖకమలములను
జూచినతోడనే యామెకడుపు చెఱువై పోవుచుండెను— అప్పు
డామెకుఁ దనశరీరమే భారముగఁదోఁచుచుండెను. ఆదుఃఖ
మును— ఆభారమును— అబలయగు నామెయెట్లుసహించుకొ
నఁగలదు? అక్కటా! సాధ్వియగునశోక కింతటిదుఃఖమా!
విధాతచయిదములతివిచిత్రములుగదా!

సుకుమారుఁడగు ననిలుఁడు వగర్చుకొనుచు నతికష్ట
ముతోఁ దండ్రియెదుటికిఁ బోయినిలిచెను. నిర్భాగ్యుఁడగునా
తండ్రియిప్పుడు జమీందారునితోఁ జేరి మితిమీరి త్రాగియుం
డెను. ఆమత్తుచే నాతఁడొడలు తెలియక తలదిరుగుడువడ భూ
మియు నాకసంబును సమస్తప్రపంచమును దలక్రిందులుగఁ
దిరుగుచున్నట్లు భావించుకొనుచుండెను. అంతయుమాయామ
యముగ నాతనికి దృగ్గోచరమగుచుండెను. మద్యపానమొనర

ర్చిన మజిలీనలుగురైదుగురు రాచపట్టిని జేరియుండిరి. ఆసమ్మేళ
నము రసమయముగానుండెను. ఇఁక వారికిన్నృత్యగీతములెందు
లకు!—ఒకఁడు నృత్యము చేయును—వేరొకఁడు పాడును —
ఇంకొకఁడు పాడుచు నృత్యముసేయును —కొందఱికొడఁబు తెలి
యుటలేదు—విలాసమంబవమంశటను రసప్రవాహినియే
ప్రవహించుచుండెను—ఆరసపమ్మేళనమున వారు పరమా
నందము ననుభవించుచుండిరి. తాళమద్దళములు లేని యాభ
రతవిద్యాప్రదర్శనమందు, శ్రుతిలేనియాగానలహరియం
దు, మునిఁగితేలుచున్నవారి సుఖసాగరమునకుఁ జెలియలుకట్ట
ఐతె నామహూర్తమునందే యాకస్మికముగ వాడినమొగ
ముతో ననిలుఁడక్కడకువచ్చి వారియుత్సాహమునకు భంగ
పాటును దెచ్చిపెట్టెను. పుత్రునియాదుర్వర్తనమునకుఁ దం
డ్రిసహింపఁజాలకపోయెను. ఇంపరిఉత్సాహభంగమా!—
అప్పుడాతఁడు రోషకషాయితనేత్రుఁడై కర్కశస్వరముతో
"నిర్భాగ్యుఁడా! ఇక్కడకెందులకువచ్చితివి" అని గట్టిగనొక
కేకవైచెను.

నిష్ఠురుఁడగు నాతండ్రి కఠోరవాక్యములు క్షుధాతు
రుఁడగు బాలకునిమనసుం బలముగనాటుకొనియెను. ఆబాల
కుఁడు గట్టిగ నిట్టూర్పువిడుచుచు భయసంకుచితభావముతో
"అప్పా! ఇంతవఱకును మేమొక్కరము భోజనము సేయ లేదు.

చిన్నిబిడ్డకుఁగూడ నుగ్గుగిన్నెడుపాలు—"

నోటమాటనోటనుండఁగనే —పాపాత్ముఁడగునాతండ్రి ముందుమాటపూర్తి చేయులోపలనే—మరల కర్కశస్వరముతో "అందుకొఱకిక్కడకుఁ జచ్చుచువచ్చితివా? దూరముగాఁబొమ్ము!" అని కేకవైచెను.

అనిలుఁడతికష్టముతో "అప్పా! అట్లయినచో మేమన్నములేకుండఁ జావలసినదేనా ?" అనియడిగెను.

ఆపాపకర్ముఁడిఁక సహింపఁజాలకపోయెను. నలుగురైదుగురు పెద్దమనుష్యులు చేరియున్నయీసభయందుఁ దనయింటిగుట్టు బైటఁబడియెను. సంసారస్థితి యీవిధముగాఁ బైటఁబడుటకా దుష్టుఁడు సహింపఁజాలక తూఁగుచుఁదూలుచు లేచివచ్చి క్షుత్పిపాసాపీడితుఁడగు—కోమలశరీరుఁడగు నాతని యునివక్షముపై బలముగా నొకగుద్దుగుద్దెను.

"అమ్మా!" యని యఱచుచు నాబాలకుఁడు నేలమీఁదఁ బడియెను. అతనినోటినుండి నురుగలురానారంభించెను. అదేమి? రక్తముకూడవచ్చుచున్నది! అయ్యో! పాపాత్ముఁడా! ఎంతపనిచేసితివి ?

అప్పుడక్కడనున్న ప్రభువుతోఁగూడియున్న సభ్యులందఱును భయభ్రాంతులై "ఏమిపనిచేసితివి? ఏమిపనిచేసితివి?" అని యఱచుచు మద్యపాయియై యున్మత్తుఁడై యున్న

యాపిశాచస్వరూపుని పట్టినిలుఁ పెట్టిరి. ఆరాక్షసుఁ డారక్త లోచనుఁడై "చూడుఁడు! ఈస్త్రీయా నిర్ధైర్యము! పొట్టకులేని యీపిచ్చిగాడిదె గృహమునువిడిచివచ్చి యిక్కడ నాకు బుద్ధిచెప్పుచున్నాఁడు చూడుఁడు!" అనియెను.

పిమ్మట నారాక్షసుఁడు సరళహృదయయగు తనసహధర్మిణినుద్దేశించి కోటికిగానిమాటలనాడెను. అప్పుడారాక్షసమందిరమున "వహ్వా! వహ్వా!" యనుశబ్దములు బయలుదేరెను.

జమీందారుఁడేమియో యోచించుకొని తనసేవకునిచే నొకరూపాయిని తెప్పించి దానినొకసేవకుని చేతికిచ్చి "అమరనాథునిభార్యకిమ్ము" అనిచెప్పి పంపించెను.

పిమ్మట మహోపకారియగు సంరక్షకునివలె బాలకునుద్దేశించి "పొమ్ము! బిడ్డా! గృహమునకుఁబొమ్ము! లెమ్ము!" అనియెను.

అనిలుఁ డప్పుడుగూడ నేలమీఁదనే పడియుండెను. ఆతనికి లేచుటకు శక్తి లేదు. "అమ్మా! అమ్మా!" యని వాపోవుచుండెను. పాపాత్ముఁడగు నాతండ్రి యాబాలకుని మఱియొకసారికొట్టెను. బాలకుఁడు లేచుటకై ప్రయత్నించెను. కాని, లేచుటకాతనికిఁ ద్రాణలేకపోయెను. ఆదెబ్బ సాంఘాతికమైనదిగా నుండెను.

జమీందారుఁడప్పుడేమి చేయుటకును దోఁచక శిశువును నెత్తికొని తీసికొనిపోయి యింటియొద్ద నొప్పగించి రావలయు నని యాసేవకునకే యాజ్ఞాపించెను. భృత్యుఁ డతివిధేయముతోఁ బ్రాణములను విడుచుచున్న యాబాలు నతిజాగరూకతతో నెత్తికొనిపోయి తల్లి కొప్పగించెను. ఆమె వికటముగ నార్తనాదము సేయుచుఁ దనప్రాణములకంటె హెచ్చుగఁ బ్రేమించుచున్న యాబాలునిఁ దనతొడలపైఁ బరుండఁబెట్టుకొని యాతనిమొగమువైపునకే చూచుచుఁ గూర్చుండెను.

---

## ఏడవ ప్రకరణము.

---

అకటకటా! తల్లికి నిక్షేపస్వరూపుఁడగు నాబాలకుఁడు జననియొక్క హస్తముపైఁ బండియుండి యొకటి రెండుసారులు "అమ్మా" యని పిలుచుచు నూర్ధ్వశ్వాసములను విడువనారంభించెను-- శరీరమవసన్నమగుచుండెను. చూచుచుండఁగనే కన్నులు రెండును స్థిరాకృతినందెను. అశోకతప్త కుమారున కంత్యకాలము సంప్రాప్తించినదని తెలిసికొనియెను. ఆమె తదేకదృష్టితో నాఁడు చచిపోయిన కుమారునిమొగమును జూచుచుండెను — కనురెప్పలనైన నార్చదు — ఈ రీతి మాతాపుత్రుల నాలుగు కన్నులును గలిసికొనియెను. ఆనాలుగు కన్నులును కను

లాయతలోచనములై యుండెను—వాని రెండుకన్నులు బ్రద్ద లై రక్తబిందువుల వెలార్చుచుండెను. హాహా! ఆతల్లికన్నులు గూడ మరల ననంతకాలము అనునుఁ దెఱవఁబడకుండ మూసికొనిపోయినవి! బ్రహ్మాండమంతయు నిచ్చినను మరల నాకన్నులు తెఱవఁబడవు!!!

హా! హా! నిష్ఠురభవితవ్యమా!!

"O, Woman!
When pain and anguish wring the brow,
a ministering angel thou!"

# ఆణాగ్రంథములు.

బాలునివీరత్వము.
ఇదియొకచిత్రము.
బ్యారిష్టరు.
జాతీయగీతము.
అనాథప్రేతము.

కాకము.
ప్రేమాంజలి.
మీరాబాయి.
రాణీతారాబాయి.
కాబూలుసాహెబు.

# అరణా గ్రంథములు.

గోదావరిపాట
అనుమానపురుషులు.
ఆలుమగలు.
సంవత్సరాది.
గర్దభస్తోత్రము.
చిత్రకథ!
కపోతము.

మంగళహారతులు.
రామకీర్తనలు.
చిలుక.
నవ్వులో—పువ్వులో.
చందమామ.
ప్రణయకోపము.

# నాటకములు.

| | | | |
|---|---|---|---|
| సతీసంయుక్త. ... ... ... | 0 | 8 | 0 |
| యాచశూరేంద్రవిజయము. ... | 0 | 8 | 0 |
| చిత్రకథాసుధాలహరి. (పద్యములు.) | 0 | 6 | 0 |
| సురస. (నవల.) ... ... | 0 | 8 | 0 |
| స్త్రీలపవిత్రకథలు. (మొదటిభాగము) ... | 0 | 6 | 0 |
| స్త్రీలపవిత్రకథలు. (రెండవభాగము) ... | 0 | 6 | 0 |

బి. వి. రావు అండ్ బ్రదర్సు,
నిడదవోలు, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల. 43.

శ్రీరామచంద్ర.

# నీతికథాముక్తావళి.

(ప్రథమభాగము.)

శ్రీమదాంధ్రమహాభారతమునందలి

గద్యపద్యాత్మకములగు నీతికథలు.

పాఠశాలలోఁ జదువు బాలురయుపయోగార్థము.

మొదటికూర్పు.

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

1917.

దీనివెల 0—6—0.

# పీఠిక.

శ్రీమదాంధ్రమహాభారతమునుండి గద్యపద్యాత్మకములగు నీతికథలను బాలురయుపయోగార్థము యథారూపముగఁ బ్రకటించితిని. నీతితత్వవిశారదుండును మహాత్ముడునగు భీష్మునిచే ధర్మనిష్ఠాపరుండగు యుధిష్ఠిరున కుపదేశింపఁబడిన యీధర్మోపాఖ్యానములు పురోభివృద్ధిం గోరు బాలుర కవశ్యపఠనీయములని వేఱుగ వ్రాయనక్కఱ లేదు. ఇట్టి నీతికథలను గల్పించివ్రాయుటకంటె నీతితత్వముల కాదర్శస్వరూపమును వేదతుల్యమునైన మహాభారతమునుండి గ్రహించుటయే యుక్తమార్గంబనియెంచి యీవిధముగ నేర్చికూర్చినాఁడను. పాఠశాలాధిపతులును, విద్యాశాఖాధికారులును దీనినాదరించి బాలురకుఁ బఠనీయగ్రంథముగ స్వీకరించినచోఁ గృతకృత్యుఁడనయ్యెదను.

బాలాంత్రపు వేంకటరావు.

# విషయసూచిక.


| విషయము. | పుట. |
| --- | --- |
| 1. భీష్మకృతశ్రీకృష్ణస్తుతి. | 1. |
| 2 వ్యాఘ్రగోమాయుసంవాదము. | 2. |
| 3. ఉష్ట్రచరిత్రము. | 8. |
| 4. సముద్రసరిత్సంవాదము. | 9. |
| 5. కుర్కురనీచత్వముందెలుపునట్టియితిహాసము. | 10. |
| 6. కాపవ్యోపాఖ్యానము. | 13. |
| 7. దీర్ఘదర్శిమొదలగుమత్స్యములయుపాఖ్యానము. | 15. |
| 8. పలితలోమశులనుమూషికమార్జాలంబులసంవాదము. | 18. |
| 9. బ్రహ్మదత్తునితోఁబూజనియనుశకునికైనసంవాదము. | 28 |
| 10. విశ్వామిత్రచండాలసంవాదము. | 32. |
| 11. మృగయుఁడు—కపోతమిథునము. | 38. |
| 12. గృధ్రజంబుకోపాఖ్యానము. | 47. |
| 13. పవనశాల్మలితరుసంవాదము. | 52. |
| 14. నాడీజంఘునిచరిత్రము. | 59. |
| 15. చిరకారియనుమునికుమారునిచరిత్రము. | 68. |

# నీతికథాముక్తావళి.

## ప్రథమభాగము.

ఛే పుత్ర కృత శ్రీ కృష్ణ స్తుతి.

సీ. శ్రుతియును వాఙ్ముఖుండు ♦ నెంచి వత్తుఁ గారముండుఁ
బరమేష్ఠియును నగు ♦ భవ్యుఁ గొలుతు
మునులును సురలు నె ♦ వ్వని యున్నరూపింప
గలు సర్వవిదుని స ♦ త్పురుషుఁ గొలుతు
శ్రితులు సెప్పఁగ మహా ♦ మతులు దుఃఖౌషధం
బుగ నెఱింగెడు పుణ్య ♦ మూర్తిఁ గొలుతుఁ
లోకంబు లెల్లఁ గ ♦ ల్గుట నిల్చుట డఁగుట
తనయందయగు మహా ♦ త్మునిఁ గొలుతు

తే. బక్షిరత్నచయంబుఁ బు ♦ ష్పవ్రజంబుఁ
బందరము తారిడు నార యు ♦ పాశ్రితముగ
నుంధుచాద్పున విశ్వంబు ♦ నుండుటకు సు
ఖాస్పదంబగు పుండరీ ♦ కాక్షుఁ గొలుతు.

# ప్రథమ భాగము.

## వ్యాఘ్రిగోమాయు సంవాదము.

---

క. సౌమ్యుల నసౌమ్యులభంగి న
సౌమ్యులఁగ సౌమ్యులవిధమున ♦ జనవర! చిత్తా
గమ్యాత్మఁ గోతురు వారిని
సమ్యఙ్నిశ్చయతఁ గాంచు ♦ చందము సెపుమా.

వ. అనుటయు నాపగాతనయుం డేతత్ప్రయోజనంబైన వ్యాఘ్రిగోమాయుసంవాదంబను నితిహాసంబు గల దాకర్ణింపుమని యిట్లనియె.

ఆ. పురికయనఁగఁ బరఁగు ♦ పురిఁ బ్రాగికుండను
నృపతి క్రూరకర్త ♦ నిష్ఠఁ బరఁగు
నవ్విభుండు సచ్చి ♦ యధప! గోమాయువై
పుట్టెఁ బుట్టెయుంగు ♦ బుద్ధితోడ.

వ. ఇబ్భంగిం బుట్టిన యానక్క మహితవ్రతశీలంబయి మాంసంబు దినక హింససేయక వనంబునం బతితఫలంబులుం బత్త్రంబులు నాహారంబులుగా వర్తించుచుండఁ దోడినక్కలిది యేటివ్రతంబు మాంసంబేము దెచ్చియిచ్చెద ముపయోగించి సుఖివై యుండుమని ప్రార్థించిన నమ్మయికిం జొరక దృఢనిశ్చయతనుండె నంత నొక్కనాఁడు మృగంబులకెల్ల ముఖ్యం

బైన శార్దూలం బత్తెఱం గెఱింగి వచ్చి యగ్గోమాయువుతో
నిట్లనియె.

క. నిను సౌమ్యుఁడని యెఱింగితి
ననఘా! ననుఁ జెందినిగిచి • యతులసుఖము లం
దిన మేలు నన్నుఁ గూర్తిరుం
డనులోకము నిందయుడుప • నగుసేశితేన్.

వ. నాతోడి బాంధవంబు సేయుమనిన నగ్గోమాయు
విట్లనియె.

క. నీవాశ్రయణీయుండవు
గావే విను భోగపరము • గాకున్నది వా
డ్యాభవం బెఱుగావున నా
కీవచనము లంఘ్య సేయ • విద్ధగుణాఢ్యా.

వ. అదియట్లుండె భోగంబులుగాకున్న నేమి నీకుఁగా
ర్యాకార్యంబులు నాకెఱింగిన తెఱంగున నుపదేశించుచు
మైత్రి వాటించి యునికి గర్వణీయంబై భవదీయమూలభృత్యు
లసూయ సేసి భేదింతురు దాన నొప్పమివచ్చు నీవు వారలుఁ గ
లంచినఁ గలంగకుండుటకును నాబుద్ధి పాటించుటకును సమ
యంబు సేసి నన్ను మన్నించుకొనియుండు మట్లైన నీకడ నర్తిం
చియుండెదననుటయు నావ్యాఘ్రంబాభంగి నడపఁగలయది
యై యియ్యకొని.

ఆ. నంతసంబుతోడ • సమయంబుగాచిన
నెలమిఁబొంది నక్క • పులికిబుద్ధి
సెప్పికొనుచుఁ దగవ • సించెఁదదీయని
కేతనమునఁ బులియుఁ • బ్రీతిసలిపె.

వ. కొండొకకాలంబునకు నమ్మృగరాజు మన్నించు విధంబును నగ్గోమాయువు తదీయహితాహితంబులరసి బుద్ధిసాచివ్యంబు సేయు తెఱంగునుజూచి మాపోషక యప్పులిమూలభృత్యులు దమలోసంగూడికొనిరొక్కనాఁడు.

క. పులినమలెడుమాంసము వెర
వలవడఁ దా నపహరించి • యానక్కకు ని
మ్ముల నిల్వంగాపించిన
నిలయంబునఁగొండిఁబెట్టి • నేర్పారంగన్.

వ. ఉన్నంత భక్షణాపదార్థపరిరక్షణంబును దాన చేయునదిగావున నగ్గోమాయువప్పునికింజొచ్చి మాంసంబుగానక యెవ్వరేనిముచ్చిలికొనుటగా నెఱింగి సద్భ్రమై శార్దూలంబున కెఱింగించిన నాముచ్చిమ్మి యప్పులి యరయందొడంగిన నప్పులిభృత్యులు కపటోపాయంబునన్ని.

క. నెమకిపరివారమునూన్మరి
స్థము గను తెఱఁగును ఘటింప • శార్దూలము చి

త్తము నక్కపలన విరస
త్వము నొందిన నెఱఁగి భృత్య ♦ తతియిట్లనియెన్.

ఆ. నక్కకేటిపవిత్రము ♦ సుక్షిక్కక యుమాంస
ముఁ హారించినపుడ ♦ యబ్బనేని
నేమి యైనఁ జేయు ♦ నిది పాపశీలంబు
గపటధర్మ్మకంచు ♦ కంబు సువ్వె.

క. తానంట మాంసముఁ దినదంట
యీనక్కయు బేలువెట్టె ♦ నిన్నాళ్లును నీ
యూనపుటుమాటవలుకం
గా నోడుదు మిదియునడపఁ ♦ గార్యములయెడన్.

క. అనుటయు మృగపతిమనమునఁ
గనలుగదిరి నక్కఁబట్టఁ ♦ గాఁ బంచి వధిం
పను బుచ్చెదానినంతయు
విని యవ్వలితల్లిగరము ♦ వెసఁ జను దెంచెన్.

వ. చను దెంచి యావ్యాఘ్రపతినితో నిట్లనియె.

క. ఇట్టియకృత్యంబులుగల
యట్టిదెయ్యానక్క బేల ♦ వైతివి భృత్యుల్
పుట్టినకోలను గుటిలత
లెట్టెట్టివి సేయ రకట! ♦ యెఱుక గలిగనే.

తే. బుద్ధిమంతునివలనను ♦ బుద్ధు,లధికు
వలన హీనులు, రూపసి ♦ వలనఁ జెనఁటి
వారసూయలు సేయుదు ♦ రిరవమున
నింతయెఱుఁగంగవలవదే ♦ యీవు గొడుక.

క. ధర్మ మధర్మముభంగి న
ధర్మము ధర్మంబుమాడ్కిఁ ♦ దనయా! తోఁచున్
నిర్మలమతినరయవలయు
ధార్మికతన కోరువాఁడు ♦ దన కేర్పడఁగన్.

క. వినుమీ గోమాయువు వ
చ్చినయంతటనుండి మనకుఁ ♦ జేసినహితముల్
గనుఁగొనఁగవలదె యీతర
మునవాఁడిటు సేయఁడను స ♦ మూహాయునలదే.

క. హితుఁడగుమంత్రిం గుటిలుల
యతికపటోపాయములకు ♦ నగపడిచెఱుపన్
మతిఁదలతురె! పతి సుపరీ
క్షితంబుగావింపకొకటి ♦ సేయందగునే.

చ. అనవుడు నక్కరాఁబసిచి ♦ యప్పాలి గాఁగిటఁజేర్చి బా
ష్పముల్
గనుఁగవఁగ్రమ్మఁబల్కులఁ ద ♦ గంగడుఁ జెద్దయు
గారవించిన

స్వామము వ్యాఘ్రేంద్రమున్నటుల ♦ నీవు సభన్ నను
మంచివాఁడ వీఁ

డని కొనియాడి యుప్పొంగ ♦ బూర్తి పెంపును నాదు
మానసమున్.

వ. అని పలికి గోమాయువు వెండియు.

క. నను నీవు పదస్థునిఁగా
ననఘా! చేయంగఁదలఁచి ♦ నప్పుడ నీభృ
త్యనికాయముకఁబులఁబడ
కునికియు నాబుద్ధివినుట ♦ యును మహిమకిన్.

వ. బాసి సేయునే యుక్తంగాక.

ఆ. ఎఱిఁగియైన నెఱుఁగ ♦ కేనియునొక్కని
భంగి పెట్టించిన ♦ సంగతౌఁదుగఁ
జేసికొనుటమేలె ♦ పెరిగిలి వానికి
నట్టినిఁబుపు వాని ♦ కగునెహితము?

క. అని పాసి యరణ్యమునకుఁ
జని యనశనమతినొంది ♦ సద్భావఖ్యా
తినెల్లయుఁబరమస్థానం
బునకగ్గోమాయువరిగెఁ ♦ బురుషవరేణ్యా.

వ. ఈకథ పూర్వాపరవాక్యంబులయందలి తాత్ప
ర్యంబునిరూపించి.

క. వాపిరిమాటలఁదేలక
భావంబునఁగీడు మేలుఁ • బరికించి యన
ద్భావుని సద్భావుని నవ
నీవర! యేర్పఱుపనెఱుఁగ • నేరఁగవలయున్.

---

ఉష్ట్రిచరిత్రము.

---

సీ. ఆలస్యమును నన • హాయత్వమునునొప్పు
వవిలేని పతి సుఖ • మ్మైచరించు
వినుతోల్లియొకయుష్ట్రి • వనితరసాధ్య త
పంబు సేయఁగ మెచ్చి • బ్రహ్మవచ్చి
యర్థించినదియేమి • యనిన నాలొట్టియ
యొప్ప నామెడ శత • యోజన ప్ర
మాణంబగుటకోర్కి • వాణీశ! నాపుడు
నట్లగుంగాకని • యతఁడునవియె
తే. నదియు వరగర్వమున నహం • యంబునొల్ల
కలసభావతనుండుచు, • వలచియొక్క
నాఁడు దనయజ్ఞుసాఁచి కా • ననములోన
వంగికొని మేయఁగాఁబెను • వానవచ్చె.

క. వచ్చినఁ దన మెడసాఁగిన
యచ్చోఁగుహాంతరాన నుత్త • మాంగంబిడి తా
నిచ్చమెయి నిదుర నొంగి
విచ్చలవిడి నక్క నక్క • వెంబడియుఁదానున్.

వ. ఆగుహాస్థానంబు జొచ్చి యాఁకటిచేఁ బెల్లునవాలుం దానును నక్కలు నాలుగింటియు ఘుటఘుటకకబళించి సత్తువంగం డలు గొంతకాలము గ్రిందగా పోంగ సంతసమేలుకని యాలాగోటియమెపమరఁజ్వసంతను నాలుక్కలు పరంబులు దెబ్బవ్వాం గలుచిన నెత్తిదప్ప యయ్యుప్పరిగు సర్గపాలనంబయ్యె న ట్టిచందంబుగాక నీవనాలస్యుండవును, సహాయసంపన్నుండ వును నై నెగడు మనిన ఝజుపతి యాతనితో శత్రుండనక బలుఁడైన నల్పబలుండగుగా జేయోజ నాపదనిస్తరింపనన వుడు నతండు సముద్రపక్షిసంవాదం బాకర్ణింపుము దాన నీయడిగినయర్థంబు దేటపడియెడునని పలికి యిట్లనియె.

---

సముద్రపక్షిసంవాదము.

---

తే. ఉదధి సుఖగోష్ఠినుండి తా • నదులతోడ
మీఁతటంబుల తెరువులు • మీఱువోంగి

తఱిమిపాఱినఁ గూలు వే ♦ తసములేల
పెఱికిపోవవి మీ కేమి ♦ ప్రియమొనర్చె.

వ. వానినున్మూలింప మీకుశక్యంబు గామిం జేసియో వానికిం జేటువాటిల్ల దిదియేమి యనవుడు గంగ యిట్లనియె.

క. బిగువెడలక నిలిచిపడున్
నగములు వేతసచయంబు ♦ నమ్రంబై పె
ల్లగు మా వేగము గడపి యె
సగొను బురాస్థితిన బ్రదుకు ♦ సమకూరంగన్.

వ. అనియె నాప్రబ్బలిచెట్లు తెఱంగుగనుంగొని.

ఆ. అరినృపాలు పెంపు ♦ నాత్మీయశక్తియు
నెఱిఁగి మూర్ఖవృత్తి ♦ నెదురుపడక
యుచితవృత్తి నతని ♦ యుద్ధతి మేవడిఁ
గడపి హీనబలుఁడు ♦ సెడక నిలుచు.

---

కురుక్షీరనీచత్వముం దెలుపునట్టియితిహాసము.

---

సీ. వినుమొక్కయితిహాస ♦ మనుపమంబగు తపం
బునఁ బేర్చునాఁడొక్క ♦ మునివరేణ్యు
నాశ్రమంబున దద్ద ♦ యూవిశేషంబున
నఖిలజంతువులును ♦ నచటఁ బ్రీతి

వసియించి సుఖముండు ♦ వానిలో నొక్క కు
ర్కురమొఘ్రభక్తిమైఁ ♦ గొలిచి తిరుగు
నమ్మునిమొలఁగిన ♦ యచట నెల్లనుదాను
వర్తింపనొకద్వీపి ♦ వైరమెత్తి

తే. కఱవవచ్చిన నమ్ముని ♦ కడకుఁబాఱు
తెంచె నాకుక్క నాతఁడు ♦ దీప్తరూప
మైనద్వీపిగాఁజేసిన ♦ నదిగడంగి
కవియ భయమందిపాఱె ము ♦ న్కవియుద్వీపి.

సీ. అట్లు బెబ్బులివచ్చి ♦ యడలిన బెబ్బులిఁ
గాఁజేసి గెలిపించెఁ ♦ గరుణ మొఱయ
నొకమత్తకరిఁజూచి ♦ యోటుమైనొదిఁగిన
నుద్ధతిఁగరిఁజేసి ♦ యొసఁగెఁ జయము
సింహంబు దెసభీతిఁ ♦ జెడిపాఱుతెంచిన
ఘనసింహముఁగఁజేసి ♦ గర్వమిచ్చె
శరభంబుధాటికిఁ ♦ జకితమైన నుదగ్రి
శరభంబుఁజేసి ♦ యుత్సాహిఁజేసె

తే. నిట్లుదివసక్రమంబున ♦ నెక్కుడైన
సత్త్వముఁగఁ జేయఁగాఁ గుక్క ♦ శరభభావ
మందితంబయి తిరుగుచు ♦ నుండిపూర్వ
వాసనానీచమగు మనో ♦ వర్తనమున.

వ. ఇట్లని విచారించె.

చ. ననుఁగని నిమ్మెయుండు సత్త్వము మ ♦ నంబున శార్ఙ్గిలి పా
ఱునప్పుడి
మ్మునివరుఁ డిట్టిపోల్కె గృప ♦ మొక్కలమై శరభం
బుగాఁగఁ జే
యున్ తగిద్దాని నట్లయిన ♦ ముగ్ధతి నాకుఁ జరింపఁ
గాదు గా
వున నితనిన్ దహింతు వెగ ♦ నైన్ బలమున్ సరియుల్ల
సిల్లఁగన్.

తే. అనువిచారంబు దివ్యసౌ ♦ ధాతుమ్రగ్గైన
యమ్మునీశ్వరుఁ డెఱిఁగి యీ ♦ యాధమజాతి
యున్నతస్థితి యెఱుఁగునే ♦ యున్న పోలెఁ
గుక్కయయ్యుయుండుఁగా కన్నఁ ♦ గుక్కయయ్యె.

వ. కావున నంగుహీనులు మానసినియులుగా రట్లంగాక
విశేషంబు వర్ణింపుము.

చ. కులమునిపట్టి చిత్తమునఁ ♦ గూరిన కీడరయంగ లేక య
గ్గలపువిభూతి నుట్టునకుఁ ♦ గల్గఁగఁ జేయుట గర్జమె
ట్లు భృ
త్యులమదియున్న రూపరసి ♦ యుత్తమ మధ్యమహీన
రూపము

తల్లికుఁ దగ్గంగ నయ్యయి ప • దంబులనిచ్చుట నీతి
భర్తకున్.

---

## గా ప న్యో పా ఖ్యా న ము.

---

సీ. అవనీశ! పారియా • త్రాచలంబుననుండు
నాకభోయు ధర్మసం • యుక్తబుద్ధి
వింటనేర్పరి వ్యాఘ • పితృపరికారజ్ఞుఁ
ఘోరణ్యదేశసం • చారశాలి
తల్లికిఁ దండ్రికిఁ • దప్పయుభక్తిఁ బె
ఫలమూలమధుమాంస • ములును మేలి
కూడు గూరలు సమ • కూర్చి వారికిఁ దృప్తి
యావహించుచు శయ • నాసనాదు

తే. లగుపదార్థముల్ ప్రాక్యంబు • లుగ నొసర్చు
వలయునాహారములు ముని • వరులకిచ్చుఁ
బగఱఁ దొడరినఁ బరిమార్చు • భండనమున
నొకఁడ వేవురనైన మ • హోగ్రగతుల.

క. కాపన్యుండను పేరను
దీపించినయతని భూరి • తేజముగని ర
క్షాపరుఁడువలయు మనకని
యాపాలమునఁగల్గు దస్యు • లందఱుఁదమలోన్.

ఆ. అతనిఁదమకునెల్ల • నాధిపత్యముసేయు
వానిఁగా వరించు • వారుగాఁగ
నిశ్చయించి కూడి • నెమ్మిమైఁ జనుదెంచి
కాంచి యిట్టులనిరి • గారవమున.

క. బలపిక్రమసంపన్నుఁడ
వలఘుచరిత్రుఁడవు మమ్ము • నందఱఁ బ్రభువై
తలకొని రక్షింపుము నీ
వలచినపనిగొనుము పుత్ర • వర్గముఁబోలెన్.

వ. అనిన విని యతండు వారల కిట్లనియె.

సీ. శిశుజనమునిజన • స్త్రీజనంబులఁ జంపఁ
గాఁ జెట్టివాఁడైనఁ • గడఁగిమీఁదఁ
గవియక పోడుచుట • కల్మషం బంగనఁ
జెఱపట్టఁదగదు వి • శేషమొకఁడు
వినుఁడొట్టినత్వజా • తిని వెంటఁజంపుట
పాపంబుగోవుల • బ్రాహ్మణులను
సంకటపెట్టంగఁ • జనదు తదీయహిం
తముఁగోరి పూని యు • ద్ధంబుసేత

తే. యధికపుణ్యంబు సత్క్రియ • యాపిఘూత
మాచరించుట గడుదోష • మవనిఁ బ్రజకు
బాధగావించి కుడిచి శ • వంబుదొలుచు
పురుపుగతి నది పొలియంగఁ • బొలియునతఁడు.

వ. అని చెప్పి మీరలీధర్మాధర్మంబు లెఱింగి నాపంచిన తెఱంగునఁ దిరిగెద రేని మీకు ముఖ్యుండనయి సత్యంబు సౌఖ్యంబులం బెనుప మీ యోగక్షేమంబు లరసెద ననియె దానికి వారలందఱుఁ బ్రీతింబొంది యాతని వచనంబున వర్తించి వర్ధిల్లిరి. కాపవ్యుండు సాధువులకు హితంబగునట్లుగా దస్యులం బాపంబులకుం బాపి తానును వారును నిహపరసిద్ధులం బ్రశస్తి వహించె.

క. కాపవ్యోపాఖ్యానము
పాపహరము దీనిశ్రవణ ◆ పరనము లటవీ
వ్యాపారక్షేమంకర
రూపములగు దస్యుమృగవి ◆ రోధములడఁచున్.

---

దీర్ఘదర్శి మొదలగుమత్స్యములయుపాఖ్యానము.

---

వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లను దీర్ఘదర్శియుఁ బ్రాప్తకాలజ్ఞుండును, దీర్ఘసూత్రుండును నను మత్స్యంబులు మూఁడు జలచరబహుళంబగు నొక్కయేటిమడువునఁ దమలోఁ నంబొందుగలిగి యుండునవి వేసవిసొచ్చిన దీర్ఘదర్శి దక్కటి రెంటిని గూడంబిలిచి.

క. మడు వింకఁగఁ బాఱెదు నీ
రెడఁ దెచ్చిన నొండుచోటి ◆ కేఁగఁగరా దె

ప్పుడు నింకనినీళ్లులుగల
మనుపుత్రసంభోవలదే • మనకిట్టి యెడన్.

తే. అనినఁ బ్రత్యుత్పన్నమతి • ట్లనియె నేది
ప్రాప్తమయ్యెనకార్యంబు • భంగినెక్కెఁగి
యప్పటికిఁదగినట్లు నే • యంగవలయు
మానితోపాయవృత్తి నే • మఱుటలేక.

వ. అనిన నయ్యిరుదెలంగులపలుకులువిని దీర్ఘసూత్రుండిట్లనియె.

క. జడనిధిచందంబున ని
మ్మడువొప్పఁగ నిప్పుడేమి • మాలెను నిమ్మ
నడిచిపడ ద్రిత్తనెవ్వా
లునుగుఁదు మాఱిచూచికొంద • మొయ్యనతటితోన్.

క. అనుటయు నిదిగర్జముగా
దని పంక్కచ దీర్ఘదర్శి • యంబుసోత్రితో
జనితాభయమగుపథమునఁ
జనిచ్చెం జద్దమడువు • సమ్మదలీలన్.

వ. తక్కిన రెండును నందనిలిచె నిట్లునిలిచిన యమ్మత్స్యద్వయంబునకు భయంబు పుట్టంగతిపయదివసంబులకు.

క. పాఱెడునీరెడ తెప్పఁగఁ
దాటడిదమైనయెండ • దనుకఁగ నిపురం

బోటి మము పంతవేడుక
కోటులు జాలటు లెసాచ్చి • క్రిందుకొనంగన్.

క. వెన్నుపసిఁడెల నెత్తెలఁ
గిరిశుల మాత్స్యముఁ బట్టి • కడుసంతసముం
బొరయు నాఁ దాల్చెన్ సుప్రివ్వఁగఁ
గిరిమూహించుకొనఁ బ్రాప్తి • కొంజ్ఞండున్.

క. ఇం పొరకతా ద్రిసుగ అది యే
నొందంగా గుర్చిన్ళు • యుంశిద షి గ
కిం దుకొనుబ మూనంగ న
మందత సది యొమల పడిచి • ముదుపువలిసెవన్.

క. అని యొకగుటిమీలసదుము
నెనయుంగాఁ దూలికి అది • యిసుదొంపలఁ ద్రో
షోనరంగఁ బట్టుకొని గుర్చి
చ్చిన చందముఁ దోఁప మూర్ఛ • జెందినభంగిన్.

వ. ఉన్నంత వేఁట దీఱి యగ్గుదిగలయుతండు.

క. తెలిసీటరొంపివోఁపం
బొలుమనెమం ద్రాదుపిడిచి • దురితంబునకుం
దొలఁగి పొందప్పఁ యందోక
జలచరముండ్లయొడ కేఁగె • సంభ్రాంతిగతిన్.

క. ముట్టఁబడి దీర్ఘసూత్రుం
డిట్టట్టరుగఁగ నుపాయ • మేది యొకనిచేఁ
బట్టువడెఁ దనదు డెందము
పట్టువదలి చకితవికల • భావేంద్రియుఁడై.

క. విను దాదవ్వులఁ గార్యము
గనికొనవలయుపని మున్న • కావింపఁగ నే
రని జడుఁడు దీర్ఘసూత్రుం
డనునమ్మత్స్యంబుభంగి • నాపదనొందున్.

తే. అప్పటికిఁ దోఁచినట్టులు • దప్పకుండ
ననువుతో ధృతిగల్గి కా • ర్యంబు నడపు
నతఁడు ప్రాప్తకాలజ్ఞుని • యట్లపోలెఁ
బరమసంశయ మయ్యెడు • బ్రదుకుఁగాంచు.

క. ధుర్యత ననాగతములగు
కార్యము లూహించికని త • గంజేయునయా
చార్యుఁడు సౌఖ్యముఁబొరయును
నార్యస్థితి దీర్ఘదర్శి • యనుమీనుక్రియన్.

---

పలితరోమశులను మూషికమార్జాలంబుల సంవాదప్రకారము.

---

సీ. అడవిలో నొకమఱ్ఱి • యడుగున లాఁగలఁ
బలితుండను నొక్క • యెలుకయుండు

నమ్మహీజముమీఁద • ననిశంబు రోమసుం
డనుపిల్లి వసియించు • నాసమీప
మున నంజకడ నిత్య • మును మృగంబుల కురు
లొడ్డి వేకువవచ్చి • యొక్కమాలఁ
డగపడ్డవానిఁగొం • చరుగు నొకప్పు డా
హారంబునకుఁబిల్లి • యచటఁదిరుగఁ

తే. బోయి యురిఁబడియుండంగఁ • బొంచిచూచి
భయముదక్కి యచ్చోటన • పలితుఁడనెడు
గుహిమ్మరఁగఁ జంద్రికుండను • గూబవులుఁగు
హరితుఁడనియెడు ముంగియు • నంతఁదోఁచె.

వ. ఎరుకవచ్చి యిట్లుదోఁచిన నయ్యేలుక యూరెంటిబారికిందప్పిపోవరామిఁదలంచి బెగ్గలించియు ధైర్యంబు కలిమిం గార్యంబూహించి యప్పిల్లిం గొండొకసేరంజనుదెంచి దానితో నిట్లనియె.

క. ఉరిద్రెవ్వఁ గొఱికి యిప్పుడ
వెరవారఁగ నిను నేను • విడుగడసేయన్
దొరకొనుట నీదుభాగ్యం
బరిత్యాముదోఁచెంగి మైత్రి • యలవడుఁగ్రమదిన్.

క. ముంగికి గూబకు నగపడి
యంగంబులువడఁకుచున్న • యపనాకిమైత్రి

సంగతిగలిగిన నీయు
త్సంగంబుననుండి భయము • దక్కం జేసెన్.

చ. అనవుడుఁ బిల్లి యిట్లను • నా కృతశరణ్యుఁడ వయ్యె
దిట్టి నీ
కనఘ ! హితంబు సేయవలె • దయ్య జగత్పతిసాక్షి
గాఁగ ని
ప్పని దగఁబూనితిన్ వెఱవ • నాకిఁక నుం గదియంగ
రమ్ము త్రపి
చ్చిన నకులంబు గూబయును • జేరఁగ నేఁపు నాకు
నోడుటన్.

ఆ. అనిన నల్లయెలుక • నాత్మకెచ్చరిగియు
కాదె సంధియైన • నాకు బ్రదుకు
నీకు బ్రదుకగయును • నిజము నూహించి
నిన్నుఁ జెందెబుద్ధి • నిశ్చయంబు.

క. అని పలికి పిల్లిడగ్గఱి
యనయము విశ్వంక వృత్తి • నయ్యెలుక వసిం
చినఁ జూచి యయ్యులూకం
బును నకులము నపటు వాసి • పోయెనిజేచ్ఛన్.

క. నకులము నులూకమును జన
కకు సంతసమందియుండి • గ్రక్కున నమ్మా

షిక మయ్యారిచేరుంబ గొఱు
కక యలపతి నల్లనల్లఁ • గలచుచునుండెన్.

వ. ఆమ్మాయిఁ బలికింపఁగానకొని యయ్యెరిం గొలుక
కుంపుట యెఱింగి రామసింహిల్లసాయు.

క. తగునే యిట్లు కృతాఘ్నుఁడ
వగు నీకురిగొలుకక్కిట్టు • లాలస్యము నేఁ
తగుట కృతఘ్నుతకాను సెల
వగుటొప్పునె కొలుకుకడఁక • సదోరిహపఁడవై.

చ. అనుటయు నెక్కియుట్టులను • నాసితరఘుణాశీలు ని
న్నుఁ గీ
డనఁ బొరయుంగ నిస్తునె కే • డుం జెపుసుందనమె
ను భీతి నుం
నినమదితోడ నమ్మమిస • నెట్టనయియ్యెడిఁ దెంపుని
య్యోడన్
మనమున నెగ్గుగాఁగొనకు • మాలనిఁగాంచిన యప్పుడ
దెంచెదన్.

క. ఊరఁబాసి యేమిదలఁతో
యరిత్వమున వినుము ప్రిబలుఁ • దైనయతనితో
వెరవున సంధిఁగొనర్చియుఁ
గరంబు నమ్మమియు నీతిఁ • గాఁ గొండు ప్రిబుధుల్.

ఉ. మాలనిరాకఁగాంచి భయ♦మర్దితమైనమనంబుతోడ న
న్కాలమునందు నీకుఁ జనఁ♦ గావలయున్ వెస మ్రానిపైకి నా
యాలయముం జొరన్ సమయ ♦ మప్పుడ నాకును గాన నత్తఱి
నేఁట్లోనరింతు నమ్ముమిది♦ నిక్కము గర్జము నీ వెఱుంగవే.

కం. అనవుడు నల్లులుతలఁప
వినుము భవత్ప్రాణరక్ష♦ వెసఁ జేసితి నే
ననఘా! నీవును నమ్మయి
నను నాపదఁ బాపవలదె ♦ నమ్మరయమునన్.

ఆ. అనినఁబిల్లిక్కిట్టు ♦ లను నెల్కవేగిర
పడకు ముచితకాల ♦ భావ్యమైన
యత్నవిధిగదా స ♦ మగ్రఫలత్వంబు
నొందు నొందుదలఁప ♦ కూరకుండు.

వ. అనియిట్లు పలితుండును, రోమశుండును నొండొరులతో మాటలాడుచుండ వేకువయయ్యె నట్టియెడ.

కం. తనతోఁ గొందఱు గుక్కలఁ
గొని యేతేరంగఁగేలఁ ♦ గ్రూరకృపాణం

బును భీకరభంగిగ వెసఁ
జనుదెంచెన్ మూలశషికి ♦ సంరంభమునన్.

ఆ. పరిఘునామధేయుఁడైన ♦ పాపాత్ముఁగని భయ
మడరఁ బిల్లి యిట్టు ♦ లనియె నింక
నేమి సేయువాఁడ ♦ నిదె వచ్చె జముదూత
వోలె సత్వరముగ ♦ మూలవాఁడు.

క. అనిన విని యోడఁ కోఁడకు
మనుచుం దెగఁగొట్టికి వేగ ♦ మయ్యూరిఁ బలితుం
డనయముఁ జకితాత్ముండై
చనియెన్ రోమశుఁడు సవచి ♦ జముపైకి వెసన్.

చ. ఎలుకయు బొక్కలోపలికి ♦ నేగి ముదంబునఁ బొంచిచూడ సం
కులముగ నేగుదెంచి పరి ♦ ఘుం డురి నగ్గగుఱెల్లఁ జూచి ని
ష్ఫలతకుఁ జిత్తమెంతయు వి ♦ షాదమువొందఁగఁ బోయెఁ, బిల్లి య
య్యెలుకకు నిట్లనుం జెవికి ♦ నింపగుభంగి నుదాత్తరీతిగన్.

ఆ. మేలు సేసి తగిన ♦ మిత్త్రునిఁ బడసి త
త్సుచరితములవచ్చు ♦ సుఖము లనుభ

వింపఁ జూచుటుడిగి ♦ వేర్పడియుంచుట
యరయ నీతివిదుల ♦ తెఱవుగాదు.

చ. అనఘ ! భయంబునొందుటిది ♦ యారయ బేలఁదనం
బు నెమ్మమై
మునుననునమ్మి చెంది భయ ♦ మోక్షణముం గని
నాకుఁ జాలమే
లోనరఁగఁ జేసి నీవు మది ♦ నుల్లమునం దగ విశ్వసింపకి
ట్లనికి సుఖంబె నాదు సిరి ♦ కుక్కుఁడనయ్యెదు రఘు
ప్రీతితోన్.

క: బలవంతుఁడైన సుగ్రీం
బులు నేను నీకు మేలు ♦ పొనరింపఁగ ని
మ్ములు మనుట యొప్ప దేసనుఁ
గలసిమనుము విడువుశంకఁ ♦ గనుమభిమతముల్.

వ. అనిన విని పలితుంగను రోమమనితో నిప్పలుకు లుచి
తంబులు నామాటలు వినుమని యిట్లనియె.

చ. అతులనమిత్రబంధ దెలియ ♦ నారయ నెంతయు సూ
క్ష్మకృత్యమ
వ్వెర వతిపూర్ణభంబరులు ♦ వీరసముండేయు మిత్రభావ
ముం

బోరయుటయున్ సుహృజ్జనుల • పోలిక గల్గియు శత్రుతాగుణ
స్ఫురణము కప్పు నావుటయుఁ • జూతుము గాదె ధరిత్రి నెల్లెడన్.

వ. కావున నిన్నుఁ బెద్దయుం గిదియుం గజ్జంబు గాను నీవును మద్వశగతిం బొందుటఁ జూచితేని యు నేమఱుం జన దెట్లంటేని.

క. బలవదరివులు పరియోజన
ములకై లోఁబడుట గల్గుఁ • బాలముల నేనుం
గులు దీమంబుల పజ్జఁ ద
గిలి నెట్టన పట్టువడిన • క్రియఁ జతురమతీ !

చ. అరిమొద మిత్రభావమొక • యప్పుడు కార్యముపొంకుఁ గల్గిన
న్వైరవునఁ జామునఁ బట్టునెడ • నిక్కము సఖ్యము దానివాతికిన్
గరము దొలంగఁ జేయునరు • కర్జము వట్టి చరించు టొప్పదే
పొరుగున నుండి నీకు హిత • ముం దగఁ జేసెద నెప్డు వంచిఁన్.

మ. విను నీ కామిష మేను నీయెడఁ గడున్ ♦ విశ్వాసముం
బూని చే
రిన నీచిత్తమొకప్డు దుర్గతవికా ♦ రీభూతమై దుర్వి
నో
దనహింసారతినొందు నీసుత సుహృ ♦ ద్బంధువ్రజం
బేని మున్
ననుఁగన్నన్ సహియింప దాత్మఁగరుణ ♦ న్మన్నింపు
మిట్లుండెదన్.

వ. అని యంతనిలువక.

క. బలితపుటురిఁబడి సేరాఁ
కలితో రేమెల్లనున్న ♦ కతమున నీకుం
జలిది వలసి పిలిచెద నిటు
వలయునె నీపలుకు నమ్మి ♦ వత్తునె చేరన్.

ఆ. అనుడు నిట్లు తలఁప ♦ నగునె మత్ప్రాణర
క్షకుఁడవైన నిన్ను ♦ శత్రుఁగాఁగఁ
దలఁతునే కృతజ్ఞ ♦ తయుఁ బౌరుషంబును
గలుగ నేను వెఱవ ♦ వలవ దనఘ.

వ. అనిన రోమశునకుఁ బలితుం డిట్లనియె.

క. నీవలన నేను బ్రదికితి
నీవును నాకతన మూల ♦ నికి నగపడవై

తీవిధమునఁ గల్గుసుహృ
ద్భావము సాలు నినుఁజేరఁ • దగ దిటమిఁదన్.

వ. ఇవ్విధంబునకు శత్రువాక్యంబులుం గలవాక్కర్ణింపుము.

క. బలవంతుఁడైన శత్రుని
వలనఁ బ్రయోజనము గలిగి • వలను కలిమిఁగాఁ
గలసియు నదిగడచనఁగాఁ
దొలఁగవలయు నమ్మనేనిఁ • దుదిఁగీడొలయున్.

ఆ. నమ్మఁదగనివారి • నమ్మకయున్నది
తగినవారినైనఁ • దద్ద నమ్మి
యుండఁదగదుతన్ను • నొరులునమ్మునట్లు
యుండి యొరులనమ్మ • కునికి నీతి.

వ. ఇట్టిదబ్రదుకు తెరు వగుటంజేసి.

క. నినుఁబోంట్లను నమ్మక నే
నును బ్రదికెద ననఘ! నీవు • నుంగని చండా
లునియట్టివారిమాయలు
నినుఁబొందకయుండ బ్రదుకు • నెఱిఁబొమ్మింకన్.

క. అనిన విని సిగ్గుపడి తన
చనుచోటికిఁ జనియెఁ గిగ్గి • నమ్మిఁబొసఁగం
దును వేఱొకతఁగులాఁగకఁ
జనిసముచితవర్తనమున • సౌఖ్యముఁబొందెన్.

క. పలుపగఱవలనియాపద
దలఁగుటకును రిపు నహీన ♦ తరుస్సైనఁ దనుం
గలపికొని బ్రదుకుటకు ని
య్యెలుకయుఁ బిల్లియును వెరవు ♦ లెఱిఁగించెఁదగన్.

---

బ్రహ్మదత్తునితోఁ బూజనియనుశకునికైన సంవాదప్రకారము.

---

సీ. బ్రహ్మదత్తుండనఁ ♦ బరఁగిననరపతి
నగరఁబూజనియను ♦ నామ మొప్పఁ
జతురభాషిణియొక్క ♦ శకునివర్తిలుచుండు
నది పిల్లఁబెట్టి యిం ♦ పారఁ బండ్లు
దెచ్చి యర్మిలి దాని ♦ కిచ్చుచో మేలెఱి
యధిపుపుత్త్రునకిచ్చు ♦ నందుఁగొన్ని
వాఁడును మచ్చిక ♦ వచ్చి యప్పిల్లతోఁ
జల్లాటమాడుచు ♦ సంచరించు
ఆ. నొక్కనాఁడు దాది ♦ యొద్దలేకుండ న
ద్దారకుండు పిల్ల ♦ తలనగల్చి
చంపె దానితల్లి ♦ చనుదెంచి కని మది
నిట్టులనియె శోక ♦ మొనక మొనఁగ.

తే. అకట కూడిమెలంగి యే ♦ మొకటిద్దైన
నర్థి నిడియును దానును ♦ ననుభవించుఁ
బట్టి కూడదు చనుండు ని ♦ ప్పాపజాతి
పడుచు చంపెనె యిటు దీని ♦ మిడుకమిడుక.

ఆ. తాఁదకొడుకు గాఁడె ♦ రాచవారికి నేటి
పరిచయంబు వేగ ♦ కరుణాపేడుము
హితవు మఱచు రాజు ♦ లెందు సమ్మ్రకకుఁ బా
త్రిపులె సమదమతులు ♦ కౌర్యరతులు.

క. ఈపగదీర్చెదనంచుం
గోపంబున రాజుకొడుకు ♦ గుర్తులు రెండున్
జేపడునట్లుగ గోళ్లన్
వేపెఱికి రయమున గగన ♦ విధికి నెగసెన్.

వ. ఎగిసి యచ్చోట బ్రహ్మదత్తుండు విన నిట్లనియె.

క. చేసె నఘము దత్ఫలముం
జేసేతం గుడిచెఁ గాని ♦ శిశువు నెపము నా
చేసిన కౌర్యము లే దేఁ
జేసితి మాఱొండుగీడు ♦ సెందదు నన్నున్.

చ. అనవుడు బ్రహ్మదత్తుఁడది ♦ యట్టిద నీదెసఁ గీడులే

దు నీ

చనుటకు నాయనంబతి వి ♦ పాదముఁ గొందెడుఁ దొం
టియట్ల న
మిత్ర నిలువుమన్నఁ బూజని శ ♦ మించు నెమ్మొండోరు
చేతఁ బడ్డ యీ
పెనుఁబగనొంది మాటపస ♦ బేల్పడి క్రిమ్మఱఁ జే
రు టొప్పునే.

వ. అనిన విని యతండు.

క. చేసినదానికి మాఱుగఁ
జేపుచుఁ బగ యంతతోడఁ ♦ జెడుఁ గాక గుణుల్
డాసిన నమ్మేలు విడిచి
దోసము వెట్టుదురె యెట్టి ♦ తుచ్ఛులుఁ జతురా.

వ. అనిన నతనికి శకుని యిట్లనియె.

క. నెయ్యము సెడినను మాటల
తియ్యఁదనము వట్టి పగ మ ♦ దిన్ మఱచినఁ జా
వయ్యెఁ గల కయ్య మాఱి చే
టయ్యె నొకటిపూఁడుఁ గాక ♦ యది మేలగునే.

ఆ. వినుము సేలఁ దోఁచి ♦ కొనినను,దాయాదు
లైన, మాటమాట ♦ కైన, నాఁడు
వారియెడను,గీడు ♦ వారక చేసినఁ
బగ జనించు నెట్టి ♦ భంగు లైదు.

ఆ. పగయుఁ గల్గనేనిఁ ♦ బాయునె గాఢమై
మాఁగిన నగ్నియున్న ♦ మాడ్కినుండుఁ
గాన నమ్మి బేల ♦ కాలాంతరంబున
నైనఁ జెడును సంధి ♦ యంబు వలదు.

క. జననీజనకసహోదర
తనూభవులసఖులనమ్మఁ ♦ దగు దనినను నె
మ్మనమునఁ బగ గలవారలఁ
జను నే నమ్మంగ విడువు ♦ చతురవచనముల్.

వ. అనుటయు బ్రహ్మదత్తుం డిట్లనియె.

క. కాలవశంబునఁ గీడు
నేర్తురు జనులకునుమీఁదు ♦ నీకును నాకున్
పాలి యవి సేయనచ్చునె
వేలనె యే నంత యేల ♦ పెడఁ బాయంగన్.

వ. అనిన విని శకుని యతనిమొగంబునఁ జూడ్కి నిలిపి యిట్లనియె.

క. పినుఁ ఛల్లనిమాటలలో
మునిఁగి యులుక గుబ్బతిలు, స ♦ ముద్రజలములో
నన యుండి యాఱ కెప్పుడు
గనగన మనుబాడబాగ్ని ♦ కరణి నరేంద్రా!

క. అని పలికి యవిశ్వాసము
మనమున నెలకొల్పి • రాజు మాటలకుం జే
లని వెరగుతోడ నాపూ
జరి దన కిమ్మనయెడకుఁ • జనియెఁ గుమారా.

వ. ఇది యుండంగాక.

క. జననాథునకు నవిశ్వా
సనిగూఢత వలయు నెల్ల • జనములయందుం
దన్నుఁ దనసిరిఁ గాచుటకై
యని నీతులు సెప్పుదురు బృ • హస్పతిముఖ్యుల్.

---

విశ్వామిత్రచండాలసంవాదము.

---

క. ఏపారి తొల్లి త్రేతా
ద్వాపరములసంధినొక్క • వఱపు ధరిత్రీ
తాపంబుఁ జేసె జనముల
పాపంబున నత్సరములు • పండ్రెండవనిపా.

సీ. ఏఱులుఁ జెఱువులు • నివురఁ గర్షనము లెం
దును బెడఁ దరులతా • దులును గమర
భూమియుఁ బసఁ దూల • గోమహిషాదిజీ
వధనంబుఁ బొలియ భూ • వరులు మేర

దప్పి లోకములోని • ధాన్యముల్ గొన సధ
ర్మ మంతకంతకుఁ • బ్రబల సధను
లనదలఁ జెఱుపంగ • యాగముల్ దేవతా
పూజలు నెడలంగ • భూసుర ప్ర

ఆ. ముఖులు లైనవర్ణ • ముఖ్యులొప్ప దప్ప నా
హారరహితజనము • లచట నచటఁ
బడఁగఁ జూడ ఘోర • భంగిగాఁ దఱచియ్యె
డొక్కలున్నవారి • కెక్కె భయము.

వ. అట్టిసమయంబున.

క. మునిపతి విశ్వామిత్రుఁడు
దనయాఁకలి కెంతు మెలఁగి • ధైర్య మెడలి యో
దనమాంసమూలఫలములు
జనులనడిగి యెందుఁ బడయఁ • జాలక డప్పెన్.

వ. తూఁగాడుచుం జనువాఁడు ముందట.

చ. పసరపుఁ బ్రేవుఁ బ్రేవులును • బంములడొక్కలుఁ గు
క్కపుఱ్ఱెలున్
ముసుఁగువడంగ భూమితల • ముం దఱచారఁగఁ గ
ప్పచున్ మదిం
బస యొకయింత లేక పెఱ • ప్రాణులనుం గొరిగొం
చు నెప్డు మ

ర్వ్యసనతఁ గూరి యున్నవెలి । వాఁడు ప్రిరపల్లెకుఁ జే
రి యయ్యెడన్.

వ. ఆర్తినొంది యిట్టుపట్టుం బోవంజాలక నేలం బడియుండి ప్రాణంబులుపోవుటకు నుపేక్షింపందగదు ప్రాణరక్షణంబ పరమధర్మంబని విచారించి తగు నుపాయంబు చింతించువాఁ డప్పుడు చంపి తిత్తొలిచి గాలిగొనవైచిన కుక్క కళేబరంబుఁ గనుంగొని.

క. ఇది దప్ప నిప్పుడియ్యెడ
నొదవదు ప్రాణంబు గావ । నొండొకఁ డెటియున్
మది నూహింపఁగ మ్రుచ్చిలి
నొదవించికొనంగవలసి । యున్నది నాకున్.

తే. ప్రాణములుపోవకుండఁగఁ । బరిహరింప
నొం డుపాయ మెయ్యదియు లే । కుండెనేని
మ్రుచ్చిమియు ధర్మమగు నధ । మునిధనంబు
గొనుట యెంతయు ముఖ్యమై । చనుట గలదు.

వ. కావునఁ జండాలధనం బగుసారమేయమాంసంబపహరించి ప్రాణహాని పరిహరించుకొందునని నిశ్చయించియుండ నర్ధరాత్రిం బగుటయుఁ జండాలురెల్ల నిద్రింప నల్లన లేచి చని యమ్మాంసంబు పట్టి తిగిచిన నచ్చేరువ నిద్రించుచండాలుండు విధివశంబున మేలుకని నీవెవ్వండవు మాంసంబు

ముచ్చిలించెదవు నిద్రవోవం జుమ్ము, నిన్నుం గోరిగొనియెద
ననుటయు భయంపడి గ్రుక్కున నమ్మునిపతి యేను విశ్వా
మిత్రుండనని పలికిన వాఁడు వినయంబున శయ్య డిగ్గి కరు
ణం గన్నీరొలుకం బ్రణమిల్లి కేలు మొగిచ్చి మహాత్మా!
నీతలం పేమియని యడిగిన నతండు సాంత్వనవచనంబుల నిట్ల
నియె.

చ. దరికొనునాఁకలం దనుప • దాహముప్పుగ్గనఁ బ్రా
ణహానికిం
బరిహరణంబు సేఁత కిది • పాపమ్మయినను గుక్కమాంసమున్
భరించి ముచ్చిలించెద వి • భావసుఁ డీతఁ డౌచిత్య
సంపదం
బొగసియు సర్వభక్షకుఁడు • బొందును నన్నుఁ గుజూడు
మట్లుగన్.

వ. అనినవిని చండాలుఁ డిట్లనియె.

తే. కుక్క మృగములలోనెల్లఁ • గుత్సితంబు
దీనిఁ దిని ధర్మమున కేల • హాని సేయ
నొం డుపాయంబు వెదకికో • ముద్దువలాత్మ
యనుడు వానికి ముని యిట్టు • లనియె నధిప.

క. విను బ్రహ్మవహ్ని నాకుం
జనుఁ బ్రాపై యుండ నేను • వెలితునె మెట్లై

తనుఁ బోషనీక ప్రాణము
దనువున నిల్పుటయచూవె ♦ ధర్మం బరయన్.

ఆ. బ్రదికియున్న నేద ♦ పంబున విద్యను
బాచికొనఁగ నేర్తుఁ ♦ బాతకంబు
నట్టు లగుట జివి ♦ తాధారమైన యీ
నంజు డిప్పు డెల్లు ♦ నపుల కుడుగ.

చ. అనుటయు నంత్యజుండు నగి ♦ యట్టివిధం బధమంబు గాక నె
ట్టన యది ధర్మమే కటక ♦ టా మిముబోంట్లకు నిట్లు సేయఁగాఁ
జనునొకొ యన్న నమ్మని ప్రతి ♦ శస్తుఁ డగస్త్యుఁడు దైత్యమాంసముం
దినఁడె నశించెనే యతని ♦ తేజము పెంపును నంత నుండియున్.

వ. అనవుడు వాఁ డిట్లనియె.

క. పరహితము సేయఁ బూనిన
పురుషుఁడు పాపంబు సేయఁ ♦ బొందఁడు కీడుం
బరమముని యగునగస్త్యుఁడు
పరోపకారార్థకృతిని ♦ భవ్యం డగునే.

క. నాపుఁడు మదాత్మ బ్రాహ్మణా
తాపద్వృత్త్యాస్పదంబు ◆ దానికిఁగా నే
నీషిధి యొనరించుట పా
పావేశము లేదు దీని ◆ కష్టపడకుమీ.

క. అని మునివల్కిన సంత్యాజుఁ
డను మాంసము విడువనోప ◆ కనుటగఁ దలఁపం
జనునె భవదీయతేజో
ధనహానికిఁ గరుణ పుట్టి ◆ దా యెవ్వరికిన్.

వ. అనవుడు గాధినందనుండు.

తే. కరుణగలవేనిఁ బ్రాణంబు ◆ గాచికొనఁగఁ
దలఁచునాఁడు నిన్మాంస మి ◆ మ్మలఘుచరిత!
యట్లులైన ముచ్చిమియు లే ◆ దన్నృత నొడలి
వడయు వస్తువు సేయదు ◆ పాతకంబు.

వ. అనిన విని చండాలుం డిట్లనియె.

క. అతిశయితపుణ్యదీప్తులు
ప్రతిగ్రహమునీచనరుని ◆ పాలం జేయన్
మతిఁదలఁపఁ గూడునే వి
శ్రుతగుణ! యే వెఱతు నింకఁ జూఱుచుఁ బల్కన్.

వ. నీవలచినయట్లు సేయుమని సారమేయమాంసం బి
చ్చినఁ బుచ్చుకొని దానం బ్రాణంబులు రక్షించుకొని వి

శ్యామిషుఁడు ననియు నింపుఁడు తపసంశరంబ [illegible]
వడదీఱు వర్షించె నంత హర్షించి యబ్బోధనపుణ్యుండు [illegible]
వివేకము గాన బోధంబు సేసికొని మనీషిజనస్తోత్ర [illegible]
పరిణంబున పిలిపిల్లె నాపత్సముయుసమూహారం [illegible] ముని
చెప్పె పఠించినవారితో భూమిపాలుఁడు ధర్మసూక్ష్మప్రకారం బిం
తదురవగాహం బగునే యీయితిహాసం బాకర్ణించుట నా
డెందంబు విషాదంబు గొందె ననవుడు నతండు ధర్మంబు బ
హుశాఖాసమన్వితం బై యుండు రాజులకు నెల్ల తెఱంగులు
నెఱుంగవలయు విషాదం బేల యనవుడు సజ్జనవిభుండు.

---

మృగయుండు—కపోతమిథునము.

---

క. శరణాగతసంరక్షణ
పరులకు సముకూరు నెట్టి ♦ పాటిఫలము ని
ర్భరకరుణాకర! పరమా
దరమున నెఱిఁగింపు నాకు ♦ దాని తెఱంగున్.

ఆ. అనిన భీష్ముఁడిట్టు ♦ లను ముచుకుందుండు
నాఁగఁ బరఁగు ధరణి ♦ నాయకుండు
దనుజమంత్రిచేత ♦ వినినది యొకకథ
యఖిలపాపహరణ ♦ మాచరింతు.

వ. అయ్యితిహాసంబు సెప్పెద దాన నీయడిగినయర్థంబు
దెలియు నవహితుండ వై యాకర్ణింపుము.

సీ. పాపాత్ముఁడొకబోయ ♦ పక్షుల వధియించి
తినియును నెక్కుడు ♦ కొనియు నదియ
బ్రిమకుగా దానికి ♦ బహుసాధనంబులు
సవరించుకొని మహా ♦ టవిఁ జరింప
నొకనాఁడు పెనువాన ♦ యును గాలియును ముట్టి
సకలజీవులకు నా ♦ శంబు వట్టు
నట్టిదియై కాన ♦ యంతయు జలమయం
బైన నగ్గిరి యన్న ♦ బాధపడుచు

తే. వెరపుతో నల్లనల్లన ♦ వెడలు చుండి
నొకవనస్పతి జొంపమై ♦ యున్నదానిఁ
జెంది రాతిరి యగుటయు ♦ శిలయ సెజ్జ
గాఁగ శీతార్తుఁడై యుండెఁ ♦ గొంకెవెందరి.

క. ఆలుబ్ధకుఁ డత్తరువర
మాలోకించి కడుభక్తి ♦ ననిమె నిచటిభూ
తాలిం గొలిచెదఁ గరుణా
శీలత నను గాచుటకు వి ♦ శిష్టపునీతిన్.

వ. అని యిట్లప్పక్షిధ్వంసకుండు శయనంబు పరిసించియుం
డ నమ్మహీరుహంబుకోటరంబునవసియించియుండునది యొ

క్కకపోతంబు దనవల్లభ యెటయేని మేఁతకుంబోయి రాకఁ
తడసిన శోకించి.

సీ. ఎచటనున్నదియొకో ♦ యింతపొద్దాకఁజోట
నుండునే ననుఁ బాసి ♦ యుజ్జ్వలాంగి
యేకారణంబున ♦ నేమయ్యెనో వాన
యేపునఁ దెగియెఁ గా ♦ నోపు నకట!
యమ్మేను లేకున్న ♦ నిమ్మేనికలిమి ని
రర్థకం బధికాను ♦ రాగయుక్త
యగు సతిగుణముల ♦ నైహికాముష్మిక
సుఖసాధనంబులు ♦ సుమ్మో పతికి

తే. నేమి సేయుదు మందిరం ♦ బిప్పుడు పాడు
వాఱుచున్నది యనఁగ న ♦ ప్పలుకు లెల్ల
బోయవలలోన నున్నక ♦ పోతి విని మ
నంబు సంతోషపూర్ణ మ ♦ గ్నంబు గాఁగ.

క. పతిమదికి నింత యెక్కిన
యతివ గదా పుణ్యవతి ప్రి ♦ యాలాపము లీ
గతి వినఁ గాంచితి జన్మము
కృతకృత్యం బయ్యె నాకు ♦ గెలిచితి జమునిన్.

వ. అని యుల్లంబు నుగ్గడించి పతికిం దన తెఱంగెఱింగించి విధికృతంబునకు వగవం బని లే దని మఱియు నిట్లనియె.

చ. శరణము సొచ్చినం దగఁ బ్ర ♦ సన్నతఁ గైకొని రక్ష
ణంబు సా
దరముగఁ జేయనత్యధిక ♦ ధర్మముగా బుధకోటిసెప్పు నీ
వరసి మహోత్తు కని శర ♦ ణాగతు నోపసభంగి నాదరం
బారయుక యుండఁ జేయుము ప్ర ♦ భూతపుసేవలఁ
గొంకుపోయెదున్.

క. అని యుక్తోర్వడఁ బలికిన
విని శోకము డిగ్గవిడిచి ♦ విహంగము కరుణం
దనజాతి సెప్పి తగ ని
ట్లనియె మనుజభాషణముల ♦ నాలుబ్ధకుతోన్.

క. ఓయన్న! డప్పెనాఁడవు
మాయింటికి నతిథి వైతి ♦ మనసుక సీకుం
జేయవలయు నాతిథ్యం
బేయది భవదీప్సితార్థ ♦ మెఱిఁగింపు తగన్.

చ. అనవుడు నుల్లమెంతయుఁ బ్రి ♦ యంబు వహింపఁగఁ
బక్షివర్య! సీ
తున సకలాంగకంబులుఁ జ్రి ♦ ధూనము లయ్యెడు
దీనిఁ బాపవే
యనిన విహంగమంబు రయ ♦ మారఁగ నచ్చటిపు
ల్లలెల్లను

కుక్కనఁగొని తెచ్చి ప్రోవిడి య • కుంఠితమైన దయా
గుణంబునన్.

వ. ఆపాంతపల్లియకు రయంబునం జని పుల్లతలసంగతంబైనయింగలంబు.

క. కొని వచ్చి పుల్లప్రోవునఁ
దనుకంగాఁ జేసి నెమ్మి • దళుకొత్తఁగ ని
ట్లను బోయతోడ మే నీ
యనలంబునఁ గాఁచికొనుట • కై రమ్మనఘా.

చ. అనవుడు వాఁడు గువ్వహృద • యంబలరం దనయం
గకంబుల
య్యనలశిఖాకలాపమున • నల్లనయల్లన కాఁచి శీతబా
ధన ముడుగంగఁ జేయఁగఁ బ • దంపడి యాఁకలి
సాలఁ దోఁచెఁ దోఁ
చిన నెఱిఁగించె గువ్వకది • సేయ నుపాయము లేని
యాత్మలోన్.

వ. వగచి వెలవెలం బాఱి తలంచికొని వాని కిట్లనియె.

ఖగములకు జీవనం బనఁ • గలదె సంగ్ర
హించి నట్టిది యాఁకలి • కేమియైన
మాకు దొరకొన్నఁ దిందుము • గాక యైన
సీవు డస్సితి వాతిథ్య • నియతి వలయు.

వ. నాశరీరం బాహారంబుగా నిచ్చెదం గొనుము.

క. అనిపలికి యగ్ని వలగొని
తన దేహము దానిలోనఁ ♦ దడయక యిడినం
గని బోయ విస్మయంబున
మన మూనఁగఁ గొంతసేపు ♦ మాన్పడియుండెన్.

వ. పదంపడి.

మ. కలదే యిమ్మెయి పౌరుషంబు జగతిం ♦ గారుణ్యమేపార ని
ష్ఫలుఁ గిల్లిచ్చెనె మేను నాదుచరితం ♦ బుల్ నిందకుం బట్టులై
తలఁపన్ వచ్చిన నింతకీడగునె యే ♦ తత్పూర్వతాఘోరచే
ష్టలు మానంగలవాఁడఁ బక్షిగురుఁడై ♦ సంధించె సద్బోధమున్.

వ. అని యంతరంగంబున వైరాగ్యంబు నిరంతరం బగుటయు సంత నిబువక.

మ. ఇది యిట్లాలిని బంధులం దొఱఁగి తా ♦ నీయగ్నిలోఁగూలె నా
ప్పిదమై యుండఁగ నిట్టితెంపు నెలయం ♦ బెంపార వైరాగ్యం

పద పాపంబుల నెల్లఁ దుంపఁగ మహా ♦ పవిస్థాన
పుణ్యాప్తి మొంద

దేవ నే నిప్పుడ యంచు మానసము శాం ♦ తింబొం
ద నిరోక్రహుఁడై.

క. వలలోననున్న పులుఁగుల
వెలువడఁగా విడిచి వలయు ♦ వెండియుఁ దనకుం
గలపక్షి నిహాతిసాధన
ములు నచటనె యుండఁ బోయె ♦ బోయ నియతుఁడై.

ఆ. పక్షిపోతి నాథుఁ ♦ డగ్నిలోఁ బడుటకు
శోకవహ్నిఁ జిత్త ♦ మాకులముగ
నెలుఁగు రాలుపడఁగ ♦ నిట్లని పలవించె
నశ్రుజలతరంగి ♦ తాస్య యగుచు.

క. నాయాఁకలి కోర్వనెపుడు
వేమైనను నేఁ గొనంగ ♦ వెండి యనుభవిం
తాయాసపడుటఁ గనుఁగొని
కాయము నను బాసి చనుట ♦ కుందగ వగునే.

వ. అని వెండియు.

ఇగురుజొంపంబుల ♦ నింపారు విరులను
బోలు పైనపొదలకేగి ♦ వలకుఁ బార్చి

సెలయేఱులందలి • తెలినీటఁ దనుపుసాం
పైలసినగిరులతే • ప్పలకుఁ జేర్చి
మావిమోక్రల సెల • దీవలఁ జెన్నొందు
తోఁటలకడ నలి • తోఁపఁ జెంది
యలరునెత్తమ్ముల • కలిమిఁ జెల్వాగుడిగ్గి
యలతీరభూముల • నల్లఁబొంది

తే. నన్నుముదమునఁ జేరి యా • నందమొందఁ
గేలి సలిపెడు నీదగు • లీల మఱవ
నావశంబె ప్రాణేశ! ప్రా • ణంబులిపుడ
నిన్నకూర్చి యేతెంతు నీ • చన్నకడకు.

వ. అట్లుంగాక.

క. ప్రేనియనుమరణమునఁ దన
మేనువిడిచినట్టికాంత • మేలిపదవికిం
దాను నతఁడును నరిగి య
నూనస్థిరసుఖము లందు • చుండుట వింటన్.

క. అని పలికి యప్పుడ యనలము
ఘనముగ దరికొల్పి మది వి • కాసముఁ బొందం
దనవల్లభుఁ దలఁచుచు వల
గొని లీలం జొచ్చి యతనిఁ • గూడం జనియెన్.

క. స్ఫురితవిమానముమీఁద న
మరతతి వేష్టింప రత్న ♦ మయభూషణసుం
దర దివ్యమూర్తి వెలిఁగెడు
వరునిఁ గలసి పరమసౌఖ్య ♦ వైభవ మెసఁగన్.

తే. లీలఁ బొరిఁబొరి నచ్చర ♦ లేమపిండు
బలసి యభివందనము సేయఁ ♦ బొలిచె నిట్లు
సనినపక్షియుగంబు వ ♦ ర్తనము దోఁచెఁ
బుణ్యావర్తనుఁ డగుట నా ♦ బోయ కపుడు.

వ. తోఁచిన నతండు.

క. ఏనును నిట్లగుదు ననుచు
నూనినకౌతూహలమున ♦ నుల్లము వొదలన్
మే నెల్ల ముండ్లు సింపఁగఁ
గానఁ దఱిసి గళితరక్త ♦ కలితాకృతియై.

తే. అరుగుచుండువాఁ డొకచో ద ♦ వానలంబు
గట్టెదిరికాననం బెల్ల ♦ ముట్టి మండ
సంప్రమోదితచిత్తుఁ డై ♦ చక్కఁ జొచ్చి
యొడలు దొఱఁగి దేవత్వంబు ♦ వడసె నధిప.

ఉ. ఈయితిహాస మర్థిమెయి ♦ నెజ్జనముల్ వినినం బఠించినం
బాయు నుదాత్తగోహనన ♦ పాతక మైనను భూరిసౌ
ఖ్యముల్

వేయువిధంబులం బొరయు ♦ విస్మృతగన్ శరణార్థిఁ
దోషితుం
జేయనివాఁడు కల్మషముఁ ♦ జెందు నొకప్పుడుఁ బా
యఁ జేయుటన్.

---

## గృధ్రజంబుకోపాఖ్యానము.

---

సీ. గాంగేయుఁ డిట్లనుఁ ♦ గాంతేయపూర్వజు
నకును నైమిశపట్ట ♦ ణమున నొక్క
బాలుండు మృతుఁడైన ♦ బంధులు పితృభూ
మికిఁ గొనిపోయి య ♦ మ్మేయశోక
వివశాత్ములై పల ♦ వింపఁగా గృధ్ర మొ
క్కటివచ్చి మీరలి ♦ క్కడ భయంబు
దక్కి యేడ్చుచునుండఁ ♦ దగదిదె క్రుంకెడుఁ
బొద్దు రాక్షసులును ♦ భూతములుఁ బ
తే. శాచములు వచ్చి తినుటకు ♦ నేచితిరుగు
జననమరణముల్ వింతలె ♦ చన్నశిశువు
తోన యందఱుఁ జనుటకుఁ ♦ బూనియుండు
వారలే పొందు పీనుంగు ♦ వైచివేగ.

క. తెగిపోయినవా రేడ్చిన
మగుడుదురే వెఱ్ఱులార! • మానుఁడు మీరుం
దెగుదురు దడసిన నావుడు
నగునట్టిద కర్జ మనుచు • నందఱు భీతిన్.

వ. శవంబు విడిచిపోవంజూచిన నొక్కనక్క బొక్కలో నుండి వెడలి వారలతోడ.

సీ. గ్రద్దమాటలకేల • కడుభీతిఁబొందితి
రక్కటా! బాలుని • నబ్జవదను
నిటువైచి పోవఁ గా • నెట్టాడె నేడ్వఁడు
శోకంబువోవ ని • చ్చోటఁ గొంత
ప్రొద్దంలో పిన్న • కూర్మిసుతు గాకున్న
ప్రాణంబు గ్రమ్మఱ • రాక గల్గు
నో యెఱుంగుదురే యి • నుండును నస్తాద్రిఁ
జేరెను వెఱవక • మీరు నిలువుఁ
తే. డలిన వారును మనమున • నాసవుట్టి
మగిడివచ్చిన గ్రద్ద యి • మ్మంద బుద్ధి
మైననక్కమాటలువిన • నగునెవికృత
మయ్యెఁ బీనుంగు వచ్చునే • యసువులింక.

క. కడుపెట్టిదుండు కాలుఁడు
మిడుక మిడుక నపహరించె • మీ రీయాసన్

విదురుఁడు బాలునిసుగతికిఁ
బడయుఁడు దానాదులైన • బహుధర్మములన్.

వ. అనిపలికిన నాగృధ్రంబువచనంబు లాక్షేపించి యజ్ఞంబుకంబు వారలనుద్దేశించి.

క. క్రూరమతి గృధ్ర మిట్లకు
మారకునిం జూచిచూచి • మసలకపోవన్
మీ రెట్లో ర్చెదరో క.
న్నీ రిటు మముబోఁటులకును • నిలువఁగారాకెడున్.

క. దయమాలిపోవ నేటికిఁ
బ్రియపుత్త్రమునఁ బొదుపగైన • బలమున మీకుం
బ్రియ మొసఁగ బ్రియకుఁబ్రియకం
డయినను మఱి పోవరాదె • యనిచెప్పటయున్.

వ. గృధ్రంబిట్లనియె.

ఆ. ఏను బుట్టి వేయి • నిన్నాళ్లు మున్నాళ్లుఁ
గలవు వత్సరములు; • గాన నెందు
బాలు యౌవనస్థుఁ • బ్రౌఢుని వృద్ధునిఁ
జచ్చి పోయి మగిడి • వచ్చువాని.

క. ఒకటిఁ గలదు వత్తురు వే
ళాకగర్భంబునకు మృతులు • యుక్తినిజమె న

క్కకు నేటిబుద్ధి పీనుఁగు
నకు బ్రదుకేటుగలుగు నిట్టి • నవ్వులు గలవే.

సీ. అనవుడు నెగ వెక్క • యాగ్రిద్ధ వైచి పో
యెడువారలకు నడ్డ • పడుచు నక్క
వినుఁడు రాఘవుఁడు నే • ధ్వన బ్రిదికింపఁడే
మృతుఁడైన భూసుర • సుతుని మగుడ
సృంజయుకొడుకు స • చ్చిననారదుఁడు ప్రభా
వంబునఁ గ్రిమ్మఱ • వానిఁ దేఁడె
యట్లు యొకసిద్ధుఁ • డమరుండు మీయెడప్ప
లాలించి దయ వాలు • ననుపు లోనఁగ

ఆ. నేని మేలు గాదె • యిది యేల పోయెద
గనిన వారు నుగిడి • యరుగుదెంచి
శిశువుశవముచుట్టుఁ • జేరి ప్పెల్లేడ్చిరి
వనవివనవి యంత • వినుఁడు గ్రింకె.

వ. ఆగృధ్రింబును జంబుకంబును నాఁకలిచేత వందురుచుండి తాన తాన బాలశవంబు నాహారంబు గొనుట్కై యిప్పధంబునం దమతమపలుక్క నేర్పునం గ్రిమ్మఱించెఁ బ్రిస్తుగ్రింకినం దా నచ్చోట నిలువనేరదు గావున గ్రిద్ధ యటమున్న వారు వోవుటకై యప్పటి తెఱంగుమాటలాడెఁ రాత్రియైనం దనకు మేలుగావున నక్క వారలు దడయుటకుం

దగినచందంబునం జెప్పె నదివాని తెఱంగు శ్రీశవనవిహారని
రతుం డగుశంకరుండు కరుణారసపూరవశంకరుండగుటనప్పుడు.

ఆ. అట్లు పసపి యేడ్చు • సజ్జనంబులకుఁ బ్రీ
త్యతిశయమున వరంబు • లడుగుఁ డనిన
సంప్రమోదభక్తి • సంభ్రమభరితులై
చక్కనవనిఁ జాఁగి • మ్రొక్కి వారు.

క. బాలమరణశోకంబునఁ
దేలక యుండంగఁ గావు • దేవోత్తమ! నీ
వాలించిన బ్రదికితిమి ద
యాళుహృదయ! పార్వతీప్రి • యా! చంద్రధరా.

వ. అని యనేకవిధంబుల వేఁడుటయు శివుండు శాకిని ప్ర ప్రాణంబు లొసంగి వీఁడు శతాయుస్సంపన్నుం డగువాఁడని యానతిచ్చి యాగృధ్రజంబుకంబులకు నాఁకలి యెన్నండును లేక యుండం బ్రసాదించి యంతర్హితుం డయ్యె నంతోషంబున నంతరంగంబులు నంగంబులుం బొదల సజ్జనంబులు బాలుని బ్రతికొని పలుమాఱుం జూచుచుఁ గౌఁగిలించుచుం జనిరి గృధ్రంబును జంబుకంబును ముదంబుఁ బొంగుచుఁ బోయి తమతమకులంబులలోఁ బరిభూతంబులై పరివర్తిల్లె నార్తజనబాష్పపరిమార్జనంబు పరిభువులకుం గర్తవ్యంబగుటకును నిజకార్యార్థు లగుకపటుల నేర్పుమాటల తెరువు లె

తెంగిగొనుటకును నుదాహరణం బైనయీగృధ్రజంబుకోపా ఖ్యానంబు.

క. వినినఁ బఠించిన వ్రాసినఁ
గొనియాడిన దురితపీడ • కుం దొలఁగి నరుం
డనుపమధర్మములకు భా
జన మగు నాయుఃప్రవృద్ధి • సంపద నొందున్.

---

### పవనశాల్మలీతరు సంవాదము.

---

సీ. అని వినతుం డగు • నాధర్మసుతునకు
ముదమునఁ జెప్పి భీ • ష్ముండు మఱియు
నిట్లనుఁ దగ నొక్క • యితిహాస మధిప! యా
కర్ణింపు హిమవన్న • గంబునందుఁ
గలదొక్కబూరుగు • గడుఁ బెద్దకాలంబు
ముదురు శాఖాశోభి • మూలదృఢము
నారదముని యొక్క • నాఁడు తత్తరువుపొంతఁ
జని చని వేడ్క ని • ట్లనియె నెమ్మి
తే. బూరువా! యింతపటుఘను • బొడవుఁ గల్గి
నీవు మృగపక్షిసంశ్రయ • ణీయ మగుచు

మునికి గని ప్రీతి నడిగెద • ననిలుచేతఁ
బడు మహీజంబులెల్ల నీ • పవను యెట్లు.

క. పవనునకును నీకును బాం
ధవము గలదో యతఁడు నిన్ను • దయ రక్షింపన్
సవినయవృత్తిని బ్రదికితొ
చెవులకు నింపెసఁగ నిజము • సెప్పుము నాకున్.

క. అనిన విని బూరుగిట్లను
ననిలునిబల మస్మదీయ • మైనబలముతో
నెనగా దేర్పడ వినుము పదు
నెనిమిది యగునంశమునకు • నెనయ దరయఁగన్.

వ. అని పలుకుటయు నమ్మునీంద్రుండు.

ఆ. అమ్మచెట్ల యిట్లు • లనకుము గొండలు
లోనుగాఁగఁ బవను • చే నపాస్త
మహిమము లగు టెఱుఁగ • మా భూతములచేష్టి
తములు వాయువశగ • తములు గావె.

క. అనుటయుఁ జెలుచనియెలుఁగున
ఘనమూల ప్రబలశాఖ • కాదుర్జయు న
న్నును దాఁకిన నతనిపరిభం
జనుఁ డనునామంబునకు న • సత్యత వచ్చున్.

వ. అని గర్వించి యాడిన శాల్మలిం జూచి సురమునిప్రవరుండు.

చ. మఱవకయుండు నీబిరుసు ♦ మాటలు నీ విటులంట మారుతుం
డెఱిఁగెడు నెట్లు నంచు వెస ♦ నేగి సమస్తముఁ జెప్ప నాతఁ డే
త్తెఱఁ జనుదెంచి నీవఁట క ♦ డింది మగండవు నిన్నుఁ దాఁకినం
జెఱు తెఱచేరు బూరుగ! న ♦ శించితి గా కిటఁ బల్కు లేటికిన్.

మ. అని కోపంబునఁ బల్క నప్పవనుతో ♦ నాభూరుహం బింత పె
ల్చన నీ వాడెద వంతతక్కువన బే ♦ లా! లోకసామాన్యవృ
క్షనికాయంబును నన్ను నొక్కటిగ ని ♦ చ్చం జూచితే యన్న న
ల్లన నవ్వొప్పఁగ నాసమీరణుఁడు హే ♦ లాస్ఫూర్తుఁ డై యిట్లనున్.

క. ఒకనాఁ డజుండు నీనీ
డకు దబ్బాటరుగుదెంచు ♦ టయు నమ్మేలా

తత్రుకు, వేఁగ్రై మన్నించిన
మెకమెకపడి తిట్లు పలుకు ♦ మీ తగఁ గేవున్.

వ. అనిపలికి బెలుమొగంబుతోడం బోయిన నబ్బాలుచు మనంబునం దలంకి.

చ. మనుగడ దప్పెనాకొక ముని ♦ మాటలు గ్రక్కొనన్నైతి నాఁగలం
బన నదిమొంత యుగ్రత మ ♦ హాబలురాకకు నో ర్వఁజాల నా
తని నొకభంగి గెల్వ నని ♦ తాఁ దలపోసి హరింప నాకలుం
గొనలును జొంపముల్ నిదుద ♦ కొమ్మలు రేయగు దుం గ్రహింపనన్.

వ. అట్లు తన్నుం దానవిఱుచుకొని యున్నంత వేగుటయు.

చ. పరితినకు నీడుగా భయద ♦ భంగిఁ బరిభంజనుఁడేగుదెంచి యీ
క్షితిరుహముఁ గనుంగొని యి ♦ సీ! యిది నాపని సేవచేసితి
మ్మతి నీకె సంతసింపు మిటు ♦ మన్ననఁ బొందుము నీదుబాంధవ
పరితతికి నిర్వ్యథంబు సదు ♦ పాయము మే లెఱింగింపు పెంపునన్.

వ. అని యుల్లసంబాడి సముల్లసద్గతి నాసదాగతి సనిమె నట్లు శాల్మలి పవనుచేత భంగంబు నొంది వగంగుందెం బ్రబలునితోడ దుర్బలుండు దొడరి మత్సరగ్రస్తుం డయిన నపాస్తవిభవుం డగు.

అని భీష్ముండు యుధిష్ఠిరునితోఁ బవనశాల్మలీసంవాదంబను సీపుణ్యాఖ్యానంబు సెప్పె.

---

నాడీజంఘునిచరిత్రము.

---

చ. విను మొక బ్రాహ్మణుండు కుల • వృత్తము లెల్లఁ దొఱంగి గోయదా
ని నొకతె నాలిఁ జేసికొని • నెమ్మి గిరాతులఁ గూడి వేఁటకుం
జనుఁ దిను మాంస మద్దురిత • సక్తుఁడు భోగపరుం డు గావునన్
ధనము ఘటింపఁగాఁ దగువి • ధంబని చూచి వణిగ్జనంబుతోన్.

వ. చెలిమి సేసి కొందఱు గోమట్లు బేహారంబువెంట దేశాంతరంబునకుం జనఁ దానును వారితోడం గూడి పోవం బోవ గిరిగహనదుర్గమస్థలంబున నొక్కవనగజంబు.

ఆ. సాతులలోని కుటికి ♦ జనములు నున్నతో
లీల నేలఁ బట్టి ♦ కాలఁ జమరఁ
బొమ్మలయుచు భీతి ♦ పిచ్చి పట్టినట్టులఁ
బఱచి రెల్లవారుఁ ♦ బాటు సేయుచును.

క. ఆయసయుఁ గాండిసీకుల
[illegible] యుస్త్రరవికుక్క [illegible] ♦ [illegible]మాగా
నాయెడ నోకమార్గము గని
పోయెను దాన్ల [illegible] ♦ [illegible] నొనసన్.

తే. పొదలతోఱమున బొంపమై ♦ పొదపుఁ బఱపుఁ
గలిగి పటుత్రివఁదనముసఁ ♦ జెలఁగుచు నునికి
యున్న వాఁభూరుహాముఁ గని ♦ యుల్లమచట
నిలువఁగోరిన నామాత్రిని ♦ నీడఁ జేరి.

క. వసలతలకుసుమగంధము
గొని సుడిపడి గాడ్పు డప్పి ♦ గొండ్రొక పేర్పం
దను పారునచటఁ గూర్పం
డె నతం డల్లుండ నచ్చు ♦ [illegible] లలితగతిన్

వ. ఒక్కమహాబకంబు వచ్చె నది పద్మభవునకుం
పాదపాత్రిం బగుచు నాళిజంఘుండను రాజధర్మాగుం
నుపేళ్లం బరఁగునాక్రొక్కొరకు నమ్మత్రి నివాసు [illegible]యుండు

సన్నుతి యొనర్చి యప్పురినిం గాంచి ప్రియంబు దల
కొనుచూడ్కి నాదరించి.

క. ఎంతయు నీయమునకై
యెంతయు కేగినప్పు భూసు • రేశ్వర! ప్రీతిం
బంధించ నిను గని తగియుడు
పొందవ మయుతి సాంతు విను • విధముం జెప్పుమా.

వ. అరి యొనగిన సతం జేను మధ్య దేశ యుండ గాలముం
డ ప్రాక్ర మాహాలియచరిత్రు ప్రిథుప్రసిద్ధింద నాలంబ్యంబున వేదా
ధ్య యనాదానప్రకర్తృ ప్రవిహాత్తుండు నయి కామాంగలస్వంబున
బోరయు యజ్ఞాలుగా బోయలం గలసియుండి పేదఅకంబున
కు నలుపి పుషోత్తము వెంబ నొక్కసాంతం గూండి పర దేశంబున
కరుగుచు గిరిగిహాసమన్నముప్రదేశంబున.

క. పనకటి యొక్కటి యూనా
కునసము గనసి పనచయంబుం • దుప్రింపగడంగుడున్
పిను మ్లోవాయనుం గను
కొం బలంచిరి శుతి నేను • గానసభూమిన్.

ఆ. పంచి దిక్కు దప్పి • భాగ్యంబుకల్మి నీ
పైనసిలయముసకు • నరుగుదేరం
గంటి ననిన మేలు • గాక నీదారిద్ర్య
మపనయింతుం జింత • నపనయింపు.

వ. అంతకు నిరవద్యావిర్భావంబు గానున్న సుచిరంగా [illegible]
లగు మందాకినీమిగానంబులు సుపక్వ [illegible]
గుస్సుగా నతనికి నొసంగి గాత్రి యగుగయుం బల్లవపుష్ప
సాంద్రంబగు శయనంబు గల్పించి యుష్య [illegible]
నితో సముచితసల్లాపంబులు సుఖనిద్ర [illegible]
వేగుటయు సత్వరప్రావలోకించి.

క. పినుమిన్రిందను గగనము
గినకిము బుద్ధియును నాల్గు ♦ [illegible]
స్వనిదానిన క్రమము [illegible]
కని [illegible] ♦ [illegible].

క. మిత్రం [illegible] కన్యప
ఘుమ [illegible] సీకు ♦ ఘనా [illegible]
[illegible] యన్న [illegible]
పాత్రము గా నుండనే యు ♦ పా [illegible].

తే. నాసఖుండుమహాపాత్రు ♦ నామహేశుం
డతని పురినుమహా [illegible] ♦ మాదిరము మా [illegible]
యోజనములినిచ్చటికి దాని ♦ యున్న వెనువు
పట్టి వేచని [illegible] ♦ భ [illegible] గినుము.

క. కాంచి యతనితో [illegible]
న్రెంచితి నని చెప్ప మతఁ ♦ డ [illegible]

కాంచనములు రత్నంబులు
నంచితముగాఁ జేసి యిచ్చు ♦ నప్పుడ నీకున్.

క. అని యావ్వారికొన సెప్పినఁ ,
జని యాతఁడతనిఁ గాంచి ♦ సముచితభంగిన్.
వినిపించె రాజభర్తృన
కనుగల మాగుసఖుఁడ ననియు ♦ నతనివనుఫనన్.

తే. అరుగుదెంచితి ననియు ధ ♦ నార్థిననియు
నిట్లు వినిపించుటయు రాజు ♦ నీశ్వరుంను
దేరి కొనఁజూచి యగాత్రుని ♦ ప్పాటుఁ దధముఁ
దగుట దోఁచు మ నున్నది ♦ యుడుగవలయు.

వ. అని తలంచి.

క. కులమును విద్యయు వృత్తముఁ
గలవాని పెంపఁగింపు దానిసఁ ♦ గలఁగక తన్నుం
దెలియంగఁ జెప్పవిప్రుం
డలఘుం డగునసురపతియు ♦ నవిక్రృతుఁడగుచున్.

క. ఇతఁడొట్టిఁజైన నేమగు
నతనికి సఖుఁడట్టె బకమ ♦ హాత్ముఁ డసఖ్యం
బితనిం బాత్రముఁ జేఁ గూడె
యితనికిఁ దృప్తియగునట్టు ♦ లీత్తుఁ ధనంబుల్.

వ. అని నిశ్చయించి యతనికి నాహారసంభారంబులు న
విూచీనంబులుగా నిర్వర్తింపఁదగువారి నియోగించి మఱునాఁ
డు కార్తికపౌర్ణమాసి యైన భూసురసహస్రంబులు దనగృ
హంబునం బసిండిపళ్లెరంబుల భోజనంబులు సేయను బహు
దక్షిణలు పరిగ్రహింపనుంగలనై మిత్రకక్రియానుష్ఠానంబులు
గలిగిన నమృష్టభోజనంబులలోఁ గలపి యత్యంతాదరంబున.

క. మహనీయబహుళప్రాజా
సహితంబుగ భోజనంబు • సంప్రీతిగ న
మ్మహితాత్ముఁడు పడసెను మ
ర్వ్యాహభారము గాఁగఁ గనక • రాశియు మఱియున్.

చ. కుడిచిన పళ్లెరంబును స•కుంకితహస్తముతోడ నిచ్చినం
గడు ముద మంది మెత్తికొని • గాఢభరంబున కోర్చి మోవఁగా
మెడయును మూఁపు వీఁపులును • మిక్కిలి నొవ్వఁగఁ గొంకువోవ నె
క్కుడు వెస నేగుదెంచెఁ గని • కొక్కెర సమ్మద మంద పల్కెన్.

తే. అట్లు సంతోషమునఁ దేలి • యతనిడప్పి
వోవ బకవల్లభుఁడు పక్షి • పుటయుగమున

నల్ల నీచి చూపహరగ న • వాగ్భణంబు
సేప నిసి ధ్యాన సుఖనిద్ర • సేయుచుండ

వ. ఆదుర్బ్రాహ్మణుండు దనకు రేపటిపయనంబునకు నాహారంబు చింతించి యిమ్మహాబకంబుశరీరంబు గొప్పది యున్నది గీనియుండు మాంసంబు సాలంగలదిది యేమయినా దరిద్రమెమునిప్పుడుసాపనడిచి చెందుకొని పోయెదంగాకయని పాపనిశ్చయుండై పీర మక్కం గట్టుకొని యొక్కకాష్ఠంబు గ రయుగంబునం జక్కపమర్చికొని.

క. అందంద మెసయుం దలయు న
మందాటోపమునం గొక్క • మాఱు లడిచి వా
వుం దెలియంజూచి యంతెను
పొందముతో నీకలన్ని • తీని వెస నులిచెన్.

తే. ఉలిచి బొందును ప్రిచ్చి మే • నురిపి నంజు
డంతయును బుచ్చి పోవక గా • నమగం గట్టి
కొనుచు వేగుబోం కసటాయుం • జనియె నట్టి
సమయమున మేలుకని దనుజ • ప్రభుండు.

క. పోలవలచె నేమికోవాగో
కలిగెడు నని తలంచి మనసు • గలంగంగం దనవా
రంతోడ నుగ్గడించుచుం
జలియించుచునుండెం బ్రొక్క • జామెక్కటయున్.

వ. రాజధర్మునిం దలంచి.

ఉ. నిచ్చలువచ్చు రేపకడ ♦ నెయ్యములొప్పఁగ మచ్చికిం
డు నేఁ
డిచ్చెలి కేలరాఁడొ గుణ ♦ హీనత పక్షియందు
గన్గొనన్
యిచ్చఁ దలంచితిం దులువ ♦ యోపిక దలంచెనో యు
క్కటా ! మటం
బొచ్చెములేని సఖ్యబక ♦ పొందిక సేయఁగ
కొంగ నిన్నా !

క. అని సారె పలవించి గూఁగయుఁ
బనిచె బకుఁగని అపి భక్షించుఁ ♦ గాంగపురి వాయుగ
జని గనమునకొక్క చోరుఁడుఁ
గని యతనికిఁ జెప్పి పుచ్చి ♦ కనుచేగమునన్.

వ. అవ్విప్రునివార్త విని.

చ. పరిమయిఁ బ్రాంతి వానిఁ గని ♦ పట్టి వధింపఁడ కేలు
గట్టి తె
చ్చి రసురభర్త సూచి యిటు ♦ సీరఁగఁ దేవల దీ
కృతఘ్నునిం
బొరిగొని వేతెనుం డనినఁ ♦ బోకడ మాలినవార
మయ్యు యు

ద్దురిత శరీరముం దినఁగ ♦ దోషము మా కని వార
లొల్లమిన్.

వ. అతండు.

క. తినుఁడు తినకుండుఁ డేమై
నను జేయుఁడు వీని నేల ♦ నాముందటికిం
గొనివచ్చితి రని పలికిన
దనుజులు పురివెడలఁ దెచ్చి ♦ తద్గాత్రంబున్.

క. వెడఁగోఁత నెత్తు రొలుకం
బడఁద్రోచిన వచ్చి కుక్క ♦ పదుపు వెనుకకున్
జడిసెఁ గబళింప కొల్లక
కడుపులు నకనకపడంగఁ ♦ గౌరవముఖ్యా.

వ. అని చెప్పి భీష్ముండు.

క. విను మది యస్థిర కుక్కలఁ
దినఁగా రోయుం గృతఘ్ను ♦ దేహముమాంసం
బని చెప్ప నాగమంబులు
మనుజేశ్వర! తెల్లమయ్యె ♦ మనకిచ్చోటన్.

వ. అనిపలికి వెండియు నిట్లనియె.

క. పురపురఁబొక్కుచు బకపతి
కరంక మటఁ దేరఁ బనిచి ♦ గావరమున నె

యుర్వరుఁ దాను నగ్ని యిచ్చి యా
సురపతి యున్నంతంతచ్చె • సురపతి నెమ్మిన్.

క. కని యతఁడు సంభ్రమంబును
వినయంబును బరయ గాంచి • యడిగ నా
తని రాజధర్మ నీవే
యని చెప్పుము దోఁప పగిచి • యుత్తమలు సొరంగన్.

వ. అట్లడిగిన నవాబవిభుండు సీనఖుంను చతురుత్తమునకు నఖుండనట యెఱుంగినే వానికి పగవనల యవ్వారి... దనహాలికి ననుదినంబు వాఁడునచ్చుటం గోరుచుండుంగావున.

క. పలుమాఱును రాజుకి ను
త్తరపడి యెదు డాన నిట్టి • పశ సతఁడు బెం
జెర యగుట నితనిచో కిక్కు
నలఘుకథిన్ వహ్ని యిచ్చి • శడి మేలకదా.

వ. అగ్నిసంస్కారంబు సేసి నీవు వచ్చినయనంతరంబ తచ్చితానసమీపంబున.

క. కదు నర్మిలిఁ గ్రిపుంజను
గుడుపఁ దొడఁగె నొక్క సురభి • గుఱు[illegible] ప్రయం
బడు పత్నివక్త్రశినము
నుడిగాలెం దూలిపడియె • సొదపై ననఘా.

వ. దానంజేసి యన్నాడీజంఘుండు సంజీవితుండయి యెప్ప
టియట్ల యొప్పిదునాకారంబుతో నడుగుదెంచుచున్నవాఁ డి
ట్లగుటకుంగారణం బద్దేవునిచిత్తంబు మహానుభావంబు.

క. అని చెప్పినంత బకపతి
వినుతించెను దనుజపతికి ♦ సమ్మదమెసఁగన్;
మునువానిపుఁ డజువాక్యము
ఘన పాశనిబద్ధుఁ జేసి ♦ నాఁ డవ్విప్రున్.

క. ఆనాడీజంఘుండును
దాని నెఱిఁగి భూసురునకుఁ ♦ దనకతమున న
ద్దీనదశ యగుట కోర్వక
వానివిడుపు గోరి వేఁడె ♦ వరముగ నిందున్.

చ. అతఁడును దివ్యగంధమున ♦ నానమయంబున బ్రహ్మ సత్కృపా
న్వితుఁడగు టేర్పడం గని వి ♦ నీతతముండగు రాజధర్మవాం
ఛిత జ్ఞనరించె, విప్రునకుఁ ♦ జేర్చిరి తెచ్చినవారు తద్ధన
ప్రితతియు, దైత్యనాయకుఁడు ♦ వంప బకాధిపుఁ బ్రస్తుతించుచున్.

వ. అవ్విప్రుండు ధనసంచయంబు మోచికొని మగిడి మరలి చూచుచు సంభ్రమంబునం బోయెఁ దదనంతరంబ.

క. సురపతియుఁ ద్రివిష్టపమున
కరిగె బకాధీశుండును ని ♦ జాలయమునకున్
గరిమంబు మెఱయఁ జనియెం
బరితుష్టుండగుచు దైత్య ♦ పాలుం డనుచున్.

క. అని చెప్పి తాత యిట్లను
మనుమనితో నాదరమున ♦ మఱియును బ్రహ్మ
ఘ్నునకును నిష్కృతి గలుగును
వినుము కృతఘ్నునకు లేదు ♦ విమలచరిత్రా.

క. ఆరయ మిత్రద్రోహము
దారుణ మగుపాతకము కృ ♦ తఘ్నతకంటెన్
వైరముగొని పిడుగుపడంగ
నారెండు తెఱంగులవాని ♦ నాఁప్రుల్లైనన్.

క. మిత్రుం డైహికములు నా
ముష్మికములు నైనభద్ర ♦ ములు నలకొలుపున్
మిత్రధనంబులలోనను
మిత్రుఁడె యెక్కుడనుమాట ♦ మెత్తురు ప్రాజ్ఞుల్.

క. ఉత్తమకులజుండు సుగుణా
యత్తుండు సుస్నేహమతియు ♦ నగుమిత్త్రుండెం

జిత్తమెల్లను దెలియంగను
బొత్తున మనపలయు శుభముఁ • బొందవలెననన్.

---

చిరకారియను మునికుమారుని చరిత్రము.

---

క. అతఁడు చిరకాలసువిచా
రితంబుగాఁ జేసి యాచ • రించుం గురుభూ
పతివర్య యెద్దియును నది
గతముగఁ జిరకారినామ • కంబునఁ బరఁగున్.

సీ. పిను మొక్క కారణం • బున ముని పత్నిపైఁ
గోపించిచంప న • క్కొడుకుఁ బనిచి
యటయేని వెడలి పో • వుటయును బనుపెల్లఁ
జిరవిచారము తోడఁ • జేయుఁగాన
నచ్చిరకారి యు • ల్లవిచారించె జ
నకుశంపు సేఁత మా • నంగరాదు
తల్లిఁజంపుటయును • దగదు తండ్రిపాలంపు
దప్పింతుఁగాకని • తలఁతునేనిఁ

తే. గల్మషం బండ్రు దాని స • త్కర్మవిదులు
మాతృరక్ష గర్తవ్య మొ • మాతృభక్తినైనఁ

బుత్రభావ మసాధ్వీశంకిత్ర ♦ మునకు నెలవు
పాపము తగింప నెవ్వాల ♦ నోపునొక్కొ.

క. జననీవధంబు సేసిన
ననుమానము నరక మగుట ♦ యని యుడికితిఁగో
జనకాపమాన మొనరిం
చిన వానికి నరకమును న ♦ సింపఁగవలదే.

తే. తల్లి ధాత్రిక బిజంబు ♦ తండ్రి వట్టు
వంశధరణార్థముగ నిది ♦ నాగిభంగి
యేను బొత్తులవాఁడ న ♦ య్యొరుఁపరకును
వీరలం దివ్వ దెవ్వరి ♦ విడుచువాఁడ.

వ. అని విచారించి తెలంచుకొని.

క. జనకుఁడ యో నై జనిత్రిం
చినవాఁడను జనకుపంపు ♦ సేసిన బోయుం
దనయునిపాపము లనియును
వినియుండుదుఁ దలఁపుకొంక ♦ నేయును నేలా.

క. జనకుఁడు దపమును ధర్మం
బును విద్యయుఁ బరమదైవ ♦ మును గావున నా
తనికిఁ బ్రియం బగుపని సే
సిన దేవతలెల్లఁ బ్రీతిఁ ♦ జెందుట గల్గున్.

# ప్రథమభాగము.

క. చిరకారి, యొల్లనుం దన
చిరకారిగఁ జూపుఁగాక • శీఘ్రపుఁజేఁతన్
దురటిల్లఁ జేయునే నను
పెరవరి వాఁ డిట్టిపనికి • వేగిరపడునే.

వ. అని పుత్రు నుద్దేశించి.

చ. చిరముగ గర్భవాసమునఁ • జెందితి పుత్రి చిరంబు
గాఁగ ని
న్నరసెఁ గదయ్య తల్లి యన • యంబును నేఁ బను
పంగఁ బూనియుం
జిర ముగుపట్టు లిత్తెలఁగు • నేఁతఁదలంచితి యేని స
త్కృపా
పర చిరకారి నాఁ బరఁగు • భాసితనామము సార్థకం
బగున్.

ఆ. నాకు నాతపంబు • నకు నింద రాకుండ
దురితభయము నిన్నుఁ • బొరయకుండ
నెమ్మిఁ జేసి తన్న! • నీచిరకారిత
సకలభూతములును • సంస్తుతింప.

వ. అనుచుం జనుదెంచి నివాసంబు ప్రవేశించినం గని
చిరకారి నిజకరంబున నున్నవధసాధనంబు డిగ్గ విడిచి య
గ్గౌతమువంశవర్యుచరణంబులు శిరంబు మోపిం బ్రణాముం

బు సేసెం బత్నియుం జాఁగిలి మ్రొక్క నయ్యవసర
శోకబాష్పంబులానందాశ్రువులుగా నమ్మునివరుండు
యుని గాఢాలింగనంబును మూర్ధఘ్రాణంబునుం జేసి
సతిం బాగస్త్రుల నభినందించి దానును వారును సుఖాసీన
యుండి యిట్లనియె.

క. కార్యవిచారము చిరముగ
ధైర్యముతో నడపవలయుఁ • దద్విశ్రమముల
దార్యుఁ డవార్యుఁడు వీడని
యార్యులు సేయుదురునిశ్చ • యంబుగ చిరముగన్.

క. మిత్రత్వము శత్రుత్వముఁ
బాత్రము నపాత్రమును • బరికించు సుచా
రిత్రుఁడు చిరతరగణనా
సూత్రితముగ దానినెల్ల • శుభములఁ బొందున్.

వ. అని నిర్దేశించె నట్లు చిరకారిచిరకారిత్వంబున ఫలత్వం
బునొంది వినుతిఁ బొందె.

క. కావునఁ గుమారశ్రేష్ఠా!
నీవును సదసత్ప్రకార • నిశ్చయము చిరం
బై వెలయఁజేయుమీ యది
గావించుం జిరము లైన • కార్యఫలములన్.

## ప్ర థ మ భా గ ము.

క. విను మంచిరవృత్తిఁ జేసిన
పని కర్తకు నావహించుఁ • బశ్చాత్తాపం
బనఘా! చిరభావితశు
ద్ధినిరూపణకృతము శుభముఁ • దేజముఁ దెచ్చున్.

## ప్ర థ మ భా గ ము.

సంపూర్ణము.